12-11Pg1exHMNWJQE.qxd:12-11Pg1exHMNWJQE.qxd 1/1/02 7:20 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
12-11-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 284 పేజీలు: 14 వెల: 6.50

జార్ఖండ్ రాష్ట్రం అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం
పుతిన్, ట్రంప్ ఫోన్‌లో మాట్లాడుకోలేదు: రష్యా
5లో

## త్వరలోనే మహిళలకు 'ఉచిత బస్సు'
### -ఆర్థిక మంత్రి పయ్యావుల

**విజయవాడ.నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలు సాధించిన పురోగతి స్థాయిని బట్టి సమాజ పురోగతిని కొలుస్తానన్న అంబేద్కర్ మాటలను అనుసరించి ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళా సాధికారతపై దృష్టి సారించారని మంత్రి పయ్యావల కేశవ్ పేర్కొన్నారు. సోమవారం అసెంబ్లీలో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మంత్రి, వివిధ శాఖల కేటాయింపులపై ప్రసంగిస్తూ ఈ విషయం స్పష్టం చేసారు.
మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. త్వరలోనే ఈ సదుపాయాన్ని కల్పిస్తామన్నారు.. రాష్ట్రంలో మహిళా సంక్షేమం, అభివృద్ధి, భద్రతకు తమ ప్రభుత్వం ప్రాధాన్య మిస్తుందని చెప్పారు. మహిళా శిశుసంక్షేమ శాఖకు ఈఏడాది బడ్జెట్‌లో రూ.4,285 కోట్లను కేటాయించినట్లు తెలిపారు. తల్లికి వందనం పథకానికి నిధులుకేటాయిస్తామని మంత్రి చెప్పారు.


సోమవారం అసెంబ్లీలో బడ్జెట్‌ను సమర్పిస్తున్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

# సంక్షేమానికి పెద్దపీట

## 2024-25 (4 నెలలు) వార్షిక బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

● మొత్తం పద్దు: 2,94,427.25 కోట్లు ● రెవెన్యూ వ్యయం అంచనా: రూ. 2,35,916 కోట్లు ● మూలధన వ్యయం అంచనా: రూ. 32,712.84 కోట్లు ● రెవెన్యూ లోటు: 34,743.38 కోట్లు ద్రవ్య లోటు : 68,742.65 కోట్లు ● హాజరుకాని విపక్ష వైసిపి సభ్యులు

**విజయవాడ,నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్‌ను కాపాడడంతో పాటు, సంక్షేమం, అభివృద్ధి సమ్మేళనంతో వార్షిక బడ్జెట్‌కు రూపకల్పన చేశామని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.సంపదను సృష్టించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. సోమవారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టి మంత్రి మాట్లాడుతున్నారు. గత ప్రభుత్వం పరిమితికి మించి అప్పులు చేసిందని, రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టిందని ఆరోపించారు. రాబోయే పాతికేళ్ల ఆదాయాన్ని తగ్గించిందని చెప్పారు. గత ప్రభుత్వం అనుసరించిన లోపభూయిష్టమైన విధానాల కారణంగా రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. ఈనేపథ్యంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సమ్మేళనంగా 2024-25 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశ పెడుతున్నట్లు చెప్పారు.
బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభ మైయ్యాయి. శాసనసభలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ 2.94లక్షల కోట్లతో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆర్థిక సంవత్సరంలో మిగి లిన నాలుగు నెలల కాలానికి బడ్జెట్‌ను ఆయన ప్రతిపాదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనం అంచున ఉందని తెలిపారు. అభివృద్ధి పథంలో నడిపించాల్సి ఉందన్నారు. గత వైసిపి ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు.
ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొదటి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌శాసన సభలో ప్రవేశపెట్టారు. మొత్తంరూ.2.94లక్షల కోట్లతో పద్దు సమర్పించారు. ఇందులో రెవెన్యూ వ్యయాన్ని 2లక్షల34 వేలకోట్లుగా, మూలధన వ్యయాన్ని 32 వేల 712 కోట్లుగా పేర్కొన్నారు. రెవెన్యూలోటు 34 వేల 743 కోట్లు, ద్రవ్యలోటు 68 వేల 743 కోట్లుగా ఉండొచ్చని అంచనా వేశారు. రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి జీఎస్‌డిపిలో రెవెన్యూలోటు 4.19 శాతం, ద్రవ్యలోటు 2.12 శాతంగా ఉండొచ్చని వివరించారు.
స్వామి వివేకానందుడి స్ఫూర్తిదాయకమైన మాటలతో తన ప్రసంగాన్ని ముగిస్తున్నట్లు ప్రకటించారు. మనం ఎలా ఉన్నామో దానికి మనమే బాధ్యులం. మనం ఎలా ఉండాలనుకున్నా అలా మనల్ని మనం తయారుచేసుకునే శక్తి మనకుంది. మనం ఇప్పుడు ఉన్నది మన గత చర్యల ఫలితమైతే, భవిష్యత్తులో మనం ఏమి కావాలనుకుంటున్నామో అది మన ప్రస్తుత చర్యల ద్వారా ఖచ్చితంగా నిర్ణయించబడుతుంది. కాబట్టి ఎలా నడుచుకోవాలో మనం తెలుసుకోవాలి." ఈ మాటలతో ఆయన బడ్జెట్‌ను గౌరవసభ ఆమోదం కోసం సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారి పూర్తిస్థాయి బడ్జెట్ ఇది.

**బడ్జెట్ కేటాయింపు ప్రతిపాదనలు ఇలా ఉన్నాయి.**
రంగాల వారీగా చూస్తే ఉన్నత విద్యకు 2వేల 326 కోట్లు, ఆరోగ్యరంగానికి 18 వేల 421 కోట్లు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 16 వేల 739 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పారు. పద్దులో సంక్షేమానికి, అందులో బీసీల సంక్షేమానికి అత్యధికంగా 39వేల7కోట్లు కేటాయించారు. ఎస్సీ సంక్షేమానికి 18,497 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి 7వేల 557 కోట్లు, మైనార్టీ సంక్షేమానికి 4 వేల 376 కోట్లు ప్రతిపాదించారు. మహిళా శిశుసంక్షేమ శాఖకు 4వేల285 కోట్లు దక్కాయి. ఇక కీలకమైన పాఠశాల విద్యాశాఖకు తగిన ప్రాధాన్యం ఇచ్చారు. పాఠశాల విద్యాశాఖకు 29 వేల 909 కోట్లు, రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి కల్పనకు కీలకమైన నైపుణ్యాభివృద్ధి శాఖకు 12 వందల 15 కోట్లు కేటాయించారు.
సంక్షేమంతోపాటు అభివృద్ధినీ సమతూకం చేస్తూ బడ్జెట్ రూపొందించారు. జలవనరుల శాఖకు 16 వేల 705 కోట్లు ప్రకటించారు. పట్టణాభివృద్ధికి 11 వేల 490 కోట్లు, గృహ నిర్మాణానికి 4 వేల12 కోట్లు, పరిశ్రమలు, వాణిజ్య శాఖకు 3 వేల 127 కోట్లు ప్రతిపాదించారు. ఇంధనరంగానికి 8 వేల 207 కోట్లు, రోడ్లు, భవనాల శాఖకు 9 వేల 554 కేటాయించారు. పర్యావరణ అటవీశాఖకు 687 కోట్లు, యువజన, పర్యాటక, సాంస్కృతిక శాఖకు 322 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ పోలీసు శాఖకు 8వేల 495 కోట్లు దక్కాయి. కూటమి ప్రభుత్వ హామీలన్నీ నెరవేర్చి ఎన్నికల్లో అఖండ విజయాన్ని అందించిన ప్రజల రుణం తీర్చుకుంటామంటూ బడ్జెట్ ప్రసంగాన్ని >>2


బడ్జెట్ పత్రాలను పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

**వివిధ రంగాలకు కేటాయింపులు (రూ. కోట్లలో)**

| | |
|---|---|
| ఉన్నత విద్య | 2,326 |
| ఆరోగ్యం | 18,421 |
| గ్రామీణాభివృద్ధి | 16,739 |
| పాఠశాల విద్య | 29,909 |
| నైపుణ్యాభివృద్ధి | 1,215 |
| బిసి సంక్షేమం | 39,007 |
| ఎస్సీ సంక్షేమం | 18,497 |
| ఎస్టీ సంక్షేమం | 7,557 |
| మైనార్టీ సంక్షేమం | 4,376 |
| మహిళా శిశు సంక్షేమం | 4,285 |


సోమవారం కొత్త సిజెఐ సంజీవ్ ఖన్నాతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# జస్టిస్ సంజీవ్ ఖన్నా కొత్త సిజెఐగా ప్రమాణం

సుప్రీం కోర్టు 51వ ప్రధాన న్యాయమూర్తిగా నియామకం
2025 మే 13దాకా పదవీకాలం
ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోడీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్, మాజీ సిజెఐ చంద్రచూడ్ హాజరు
గతంలో అనేక కీలక తీర్పులు వెలువరించిన బెంచ్‌లలో పని చేసిన జస్టిస్ ఖన్నా

**న్యూఢిల్లీ, నవంబరు 11:** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సీనియర్ సుప్రీం జడ్జి సంజీవ్‌ఖన్నా సోమవారం ప్రమాణ స్వీకారంచేసారు. దేశ 51వ ప్రధాన న్యాయమూర్తిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనచేత ప్రమాణంచేయించారు. రాష్ట్రపతి భవన్‌లో అతికొద్దిమంది ప్రముఖులు హాజరయిన ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్రమోడీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్; కేంద్రన్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్; మాజీ చీఫ్‌జస్టిస్ జెఎస్ ఖేహార్ తదితరులు హాజరయ్యారు.
వారితో పాటుగా పదవీ విరమణ చేసిన >>2

# సాగుకు భారీ కేటాయింపులు

## రూ. 43,402 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ సమర్పించిన మంత్రి అచ్చెన్నాయుడు

రాయితీ విత్తనాలకు రూ. 240 కోట్లు
ఎరువుల సరఫరాలకు రూ. 40 కోట్లు
వడ్డీలేని రుణాలు రూ. 628 కోట్లు


సోమవారం అసెంబ్లీలో వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ,నవంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అత్యంత ఆధునీక సదుపాయాలు,మౌలిక వసతులతో వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా తీర్చిదిద్దుతామని, వ్యవసాయ రంగంలో అద్భుత ఫలితాలు సాధిస్తామన్నారు.రాష్ట్ర అభ్యున్నతికి సహకరించే వ్యవసాయాన్ని అత్యంత ప్రాధాన్యత రంగంగా గుర్తించి అభివృద్ధి చేసారు. అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సోమవారం వ్యవసాయశాఖ బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 62శాతం జనాభా వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడి ఉందని, గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని గాలికొదిలేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం హయాంలో వ్యవసాయం, దాని అనుబంధ రంగాల అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే భూసార పరీక్షలకు తిరిగి ప్రాధాన్యతను ఇస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా రైతుల ఆర్థికాభివృద్ధికోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. ఆరుగాలం ఇంటిల్లి పాది శ్రమించి ఈ ప్రపంచానికి అన్నం పెడుతున్న రైతన్నకు మనసావాచా కర్మణా శిరస్సు వంచి పాదాభివందనం తెలియజేసుకుంటున్నా అంటూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు అసెంబ్లీలో పేర్కొన్నారు. రూ.43,402 కోట్లతో వ్యవసాయ బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన సందర్భంగా అచ్చెన్ననాయుడు మంత్రి మాట్లాడారు.
రైతే రాజు కావాలని నిరంతరం ఆలోచించే, అందుకోసం నిరంతరం ప్రయత్నించే వ్యక్తి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అచ్చెన్నాయుడు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సోమవారం రాష్ట్ర బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. వార్షిక బడ్జెట్‌తో పాటు రూ. 43,402 కోట్లతో ప్రత్యేకంగా వ్యవసాయ బడ్జెట్‌ను కూడా ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా ప్రసంగించిన అచ్చెన్నాయుడు.. ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయరంగం వెన్నెముకగా పేర్కొన్నారు. రైతు అభ్యున్నతే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా మంత్రి పేర్కొన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేస్తామని ప్రకటించారు. వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తామని.. రైతులకు ఆధునిక పనిముట్లు, రాయితీపై విత్తనాలు సరఫరా చేస్తామని మంత్రి అచ్చెన్న తెలిపారు. >>2

## మైనారిటీ సంక్షేమానికి కట్టుబడిఉన్నాం
### మంత్రులు ఫరూక్, సత్యకుమార్ యాదవ్

**విజయవాడ నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జాతీయ మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని సోమవారం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.. మైనార్టీల అభివృద్ధికి భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ చూపిన మార్గంలో మనం ముందుకు సాగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎమ్‌డీ ఫరూక్ తెలిపారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారత రత్న అబుల్ కలాం ఆజాద్ విద్యా రంగం మరియు మైనార్టీ సంక్షేమానికి చేసిన విశేష కృషికి గుర్తింపుగా ప్రతి సంవత్సరం ఆయన జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవం మైనార్టీ సంక్షేమ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు.
ముస్లింల అభివృద్ధి సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దుల్హన్, రంజాన్ తోఫా తదితరమైన పథకాలు అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఉర్దూను సెకండ్ లాంగ్వేజ్‌గా గుర్తించి, రోషిణీ పథకం క్రింద ఉర్దూ పాఠశాలలను ఎక్కువగా స్థాపించారన్నారు.రాబోయే రోజుల్లో కూడా రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల అభివృ >>2

## అసెంబ్లీ సమావేశాలు రెండు రోజులు వాయిదా

**విజయవాడ,నవంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు మొదటి రోజు బడ్జెట్ ప్రవేశ పెట్టిన అనంతరం వెంటనే వాయిదా పడ్డాయి. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ 2024-2025 సంవత్సరాలకు గాను రూ.2.94 లక్షల కోట్ల వార్షిక బడ్జెట్‌ను సభలో ప్రవేశ పెట్టారు. అనంతరం వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రూ. 43,402 కోట్ల బడ్జెట్‌ను అసెంబ్లీలోనే ప్రవేశ పెట్టి, ఎన్డీయే ప్రభుత్వం.. రైతులకు, వ్యవసాయానికి పెద్దపీట వేసిందని చెప్పుకొచ్చారు. అనంతరం అసెంబ్లీ సమావేశాలను బుధవారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ తెలిపారు. రేపు ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే లకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి కూటమి శాసనసభాపక్ష సమావేశం కానున్నారు.

# సంపద సృష్టికి ప్రణాళికలు


సోమవారం సచివాలయంలో టాస్క్ ఫోర్స్ తొలి సమావేశంలో పారిశ్రామిక దిగ్గజాలతో సిఎం చంద్రబాబు

## అవకాశాల కల్పనతో సంపద సృష్టి: సిఎం చంద్రబాబు
### స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047పై పారిశ్రామిక వేత్తలతో ఏర్పాటైన టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం

**విజయవాడ,నవంబరు 11, ప్రభాతవార్తప్రతినిధి:** రానున్న రోజుల్లో 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా ప్రభుత్వ ప్రణాళికలు అమలు చేసి ఫలితాలు సాధిస్తామని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అవకాశాల కల్పనతో సంపద సృష్టి సాధ్యం అవుతుందని.. తద్వారా వచ్చిన సంపదను పేద వర్గాలకు పంచి ప్రజల జీవన ప్రమాణాలు పెంచవచ్చని సిఎం అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 13.5 శాతం వృద్ధి రేటు సాధించామని.. నేడు 15 శాతం వృద్ధి రేటు సాధిస్తామని సిఎం విశ్వాసం వ్యక్తం చేశారు. దీనికి అనవరమైన ప్రణాళికలు, పాలసీలను ప్రభుత్వం అమలు చేస్తుందని సిఎం తెలిపారు. స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047పై సచివాలయంలో పారిశ్రామిక వేత్తలతో ఏర్పాటైన టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది. విజన్ 2047 లక్ష్యాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై పారిశ్రామిక దిగ్గజాలతో ముఖ్యమంత్రి మేధోమథనం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన విజన్ >>2


సోమవారం స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన జరిగిన బిఎసి సమావేశం దృశ్యం

## జగన్ అసెంబ్లీకి రావాల్సిందే
### రాకపోతే చట్టప్రకారం చర్యలు: స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**విజయవాడ.నవంబరు 11, ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి అసెంబ్లీ సమావేశాలకు రాకుంటే చట్టాలను అనుసరించి చర్యలుంటాయని ఏపీ శాసనసభ స్పీకరు చింతకాయల అయ్యన్న పాత్రుడు స్పష్టం చేసారు.అసెంబ్లీలో తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వలేదని, మైక్ ఇస్తే కట్ చేస్తారని, ఎమ్మెల్యేలాగా రెండు నిమిషాలు మాట్లాడేందుకు అసెంబ్లీకి వెళ్లడం ఎందుకని ఎమ్మెల్యే జగన్ అన్న విషయం తెలిసిందే.
ఈ అంశంపై బిఎసి మీటింగ్‌లో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, సిఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. >>2

12-11pg2exHMNWJQE.qxd:12-11pg2exHMNWJQE.qxd 1/1/02 7:18 AM Page 1




సోమవారం బడ్జెట్ సమర్పించే ముందు పూజలు చేసిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్


వ్యవసాయ బడ్జెట్‌ను సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కు అందజేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

# సంక్షేమానికి పెద్దపీట

>> పయ్యావుల ముగించారు. గత ప్రభుత్వ హయాంలో యువత గంజాయి వాడకం విపరీతంగా పెరిగిపోయిందన్నారు. మాదక ద్రవ్యాలు,పొగాకు వాడకుండా ఉండేందుకు విద్యార్థుల్లో,యువతలో అవగాహన పెంచే సమగ్ర కార్యక్రమాల్లో క్రియాశీలక పాత్ర పోషించేందుకు ఉన్నత విద్యాసంస్థలలో 3,172 యూనిట్లలకు ప్రణాళికలు ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల్లో చదివే 1-12 వ తరగతివిద్యార్థుల తల్లులకు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఆ తర్వాత వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వ్యవసాయ బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టారు. అనంతరం సభను ఎల్లుండికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్‌ను ఆ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సభ ముందు ఉంచారు.ఇక శాసనమండలిలో బడ్జెట్‌ను మంత్రి కొల్లు రవీంద్ర, వ్యవసాయ బడ్జెట్‌ను మంత్రి నారాయణ ప్రవేశపెట్టారు.శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌ను రెండుసార్లు ఆమోదించుకొని నిధులు ఖర్చు చేస్తున్నామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలి ఉన్న కాలం నాలుగు నెలలే. ప్రస్తుత ప్రభుత్వానికి తాను అనుకున్న లక్ష్యాలు సాధించే క్రమంలో డిసెంబర్ నుంచి మార్చి నెలాఖరు వరకు తొలి అడుగులు వేసేందుకే ఈ బడ్జెట్ ఆస్కారం కల్పిస్తుంది పూర్తిస్థాయిలో తన లక్ష్యాలకు అనుగుణంగా అడుగులు వేసేందుకు 2025-26 బడ్జెట్‌ను మాత్రమే లక్ష్యంగా ఎంచుకుంది ఆర్థికశాఖ అధికారులు ప్రభుత్వంలోని కీలక నేతలు చెబుతున్నారు. రహదారులకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించనున్నారు. రాజధాని పనులకు భారీ కేటాయింపులు ఉంటాయి. ఇప్పటికే రాజధానికి అవసరమైన ఆర్థిక సాయానికి అనుమతులు లభించాయి. పోలవరం సహ సాగునీటి ప్రాజెక్టులకు పెద్ద పీట వేస్తున్నారని తెలిసింది. పోలవరానికి ఈ ఆర్థిక సంవత్సరంలోనే రూ.6000 కోట్లు ఇచ్చేందుకు కేంద్రం అంగీకరించింది. మరో 5 సాగునీటి ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం కృషిచేస్తోంది. విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు పంచాయతీరాజ్ (గ్రామీణాభివృద్ధి రంగానికి కేటాయింపులు ఎక్కువగానే ఉంటాయని సమాచారం . మరోవైపు సంక్షేమశాఖలకు ఎన్డీయే ప్రభుత్వం పెద్దపీట వేయనుంది. ఇప్పటికే పింఛన్ల మొత్తం పెంచారు. అన్న క్యాంటీన్లను ప్రారంభించారు. దీపం పథకం కింద ఉచిత సిలిండర్లు ఇస్తున్నారు. కేంద్రం నుంచి వీలైనంత మేర ఎక్కువ నిధులను రాబట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. కేంద్ర ప్రభుత్వ పథకాలకు నిధులు సాధించి వాటికి రాష్ట్రప్రభుత్వ వాటా నిధులను జతచేసి రాష్ట్రంలో అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

కేంద్ర ప్రాయోజిత పథకాలకు కేంద్రం నుంచి రూ.18వేల కోట్ల వరకు సాధించేందుకు ఏర్పాట్లు చేశారు .వాటికి రాష్ట్ర ప్రభుత్వ వాటా కూడా కలిపితే రూ.25వేల కోట్ల నుంచి రూ.30 వేల కోట్ల వరకు ఖర్చు చేసేందుకు వీలుంటుంది. వీటికే బడ్జెట్‌లో ప్రాధాన్యం దక్కనుంది. జగన్ ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌ను రూ.286389.72 కోట్లకు ప్రతిపాదించారు. అందులో తొలి నాలుగు నెలలకు అంటే జులై వరకు రూ.109052.34 కోట్లకు ఆమోదం తీసుకున్నారు.ఆ తర్వాత కూటమి ప్రభుత్వం ఆగస్టు నుంచి నవంబరుతో ముగిసే 8 నెలల కాలానికి రూ.239025.31 కోట్లకు ఆమోదం పొందారు. ఇందులో మొదటి ఆరు నెలల్లోనే అధికారిక లెక్కల ప్రకారం రూ.127637.19 కోట్లు ఖర్చుచేశారు. ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌లో రెవెన్యూ రాబడి రూ.2.05 లక్షల కోట్లని అంచనా వేసినా తొలి ఆరునెలల్లో వచ్చింది రూ.68463 కోట్లు మాత్రమే . ఇప్పటికే ఆర్థిక సంవత్సరంలో ఏడు నెలలు గడిచిపోయాయి. ఈ ఏడు నెలల వాస్తవ ఖర్చు, మిగిలిన ఐదు నెలల అంచనాలు కలిపి బడ్జెట్ రూపొందించాల్సి ఉంది.. శాసనసభలో ఆర్థిక ప్రణాళిక ప్రవేశపెట్టి,మంత్రి పయ్యావుల కేశవ్ వివరణాత్మక ప్రసంగం చేస్తున్నప్పుడు సీఎం చంద్రబాబు ఆయనకు అనుగుణంగా ప్రసంగ పాఠాన్ని పరిశీలించారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆర్థిక మంత్రితో ఆయన ప్రసంగం అనంతరం పక్కనే కూర్చుని పలు అంశాల గురించి ఆరా తీశారు. వ్యవసాయ బడ్జెట్‌పై మంత్రి ప్రసంగం ముగిసిన వెంటనే సభను రెండు రోజుల పాటు వాయిదా వేసారు. తొలి రోజు బడ్జెట్‌పై జరిగిన అసెంబ్లీ సమావేశానికి వైకాంగ్రెస్ పార్టీ సభ్యులు హాజరు కాలేదు.

# జగన్ అసెంబ్లీకి రావాల్సిందే

>> **ఎమ్మెల్యేలందరికీ శిక్షణ తరగతులు :**

జగన్ అసెంబ్లీకి రాకపోతే చట్టం తన పని తాను చేసుకుపోతుందని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. ఈ నెల 22వరకూ అసెంబ్లీ సమావేశాలు జరుగుతాయని, అసెంబ్లీ సమావేశాలు సీరియస్‌గా తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. శనివారం కూడా సభ నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. బిల్లులు, చర్చలకు అనుగుణంగా కొన్ని రోజులు రెండు పూటలా అసెంబ్లీ నిర్వహిస్తామని అన్నారు. 8 బిల్లులతో పాటు ప్రభుత్వ పాలసీలకు ఆమోదం తెలపాలని నిర్ణయించినట్లు స్పీకర్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలు బడ్జెట్‌పై అవగాహన పెంచుకోవాలని 39 శాఖలకు సంబంధించిన ప్రతిపాదనల గురించి తెలుసుకోవాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు సూచించారు. ఎమ్మెల్యేలు బడ్జెట్ పై అధ్యయనం చేసి సభలో చర్చించాలన్నారు. దీనిపై ఎమ్మెల్యేందరికీ శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. ఎమ్మెల్యేలు తమ వెంట అనుచరుల్ని అసెంబ్లీకి తీసుకుని రావటం మానుకోవాలని అన్నారు. అసెంబ్లీ భోజనంపై స్పీకర్ అయ్యన్న పాత్రుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక్క ఎమ్మెల్యే అయినా భోజనం బాగుందని అంటున్నారా అంటూ అధికారులపై మండిపడ్డారు. సభ్యులకు వేరుగా, ఇతరులకు వేరుగా భోజనం పెట్టాలా అంటూ నిలదీశారు. అందరికీ ఒకేలా భోజనం పెట్టాలన్న అధికారులు తెలిపారు. ఒకేలా భోజనం పెడితే తానెందుకు నిలదీస్తానన్న సభాపతి ప్రశ్నించారు. తనకు ఫిర్యాదులు ఎందుకొస్తాయో సమాధానం చెప్పాలని తేల్చి చెప్పారు. అసెంబ్లీ అంటే తమాషా అనుకుంటున్నారా అంటూ అధికారులు, కాంట్రాక్టర్లపై సభాపతి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరి కోసమో అసెంబ్లీ సమావేశాలు ఆగవని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై చర్చించడం సభ్యుల బాధ్యత అని అన్నారు. ఎమ్మెల్యేలు విధిగా అసెంబ్లీకి హాజరై సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. చీఫ్ విప్, విప్‌లను రేపు ఖరారు చేస్తామని చంద్రబాబు తెలిపారు. తాను స్పీకర్‌గా ఉన్న సమయంలో సభలో చంద్రబాబు హుందాతనం చూశానని జనసేన పక్షనేత నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు. కనీసం 15 రోజులైనా అసెంబ్లీ జరగాలని బిజెపి పక్ష నేత విష్ణు కుమార్ రాజు ఆకాంక్షించారు.

# సాగుకు భారీ కేటాయింపులు

>> వడ్డీ లేని రుణాలు, భూసార పరీక్షలకు ప్రాధాన్యమిస్తామని అచ్చెన్న చెప్పారు. రిమోట్ సెన్సింగ్ సాంకేతికతతో భూసార పరీక్షలు నిర్వహిస్తామన్నారు. అలాగే మట్టి నమూనాల కోసం ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తామని అసెంబ్లీ వేదిక వ్యవసాయ మంత్రి ప్రకటించారు. సాగుకు సూక్ష్మ పోషకాలు అందిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం.. వ్యవసాయ రంగానికి నిర్దిష్ట ప్రణాళిక అవసరం అన్నారు మంత్రి. పెట్టుబడి సాయం పెంచి నెల రోజుల్లోనే అందించామని చెప్పారు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి.. లక్ష్యంగా వ్యవసాయ బడ్జెట్ రూపొందించామని మంత్రి తెలిపారు. వ్యవసాయ ఆధారంగా 62 మంది జీవిస్తున్నారని.. 2047 టార్గెట్‌తో తమ ప్రభుత్వం ముందుకెళ్తోందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ బడ్జెట్‌ను సమావేశంలో ప్రవేశపెట్టే ముందు అచ్చెన్న సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లను కలుసుకున్నారు.దగ్గరలోని అంశాలను వారికి వివరించారు.

## కౌన్సిల్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మంత్రి కొల్లు రవీంద్ర

**సచివాలయం,నవంబరు 11,ప్రభాతవార్త :** 2024-25 ఆర్థిక సంవత్సరం సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను మండలి ఛైర్మన్ మోషేన్‌రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర ప్రవేశపెట్టారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తొలిసారిగా ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర సంక్షేమానికి పెద్దపీట వేశాలా రూపొందించిన విషయాలను మంత్రి తెలియజేశారు. బీసీల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రూపకల్పన చేసినట్లు మంత్రి చదివారు. గంట పాటు కొనసాగిన ప్రసంగంలో ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా నిధులు కేటాయింపు జరిగినట్లు వివరించారు.అనంతరం రాష్ట్ర వ్యవసాయ బడ్జెట్‌ను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ప్రవేశపెడుతూ అన్నదాతలను ఆదుకునే దిశగా గతంలో ఎన్నడూ లేనట్టుగా వ్యవసాయరంగానికి పెద్దపీట వేసినట్లు మంత్రి ప్రసంగంలో చదివి వినిపించారు.

## 2024-25 ఆర్థిక ప్రణాళికకు కేబినెట్ ఆమోదం

**విజయవాడ,నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శాసనసభలోని ముఖ్యమంత్రి ఛాంబర్‌లో మంత్రివర్గ సమావేశం నిర్వహించారు. ఇందులో 2024-25 వార్షిక బడ్జెట్‌కు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కేబినెట్ భేటీ ముగిసింది. అనంతరం అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. అంతకుముందు గుంటూరు జిల్లాలోని వెంకటపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి చంద్రబాబు నాయుడు నాయుడు నివాళి అర్పించారు. మంత్రులు నారా లోకేష్, పార్థసారథి, నారాయణ, కొండపల్లి శ్రీనివాస్, సవిత, టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళి అర్పించారు. రాజధాని అమరావతి రైతులను నారా లోకేశ్ ఆప్యాయంగా పలకరించారు. అమరావతి ఉద్యమంలో కీలక పాత్ర పోషించారంటూ రైతులను అభినందించారు. సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చే దిశగా బడ్జెట్ ఉంటుందని తెలుగుదేశం నేతలు తెలిపారు. ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలపై చర్చించేందుకైనా దమ్ముంటే ఎమ్మెల్యే జగన్ అసెంబ్లీకి రావాలంటూ ఆ పార్టీ నేతలు సవాల్ చేశారు.

# మైనారిటీ సంక్షేమానికి కట్టుబడిఉన్నాం


అబుల్ కలాం ఆజాద్ జయంత్రి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి ఫరూక్

>>ద్ధికి, విద్యా పరంగా సైన్స్ అండ్ టెక్నాలజీ పరంగా ఉపాధి కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ విద్యా రంగంలో దేశానికి అబుల్ కలాం ఆజాద్ చేసిన త్యాగాలు, చేసిన సేవలు మరచిపోలేమన్నారు. స్వాతంత్ర పోరాటంలో ఆయన చేసిన త్యాగాలు ఫలితమే మనం స్వేచ్ఛగా ఊపిరి తీసుకోగలుగుతున్నామన్నారు.. అలాంటి మహనీయుని సేవలు అద్వితీయమని వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి ఆయన చూపిన బాటలో పయనించడమేనన్నారు. దేశంలో పేదలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.. మైనార్టీల్లోని పేదలకు మరింత చేయూత అందించాల్సిన అవసరం ఉందన్నారు. గుంటూరు తూర్పు శాసనసభ్యులు మహ్మద్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ మైనార్టీల హక్కుల కోసం ఆలోచించే ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని ప్రభుత్వం అని అన్నారు. భారత దేశంలో ముస్లిం మైనార్టీ హక్కుల కోసం పనిచేసిన వ్యక్తి, దేశానికి విద్యా శాఖ మంత్రిగా పనిచేసిన వ్యక్తి భారత రత్న అబుల్ కలాం ఆజాద్ అని అన్నారు. మదనపల్లి శాసనసభ్యులు షాజుద్దీన్ మాట్లాడుతూ ముస్లింల సంక్షేమానికి అవిరళ కృషి చేసిన వ్యక్తి ఆజాద్ అని కొనియాడారు. మైనార్టీల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. తొలుత ఆజాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారుఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ మోలానా ముస్తాక్ అహ్మద్, నాయకులు, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి కె. హర్షవర్ధన్, కమిషనర్ సిహెచ్. శ్రీధర్, మైనార్టీ వర్గాల మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 11/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:20
1st Prize Rs.100000/- 934390
2nd Prize Rs.7000/- 73948
3rd Prize Rs.3500/-
13672 26084 32606 41388 50622
61697 65735 72322 72947 89936
4th Prize Rs.200/-
1424 1658 1891 2972 3941
4011 4205 7996 8147 8575
5th Prize Rs.100/-
1794 1799 2304 3298 4816
6503 6840 8458 8774 9188
6th Prize Rs.50/-
0091 2058 3495 4854 6590 8661
0125 2226 3585 4864 6766 8812
0172 2342 3602 4969 6931 8867
0656 2423 3636 5159 6945 9062
0699 2443 3854 5197 7058 9157
0784 2494 3880 5203 7290 9225
0893 2568 3922 5349 7363 9291
0994 2576 3937 5427 7416 9296
1084 2608 4012 5435 7465 9311
1088 2685 4305 5455 7729 9320
1224 2763 4393 5717 7738 9322
1453 2798 4419 5897 7967 9517
1663 2906 4467 5952 8104 9539
1682 3217 4643 6101 8195 9824
1803 3236 4661 6129 8276 9945
1839 3386 4696 6423 8306
2030 3393 4850 6449 8652

SINGAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 383902
2nd Prize Rs.7000/- 16769
3rd Prize Rs.3500/-
30405 34717 35170 64161 71033
74271 75977 84876 88765 95956
4th Prize Rs.200/-
2586 2950 2985 3357 3519
3946 5934 7603 7749 9692
5th Prize Rs.100/-
0051 3030 4258 5615 5999
6577 6724 7205 7803 8231
6th Prize Rs.50/-
0298 2668 4016 5842 6896 8418
0635 2848 4074 5911 6903 8469
0745 2925 4152 5933 6921 8481
0917 3008 4253 5969 6961 8592
1207 3084 4296 6140 7163 8635
1418 3151 4377 6279 7236 8659
1437 3156 4850 6379 7314 8948
1480 3256 4921 6427 7588 8974
1542 3347 5051 6430 7632 8981
1713 3416 5169 6461 7659 9095
1881 3528 5193 6527 7762 9211
1931 3582 5251 6590 7771 9387
2035 3595 5299 6631 7795 9399
2069 3754 5470 6640 8072 9729
2163 3920 5542 6660 8193 9784
2457 3998 5549 6822 8304
2488 4002 5811 6867 8402

KUIL SERIES Dr No:20
1st Prize Rs.100000/- 675716
2nd Prize Rs.7000/- 08635
3rd Prize Rs.3500/-
06880 10196 12434 56316 63696
66756 77523 88712 94365 97443
4th Prize Rs.200/-
0177 0303 4004 6030 6188
6835 7215 7339 7959 8933
5th Prize Rs.100/-
1344 1799 3427 3644 3838
5272 5372 8489 8688 8965
6th Prize Rs.50/-
0065 1165 2965 4794 5522 7117
0070 1188 3014 4799 5635 7230
0075 1232 3175 4802 5685 7407
0115 1245 3203 4972 5911 7760
0116 1369 3508 4981 5921 7875
0129 1454 3640 5022 5963 7919
0134 1916 3670 5026 6020 7949
0374 1943 3795 5063 6268 8143
0377 2023 3891 5070 6314 8447
0429 2114 4048 5073 6393 8524
0530 2212 4062 5236 6648 8738
0594 2273 4172 5402 6809 8755
0636 2306 4254 5432 6815 8878
0647 2661 4587 5445 6869 9243
0663 2763 4595 5488 6889 9278
1133 2775 4612 5494 6915
1164 2816 4689 5521 6984

ROSA SERIES Dr No:20
1st Prize Rs.100000/- 291332
2nd Prize Rs.7000/- 81801
3rd Prize Rs.3500/-
08321 30607 40541 42372 57352
59582 73379 80262 82110 90342
4th Prize Rs.200/-
0245 0600 1522 3044 3743
4133 5927 6590 8155 8932
5th Prize Rs.100/-
0008 0443 2170 3058 3463
4250 5259 8160 8264 8942
6th Prize Rs.50/-
0138 1498 3096 4082 6654 8485
0225 1597 3140 4294 6668 8522
0265 1747 3174 4891 6742 8535
0353 1823 3252 4911 6787 8662
0453 1854 3455 4959 7147 8683
0498 1899 3473 5119 7183 8756
0596 2066 3496 5230 7205 9060
0694 2125 3544 5336 7237 9082
0706 2207 3572 5383 7421 9093
0712 2251 3603 5474 7439 9141
0928 2422 3665 5611 7574 9515
0953 2461 3707 5682 7641 9842
0980 2470 3799 5683 7821 9849
1292 2502 3917 5763 7857 9883
1346 2720 3954 6119 8136 9978
1357 2802 3998 6352 8318
1370 2949 4027 6459 8425

DEAR SERIES Dr No:20
1st Prize Rs.100000/- 799550
2nd Prize Rs.7000/- 09584
3rd Prize Rs.3500/-
32289 40163 40261 55988 87018
92966 93009 94650 97712 99803
4th Prize Rs.200/-
0531 1956 2394 3904 4159
6166 6219 6602 6701 8042
5th Prize Rs.100/-
1065 2300 2565 4281 5293
6518 7498 7567 7705 9758
6th Prize Rs.50/-
0103 1898 4507 5894 6948 8716
0376 1935 4513 5930 7027 8722
0429 2202 4618 5964 7112 8801
0541 2220 4638 6045 7209 8882
0738 2487 4822 6162 7637 9010
0745 2514 4841 6178 7700 9055
0837 2569 4929 6321 7727 9214
1031 3064 4972 6400 7767 9284
1038 3075 5010 6402 7925 9529
1042 3577 5051 6408 7953 9546
1143 3609 5238 6443 8022 9580
1298 3864 5507 6513 8068 9619
1487 4009 5555 6638 8086 9665
1583 4086 5654 6764 8298 9714
1673 4088 5703 6779 8419 9798
1694 4137 5771 6821 8449
1729 4140 5840 6891 8702

THANGAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 361426
2nd Prize Rs.7000/- 51859
3rd Prize Rs.3500/-
06286 08938 19138 37518 47440
58898 59772 61614 69246 94945
4th Prize Rs.200/-
2476 3823 5214 5588 8105
8328 9527 9603 9780 9832
5th Prize Rs.100/-
3932 3969 4553 5078 5187
7082 7228 8681 8683 9975
6th Prize Rs.50/-
0060 1884 3836 5691 7530 8721
0258 2026 3851 5786 7618 8742
0333 2709 4253 5846 7626 8923
0468 2903 4288 5918 7753 9008
0597 2948 4620 6016 7821 9034
0827 3017 4670 6384 7886 9080
0987 3061 4786 6400 7911 9285
1037 3122 4862 6417 7963 9368
1077 3143 5084 6450 7966 9378
1082 3219 5123 6488 7968 9410
1188 3248 5256 6524 8040 9508
1191 3289 5382 6758 8260 9695
1283 3291 5390 6907 8295 9723
1287 3307 5429 6920 8510 9777
1540 3318 5539 7338 8625 9977
1706 3449 5583 7426 8660
1719 3818 5613 7459 8684

THE GOVERNMENT OF BODOLAND
Results of 11/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:20
1st Prize Rs.100000/- 775251
2nd Prize Rs.7000/- 99155
3rd Prize Rs.3500/-
00152 02639 20881 38951 46177
51668 52458 55110 57476 84837
4th Prize Rs.200/-
0705 1903 2510 3674 5541
5543 5623 6559 7426 9082
5th Prize Rs.100/-
0349 1761 2383 3679 6133
6384 7139 7775 8365 9989
6th Prize Rs.50/-
0328 2005 3113 4046 6558 8336
0340 2092 3144 4086 6652 8537
0601 2112 3146 4232 6762 8602
0813 2134 3206 4592 6907 8645
0903 2202 3223 4872 6978 8726
1110 2230 3259 4908 7171 8737
1157 2237 3369 5013 7451 8842
1239 2278 3378 5305 7481 8894
1297 2499 3409 5335 7658 8958
1329 2609 3527 5545 7892 9211
1467 2630 3648 5642 7993 9218
1521 2683 3730 5864 8066 9557
1561 2734 3872 6007 8119 9637
1744 2838 3895 6188 8129 9810
1768 2864 3940 6232 8162 9910
1782 2971 3958 6335 8208
1941 3078 3969 6372 8284

NALLANERAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 862298
2nd Prize Rs.7000/- 39651
3rd Prize Rs.3500/-
08777 22131 24644 24739 25840
46642 60856 63787 64894 98062
4th Prize Rs.200/-
0807 3060 3476 3968 4646
4800 6879 8084 8137 9344
5th Prize Rs.100/-
3611 4030 4276 4848 5870
6378 6948 8409 9049 9290
6th Prize Rs.50/-
0299 1778 2716 4839 6919 8874
0720 1820 2811 4908 6937 8878
0782 1875 2989 5128 7015 8894
0835 1936 3034 5348 7046 8955
1073 1946 3103 5374 7151 8984
1079 1977 3377 5569 7211 9095
1096 2053 3404 5638 7423 9207
1114 2061 3676 5706 7769 9214
1348 2074 3687 5719 8107 9217
1350 2101 3770 5814 8120 9281
1384 2147 3881 5827 8193 9571
1583 2270 4011 5958 8218 9578
1624 2383 4088 6300 8519 9684
1633 2399 4340 6316 8611 9795
1715 2405 4367 6713 8657 9874
1735 2541 4651 6750 8808
1756 2605 4802 6826 8856

KUMARAN SERIES Dr No:20
1st Prize Rs.100000/- 632323
2nd Prize Rs.7000/- 26375
3rd Prize Rs.3500/-
02476 22202 30265 31388 46988
51119 52743 94583 94623 96570
4th Prize Rs.200/-
3507 4444 4575 4617 5550
5995 7130 7773 8870 9335
5th Prize Rs.100/-
1606 2808 3720 5214 6957
8740 8983 9281 9647 9777
6th Prize Rs.50/-
0056 1949 3250 4942 6428 8694
0125 2158 3376 4962 6447 8907
0391 2210 3514 4972 6615 9071
0417 2299 3560 5013 6655 9213
0481 2321 3617 5162 6779 9290
0590 2327 3651 5163 6960 9301
0653 2352 3895 5247 7112 9312
0759 2386 4076 5281 7379 9354
0925 2537 4107 5316 7486 9443
1113 2790 4116 5344 7507 9503
1183 2886 4138 5395 7685 9518
1184 2894 4152 5519 8126 9695
1453 2995 4225 5566 8471 9815
1469 3008 4414 5733 8477 9896
1539 3047 4513 5737 8547 9912
1559 3069 4640 6213 8549
1709 3176 4807 6225 8599

VISHNU SERIES Dr No:20
1st Prize Rs.100000/- 745904
2nd Prize Rs.7000/- 34154
3rd Prize Rs.3500/-
13070 21261 22875 25246 42060
47591 63375 80033 96167 96913
4th Prize Rs.200/-
0311 1252 1620 2261 3067
5095 5511 6296 6870 8760
5th Prize Rs.100/-
0569 1117 3505 3564 4251
6023 6624 6924 7483 9694
6th Prize Rs.50/-
0287 1643 3443 4552 7081 9050
0313 1753 3481 4646 7092 9172
0322 1787 3506 4665 7140 9175
0342 2009 3634 4814 7163 9186
0408 2196 3716 4854 7213 9226
0487 2654 3745 5099 7467 9233
0539 2787 3801 6251 7769 9381
0580 2922 3807 6313 8008 9486
0586 2999 3870 6381 8030 9524
0659 3005 3896 6450 8064 9617
0688 3044 3970 6485 8223 9628
1189 3055 4194 6537 8595 9704
1220 3122 4217 6642 8609 9803
1482 3128 4233 6818 8656 9868
1540 3232 4327 6937 8676 9893
1566 3282 4513 7002 8919
1583 3412 4542 7068 9039

SWARNALAXMI SERIES Dr No:20
1st Prize Rs.100000/- 237418
2nd Prize Rs.7000/- 72218
3rd Prize Rs.3500/-
15640 26801 37900 48475 59804
61747 72776 83120 83677 94494
4th Prize Rs.200/-
0848 2673 2860 2923 3212
4101 5055 6667 6900 7557
5th Prize Rs.100/-
0354 3032 6010 6117 7222
8181 8204 8404 9063 9130
6th Prize Rs.50/-
0002 1624 3133 4827 6461 8815
0018 1656 3168 5054 6748 8818
0035 1685 3179 5140 6773 8850
0038 1740 3186 5142 6996 8880
0157 1804 3241 5207 7159 9010
0178 1841 3279 5272 7606 9293
0260 1898 3299 5412 7625 9312
0500 1950 3389 5552 7659 9421
0544 1961 3401 5632 7749 9458
0564 2052 3644 5684 7804 9506
0671 2249 3888 5779 7910 9634
1101 2427 3911 5950 7918 9670
1236 2451 4031 5965 8190 9726
1424 2626 4168 6034 8266 9761
1435 2678 4397 6053 8377 9914
1588 2840 4554 6156 8479
1608 2940 4758 6366 8710

LION SERIES Dr No:20
1st Prize Rs.100000/- 647239
2nd Prize Rs.7000/- 93539
3rd Prize Rs.3500/-
14191 14582 25541 25773 36879
58181 58694 69640 82621 93682
4th Prize Rs.200/-
0004 0342 0900 2169 3100
4224 6497 7299 8473 9124
5th Prize Rs.100/-
0819 0972 1290 2066 3092
3632 6637 8204 8329 9670
6th Prize Rs.50/-
0090 1878 3675 5570 6592 8358
0203 1963 3717 5597 6699 8454
0277 1984 3916 5644 6824 8665
0360 2037 4032 5700 7092 8743
0437 2289 4287 5721 7105 8760
0534 2342 4391 6024 7178 8827
0673 2394 4466 6094 7227 8982
0975 2410 4600 6152 7561 9010
1012 2539 4718 6157 7745 9249
1039 2603 4768 6223 7756 9374
1129 2823 4778 6224 7781 9463
1196 2866 4823 6319 7875 9661
1213 3057 4887 6336 7936 9700
1313 3104 5105 6366 7981 9803
1444 3108 5116 6392 8027 9922
1508 3144 5162 6553 8278
1725 3169 5569 6560 8289

# కొత్త సిజెఐగా ప్రమాణం

>>జస్టిస్ డివై చంద్రచూడ్ కూడా పాల్గొన్నారు. అయితే సంజీవ్‌ఖన్నాకు 2025 మే 13వ తేదీవరకూ మాత్రమే పదవీకాలం ఉంది. అంటే కేవలం ఆరునెలలపైచిలుకు కాలానికిమాత్రమే ఆయన ప్రధాన న్యాయ మూర్తిగా వ్యవహరిస్తారు. సుప్రీంకోర్టులో అనేకకీలక తీర్పులు వెలువరించిన బెంచ్‌లపై న్యాయమూర్తిగా కూడా పనిచేసారు. ఎలక్టోరల్ బాండ్లు, 370వ అధికరణం రద్దు వంటివి వాటిలో కొన్ని మాత్రమే. ఆదివారం పదవీవిరమణచేసిన జస్టిస్ డివై చంద్రచూడ్ స్థానంలో ఆయన పదోన్నతిపై నియమితులయ్యారు. గతనెల 17వ తేదీనే చంద్రచూడ్ ఆనాడు సంజీవ్‌ఖన్నాపేరును ప్రభుత్వానికి సిఫారసుచేసారు. సోమవారం నుంచే ఆయన తన పదవీబాధ్యతలను ప్రారంభించారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ఆయన అభివందనాలు తెలిపారు. కోర్టురూమ్ హాలులో ఆయన్ను అభినందించేందుకు ఇతర న్యాయమూర్తులతో పాటు సీనియర్ న్యాయవాదులు, బార్‌కౌన్సిల్, బార్ అసోసియేషన్ సభ్యులు అనేకమంది వచ్చారు. సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి మాట్లాడుతూ ఆయన పదవీకాలం సంతృప్తికరంగా సాగాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. ఒకరోజుకు సంబంధించి లిస్ట్ అవుతున్న కేసుల విషయమై బార్ ప్రతినిధి ఒకరు లేవనెత్తగా సిజెఐమాట్లాడుతూ తనదృష్టికిసైతం వచ్చిందని, కచ్చితంగా పరిశీలనచేసి న్యాయం చేస్తానన్నారు.

బార్‌కౌన్సిల్‌లో జస్టిస్ ఖన్నా 1983లో ఎన్‌రోల్ అయ్యారు. ఢిల్లీ జిల్లాకోర్టుల్లోప్రాక్టీసు అనంతరం హైకోర్టు, ట్రిబ్యునళ్ల కేసులకు కూడా హాజరయ్యారు. రాజ్యాంగ న్యాయసూత్రాలు, ప్రత్యక్ష పన్నులు, మధ్యవర్తిత్వం, వాణిజ్యపరమైన కేసులు, కంపెనీ లా, భూసంబంధిత చట్టాలపై ఆయన ఎక్కువ కేసులు వాదించారు. అలాగే వాతావరణ కాలుష్య చట్టాలు, వైద్య నిర్లక్ష్యానికి సంబంధించిన కేసుల్లోను న్యాయవాదిగా వ్యవహరించారు. ఢిల్లీహైకోర్టులో అదనపు పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌గా అనేక క్రిమినల్‌కేసులు వాదించారు. కొన్ని కేసులకు కోర్టు నియమించిన అమికస్ క్యూరీగా కూడా పనిచేసారు. ఆదాయపు పన్నుశాఖకు ఢిల్లీ హైకోర్టులో సీనియర్ స్థాయీ సంఘ కౌన్సెల్‌గాపనిచేసారు. 2004లో నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ సివిల్‌కేసులకు స్థాయీసంఘ ప్రతినిధిగా వ్యవహరించారు. ఢిల్లీహైకోర్టుకు అదనపు జడ్జిగా 2005లో పనిచేసారు. ఆ తర్వాత పర్మనెంట్ న్యాయమూర్తి అయ్యారు. ఢిల్లీ జుడిషియల్ అకాడమీ, ఢిల్లీ అంతర్జాతీయ మధ్యవర్తిత్వ కేంద్రం, జిల్లా కోర్టు మధ్యవర్తిత్వ కేంద్రాల్లో అనేక కేసుల్లో వాదించారు. జస్టిస్ ఖన్నా సర్వోన్నత న్యాయ స్థానంలో కూడా అనేక కీలక తీర్పులు వెలువరించారు. అరవింద్‌కేజ్రీవాల్‌కు తాత్కాలిక బెయిల్‌మంజూరులో ఆయన జారీచేసిన ఉత్తర్వులు సహచర న్యాయమూర్తులు, న్యాయవాదులు కూడా హర్షం ప్రకటించారు. 1960 మే 14వ తేదీ జన్మించిన ఖన్నా ఢిల్లీయూనివర్సిటీ క్యాంపస్ కళాశాలలో చదివారు. పట్టభద్రుడయిన తర్వాత బార్ కౌన్సిల్ ఢిల్లీలో 1983లో ఎన్‌రోల్ అయ్యారు. సుప్రీంకోర్టుకు ఆనాడు జస్టిస్ రంజన్‌గగోయ్ సిఫారసులతో న్యాయమూఐర్తిగా 2019లో నియమితులయ్యారు. అలాగే ఖన్నా మొత్తం 117 తీర్పులు వెలువరించారు. 456 బెంచ్‌ల్లో ప్రాతినిధ్యం వహించారు. క్రిమినల్‌కేసుల్లోనే ఎక్కువ తీర్పులు ఇచ్చారు.

# సంపద సృష్టికి ప్రణాళికలు

>> 2047పై ఏర్పాటైన టాస్క్ ఫోర్స్ తొలి సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. టాస్క్ ఫోర్స్ కమిటీ ఛైర్మన్‌గా సిఎం చంద్రబాబు, కో ఛైర్మన్‌గా టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ ఉన్నారు. సచివాలయంలో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశానికి రాష్ట్ర మంత్రులు టిజి భరత్, నారా లోకేష్, బిసి జనార్దన్‌రెడ్డి,కొండపల్లి శ్రీనివాస్, సీఐఐ ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పారిశ్రామిక రంగ ప్రముఖులు హాజరయ్యారు. విజన్ 2047పై ప్రభుత్వ ఆలోచనలు, పాలసీలను చంద్రబాబు వారితో పంచుకున్నారు. వివిధ రంగాల్లో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పారిశ్రామిక వేత్తల అభిప్రాయాలు, సలహాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఉత్తమ పాలసీలపై తన ఆలోచనలు, అనుభవాలు చెప్పారు. 'ఇప్పుడు టెక్నాలజీ మరింత అడ్వాన్స్‌గా ఉంది. దీన్ని మనం సద్వినియోగం చేసుకోవాలి. యువతకు అవకాశాలు కల్పిస్తే తిరుగులేని ఫలితాలు వస్తాయి. ఏపిలో సహజ వనరులు, మానవ వనరులు, మౌలిక సదుపాయాలు, హైవేలు, ఎయిర్ పోర్టులు ఉన్నాయి.

కొత్త ఆవిష్కరణలకు, కొత్త ఆలోచనలకు మేం వేదికగా ఉండాలి అనుకుంటున్నాం. నాడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడాం....ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడుతున్నాం" అని సిఎం అన్నారు. నాడు ప్రతి ఇంటి నుంచి ఒక ఐటీ ఉద్యోగి ఉండాలనే లక్ష్యంతో పని చేశామని....నేడు ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామిక వేత్త ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుడులుకు అవసరమైన భూములు, నీళ్లు, మానవ వనరులు అందుబాటులో ఉన్నాయని...వీటికి తోడు బెస్ట్ పాలసీలు కూడా ప్రకటించామని సిఎం తెలిపారు. వీటి ద్వారా పారిశ్రామిక రంగంలో ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ చంద్రశేఖరన్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, జిఎంఆర్ గ్రూప్ ఛైర్మన్ జి.ఎం రావు, ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్.ఎన్ సుబ్రహ్మణ్యన్, టీవీఎస్ కంపెనీ ఛైర్మన్ వేణు శ్రీనివాసన్, అపోలో ప్రతినిధి ప్రీతారెడ్డి, పిరమల్ గ్రూప్ ఛైర్మన్ అజయ్ పిరమల్, రెడ్డీ ల్యాబరేటరీస్ ఛైర్మన్ సతీష్ రెడ్డితో పాటు పలు ప్రఖ్యాత కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 12-11-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
ఏకాదశి సా.4.05
పూర్వాభాద్ర ఉ.7.51,ఉత్తరభాద్ర తె.5.40
వర్జ్యం : సా.4.35-6.02
దు.ఉ.8.35-9.20, 2) రా.10.14-10.59
శుభసమయం : ఉ.7.00-8.00,
2) సా.6.20-7.15
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** బంధువులనుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**వృషభం :** రుణాలు తీరి ఊపిరిపీల్చుకుంటారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**మిథునం:** అందరిలోనూ గుర్తింపు రాగలదు. దూరప్రాంతాలనుండి కీలక సమాచారం అందుతుంది.

**కర్కాటకం:**పట్టుదలతో ముందుకు సాగుతారు. ఎంతటివారినైనా ఆకట్టుకొని ముందుకుసాగుతారు.

**సింహం:** రాజకీయ, పారిశ్రామిక రంగాలవారికి ప్రభుత్వరంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**కన్య :** క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**వృశ్చికం:** కోర్టుకేసుల నుండి బయట పడతారు. పెట్టుబడులకు అనుకూలమైన కాలం, వస్తులాభం.

**ధనుస్సు:** సంతానానికి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. పట్టుదలతో ముందుకు సాగుతారు.

**మకరం:** బంధువులను కలిసి కష్ట సుఖాలను పంచుకొంటారు. దూర ప్రాంతాలనుండి అరుదైన ఆహ్వానాలు.

**కుంభం:** అనూహ్యమైన అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి.

**మీనం :** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. ఇంటాబయటా మీదే పైచేయిగా వుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రతి పక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగుపెడతాననడం జగన్ అవివేకం: వైఎస్ షర్మిల

**విజయవాడ,నవంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి జరుగుతున్నాయి. ఈ సమావేశాలకు వైకాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ సభకు హాజరుకాలేదు.ఈ వ్యవహారంపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల తీవ్రస్థాయిలో స్పందించారు. జగన్ తీరు చూస్తుంటే అత్త మీద కోపం దుత్త మీద చూపించినట్టుందని ఘాటుగా విమర్శించారు. జనం మీకు ఓట్లేసి మిమ్మల్ని గెలిపించింది ఎందుకు? అసెంబ్లీ సమావేశాలు ఎగ్గొట్టడానికా? అంటూ మండిపడ్డారు. ప్రజలు మీకు ఓట్లేసింది... అసెంబ్లీ మీద అలగడానికో, మైకు ఇస్తేనే సభకు పోతానని మారాం చేయడానికో కాదు! మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపించింది... ఇంట్లో కూర్చుని సొంత మైకుల్లో మాట్లాడేందుకు కాదు! మీ స్వయంకృతాపరాధమే మిమ్మల్ని ప్రతిపక్షానికి దూరం చేసింది. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగుపెడతాననడం మీ అవివేకానికి, మీ అజ్ఞానానికి నిదర్శనం" అంటూ జగన్ ను దుయ్యబట్టారు. అసెంబ్లీ అనేది ప్రజాస్వామ్య దేవాలయం అని, ప్రజల పట్ల, ప్రజా సమస్యల పట్ల అధికార పక్షాన్ని నిలదీసేందుకు ప్రజలు ఇచ్చే గొప్ప అవకాశం అని షర్మిల వివరించారు. "కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు దిక్కు లేదు. మేనిఫెస్టోలో చెప్పిన హామీలు అమలు కావడంలేదు. రాష్ట్రంలో మహిళలపై దాడులు ఆగడంలేదు. శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోంది. ఇసుక మాఫియా రాజ్యమేలుతోంది. బెల్టు షాపుల దందా అరికట్టడంలేదు. ఐదు నెలలు గడుస్తున్నా ఒక్క ఉద్యోగం భర్తీ కాలేదు. ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీసే అవకాశాన్ని ప్రజలు వైసీపీకి ఇస్తే , ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తామనడం సిగ్గుచేటు.1994లో కాంగ్రెస్ పార్టీకి కేవలం 26 సీట్లే వచ్చాయి. అయినప్పటికీ విపక్ష హోదా కావాలని మారాం చేయలేదు.

## మౌలానా అబుల్ కలామ్ ఆజాద్‌కు సిఎం చంద్రబాబు నివాళి

**విజయవాడ నవంబర్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశం విద్యావ్యవస్థ అత్యంత శక్తివంతంగా చేసిన ఘనత దివంగత విద్యామంత్రి మౌలానా అబుల్ కలామ్ అజాద్‌దని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు.ఆయన జయంతి సందర్భంగా అసెంబ్లీలో దివంగత మౌలానా అబుల్ కలామ్ అజాద్ చిత్రపటానికిపూలమాల వేసి నివాళులు అర్పించారు,. స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ , మంత్రులు అజాద్‌కు నివాళి అర్పించారు.,

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ అజాద్ జయంతిని విద్యాదినంగా జరుపుకుంటున్నామన్నారు.అజాద్ ఆశయాలకు అంతర్జాతీయంగా విద్యారంగంలో మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామన్నారు.

# ఇది ప్రజా రంజక బడ్జెట్



అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతున్న సమాచార శాఖ మంత్రి కె.పార్థసారధి

## - గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల మంత్రి కె.పార్థసారధి

**సచివాలయం,నవంబర్ 11, ప్రభాతవార్త :** ఆర్థిక సంవత్సరానికి గాను కూటమి ప్రభుత్వం ప్రజా రంజక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని సమాచార శాఖ మంత్రి కె.పార్ధసారధి తెలిపారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..ఎన్ని ఇబ్బందులున్నా,రాష్ట్రం ఆర్థికంగా ఛిద్రమైనా కూడా ఎంతో అనుభవజ్ఞులైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రవేశపెట్టారు.ప్రజలు ఎంతో విశ్వాసంతో,పూర్తిగా ఛిద్రమైన రాష్ట్రాన్ని పట్టాలెక్కిస్తారనే నమ్మకంతో ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఘనవిజయం అందించారు.గత ప్రభుత్వం పూర్తిగా అధికార దుర్వినియోగానికి పాల్పడడమే కాకుండా వ్యవస్థలన్నింటిని నాశనం చేసింది.గత ఐదేళ్ళలో వ్యక్తికోసం పరిపాలనా? ప్రజల కోసం పరిపాలన? అన్నట్లు పరిస్థితులు కనిపించిన వైనం.రాష్ట్ర ఆర్థిక వనరులను,కేంద్ర ప్రభుత్వ నిధులను,సహజ వనరులను దారి మళ్లించారు.గత ప్రభుత్వంలో ఎక్సైజ్,ఇసుక పాలసీలు పూర్తిగా లోపభూయిష్టం,గత ప్రభుత్వం వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. ఈ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చినవి,ఇవ్వనివి కూడా ఈ ఐదు నెలల్లోనే అమలు చేసి చూపిస్తుంది.ఎన్టీఆర్ భరోసా పథకం కింద రూ.3వేల పెన్షన్ రూ.4వేలకు పెంచడం జరిగింది.వికలాంగుల పెన్షన్ కూడా రూ.10వేల దాకా పెంచడం జరిగింది.పెన్షన్ పెంచడానికి గత ప్రభుత్వం నాలుగున్నరేళ్ళు తీసుకుంటే కూటమి ప్రభుత్వం ఒక నెలలో పెంచి చూపించింది.పెన్షన్ల కోసం ప్రస్తుతం నెలకు రూ.4400కోట్లు ఖర్చు చేస్తున్నారు. రూ.840కోట్లతో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. రైతులకు గత ప్రభుత్వం రూ.1647కోట్లు ఎగ్గొడితే ఈ ప్రభుత్వం పూర్తిగా చెల్లించింది. కూటమి ప్రభుత్వం ఈ బడ్జెట్లో 2లక్షల 94వేల కోట్ల ఆదాయాన్ని చూపించడం జరిగింది.సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనం పథకానికి రూ.6000కోట్లకు పైగా,అన్నదాత సుఖీభవ కు రూ.1000కోట్లకు పైగా నిధులు కేటాయించడం జరిగింది.ఈ ఏడాదిలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలు చేయడం జరుగుతుంది. సబ్‌ప్లాన్‌లో భాగంగా ఈ బడ్జెట్‌లో షెడ్యూల్ కులాలు, తెగలకు,వెనుకబడిన తరగతులు మరియు అల్పసంఖ్యాక వర్గాలకు కూడా నిధులు కేటాయించడం జరిగింది.గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నమైందే.

# తిరుమల సమాచారం


## భక్తులకు సేవచేయడం అదృష్టం

### -టిటిడి బోర్డులో ఎక్స్ అఫిషియోసభ్యుడు సత్యనారాయణ



**తిరుమల,నవంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వచ్చే భక్తులకు తనవంతుగా సేవలందించే భాగ్యం కలగడం అదృష్టంగా భావిస్తున్నట్లు రాష్ట్రదేవాదాయశాఖ కార్యదర్శి, కమిషనర్ ఎస్.సత్యనారాయణ తెలిపారు. స్వామిచెంత సేవకుడిగా సేవచేసే అవకాశం రావడం ఆనందంగా ఉందన్నారు. దేవాదాయశాఖ కార్యదర్శి హోదాలో ఉన్న సత్యనారాయణ టిటిడి ధర్మకర్తలమండలి ఎక్స్ అఫిషియో సభ్యుడుగా సోమవారం ఉదయం ప్రమాణస్వీకారం చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఆయన కుటుంబసభ్యులతో కలసి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. ఆలయ పండితులు వేదాశీర్వచనం చేశారు. అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## విద్యుత్‌విభాగంలో ఆయుధపూజలు



**తిరుమల,నవంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం తిరుమలకు వస్తున్న లక్షలాది మంది భక్తులకు ఇతోధిక సేవలం దించంలో విద్యుత్ విభాగం ఒకటని, విద్యుత్ ఉద్యోగులు, సిబ్బందిపై స్వామివారి ఆశీస్సులుండాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి తెలిపారు. గోగర్భమ్‌డ్యామ్ సమీపంలోని టిటిడి విద్యుత్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఆయుధపూజ జరిగింది. తిరుమలలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరాలో సిబ్బంది పనితీరు అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్, ట్రాన్స్ఫర్మర్లు, ఇతర విద్యుత్ పరికరాలకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఒ ఆశాజ్యోతి, డిఇ చంద్రశేఖర్, డిఇ వాణి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల రంగంలో పోటీ చేస్తున్న కార్మిక సంఘాలు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 11,ప్రభాతవార్త** రానున్న డిసెంబరు 4,5,6వ తేదీల్లో జరగబోయే రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో సోమవారం నామినేషన్‌ల పరిశీలన ప్రక్రియ అనంతరం పోటీ చేసేందుకు అర్హత సాధించిన కార్మిక సంఘాల వివరాలను దక్షిణ మధ్య రైల్వే ఎన్నికల అధికారి ఆర్ మోహన్‌రాజా ప్రకటించారు. ఈ ఎన్నికల నామినేషన్ల గడువు అక్టోబరు 25తో ముగిసింది. సోమవారం(11-11-2024) నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పూర్తి చేసిన ఎన్నికల యంత్రాంగం పోటీ చేసేందుకు అర్హత సాధించిన కార్మిక సంఘాల వివరాలు వెల్లడించారు. దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘ్(డిఎంఆర్‌కెఎస్), ఇండియన్ రైల్వే మజ్దూర్ యూనియన్ (ఐఆర్ఎంయు),రైల్ మజ్దూర్ యూనియన్(ఆర్ఎంయు) దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్(ఎస్‌సిఆర్ఇఎస్) దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్(ఎస్‌సిఆర్ఎంయు)లు పోటీ చేసేందుకు అర్హత సాధించాయి.

# అంకెల గారడీతో ప్రజలను పూర్తిగా మభ్యపెట్టారు

## - శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి



అసెంబ్లీ పాయింట్ లో మాట్లాడుతున్న ఎంఎస్సార్సీ సభ్యురాలు కళ్యాణి

**సచివాలయం, నవంబర్ 11, ప్రభాత వార్త :** ఏడు నెలల పాటు ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌తో గడిపేశారు. మరో 5 నెలలు మాత్రమే మిగిలి ఉండగా ఇప్పుడు పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టారు.ఏడు నెలలపాటు ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో గడిపిన దేశ చరిత్రలోనే కూటమి ప్రభుత్వం చెత్త రికార్డును మూటగట్టుకుంది.ఏరు దాటాక తెప్ప తగలేసినట్లు కూటమి ప్రభుత్వం తీరు.ఎన్నికల సమయంలో కురిపించిన హామీలను చూసేప్రజలు కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారు.అయితే ఎన్నికల హామీలకు,బడ్జెట్లో చూపించిన లెక్కలకు పొంతనలేదు.ప్రజలను నిట్ట నిలువునా మోసం చేశారు.రైతులకు ఏడాదికి రూ.20,000 చొప్పున ఇస్తామన్నారు.రాష్ట్రంలో 50లక్షల కు పైగా రైతులున్నారు.ఇందుకు రూ.10 వేల కోట్లకు పైగా కావాలి.కానీ బడ్జెట్లో ఇందుకు రూ.5000కోట్లు మాత్రమే కేటాయించారు.మహిళలను కూడా నిట్టనిలువునా మోసం చేశారు.తల్లికి వందనం పేరుతో అమ్మఒడిని కాపి కొట్టారు.పాఠశాలలు ఎప్పుడో మొదలైపోయినా కూడా ఇప్పటివరకు తల్లికి వందనం అమలు చేయలేకపోయారు.కూటమి ప్రభుత్వం తన హామీని అమలు చేయాలంటే 80లక్షల మంది పిల్లలకు రూ.10వేల కోట్లకు పైగా కావాలి.కానీ ప్రవేశపెట్టిన బడ్జెట్లో సగం సగం కేటాయింపులు చేశారు.చేయూత పథకం పేరు మార్చి మహాశక్తి పెట్టారు కానీ దానికి కూడా నిధులు కేటాయించలేదు. విద్యాదీవెన,వసతి దీవెన,వాలంటీర్లకు గౌరవ వేతనం వంటి ఊసే లేదు.రూ.5000కోట్లతో ఆదరణ పథకం అన్నారు అది ఎక్కడ? ధరల స్థిరీకరణ నిధికి కూడా కేటాయింపులు లేవు.ప్రజల్ని మభ్యపెట్టే ఓట్లు వేయించుకొని..ఇప్పుడు ప్రజల రక్షణను గాలికి వదిలేశారు.కూటమి ప్రభుత్వ తీరును,నిధుల కేటాయింపును సభ సాక్షిగా నిలదీస్తాం..ప్రశ్నిస్తాం...

# పెంచిన కరెంట్ ఛార్జీలను రద్దు చేయాలి

## - ప్రభుత్వం పునరాలోచన చేయకుంటే ప్రజాగ్రహం
## - తిరుపతిలో కాంగ్రెస్ నిరసన



**తిరుపతి,నవంబర్ 11ప్రభాత వార్తప్రతి నిధి:** ప్రజల ప్రభుత్వం,పేదల ప్రభుత్వం...మంచి ప్రభుత్వం అని చెబుతున్న ఎన్‌డిఎ కూటమిలోని పార్టీలు ప్రజలపై కరెంట్ ఛార్జీల భారం మోపడం మంచిదికాదని, పెంచిన కరెంట్ ఛార్జీలను వెంటనే రద్దుచేయాలని కాంగ్రెస్‌పార్టీ నేతలు డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, కరెంట్ ఛార్జీల పెంపుపై ప్రభుత్వం పునరాలోచన చేయకుంటే ప్రజాగ్రహం తప్పదన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఎ తెలుగుదేశం,జనసేన, బిజెపి పార్టీల ప్రభుత్వం అధికారం చేబట్టి నాలుగునెలలకే విపరీతంగా కరెంట్ ఛార్జీలు పెంచిందిన్నారు. ఈ భారం ప్రజలు మోయలేక అవస్థలు పడుతారన్నారు. గత ఐదేళ్ళలో ఉన్న వైసిపి ప్రభుత్వం చేసిన తప్పిదాలే ఈ ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. రాష్ట్రప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ తిరుపతి జిల్లా కేంద్రంలోని ఎస్‌పిడిసిఎల్ ప్రధాన కార్యాలయం ఎదుట కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు నిరసన తెలిపారు. తిరుపతి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాల గురవంబాబు, తిరుపతి నగర పార్టీ అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు, పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, ఏఐసిసి బిసిసెల్ కో ఆర్డినేటర్ మురళీకృష్ణ, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సుప్రజ, తిరుపతి జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్, డిసిసి ప్రధాన కార్యదర్శి లోకేశ్‌రెడ్డి,శ్రీకాళహస్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ దామోదర్‌రెడ్డి,మల్లికార్జున, స్వరూప్‌నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాల గురవంబాబు, తిరుపతి నగర పార్టీ అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు మాట్లాడుతూ 2024లో ఎన్నికలకు ముందు చంద్రబాబునాయుడు ఓట్లకోసం ఆచరణ కాని హామీలను ప్రజలకు ఇచ్చి మోసం చేస్తున్నారన్నారు.

## ఆగిఉన్న బస్సుడ్రైవర్‌ను ఢీకొట్టిన కారు.. వ్యక్తి మృతి

**కావలి, నవంబర్ 11 ప్రభాతవార్త** కావలి గౌరవరం రోడ్డుమార్జిన్‌లో సోమవారం తెల్లవారుజామున బస్సును ఆపి డ్రైవర్‌సీటు దగ్గర ఉన్న వాటర్‌బాటిల్‌ను తీసుకుంటుండగా ఒంగోలునుంచి వెళుతున్న కారు లోకేష్‌ను గుద్దడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. కావలి రూరల్ పోలీసులకు మృతుడి భార్య ఫిర్యాదు చేశారు. రూరల్ సిఐ రాజేశ్వరరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వర్రా రవీందర్‌రెడ్డి, మరో ఇద్దరి అరెస్టు

## సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టుల వ్యవహారం, అవినాష్‌రెడ్డి పిఎ రాఘవరెడ్డి పాత్రపై ఆరా, త్వరలో మరికొందరిపై చర్యలు: కర్నూలు డిఐజి డా.కోయా ప్రవీణ్



**కడప క్రైం, నవంబరు 11, ప్రభాతవార్త:** సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెట్టిన వర్రా రవీంద్రారెడ్డితో పాటు అతనికి ఆశ్రయం కల్పించిన సుబ్బారెడ్డి, ఉదయ్ అనే మరో ఇద్దరిని అరెస్టు చేసినట్లు కర్నూలు రేంజి డీఐజీ డా.కోయా ప్రవీణ్ తెలిపారు. సోమవారం పోలీసు కాన్ఫరెన్స్ హాలులో మీడియాకు వివరాలు వెల్లడించారు. వర్రా రవీంద్రారెడ్డి వేముల మండలం కొండ్రెడ్డిపల్లెకు చెందిన వాడు. ఇతను గత ఆరేడు సంవత్సరాలుగా వాట్సాప్, ఫేస్‌బుక్, ఇతర సోషల్ మీడియా ద్వారా వైసీపీకి వ్యతిరేకులైన వివిధ పార్టీ నాయకులపై, మహిళలపై అపద్ధపు, అస్లీల మార్ఫింగ్ ఫొటోల కంటెంట్ పెట్టి వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీసేలా కుట్రపూరితంగా వ్యవహరించేవాడన్నారు. గతంలో భారతి సిమెంటులో 2012లో ఉద్యోగంలో చేరి 2019లో అక్కడ ఉద్యోగం మానేసి 2019 నుంచి వైసీపీ సోషల్ మీడియాలో పనిచేస్తున్నారన్నారు. ఈ అసభ్యకర పోస్టులు పెట్టడం వలన వివిధ కులాలు, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి శాంతిభద్రతలకు విఘాతం కల్పిసఉన్నాడన్నారు. కొందరు ప్రముఖులు వ్యవస్థగా ఏర్పడి అసాంఘిక శక్తులతో పనిచేస్తూ ధన సాయం చేస్తూ వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఈనెల 8న పులివెందుల అర్బన్ పీఎస్‌లో ఎస్సీ వర్గానికి చెందిన మల్లప్పగారి హరి సింహాద్రిపురానికి చెందిన వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైం నెం 409/2024 సెక్షన్ 386, 196, 351(3), 353(1) సి, 112(2), బి రెడ్ విత్ బి(5), 2023, సెక్షన్ 31 ఆర్ఎస్ 3, క్లాస్2, (వి), విఎ ఎస్సీ ఎస్టీ చట్టం 2015 67 ఐటీ చట్టాల కింద ఇన్‌ఛార్జి ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు డీఎస్పీ మురళీనాయక్ ఆధ్వర్యంలో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందని అందులో భాగంగా డీఎస్పీ ఉత్తర్వుల మేరకు ఈ కేసులో ముద్దాయి అయిన వర్రా ఆచూకి కోసం గాలిస్తుండగా ప్రకాశం జిల్లాలోని కుంట, ఆత్మకూరుకు వెళ్లే దారిలో ఆదివారం జమ్మలమడుగు అర్బన్ సీఐ లింగప్ప బృందం వాహనాల తనిఖీలో రవీంద్రారెడ్డి అతనికి ఆశ్రయం కల్పించిన కమలాపురం మండలం నల్లింగాయపల్లెకు చెందిన సుబ్బారెడ్డి, ఎర్రగుంట్ల సున్నపురాళ్లమిట్టకు చెందిన ఉదయ్‌కుమార్‌రెడ్డిలను వారు ప్రయాణిస్తున్న కారుతో పాటు అరెస్టు చేయడం జరిగిందన్నారు. విచారణ నిమిత్తం సి.కె.దిన్నె పీఎస్‌లో హాజరు పరచగా డీఎస్పీ ముద్దాయిలను విచారించి వారి ఒప్పుదల స్టేట్‌మెంట్‌ను నమోదు చేశామన్నారు. ఈ ఒప్పుదల స్టేట్‌మెంట్‌లో రవీంద్రారెడ్డి కడప ఎంపీ అవినాష్‌రెడ్డి పీఏ రాఘవరెడ్డి సూచనల మేరకు వైఎస్.షర్మిల, విజయమ్మ, సునీతలపై కూడా అసభ్యకర పోస్టులు పెట్టినట్లు ఒప్పుకున్నట్లు డీఐజీ తెలిపారు.

## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు



**విజయవాడ,నవంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు సోమవారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. టీటీడీ ధర్మకర్తల మండలి ఛైర్మన్ గా ప్రమాణం చేశాక తొలిసారి ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని కలిసి ధన్యవాదాలు తెలియజేసి స్వామి వారి ప్రసాదాలు, పుష్పగుచ్చం అందించారు. భక్తులకు స్వామి వారి దర్శనం, అన్నప్రసా దాలు, వసతి సౌకర్యాలపై రాజీ లేకుండా సేవలు అందించాలని ముఖ్య మంత్రి టీటీడీ ఛైర్మన్‌కు సూచించారు.అనంతరం బీఆర్ నాయుడు ఏపీ డిప్యూటీ సీఎం శ్రీ కె.పవన్ కళ్యాణ్ , దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి, లోకేష్ గారిని కలిసి స్వామి వారి ప్రసాదాలను అందజేశారు.

## కార్తికమాసం శివయ్యకు ప్రీతి పాత్రం దీపాలతో దేదీప్యమానం

**శ్రీకాళహస్తి, నవంబర్ 11 ప్రభాతవార్త** కార్తీకమాసం శివయ్యకు ఎంతో ప్రీతిపాత్రమని, ఈమాసంలో మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో శివయ్యను, అమ్మవారిని ఆరాధిస్తూ దీపాలు వెలిగించి తమ మొక్కులుతీర్చుకుంటారని ఎంఎల్ఏ బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి అన్నారు. కార్తీక మాసోత్సవాల్లో భాగంగా రెండో సోమవారం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయం ఏర్పాటు చేసిన దీపాల మండపంలో రాత్రి దీపాలను వెలిగించుటకు ఇసుకేస్తే రాలనంత రద్దీ ఏర్పడింది. అయితే శాసనసభ్యుడు, సుధీర్‌రెడ్డి సూచనలతో కొత్తగాబాధ్యతలు స్వీకరించిన ఇఒ టి.బాపిరెడ్డి వారి సిబ్బంది,ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఇఇ మురళీధర్‌రెడ్డికి ఈ ఆలయంలోని ఉత్సవాలపై అవగాహన ఉండటంతో ప్రత్యేక ఏర్పాట్లు చేసారు.దాంతో జయరామారావు వీధిలోని వైష్ణవకోనేరుకు దీపాలు వెలిగించేందుకు వచ్చిన మహిళలు ఏలాంటి ఇబ్బంది పడకుండా దీపాలను వెలిగించారు. ముఖ్యంగా మొదటి గేటు భిక్షాల గాలిగోపురం నుంచి అడుగువేయటానికి కూడా స్థలం లేకుండా మారింది. కార్తీక మాసం రెండవ సోమవారం కావటంతో భక్తులు తండోపతండాలుగా వచ్చారు. ఓ వైపు దీపాలు వెలిగించుటు మరో వైపు స్వామి అమ్మవార్ల దర్శనాలకు విపరీతమైన రద్దీ చోటు చేసుకుంది.కాగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో శాసనసభ్యుని సతీమణి బొజ్జల రిషితారెడ్డి పాల్గొన్నారు. ఏర్పాట్లును ఇఒ టి.బాపిరెడ్డి పర్యవేక్షణలో ఆలయాధికారులు ఏసి కస్తూరి, డెప్యూటి ఇఒ టి.బాపిరెడ్డి టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్,సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్,లు పర్యవేక్షించారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా కయ్యూరి బాలసుబ్రమణ్యం

## - సిఎం చేతులమీదుగా రాష్ట్ర అవార్డు ప్రదానం



**తొట్టంబేడు, నవంబర్ 11 ప్రభాతవార్త** రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా కయ్యూరి బాలసుబ్రమణ్యం నేడు విజయవాడలో జరిగిన ఓ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా విద్యాశాఖకు కయ్యూరిబాలసుబ్రమణ్యం చేసిన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు అవార్డు అందించింది. సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అందించాల్సిన అవార్డులను వరదలు రావడంతో నేడు లిటరసీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి అవార్డును అందించనున్నారు. ఈసందర్భంగా మండలం లోని దిగువసాంబయ్యపాళెం గ్రామంలోని పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న బాలసుబ్రమణ్యం అవార్డు దక్కించుకోవడం అభినందనీయం అని పలువురు ఉపాధ్యాయులు తెలిపారు. కళాసేవకుడిగా భాషా సేవకుడిగా రాణించిన ఆయనకు బాలలే ఆయనకు లోకం, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రావీణ్యం సాధిస్తూ విద్యాభోధనలే కాకుండా తనకున్న వెంట్రిలాక్విజం ప్రతిభతో విద్యార్థులను అలరిస్తూన్నారు. శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు కవి, రచయిత, మిమిక్రీ కళాకారుడు కయ్యూరు బాలసుబ్రమణ్యం సాహిత్యంతో తెలుగుభాషా సేవ చేస్తున్నారు. అలతి పద్యాలతో సరళంగా అబాలగోపాలానికి అర్థమయ్యే భాషతో తన దైన శైలిలో అక్షరాలతో తెలుగుతల్లికి నీరాజనం చేస్తున్నారు. ఆయన రాసిన 'బాలకిరణాలు' 'మనో కెరటాలు' 'అక్షర సమరం' కవితాసంపుటిలు అందరి మన్ననలు పొందాయి. దిగువ సాంబయ్య పాళెంలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న బాలు వివిధ కార్యక్రమాల్లో పిల్లలచే తెలుగుతల్లి, కవుల వేషధారణలతో తెలుగుభాషా ప్రభావాన్ని విద్యార్థుల్లో కల్పిస్తున్నారు.బాలు వివిధ కార్యక్రమాల్లో పిల్లలచే తెలుగుతల్లి, కవుల వేషధారణలతో తెలుగుభాషా నైపుణ్యాన్ని పిల్లల్లో కల్పిస్తున్నారు. ఆకాశవాణి రేడియో కార్యక్రమంలో అనేక సార్లు కవితలను పఠనం చేసి అందరి ప్రశంసలను కవితలను పఠనం చేసి అందరి ప్రశంసలను పొందాడు. అనేక కవి సమ్మేళనాల్లో పాల్గొంటూ తెలుగుభాషాపై మమకారాన్ని చాటిచెప్తున్నాడు. ఎంఎ తెలుగు లిటరేచర్ చేసిన ఆయన పిల్లల్లోతెలుగు భాష మరియు కళలపట్ల మక్కువ పెంచుకున్నారు.

# కేసులకు, అరెస్టులకు, జైలుకు భయపడే ప్రసక్తే లేదు

## జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షుడు , మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

**వెంకటాచలం నవంబర్ 11 ప్రభాతవార్త** ఎన్ని అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేసి జైలకు పంపినా బయపడే ప్రసక్తే లేదని, జిల్లాలోని ప్రతి వైసిపి కార్యకర్తకు అండగా నిలుస్తామని జిల్లా వైసిపి అధ్యక్షులు,మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.సోమవారం వెంకటాచలం పోలీసు స్టేషన్‌లో విచారణకు హాజరుయ్యారు. ఐదు నెలలు కూటమి ప్రభుత్వ కాలంలో నా మీద నాలుగు కేసులు నమోదు చేశారన్నారు.వెంకటాచలం పోలీసు స్టేషన్‌లో రెండు,ముత్తుకూరులో ఒకటి,నెల్లూరులో ఒకటి కేసులు నమోదు చేయటం జరిగిందన్నారు.బాజపా కార్యదర్శి పెంచలయ్య ఉపాది హామీ పథకం పీల్డ్ అసిస్టెంట్ పోస్టుకు మూడు లక్షలు రూపాయలు సోమిరెడ్డి డిమాండ్ చేశారని అనేదానిపై పెంచలయ్య పత్రిక సమావేశము ఏర్పాటు చేశారన్నారు.పెంచలయ్య మాట్లడిన విషయాలను ఫ్వార్డ్ చేసినందుకు నామీద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.పోలీసులు ఎన్ని ప్రశ్నలను అడిగినా అన్నింటికి సమాదనం చెప్పడం జరిగిందన్నారు


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నం.60/TO/DB/EE/R&B/TKL/2024-25 తేది: 08.11.2024
టెక్కలి R&B డివిజన్‌లో రూ.15.45 లక్షల యొక్క సొమ్ముతో అత్యవసర రోడ్ మరమ్మతుల పని 1 నం. కొరకు టెండర్లు కోరబడుచున్నవి. ఆన్‌లైన్ బిడ్స్ జారీ కొరకు తేది: 12.11.2024న ఉ.10.00 గం. నుండి 20.11.2024 మ.3.00 గం. వరకు. తదుపరి వివరాలు ఇ-మార్కెట్ ప్లేస్ http://www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) టెక్కలి
DIPR.No.14508/CL/Advt/1/1/2022-23, తేది: 11.11.2024

EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD
OPERATION CIRCLE : WEST GODAVARI, BHIMAVARAM
e-TENDER NOTICE No.s SE/OC/WGD/Tech/01,02&03/2024-25
e-tenders are invited from the Registered Contractors for "Carrying out Operation and Maintenance of 33/11 KV Sub-Stations round the clock on Works Contract Basis as per scope of work in 3 No. operation Divisions of Operation circle, West Godavari, Bhimavaram for a period of Two Years from the date of awarding of work". For downloading detailed tender notice explore website www.apeasternpower.com / www.apeprocurement.gov.in or contact office of the Superintending Engineer, Operation, West Godavari, Bhimavaram. Last date for Submission of tender in online on 03.12.2024.
Ph : 9440814248, 9490610152 Advt-49 Sd/- Superintending Engineer

# కుప్పంలో ప్రజాదర్బార్ కార్యక్రమానికిశ్రీకారం

## - మన పంచాయతీ వద్దకు మన ప్రభుత్వం పేరిట నేరుగా జనంలోకి !!

## - 89 పంచాయతీల్లో సమస్యల పరిష్కారమే లక్ష్యం !!



కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్

**కుప్పం, నవంబర్ 11 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం కడ ప్రాజెక్ట్ డైరెక్టర్, యువ ఐఎఎస్ అధికారి వికాస్ మర్మత్ కుప్పంలో ప్రజాదరా ్బర్ కార్యక్రమంకు బుధవారం నుంచి శ్రీకారం చుట్టనున్నారు. మన పంచాయతీ వద్దకే మన ప్రభుత్వం నినాదంతో ఆయన నేరుగా నియోజకవర్గ ప్రజలను వారి గ్రామాల్లోనే కలసి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేసి కుప్పంలో పేదరికం లేకుండా చూడాలని నిర్ణయించారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో లబ్ధి కలిగించి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేలా ఇదివరకే ఆయన ప్రణాళికలు రూపొందించారు. కుప్పం అభివృద్ధికి సంబంధించి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఎపిఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేత డా॥ బిఆర్ సురేష్‌బాబుల సూచనలతో విజన్ డాక్యుమెంట్ 2029 రూపొందించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అందించారు. ఈ విజన్ డాక్యుమెంట్‌కు అనుగుణంగా కుప్పం నియోజకవర్గంలో మున్ముందు అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో కుప్పం ప్రాంత అభివృద్దే లక్ష్యంగా కడ పి.డి. వికాస్ మర్మత్ ఈనెల 13వతేది నుంచి ప్రతి బుధవారం ఒక్కో పంచాయతీలో అధికార బృందంతో చేరుకుంటారు. అక్కడ ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామాల్లోనే ఉంటారు. ఉదయం 10గంటలనుంచి మధ్యాహ్నం 1గంట దాకా ప్రజలనుంచి వినతులు స్వీకరించడ ం, మధా ్యహ్నం 2-5గంటల దాకా క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించి సాధ్యమైనంత మేర వాటిని అక్కడికక్కడే అధికారులతో చర్చించి పరిష్కరించాలని నిర్ణయించారు. ప్రభుత్వంలోని 26 శాఖల అధికారులు ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రాజెక్ట్ డైరెక్టర్ తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంను మొదటగా కుప్పం మండలం కంగుంది పంచాయతీలో ఈనెల 13న నిర్వహించనున్నారు. డిసెంబర్ 2025 నాటికి కుప్పం నియోజకవర్గంలోని 89 గ్రామ పంచాయతీల్లో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంను కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ కొనసాగించనున్నారు.

# కార్తిక పూజలకు ఆలయాలకు తరలి వచ్చిన భక్త జనం



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ దృశ్యం

**శ్రీకాళహస్తి,నవంబర్ 11 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం వేకువ జాము నుంచి భక్తులతో కిట కిట లాడింది. సోమవారం వేకువ జాము నుంచి రాహుకేతుదోష నివారణ పూజలు చేయించుకోవటానికి భక్తులు కిట కిట లాడారు. భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిథుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది. సాయంంత్రం ఆలయంలో నిర్వహించే మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకానికి 77 మంది టిక్కెట్లు కొనుగోలు చేసారు. ఇందులో సగం మంది విఐపిలు కావటంతో నిర్వహణ కష్టంగా మారింది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ బాపిరెడ్డి, డెప్యూటీ ఇఓ కృష్ణారెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. అలాగే తన సిబ్బందిని సమాయత్త పరచారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. సోమవారం ఉదయం నుంచి శ్రీకాళహస్తి పట్టణంలోని ఎటు చూసినా జనం జనం. ఆలయాధికారుల అంచనాల మేరకు సోమవారం ఒక్కరోజే సుమారు ముప్పై వేల మంది భక్తులు దర్శనం చేసుకొని ఉండవచ్చునని అంచనా. తమిళనాడు, కర్నాటకల సరిహద్దుల్లో ఉన్న 'దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం భక్త జనంతో కిటకిట లాడింది'.
కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు.

# రాఘవరెడ్డి, వివేక్‌రెడ్డిలపై సోషల్ మీడియాలో పోస్టులపై కేసు నమోదు

## - 48 గంటల్లోగా అరెస్టు చేసేందుకు ప్రణాళికలు

## - వరుస అరెస్టులపై హైకోర్టులో పిటిషన్ వేయనున్న ఎంపి

పులివెందుల, నవంబరు 11, ప్రభాతవార్త : కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి బండి రాఘవరెడ్డి, జిల్లా సోషియల్ మీడియా కన్వీనరు వివేకానందరెడ్డిలపై పులివెందుల పోలీసుస్టేషన్ నందు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో వీరిని అరెస్టు చేసేందుకు జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక బృందాలుగా ఏరపడి గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు తెలిసింది. సింహాద్రిపురం మండల కేంద్రంలో నివసించే పుల్లప్పగారి హారిని పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద దూషించారు అన్న ఫిర్యాదు మేరకు వరుసగా కేసులు నమోదవుతున్నాయి. ఇప్పటికే వర్రా రవీంద్రారెడ్డి, వైఎస్ కుటుంబ సమీప బంధువు అర్జున్‌రెడ్డి, సజ్జల భార్గవ్‌రెడ్డిల మీద కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే వర్రాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఎంపీ వ్యక్తిగత కార్యదర్శి బండి రాఘవరెడ్డిని, పులివెందుల నియోజకవర్గం లింగాల మండలానికి చెందిన వివేకానందరెడ్డిని అరెస్టు చేసేందుకు పోలీసులు విశ్వ ప్రయత్నాలు చేస్తున ఆనరు. ఇప్పటికే ప్రత్యేక గ్రూపులుగా విడిపోయి దక్షిణాది రాష్ట్రాలన్నింటిలో జల్లెడ పడుతున్నారని సమాచారం. రాబోయే 48 గంటల్లోగా ఎంపీ పీఏ రాఘవరెడ్డిని, సోషియల్ మీడియా కన్వీనరు వివేకానందరెడ్డిని అరెస్టు చేయాలని, లక్ష్యంగా పెట్టుకుని పోలీసులు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. వీరిపైనే కాకుండా మరికొంతమందిపైన కూడా కేసులు నమోదయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మొత్తం సోషియల్ మీడియా ద్వారా వైఎస్ఆర్‌సీపీ తరపున యాక్టివ్‌గా పనిచేసిన వారందరిపైన కేసులు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. వైఎస్ఆర్‌సీపీకి చెందిన సోషియల్ మీడియా వారిపైన, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలపైన కూటమి ప్రభుత్వం కక్ష సాధింపుగా వరుసగా కేసులు నమోదు చేసి వెంటపడి అరెస్టు చేసి చిత్రహింసలు పెడుతూ వైకాపా వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, కేసులు నమోదు చేయకుండా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ విజయవాడలోని రాష్ట్ర హైకోర్టులో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేయనున్నారు. అరెస్టు అయిన వారికి బెయిలు మంజూరు చేయాలని కోరుతూ పిటిషన్ వేసే అవకాశం.

# బిసిలకు అనుకూలంగా బడ్జెట్

**విజయవాడ,నవంబరు11,ప్రభాతవార్తప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 202425 సంవత్సరానికి గానూ ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో బీసీ సంక్షేమం కోసం రానున్న ఐదేళ్లలో రూ.75 వేల కోట్లు ఖర్చు చేస్తామని ప్రభుత్వం పేర్కొంది. ఏడాదికి రూ.15వేల కోట్ల చొప్పున ఖర్చు చేయనున్నట్లు స్పష్టం,చేసిందిన. క్రమంలోో ఏపీలో ఎన్ని బీసీ కులాలు ఉన్నాయి. బీసీ జనాభా శాతం ఎంత అనే విషయాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బడ్జెట్‌లో స్పష్టంగా పేర్కొంది. మొత్తం 138 బీసీ కులాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయని, వీరిని ఐదు గ్రూపులుగా వర్గీకరించినట్లు ప్రభుత్వం పేర్కొంది. బీసీఏ, బీ, సీ, డి, ఇ వర్గాలుగా విభజించగా బీసీ ఏలో 51 కులాలు, బీసీబీలో 27 కులాలు, బీసీ సీలో ఒక కులం, బీసీడిలో 45 కులాలు, బీసీ ఇలో 14 కులాలు ఉన్నట్లు బడ్జెట్‌లో ఏపీ ప్రభుత్వం తెలిపింది. ఏ వర్గంలో ఏ సామాజిక వర్గాలు వస్తాయనే విషయాన్ని పేర్కొంది. క్రిస్టియన్లుగా మతం మారిన షెడ్యూల్ క్యాస్ట్‌కు చెందిన వారు బీసీసీలోకి వస్తారని, ముస్లింలలో సామాజికంగా, విద్యపరంగా వెనుకబడిన వారిని బీసీఈగా గుర్తించినట్లు తెలిపింది.ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ కింద గృహ నిర్మాణం కోసం ఒక్కొక్కరికి రూ.లక్షా 80వేల వరకు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పుగోదావరి జిల్లాల్లో ఒక్కో ఇంటి నిర్మాణం కోసం కేంద్రప్రభుత్వం రూ.లక్షా 30వేలు, మిగతా జిల్లాల్లో ఒక్కో ఇంటి నిర్మాణం కోసం రూ. లక్షా 20వేలు ఇవ్వనున్నట్లు తెలిపింది. కేంద్రం ఇచ్చే నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం రూ.50వేల వరకు ఇస్తుందని పేర్కొంది. బీసీల్లో పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపింది.రూ.75వేల కోట్లు బీసీ సబ్ ప్లాన్ కింద రానున్న ఐదేళ్లలో రూ.75వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. 202425 సంవత్సరానికి రూ.15వేల కోట్లు వెచ్చించనున్నట్లు పేర్కొంది. బీసీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, బీసీ కులాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేసింది. బీసీ కులాల్లో స్వయం ఉపాధి కోసం పథకాలు తీసుకురానున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. అగ్రికల్చర్ మార్కెటింగ్ కోపరేషన్ కోసం రూ.కోటి 52 లక్షలు, అగ్రికల్చర్ విభాగం కోసం రూ.514,45.69(లక్షల్లో), బీసీ వెల్ఫేర్ కోసం రూ.19254,93.61 (లక్షల్లో) బడ్జెట్‌లో కేటాయించారు. బీసీ యువత, మహిళా సాధికారిత కోసం ఈ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు బడ్జెట్‌లో స్పష్టం చేశారు. నైపుణ్య శిక్షణ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని ప్రభుత్వం తెలిపింది. ప్రతి రంగంలో బీసీల కోసం కేటాయింపులు చేసింది.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలను సాధించాలి

## ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శశికుమార్

**గూడూరు, నవంబర్ 11, ప్రభాతవార్త** స్వాతంత్ర్య సమరయోధుడు, భారతరత్న, భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రి మోలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలను సాధించాలని ఆల్ ఇండియా తన్జీమ్ ఏ ఇన్సాఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్ జమాలుల్లా పిలుపునిచ్చారు. సోమవారం గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయ సమీపంలో ఉన్న మోలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 136వ జయంతిని దృష్టిలో ఉంచుకుని ఇన్సాఫ్ సమితి, ప్రజా సంఘాలతో కలిసి మోలానా విగ్రహానికి నివాళులర్పించ ామన్నారు. భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన ఆజాద్ విద్యా రంగంలో అనేక సంస్కరణలను తీసుకొచ్చారన్నారు. ఖిలాఫా ఉద్యమం, సహాయ నిరాకరణ, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని పదేళ్ల జైలు శిక్షను అనుభవించిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు మోలానా అబుల్ కలాం ఆజాద్ అన్నారు. అలాగే పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్యనందించేందుకు అనేక ప్రణాళికలను రూపొందించి అమలుచేసిన విద్యాధికుడు, సాహితీవేత్త అన్నారు. యువత మోలానాను ఆదర్శంగా తీసుకుని దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్లేందుకు దోహదపడాలని పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీ. శశి కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించిన మోలానా అబుల్ కలాం ఆజాద్ ను ఆదర్శంగా తీసుకోవాల్సిన బీజేపీ పాలకులు అందుకు భిన్నంగా ఆయన పేరుతో ఉన్న యూనివర్సిటీ పేరును మార్చడం, స్కాలర్ షిప్ లను రద్దు చేయడం దారుణ మన్నారు. మోలానా అబుల్ కలాం ఆజాద్ జీవిత చరిత్రను పాంఠ్యాంశాలలో చేర్చాలన్నారు. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం పాఠ్యాంశాలలో వాస్తు, చిలకజోశ్యం చేర్చిందన్నారు. భారతదేశ ప్రజలపై బలవంతంగా మనుధర్మ శాస్త్రాన్ని రుద్దేందుకు కృషి చేస్తున్నారని విమర్శించారు. యువత సమాజం పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలన్నారు. మోలానా ఆశయాలనుముందుకు తీసుకెళ్లాలన్నారు. బీఎస్పీ రాష్ట్ర నాయకులు, విగ్రహ కమిటీ ఛైర్మన్ నాశిన భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ వేల



సంఖ్యలో దేశంలో విద్యా సంస్థలను స్థాపించారన్నారు. అక్షరాస్యతను పెంచేందుకు కృషి చేశారన్నారు. యూజీసీ గ్రాంట్ ను ప్రారంభించిన ఘనత మోలానాకే దక్కు తుంద న్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొనడంత ోపాటు కారాగార శిక్ష అనుభవించిన గొప్ప యోధు డు మోలానా అబుల్ కలాం ఆజాద్ అన్నారు. ఆనాటి పాలకులు భారతదేశ అత్యు న్నత పురస్కారం భారతరత్నతో మోలానాను సత్కరిం చా రన్నారు. ప్రస్తుత బీజేపీ పాలకులు విద్యా సంస్థలకు పెట్టిన పేరును తొలగించడం, ఉపకార వేతనాలను రద్దు చేయడం దారుణమన్నారు.

# బిసి స్టడీ సర్కిళ్ల ద్వారా డీఎస్సీ ఉచిత కోచింగ్

## - రాష్ట్ర బిసి సంక్షేమ మంత్రి సవిత



**విజయవాడ,నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** బీసీ స్టడీళ్ల సర్కిళ్ల ఆధ్వర్యంలో ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ప్రారంభించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. అమరావతిలోని వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబునాయుడు మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశారన్నారు. ఆయన స్ఫూర్తితో డీఎస్సీ పరీక్షలకు సన్నద్ధమయ్యే బీసీ అభ్యర్థులకు బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఈ నెల 16 నుంచి బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభిచనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 26 జిల్లా కేంద్రాల్లోనూ బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గుంటూరులో డీఎస్సీ కోచింగ్ సెంటర్ల ను తాను ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. ఒక్కో కోచింగ్ సెంటర్ లో 200 మంది అభ్యర్థులకు కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,200 మందికి కోచింగ్ ఇవ్వనున్నామన్నారు. బీసీలకు 66 శాతం, ఎస్సీలకు 20 శాతం, ఎస్టీలకు 14 శాతం చొప్పున సీట్లు కేటాయించామన్నారు. వారితో పాటు ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 520 సీట్లు అదనంగా కేటాయించామన్నారు. 2 నెలల పాటు ఇవ్వనున్న ఉచిత డీఎస్సీ కోచింగ్ సమయంలో నెలకు 1500 రూపాయి చొప్పున స్టయి ఫండ్ అందజేయనున్నామన్నారు. మెటీరియల్ కోసం అదనంగా మరో రూ.1000లు ఇవ్వనున్నామన్నారు. నిష్ణాతులైన అధ్యాపకులతో ఆయా సబ్జెక్టులపై బోధన అందించనున్నామన్నారు. ఆన్ లైన్ తో పాటు ఆఫ్ లైన్ లోనూ డీఎస్సీ ఉచిత కోచింగ్ ఇవ్వనున్నామని మంత్రి సవిత తెలిపారు. ఆసక్తి చూపిన వారందరికీ శిక్షణివ్వనున్నామన్నారు. ఇందుకోసం ప్రత్యేక యాప్ రూపకల్పన చేశామన్నారు. ఈ యాప్ లో సబ్జెక్టుల వారీగా నిపుణులైన వారితో క్లాసుల నిర్వహిస్తున్నామన్నారు. క్లాసులతో ఈ యాప్ లో పాత క్వశ్చన్ పేపర్లు, మోడల్ పేపర్లు కూడా అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. బీఈడీ అర్హతతో పాటు టెట్ లో ఉత్తీర్ణత సాధించిన వారికే ఆన్ లైన్, ఆఫ్ లైన్ కోచింగ్ ఇవ్వనున్నామన్నారు. ఆన్ లైన్ అభ్యర్థులకు తమకిష్టమైన సమయాల్లో యాప్ ను ఓపెన్ చేసుకుని క్లాసులు వినే అవకాశం ఆన్ లైన్ కోచింగ్ తో గృహిణులకు, ప్రైవేటు, ప్రభుత్వ రంగంలో పనిచేసే పార్ట్ టైమ్ ఉద్యోగులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఆఫ్ లైన్...ఆన్ లైన్...ఏదో ఒకే విధానంలో మాత్రమే అభ్యర్థులకు ఉచిత కోచింగ్ అవకాశం ఇవ్వనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఈ నెల 18న గురు కనకదాస జయంతిని రాష్ట్ర పండగగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తన కీర్తనలు, సాహిత్యంతో సమాజ అసమానతలపై గొంతెత్తిన సాహిత్యకారుడు, సంఘ సంస్కర్త గురు కనకదాస అని అన్నారు. కర్నాటకలో జన్మించిన కనకదాస... రాయలసీమలోనూ కుల వ్యవస్థ, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తిని అన్నారు. ఇటువంటి మహానీయుని జయంతిని రాష్ట్ర పండగగా నిర్వహించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా, మండల, పంచాయతీ స్థాయిల్లోనూ కనకదాస జయంతి నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు.

# జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు సిఎం చంద్రబాబు ఘన సత్కారం




ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీతలతో చంద్రబాబు

**విజయవాడ,నవంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విజయవాడలో ఏ కన్వెన్షన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. సీఎంతో పాటు మంత్రులు లోకేష్, సూర్యకుమార్, కొల్లు రవీంద్ర ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ అధ్యాపక, ఉపాధ్యాయులుగా ఎంపికైన 164 మందిని ముఖ్యమంత్రి.. ప్రభుత్వం తరపున రూ. 20 వేల నగదు, షీల్డ్‌తో శాలువాతో సత్కరించారు. ఉత్తమ ఉపాధ్యాయ, అధ్యాపకులుగా ఎంపిక కావడంపై అవార్డు గ్రహీతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు గురువుల గొప్పదనంపై ప్రసంగించారు. తల్లిదండ్రుల తరువాత జీవితాంతం గుర్తుండిపోయేది గురువేనని సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఇక్కడ అందరి ఉపన్యాసాలు విన్నాను, వారి ఆలోచనలు తెలుసుకున్నాను. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నాను. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత గురువులది. తల్లిదండ్రులు తరువాత గురువు ఎప్పటికీ గుర్తు ఉంటారు. నాకు విద్య నేర్పిన గురువులు ఇప్పటికీ నాకు గుర్తే. మోలానా అబుల్ కలాం ముందు చూపు వల్లే నేటి యువత ఐటీలో రాణిస్తున్నారు. 1953లో యూజీసీ తీసుకువచ్చి విద్యా వ్యవస్థలో పెను మార్పులు తెచ్చారు.
సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతిగా ఎదిగారు. ఈ రెండూ కలిసిన రోజు ఈ రోజు మీ విద్యాశాఖ మంత్రి మోడల్‌గా ఈ సభ పెట్టారు. ఒక మంచి టీచర్ ఎప్పటికి మంచి టీచరే.. అది మన ప్రవర్తన బట్టి ఉంటుంది. ఈ కార్యక్రమం సెప్టెంబరు ఐదున జరగాల్సి ఉండగా వరదలు వచ్చాయి. వీలైనంత త్వరగా సాధారణ స్థితికి తెచ్చేలా అందరినీ పరుగులు పెట్టించాం. పది రోజుల్లో ప్రజలు పూర్తిగా వరదల నుంచి బయట 500 కోట్లు సీ.ఎం.రిలీఫ్ ఫండ్‌కు ఇచ్చారు.
ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ వంతు విరాళం ఇచ్చారుక. ఒక మంచి పనికి మంచి స్పందన ఉంటుంది అనేదానికి వరదల ఘటనే ఉదాహరణ అన్నారు.

# ఇంద్రకీలాద్రిలో ప్రారంభమైన మండల దీక్షలు



దుర్గమ్మవారి ఉత్సవ మూర్తిని మహామండపానికి పల్లకీలో తీసుకెళుతున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 11, ప్రభాత'వార్త' :** జై భవానీ,జైజై భవానీ అంటూ దుర్గమ్మ నామస్మరణతో విజయవాడ పరిసరాల ఆధ్యాత్మిక శోభతో పరిఢవిల్లాయి. సోమవారం ప్రారంభమైన మండల మాలధారణలు స్వీకరించడానికి వచ్చిన భవానీ దీక్షాపరులు చేసిన దుర్గమ్మ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. మహామండపం 6వ అంతస్తులో ఆచార్య గురుభవానీ యుద్దనపూడి నాగరాజు శాస్త్రి నేతృత్వంలో భవానీ దీక్షాధారణలు ప్రారంభమయ్యాయి. 5 రోజుల పాటు ఈ దీక్షలు కొనసాగనున్నాయి. దీక్ష స్వీకారం సందర్భంగా దుర్గమ్మ ఆలయ ప్రాంగణమంతా ఎటు చూసిన ఎర్రని ఎరుపు రంగుమయవర్ణశోభలీనింది. ఈ సందర్భంగా ఈఓ కెఎస్ రామారావు మీడియాతో మాట్లాడుతూ దీక్షధారణలకు సంబంధించి పూర్తి ఏర్పాట్లు చేశామని ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టామన్నారు. నేటి నుండి 15 వరకు మండల దీక్షలు, డిసెంబర్ 1 న అర్థమండల దీక్షధారులు మాలధారణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 14 న సత్యనారాయణపురం లోని శ్రీ శృంగేరీ శారదా పీఠం పరిపాలిత శ్రీ శివరామకృష్ణ క్షేత్రం (రామకోటి) నుండి సాయంత్రం 6.30 గంటలకు కలశజ్యోతి మహోత్సవం నగరోత్సవంగా ప్రారంభమై శ్రీ అమ్మవారి దేవస్థానంకు చేరుతుందన్నారు. అలాగే డిసెంబర్ 21న దీక్షవిరమణలు, డిసెంబర్ 25న అగ్ని ప్రతిష్టాపన, శతచండీయాగము, గిరి ప్రదక్షణ, ఉదయం 10 గంటలకు పూర్ణాహుతి నిర్వహిస్తామన్నారు. భవానీ దీక్షల విరమణల సందర్భంగా డిసెంబర్ 21 నుండి 26 వరకు అన్ని ఆర్జిత సేవలను శ్రీ అమ్మవారికి ఏకాంతంగా నిర్వహిస్తామన్నారు. తాగునీరు, క్యూలైన్ల వసతి, గిరి ప్రదక్షణ, ప్రసాదములు తదితర అన్ని ఏర్పాట్లు చేపట్టామన్నారు. కార్యక్రమంలో వైదిక కమిటీ సభ్యులు ఆర్ శ్రీనివాసశాస్త్రి, వేదపండితులు వి మహర్షి, అర్చకులు ఐవి రాజశేఖర్, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. భవానీ దీక్షల స్వీకరణ సందర్భంగా దుర్గమ్మ ఆలయానికి పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులకు ఇఓ కెఎస్ రామారావు పలు చర్యలు తీసుకున్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు త్వరితంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకున్నారు. దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీకమాస పూజలు సోమవారం వేదోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రతిరోజూ ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ ఈనెల 15న కార్తీకపూర్ణిమ పర్వదినాన కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం, పూర్ణిమసందర్భంగా గిరిప్రదక్షణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో కృత్తికా దీపోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. కార్తీకమాసంలో అత్యంత పవిత్రమైన 2వ సోమవారం సందర్భంగా బిల్వార్చన నిర్వహించారు. ఈ బిల్వార్చన సేవను ఈనెల 12, 15, 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో సహా 6,500కోట్ల బకాయిలు పెట్టారు

## -ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి లోకేష్

**మంగళగిరి,నవంబర్ 11,ప్రభాతవార్త :** అన్ని వ్యవస్థల్ని నాశనం చేసినట్లే గత ప్రభుత్వం విద్యావ్యవస్థలను నాశనం చేసింది. రాత్రి ఆత్మలతో మాట్లాడటం, ఉదయాన్నే అడ్డగోలు నిర్ణయాలు అమలుచేశారని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవం విజయవాడ ఎ1 ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. జీవో 117తీసుకొచ్చి స్కూల్స్ మూసేశారు. ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయలేదు. వెయ్యి స్కూల్ స్ లో సిబిఎస్ఈ విధానంలో పరీక్షలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. మేము వచ్చిన తర్వాత టెస్ట్ పెడితే 90శాతం విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. వాళ్ళ భవిష్యత్తు తో గత ప్రభుత్వం ఆటలాడింది. టోఫిల్, ఐబి కూడా అలాంటి నిర్ణయాలే కనీస అవగాహన లేకుం డా ఎటువంటి ప్రిప రేషన్ లేకుండా నిర్ణయాలు అమలు చేశారు. విద్యా వ్యవస్థలో ఇతర శాఖల్లో తీసు కున్నట్లు నిర్ణ యాలు తీసుకోలేం, మనం తీసుకునే నిర్ణయం కొన్ని లక్షలమంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉంటుంది, అందుకే నేను ఏ నిర్ణయం తీసుకున్నా అందరితో చర్చించి అది మనం అమలు చేయగలమా లేదా? విద్యార్థులు, ఉపాధ్యాయులు సిద్ధంగా ఉన్నారా లేదా తెలుసుకొని నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. గత ప్రభుత ్వంలో పబ్లిసిటీ ఎకు ్కవని తక్కువ ఫీజు రీయింబర్స్‌మెంట్ వివిధ బిల్లులకు సంబంధించి రూ.6,500కోట్లు బకాయిలు నా నెత్తిన పెట్టి పోయారని విమర్శించారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వలన ఐదేళ్ళలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 4లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. గత ప్రభుత్వం తీసుకున్న అన్ని నిర్ణయాలపై సమీక్ష చేస్తున్నాం వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యావ్యవస్థను గాడిన పెడతామన్నారు. ఢిల్లీ మోడల్, కేరళ మోడల్ కాదు ఐదేళ్ళలో అందరూ ఏపి మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ గురించి మాట్లాడుకునే విధంగా చేస్తానన్నారు. విలువలతో కూడిన విద్య అవసరం, మార్కులు ర్యాంకుల ఎంత ముఖ్యమో అంతకంటే ముఖ్యమైంది అన్నారు.



12-11Pg5.qxd:12-11Pg5.qxd 1/1/02 6:20 AM Page 1



# జార్ఖండ్ రాష్ట్రం అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం!

## మొత్తం 81లో 43 సీట్లకు రేపు పోలింగ్



**రాంచీ, నవంబరు11:** అసెంబ్లీ ఎన్నికలకు ఆదివాసీ రాష్ట్రం జార్ఖండ్ సిద్ధమైంది. మొత్తం 81 అసెంబ్లీ స్థానాలుండగా మొదటి దశలో 43 స్థానాలకు పోలింగ్ జరగనుంది. మొత్తం సీట్లలో 28 ఎస్టీ, తొమ్మిది ఎస్సీ రిజర్వుడు స్థానాలే ఉన్నాయి. నవంబర్ 13న జరగనున్న తొలిదశ పోలింగ్ కోసం అధికార జెఎంఎం, బిజెపిలు ముమ్మర ప్రచారంనిర్వహించాయి. ఈ క్రమంలో బంగ్లాదేశ్ నుంచి చొరబాట్ల అంశం ప్రధానంగా నిలువగా అవినీతి, ప్రజాకర్షక హామీలు, కేంద్రం నిధుల విడుదల వంటివి కీలకాంశాలుగా నిలిచాయి. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బంగ్లాదేశ్, రోహింగ్యాల చొరబాట్ల అంశాన్ని కాషాయ పార్టీ ప్రధానంగా ఎంచుకుంది. సంతాల్ పరగణాలు, కొల్హాన్ ప్రాంతాల్లో ఈ సమస్య భారీగా ఉందని రాష్ట్రాన్ని ధర్మసత్రంగా మారుస్తున్నారని మండిపడింది. ఓట్ల కోసమే అక్రమ చొరబాటుదారులకు కాంగ్రెస్, ఆర్జేడీలతో కూడిన జెఎంఎం ప్రభుత్వం ఆశ్రయమిస్తోందని ఆరోపించింది. అయితే బిజెపి విమర్శలను తిప్పికొట్టిన జెఎంఎం ఈ అంశాన్ని తక్కువ చేసి చూపించే ప్రయత్నం చేసింది. రాష్ట్రానికి రావాల్సిన నిధులను విడుదల చేయడం లేదంటూ బిజెపిపై ఆరోపణలు గుప్పించింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తనపై అక్రమ కేసులు పెట్టిందని సిఎం హేమంత్ ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాకర్షక పథకాలపైన ఇరు పక్షాలు అనేక హామీలు కురిపించాయి. జెఎంఎం నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం మహిళలకు నెలకు రూ.2100 ఇస్తామని మేనిఫెస్టోలో ప్రకటించింది. దీనికి కౌంటర్‌గా జెఎంఎం మరో ముందడుగు వేసి ఈ మొత్తాన్ని రూ.2500కు పెంచుతామని హామీ ఇవ్వడం గమనార్హం.

ఎల్‌పిజి సిలిండర్ రూ.500లకే అందించడంతో పాటు ఏడాదికి రెండు ఉచితంగా ఇవ్వడం, నిరుద్యోగులకు రెండేళ్ల పాటు నెలకు రూ.2 వేల చొప్పున అందిస్తామని బిజెపి హామీ ఇచ్చింది. అయిదేళ్లలో అయిదు లక్షల ఉద్యోగాలు, రెండున్నర లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం వంటి హామీలు కురిపించింది. హేమంత్ సోరెన్ ప్రభుత్వంపై అవినీతి కూడా ఈ ఎన్నికల్లో ప్రధా నాంశంగా నిలిచింది. ఓ భూఒప్పందానికి సంబంధించి మనీలాండరింగ్ కేసులోహేమంత్ అరెస్టుఅంశం ఎన్నికల ప్రచారంగామారింది. జెఎంఎం అవినీతిలో కూరుకుపోయిందని బిజెపి ఆరోపించగా, ఆదివాసీ ముఖ్యమంత్రి లక్ష్యంగా కాషాయ పార్టీ రాజకీయాలు చేస్తోందని అధికారపార్టీ మండి పడింది. జైలునుంచి విడుదలైన హేమంత్ సోరెన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా ఎంపిక చేస్తే చంపాయి నుంచి ప్రమాదం పొంచి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు ముందస్తుగా అంచనా వేశారు. అందుకు తగినట్లుగానే పార్టీని వీడిన ఆయన బిజెపిలో చేరిపోయారు. తాజా ఎన్ని కల్లో పోటీచేస్తున్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో చంపాయికి ఉన్న ప్రజాదరణవల్ల ఆవర్గం ఓట్లు చీలిపోయే అవకాశాలున్నాయని, అది జెఎంఎం కాంగ్రెస్ కూటమిపై ప్రభావంచూపే అవకాశం ఉందని భావిస్తున్నారు



# ట్రంప్ కుటుంబసభ్యుడైన మస్క్!?

## మనవరాళ్లతో కలిసి గోల్ఫ్ ఆడిన ట్రంప్

**వాషింగ్టన్, నవంబరు 11:** అమెరికాకు కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ఆదివారం తన మనవరాళ్లతో సరదాగా గడిపారు. ఫ్లోరిడా గోల్ఫ్‌క్లబ్‌లో కై ట్రంప్, ఛోలో ట్రంప్‌తో కలిసి గోల్ఫ్ ఆడారు. అప్పుడు అక్కడ ఒక స్పెషల్ గెస్ట్ కనిపించారు. డొనాల్డ్ ఎన్నికల్లో కీలకపాత్ర పోషించిన టెస్లా సిఇఒ ఎలాన్ మస్కే ఆ అతిథి. తాను షేర్ చేసిన కై ఆయనకు స్పెషల్ స్టేటస్ ఇచ్చింది. సండేరోజు తాతయ్యతో అంటూ ట్రంప్‌తో ఉన్న ఫొటోలను కై ఇన్‌స్టాలో పోస్టు చేసింది. వాటిలోనే తన నాలుగేళ్ల కుమారుడితో కలిసి మస్క్ కనిపించారు. ట్రంప్ ఫ్యామిలీలోని చిన్నారులతో అనుబంధం కారణంగా మస్క్‌కు ఆ అమ్మాయి 'అంకుల్ స్టేటస్' ఇచ్చింది. ఇదిలా ఉంటే.. ఈ నెల 5న జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలిచారు. ఫలితాల తర్వాత ట్రంప్ ఫ్యామిలీ పిక్‌లో కూడా ఎలాన్ మస్క్ కనిపించారు. దానిపై నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపించారు. వారిద్దరి మధ్య స్నేహానికి మించిన అనుబంధం ఉందని నెటిజన్లు కామెంట్లు పెట్టారు. కుటుంబ సభ్యుడిగా మారిపోయాడన్నారు.

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్ విజయం వెనక అపర కుబేరుడు ఎలాన్ మస్క్ పాత్ర గణనీయమే అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ట్రంప్ ప్రచారానికి భారీగా విరాళాలివ్వడమే గాక.. బహిరంగ ర్యాలీల్లోనూ పాల్గొని ఓటర్లను ఉత్సాహపర్చారు. ఈ క్రమంలోనే ట్రంప్ మంత్రివర్గంలో మస్క్‌కు కీలక బాధ్యతలు దక్కే అవకాశాలున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇటీవల ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో ట్రంప్ ఫోన్‌లో మాట్లాడుతుండగా.. ఆ కాల్‌లో మస్క్‌కూడా చేరినట్లు వార్తలు రావడంతో ఆ ప్రచారం నిజమయ్యే సూచనలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.



## వయనాడ్ ప్రచారంలో సోదరికి సవాల్ విసిరిన రాహుల్

**వయనాడ్, నవంబరు 11:** వయనాడు ఉప ఎన్నికలకు సమయం సమీపిస్తున్నకొద్దీ కాంగ్రెస్ పార్టీ ముమ్మర ప్రచారం నిర్వహిస్తోంది. ఈస్థానంనుంచి బరిలోకి దిగిన పార్టీ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా గెలుపుకోసం రాహుల్‌గాంధీ ప్రచారం ముమ్మరంచేసారు. తాజాగా తన ప్రచారంలో సోమవారం తన సోదరికి ఒక సవాల్‌కూడా విసిరారు. వయనాడును ఉత్తమ పర్యాటక ప్రాంతంగా మార్చాలని ఆమెకు రాహుల్ సవాల్‌చేసారు. రాజకీయాలకు అతీతంగా వయనాడ్‌కు నా హృదయంలో గొప్పస్థానం ఉందని, ఇక్కడున్న ప్రతి ఒక్కరికీ సాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈప్రాంత అందాలన్నింటినీప్రపంచానికి చూపించాలని, ఉత్తమ పర్యాటక ప్రదేశంగా మార్చడానికి ప్రియాంక కృషిచేయాలని ఎవరైనా కేరళ వస్తే మొదట ఈ ప్రాంతమే గుర్తుకురావాలని, కాబోయే ఎంపి ఇది సవాల్‌గా తీసుకోవాలని, ఈప్రాంతానికి మంచి జరిగితే అదినాకెంతో సంతోషం కలిగిస్తుందని రాహుల్ అన్నారు.

# 'మా డిమాండింగ్ బాస్ మోడీ'

## విదేశాంగ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు



**ముంబయి, నవంబర్ 11:** ప్రధాని నరేంద్రమోడీ గురించి కేంద్ర విదేశాంగమంత్రి జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన తమ డిమాండింగ్ బాస్ అని అన్నారు. ముంబయిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రధానితో జరిగే సమావేశాలు ఏ విధంగా ఉంటాయో వివరించారు. నిత్యం ప్రధాని మోడీతో మంత్రులకు సమావేశాలు జరుగుతుంటాయి. ఆయనతో సమావేశం అంటే చర్చించే విషయంపై ఖచ్చితమైన డేటాతో రావాల్సిందే. ఎందుకంటే, ఆ విషయంపై ఆయనకు పూర్తి అవగాహన ఉంటుంది. ప్రతి అంశంపై క్షుణ్ణంగా చర్చిస్తారు. ఆయన నిజాయతీ గల వ్యక్తి. ప్రధాని మా డిమాండింగ్ బాస్. నిజంగా ఆయనతో కలిసి పనిచేయడం నాకు ఎంతోఆనందంగా ఉంటుంది అని పేర్కొన్నారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధం వేల భారతీయ విద్యార్థులను రక్షించేందుకు ఎంతో కృషిచేశారు. అక్కడ ఉన్నవారికి ఎలాంటి హాని కలగకుండా స్వదేశానికి తీసుకురావాలంటూ మమ్మల్ని ఆదేశించారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది దేశాధినేతలతో భారత్ సత్సంబంధాలు ఏర్పరచుకుంది. ట్రంప్ సహా ఒబామా, జోబైడెన్‌ల హయాంలో అమెరికాతో స్నేహబంధం కొనసాగుతోంది. ఎంతమంది నేతలు మారినా ఆ దేశంలో బంధం స్థిరంగా ఉంది. అందుకు ప్రధాని మోడీనే కారణం అని జైశంకర్ అన్నారు.

మరోవైపు ముంబయిలో నిర్వహించిన ఇండియా, రష్యా బిజినెస్ ఫోరంలో పాల్గొన్న విదేశాంగమంత్రి ప్రసంగించారు. భారత్, రష్యా పరిష్కరించుకోవాల్సిన సమస్యలు చాలా ఉన్నాయన్నారు. ప్రతిపాదిత ఇండియా, యురేషియన్ ఎకనామిక్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందంపై చర్చలను వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. బ్యాంకింగ్, పేమెంట్,రవాణా సవాళ్లు, బీమా, మార్కెట్ ప్రవేశాలు తదితర సమస్యలకు పరిష్కారం కొనుగొనాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో రష్యా ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్ కూడా ఉన్నారు.

# పుతిన్, ట్రంప్ ఫోన్‌లో మాట్లాడుకోలేదు: రష్యా



**మాస్కో, నవంబరు 11:** అమెరికా అధ్యక్ష బాధ్యతలు స్వీకరించనున్న డొనాల్డ్ ట్రంప్ తమ అధ్యక్షుడు పుతిన్ మధ్య ఎలాంటి ఫోన్ సంభాషణ జరగలేదని రష్యా వెల్లడించింది. ఆ వార్తలన్నీ పూర్తిగా అవాస్తవమని, అదంతా తప్పుడు ప్రచారమని స్పందించింది. గత గురువారం ఫ్లోరిడాలోని తన ఎస్టేట్‌నుంచి ట్రంప్, పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు వాషింగ్టన్ పోస్ట్ కథనం వెలువరించింది. ఉక్రెయిన్ యుద్ధాన్ని విస్తరించవద్దని కోరినట్లు, యుద్ధంపై పరస్పరం చర్చించి ఓ పరిష్కారాన్ని కనుగొందామని రష్యా అధినేతకు సూచించినట్లు తెలిపింది. దీనిని ఉద్దేశించి రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ నుంచి స్పందన వచ్చింది.

సమాచారం నాణ్యత ఏ స్థాయిలో ఉంటుందో ఈ వార్తలను చూస్తుంటే తెలుస్తుంది. పేరున్న సంస్థలు ఇందుకు మినహా యింపేమీ కాదు. ఈ సమాచారం పూర్తిగా అవాస్తవం. ఇదంతా ఊహాజనిత, తప్పుడు సమా చారం అని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ మీడియాతో మాట్లాడారు. ఈ ఇద్దరు నేతలమధ్య చర్చల కోసం ప్రస్తుతానికి ఎలాంటి ప్రణా ళికలు లేవని తెలిపారు. తాను అధికారంలోకి వస్తే ఒక్కరోజులో ఉక్రెయిన్, రష్యా యుద్ధాన్ని ముగిస్తానంటూ అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో ట్రంప్ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అందుకు అనుగుణంగానే ఇటీవల ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ఫోన్‌లో మాట్లాడిన ఆయన తాను యుద్ధాన్ని ప్రారంభించబోనని, దాన్ని ముగించేందుకు సాయం చేస్తానంటూ భరోసానిచ్చారు. ఇదిలా ఉంటే అమెరికా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్‌కు ఇటీవల పుతిన్ అభినందనలు తెలిపారు. ఎన్నికల ఫలితాలపై మీడియా అడిగిన ప్రశ్నలకు బదులిచ్చిన రష్యా అధినేత ట్రంప్ ధైర్యవంతుడు. ఆయనతో చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నా అని అన్నారు. ఉక్రెయిన్ వివాదానికి 24 గంటల్లో ముగింపు పలకగలనన్న ట్రంప్ సూచనను గతంలో క్రెమ్లిన్ స్వాగతించిన సంగతి తెలిసిందే.

## బాణాసంచా శాశ్వతనిషేధంపై చర్యలు ఏవీ?

### ఢిల్లీ పోలీసులపై సుప్రీం ఆగ్రహం



**న్యూఢిల్లీ, నవంబరు 11:** దేశరాజధాని ఢిల్లీలో బాణాసంచా నిషేధంపై పోలీసులు తీవ్రంగా వరిగణించలేదని సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలుచేసింది. బాణాసంచాపై నిషేధం విధిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను సంబంధిత వ్యక్తులకు చేరవేసి ఆ ఆదేశాలను ఉల్లంఘించినవారిపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఢిల్లీపోలీసులపై ఉందని వెల్లడించింది. సుప్రీం ఆదేశాలను తీవ్రంగా పరిగణించి బాణాసంచా నిషేధం కచ్చితంగా తక్షణమే అమలుచేయాలని ఢిల్లీ పోలీస్‌కమిషనర్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది లైసెన్సులు లేని వ్యాపారులు బాణాసంచా అమ్మకుండా తయారు చేయకుండా కఠినంగా వ్యవహరించాలని సూచించింది. వాయుకాలుష్యం అరికట్టేందుకు ఢిల్లీలోని ఆప్‌ప్రభుత్వం బాణాసంచా వినియోగంపై నిషేధం విధించాలని నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వ నియంత్రణలోపనిచేసే ఢిల్లీపోలీసులకు ఆదేశాలివ్వాలని సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఆమేరకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసినా నిషేధం సక్రమంగా అమలుకాలేదు. దీనితో సుప్రీంకోర్టు తాజాగా మళ్లీ ఆదేశాలు ఇచ్చింది. కాలుష్యకారక చర్యలను ఏమంతం కూడా ప్రోత్సహించదని, ఇదే తరహాలో టపాసులు కాలిస్తే ఆరోగ్యంగా పౌరులు జీవించేందుకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమికహక్కును ఉల్లంఘించినట్లే అవుతుందని కోర్టు స్పందించింది. 25లోగా వ్యాపారవర్గాలను సంప్రదించి శాశ్వతంగా బాణాసంచా నిషేధించే అంశంపై ఢిల్లీ ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావాలని ఆదేశించింది. నిషేధాన్ని పక్కాగా అమలుచేసేందుకు ఒక ప్రత్యేకసెల్‌కూడా ఏర్పాటు చేయాలని సూచించింది. కాలుష్యాన్ని నివారించేందుకు బాణాసంచా నిషేధంముఖ్యమైన చర్యగా భావించామని ఇప్పటివరకూ మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారని ఢిల్లీపోలీసులపై ఆగ్రహం వ్యక్తంచేసింది. 2025 నాటి దీపావళికైనా ఇలాంటిపరిస్థితులు రాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించింది.

## గిరిపుత్రికలను పెళ్లాడినా ఇకపై భూములు దక్కవు!

### జార్ఖండ్ ఎన్నికల ర్యాలీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**సరాయికేలా(జార్ఖండ్), నవంబరు 11:** జార్ఖండ్‌లోని చొరబాటుదారులు గిరిజన మహిళలను వివాహమాడినా వారికి ఈప్రాంతంలోని భూములు సొంతంచేసుకునేందుకు వీలుండదని హోం మంత్రి అమిత్‌షా హెచ్చరించారు. ఇందుకోసం ఒక ప్రత్యేకకమిటీని కూడా ఏర్పాటుచేసి సమగ్ర పరిశీలన చేస్తామన్నారు. జార్ఖండ్‌లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చొరబాటుదారులందరినీ వెనక్కి పంపిస్తామని, అలాగే వారుచేసిన భూఆక్రమణలను కూడా కట్టడిచేస్తామన్నారు. భూములన్నింటినీ స్వాధీనం చేసుకుంటామన్నారు. ఇందుకోసం రాష్ట్రంలోనే ఒక ప్రత్యేక చట్టం తెస్తామని హామీ ఇచ్చారు. గిరిజన మహిళలను పెళ్లాడినంతమాత్రాన గిరిజనభూములు వారికి దక్కకుండా ఈచట్టం అడ్డుకట్టవేస్తుందని ఆయనఅన్నారు. జార్ఖండ్‌లో గిరిజన జనాభాతగ్గిపోతున్నదని, అదే క్రమంలో చొరబాటుదారులు పెరిగిపోతున్నారన్నారు. వారంతా మన గిరిపుత్రికలను పెళ్లాడి భూములను ఆక్రమిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి వారికోసమే ప్రత్యేక చట్టం తెస్తామని ఆయన అన్నారు. అలాగే ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసి చొరబాటుదారులను గుర్తించి వారిని వెనక్కి పంపిస్తామని, అలాగే వారు ఆక్రమించిన భూములను కూడా తిరిగి తీసుకుంటామన్నారు. జెఎంఎం కాంగ్రెస్ ఆర్జేడి నాయకులు కేవలం వారి స్వలాభాలకోసం స్వీయవృద్ధికోసమే పనిచేస్తున్నారన్నారు. జెఎంఎం ఆధ్వర్యంలో ఎంఎన్‌రేగా కుంభకోణం 1000 కోట్లకుపైగా నమోదయిందని, 300 కోట్ల భూకుంభకోణం, 1000 కోట్ల గనులశాఖ కుంభకోణం, వందలకోట్ల మద్యం కుంభకోణంమాత్రమే కాకుండా కేంద్రం పంపించిన 3.90 లక్షలకోట్లను కూడా నొక్కేసిందని వాటి లెక్కలన్నింటినీ బయటకు కక్కిస్తామని హోంమంత్రి చెప్పారు.

# అమెరికా వీసాలకు 500 రోజులు నిరీక్షణ!



**న్యూఢిల్లీ, నవంబరు 11:** అమెరికాకు వెళ్లాలనుకుంటున్న అభ్యర్థులకు వేచి ఉండే కాలం గణనీయంగాపెరుగుతోంది. కోల్‌కత్తానుంచి వీసా పొందాలనుకుంటే బివన్, బిటూ వీసాలకు 500 రోజులు వేచి ఉండాల్సివస్తోంది. ఇక అదే చెన్నై యుఎస్ కాన్సులేట్ కార్యాలయంలో అయితే 486 రోజులుపడుతోంది. ఆతర్వాత ముంబయి యుఎస్ కాన్సులేట్‌కు 427 రోజులు, ఢిల్లీలో 432రోజులు వ్యవధిపడుతోంది. దీనితో అభ్యర్థుల్లో తీవ్ర అసహనం చికాకులు పెరిగిపోతున్నాయి. అమెరికా వీసా పొందేందుకు హైదరాబాద్‌లో అయితే 435 రోజులు వేచి ఉండాల్సి వస్తోంది. ముందు అమెరికా ప్రభుత్వం వద్ద ఉన్న బ్యాక్‌లాగ్‌ను భర్తీచేయడవల్లనే ఈజాప్యం జరుగుతున్నదని అమెరికావిదేశాంగశాఖ, కాన్సులర్ వ్యవహారాల విభాగం చెపుతోంది. అమెరికా దౌత్యకార్యాలయం లేదా కాన్సులేట్‌లలో నాన్ ఇమ్మిగ్రెంట్ వీసా పొందేందుకు ప్రతివారంకూడా గడువు పెరుగుతూ పోతోంది. వ్యాపార అవసరాలకు జారీచేసే బివన్ వీసా, పర్యాటక రంగం కోసం జారీచేసే బి2 వీసాలు జారీచేస్తారు. మెడికల్‌ట్రీట్‌మెంట్, లేదా సామాజిక కార్యక్రమాలకు హాజరయ్యేవారికి ఎలాంటి చెల్లింపులు లేని పద్ధతిలో వెళ్లేవారికి ఈ వీసాలు అందుతాయి. బి1/బి2 వీసాలు వెనువెంటనే వచ్చేస్తాయి. బిజినెస్, విహార యాత్రలకు వెళ్లే వారికి పరిమిత కాలానికి ఈ వీసాలు వస్తాయి. 2023లో యూఎస్ కాన్సులర్ టీమ్ భారత్‌లో 1.4 మిలియన్ల వీసాలను జారీచేసింది. దీనితో వీసా జారీ అపాయింట్‌మెంట్ జాప్యం 75శాతం తగ్గింది. అమెరికాకోసం వీసాలు కోరేవారి సంఖ్య ఇటీవలికాలంలో అన్ని కేటగిరీల్లోను పెరిగింది. 60శాతం దరఖాస్తులు పెరిగినట్లు తేలింది. అయితే పర్యాటక వీసాలకు ఇంటర్వ్యూలేకుండా వెళ్లేవారికి మాత్రం కొంతమేర ఊరటనిస్తున్నారు. వారికి స్వల్పవ్యవధిలోనే అపాయింట్‌మెంట్ లభిస్తోంది. ఢిల్లీలో ఈకేటగిరీ వెయింటింగ్ 14రోజులే, కోల్‌కత్తాలో 13 రోజులు మాత్రమే ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికా విదేశాంగమంత్రి ఆంటోని బ్లింకెన్‌మాట్లాడుతూ వచ్చే ఏడాది పదిలక్షల వీసా అపాయింట్‌మెంట్ స్లాట్లు విడుదలచేస్తామని ప్రకటించారు. పెరుగుతున్న పర్యాటక వీసాల డిమాండ్‌ను భర్తీచేసేందుకే ఈ ప్రకటన చేసారని అంచనా. ఫిఫా ప్రపంచకప్ 2026లో జరుగుతున్నది. 2028లో ఒలింపిక్స్ కూడా జరుగుతున్నందున వీసాలు మరింతగా జారీచేయాల్సినఅవసరం ఉందని అందువల్లనే పదిలక్షల వీసాలకు పెంచిందని చెపుతున్నారు.

# ట్రంప్ అధ్యక్షుడయ్యేదాకా కమలాహారిస్‌కు పగ్గాలివ్వాలి

## హారిస్ మాజీ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ జమాల్ సూచన




**వాషింగ్టన్, నవంబరు 11:** అమెరికా అధ్యక్షుడిగా జో బైడెన్ పదవీకాలం ముగియడానికి కొన్ని వారాలే మిగిలి ఉన్న సందర్భంలో ఒకొత్త డిమాండ్ తెరపైకి వచ్చింది. ఇటీవల జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ దేశాధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించేవరకు కమలా హారిస్‌కు పదవి అప్పగించాలని ఆమె మాజీ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ జమాల్ సిమన్స్ సూచించారు. బైడెన్ అధ్యక్ష పదవికి రాజీనామాచేసి, ఉపాధ్యక్షురాలు హారిస్‌ను అమెరికాకు మొదటి మహిళా అధ్యక్షురాలిని చేయాలని ఆయన ఓ టాక్‌షోలో పేర్కొన్నారు. ఇప్పటివరకు జో బైడెన్ అద్భుతంగా పరిపాలించారు. కానీ, ఆయన చివరి వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలన్నారు. రాబోయే కాలంలో అధ్యక్ష ఎన్నికల పోటీలో మహిళలు నిలవడానికి ఈ ప్రక్రియ దోహదం చేస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.

అమెరికా అధ్యక్షఎన్నికల్లో రిపబ్లికన్‌పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై డెమోక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్ పోటీ చేసి ఓడిపోయారు. అధికారం చేజిక్కించుకోవడానికి కీలకమైన స్వింగ్ రాష్ట్రాలను సొంతం చేసుకుంటూ ట్రంప్ 312 ఎలక్టోరల్ ఓట్లతో విజయం సాధించగా, హారిస్ 226 ఎలక్టోలర్ ఓట్లను కైవసం చేసుకున్నారు. ఓటమి తర్వాత ఆమె మాట్లాడుతూ.. ప్రజలందరి స్వేచ్ఛ, న్యాయం, అవకాశాలు, గౌరవం కోసం పోరాటం కొనసాగిస్తానన్నారు. ప్రజాస్వామ్యం, చట్టబద్ధ పాలన, సమాన న్యాయం కోసం శ్రమిస్తూనే ఉంటానన్నారు. కొన్నిసార్లు సానుకూల ఫలితాలకు సమయం పడుతుందని.. కానీ, దానర్థం గెలవలేమని కాదని హారిస్ పేర్కొన్నారు. స్వేచ్ఛ, న్యాయం, భవిష్యత్తు కోసం మళ్లీ నిలబడాల్సిన, నిమగ్నం కావాల్సిన సమయం ఇదేనని తన మద్దతుదారులకు పిలుపునిచ్చారు.

## మాతో సిఎం బీరెన్ సమావేశమైన మాట అవాస్తవం

### మణిపూర్ కుకీ ఎమ్మెల్యేల ఆరోపణ

**ఇంఫాల్, నవంబరు 11:** మణిపూర్‌లో శాంతిని నెలకొల్పేందుకు ముఖ్యమంత్రి ఎన్ బీరెన్‌సింగ్ ప్రయత్నిస్తున్నారని, కుకీ ఎమ్మెల్యేలతో ఆయన సమావేశమవుతున్నారని సుప్రీంకోర్టుకు సొలిసిటర్ జనరల్ తెలిపారు. అయితే ఇది అత్యంత అసత్యమని 10 మంది కుకీ-జో ఎమ్మెల్యేలు ఆరోపించారు. సుప్రీంకోర్టును తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. మైతీ, కుకీల మధ్య జాతి ఘర్షణ మొదలైన 2023 మే నెల నుంచి సిఎం బీరెన్‌సింగ్ తమతో ఎప్పుడూ సమావేశం కాలేదని కుకీ-జో ఎమ్మెల్యేలు తెలిపారు. మణిపూర్‌లో హింస కొనసాగడానికి, తమ జాతుల ప్రక్షాళనకు సూత్రధారి అయిన సిఎంను భవిష్యత్తులో కూడా కలిసే ఉద్దేశం తమకు లేదని స్పష్టం చేశారు. పది మందికి కుకీ ఎమ్మెల్యేలు ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాగా, మణిపూర్‌లో మైతి, కుకీ జాతుల మధ్య హింసకు సిఎం పాత్ర ఉన్నట్లుగా కొన్ని ఆడియో క్లిప్‌లు లీకయ్యాయి. హోం మంత్రిత్వ



శాఖ ఏర్పాటు చేసిన విచారణ కమిషన్‌కు ఈ టేపులను కుకీ సంస్థ సమర్పించింది. అలాగే దీనిపై దర్యాప్తు కోసం కోర్టు పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటుర చేయాలని సుప్రీంకోర్టును కూడా కోరింది. మరోవైపు ఈ టేపుల ప్రామాణికతను నిర్ధారించడానికి తగిన ఆధారాలు సమర్పించాలని కుకీ సంస్థను సుప్రీంకోర్టు శుక్రవారం ఆదేశించింది. అయితే రాష్ట్రంలో శాంతి ప్రక్రియను నిర్వీర్యం చేయడానికి ఈ నకిలీ ఆడియో టేప్‌లను సృష్టించారని మణిపూర్ ప్రభుత్వం ఆరోపించింది.

## ఆకట్టుకున్న భారత్, ఇండోనేసియా

# ప్రత్యేక బలగాల ఉమ్మడి విన్యాసాలు

**జకార్తా, నవంబర్11:** గరుడ్ శక్తి పేరిట భారత్, ఇండోనేషియా ప్రత్యేక బలగాల ఉమ్మడి విన్యాసాలు ఆకట్టుకుంటున్నాయి. ఇరు దేశాల మధ్య సైనిక సహకారం, అవగాహనే లక్ష్యంగా నవంబరు 1న జకార్తాలో ప్రారంభమైన ఈ ప్రత్యేక దళాల విన్యాసాలు నవంబర్ 12 వరకు కొనసాగనున్నాయి.

ఇందులో భాగంగా భారత్ నుంచి 25 మంది సిబ్బందితో కూడిన బృందం జకార్తాలోని సిజాంటుంగ్‌కు బయల్దేరి వెళ్లి అక్కడి సైనికులతో కలిసి విన్యాసాల్లో పాల్గొంది. భారత్ తరఫున పారాచూట్ రెజిమెంట్ నుంచి సైనికులు ప్రాతినిధ్యం వహించగా ఇండోనేషియా నుంచి 40 మంది సైనిక సిబ్బందితో కూడిన ప్రత్యేక



దళం కొపాసస్ ప్రాతినిధ్యం వహిం చింది. గరుడ్ శక్తి 24లో భాగంగా నిర్వహించిన ఈ విన్యాసాలు ఇరు దేశాలకు చెందిన ప్రత్యేక దళాల మధ్య పరస్పర అవగాహన, ద్వైపాక్షిక సహకారం పెంపొందించడంతో పాటు వ్యూహాత్మక సైనిక విన్యాసాల రిహార్సల్స్ ద్వారా పరస్పర చర్యలను మెరుగుపరుచుకోవడమే లక్ష్యంగా కొనసాగుతున్నాయి.

ఈ విన్యాసాలద్వారా అటవీ ప్రాంతాల్లో సంయుక్త ఆపరేషన్లు చేపట్టడం, ఉగ్రవాదుల శిబిరాలపై దాడులు వంటి అంశాలపై ప్రత్యేక దళాల నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం, ఇరు సైన్యాల మధ్య సంబంధాలను బలోపేతం చేసుకోవడం, ఉత్తమ అభ్యాసాలను షేర్ చేసుకునే అవకాశం కలుగుతుంది. ఇరుదేశాలకు చెందిన బలగాల జీవనశైలి, సంస్కృతులను తెలుసుకునేందుకు వీలు కలుగుతుంది. రెండు స్నేహపూర్వక దేశాల మధ్య ద్వైపాక్షిక బంధం బలోపేతమయ్యేందుకు దోహదంచేస్తుంది.

vsp vaarttha edition 12.11.2024_vsp vaarttha edition 12.11.2024.qxd 11/11/2024 11:17 PM Page 1



## భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయంలో భక్తుల కిటకిట



మాధవధార, నవంబర్, 11, ప్రభాతవార్త

మాధవధార లో గల భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయం కార్తీక మాసపు రెండవ సోమవారం కావడంతో కిటకిటలాడింది.ముందుగా జల్లధార లో స్వామివారిని ప్రముఖ ఘట్టపర్తి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు. కార్తీక మాసం రెండో సోమవారం కావడంతో వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నట్లు ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ తెలిపారు.అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించినట్లు పేర్కొన్నారు.

## ఆనందపురంలో జోరుగా టీడీపీ సభ్యత్వ నమోదు



ఆనందపురం, నవంబర్, 11, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలోని పలు గ్రామాల్లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా సాగుతోంది. నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. వంద చెల్లిస్తే రెండేళ్లు పాటు రూ.5 లక్షలు బీమా సౌకర్యం ఉంటుంది. కాగా తర్వాత పంచాయతి ప్రత్యేకవానిపాలెంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్ బి ఆర్ బి నాయుడు, టీడీపీ నాయకులు తాళ్లూరు అప్పారావు,వార్డు మెంబర్ అక్కమాని ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు పెంచడం సామాజిక బాధ్యత



గాజువాక, నవంబర్, 11, ప్రభాతవార్త

మొక్కలు పెంచడాన్ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సిఐ కేశవరావు,భాజపా గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. ఉక్కునగరం డి-పాల్ స్కూల్,తరుమిత్ర ఎకో క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం కూడలిలో సోమవారం మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ చెట్లను ప్రేమించడం పట్ల అందరిలో అవగాహన తీసుకురావాలని అన్నారు.ఒకే వేదిక ద్వారా 3 వేల మొక్కలు పంపిణీ చేయాలన్న ఆలోచన చాలా గొప్పదని అన్నారు. ప్రతి ఇంటా ఒక మొక్క నాటితే రాష్ట్రమంతా హరితశోభగా మారుతుందని పేర్కొన్నారు. చిన్నారులు ఫ్ల కార్డులు ప్రదర్శిస్తూ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ అనీష్ మాథ్యూ,87 వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్,జనసేన,భాజపా నాయకులు సోమన్న,నాగేశ్వరరావు,బొత్స దిలీప్,వైస్ ప్రిన్సిపాల్ సాజీ,డీన్ ఆఫ్ స్టడీస్ ప్రవీన్ మథియాస్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఘట్కా పోటీలకు ఇన్ వెంటివ్ ప్రైమ్ అకాడమీ విద్యార్థులు



ఆనందపురం, నవంబర్, 11, ప్రభాతవార్త

చిత్తూరులో ఈ నెల 9, 10 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి ఘట్కా పోటీలలో ఇన్ వెంటివ్ ప్రైమ్ అకాడమీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. అకాడమీ నుంచి 32 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో శ్రీ వెంకట్ విద్యాపీట్ విద్యార్థులు 4 గోల్డ్ మెడల్స్, 6 సిల్వర్ మెడల్స్ , శ్రీ వెంకటేశ్వర ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థులు 3 గోల్డ్ మెడల్స్, 1 సిల్వర్ మెడల్, సొంట్యాం జెడ్ పి హై స్కూల్ విద్యార్థులు 3 గోల్డ్ మెడల్స్, ఆకాష్ కాలేజీ విద్యార్థులు 2 సిల్వర్ మెడల్స్ సాధించారు. ఈ మేరకు జాతీయ స్థాయి ఘట్కా పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు శ్రీ వెంకట్ విద్యా పీట్ ప్రిన్స్ శ్రీ రాంగిడి వెంకటేశ్వర రావ్ , ఇన్ వెంటివ్ ప్రైమ్ అకాడమీ ఘట్కా కోచ్ లెంక అప్పల రాము ,శ్రీ వెంకటేశ్వర ఇంగ్లిష్ మీడియం ప్రిన్సిపాల్ అత్తులూరి గణేష్ , జెడ్.పి.హెచ్ స్కూల్ ఉపాధ్యాయుడు రామ్మోహన్ రావ్,శ్రీ వెంకట్ విద్యా పీట్ కరస్పాండెంట్ శ్రీమతి పద్మ, ప్రిన్సిపాల్ కుమారి సత్యవేణి ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## భక్తులతో కిటకిటలాడిన గుడి లోవ దేవాలయం



ఆనందపురం, నవంబర్, 11, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలోని గుడిలోవలో ఉన్న నారాయణేశ్వర ఆలయం కార్తీక మాసం సందర్భంగా సోమవారం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు వేకువ జామునే దేవాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. నిరంతరంగా ప్రవహించే ఆకాశ గంగలో భక్తులు స్నాన మచరించారు. దేవాదాయ శాఖ ధర్మకర్త భక్తులకు ప్రసాదాలను అంద జేశారు.

## కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం



నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

విశాఖపట్నం, నవంబర్, 11, ప్రభాతవార్త

కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చి దిద్దేందుకు నగర ప్రజలు సహకరించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె తమ క్యాంపు కార్యాలయం నుండి ప్రజా రవాణా వ్యవస్థ అయిన ఏపీఎస్ఆర్టీసీ బస్సులో జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి చేరుకొని అందరికీ ఆమె స్ఫూర్తినిచ్చారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా కాలుష్య నియంత్రణకు జివిఎంసి యంత్రాంగం వారంలో ఒకరోజు ప్రజా రవాణాను ఉపయోగించాలని నిర్ణయం మేరకు జివిఎంసి అధికారులు, ఉద్యోగులు ప్రజా రవాణాను ఉపయోగిస్తున్నారని, ఎకో-వైజాగ్ అభివృద్ధి సేవల్లో ఎకో-జీరో పొల్యూషన్ కార్యక్రమంలో భాగంగా విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు జివిఎంసి అనేక అవగాహన పెద్దఎత్తున కార్యక్రమాలను నిత్యం చేపట్టడం జరుగుతోందన్నారు. నగరంలో కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పరిశ్రమల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను లేదా సైకిళ్లను ఉపయోగించడం వలన విశాఖ నగరంలో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించవచ్చునని అందుకు అందరూ సహకరించాలని నగర మేయర్ విజ్ఞప్తి చేశారు.

## విశాఖ సిటీ పోలీస్ 'ప్రజాసమస్యల పరిష్కార వేదిక 'కు 75 ఫిర్యాదులు



విశాఖ క్రైం, నవంబర్, 11, ప్రభాతవార్త

నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు సోమవారం పోలీస్ సదేట్ తెలిపారు సమావేశ మందిరంలో అడ్మిన్ డిసిపి రాజ్ కమల్ ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొని 75 మంది నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును ఏడిసిపి స్వయంగా పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, బాధితుల సమస్యలను తక్షణం పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి , సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి...

## 14 నుండి వియంఆర్డిఏ బాలల ప్రాంగణంలో పిల్లల సంబంధిత కార్యక్రమాలు పునః ప్రారంభం



విశాఖపట్నం, నవంబర్, 11, ప్రభాతవార్త

విశాఖార్డిఏ బాలల ప్రాంగణంలో ఈనెల 14 నుండి పిల్లల సంబంధిత కార్యక్రమాలు పునః ప్రారంభం అవుతాయని మెట్రోపాలిటన్ కమిషనర్ KS విశ్వనాధన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని (బాలల దినోత్సవం) పురస్కరించుకొని ఈ నెల 14 నుండి పిల్లల కార్యక్రమాలు ప్రతీ 15 రోజులకొకసారి కొనసాగించడం జరుగుతుంది అని తెలిపారు.పలు అంశాలపై ఉచితంగా అనుభవజ్ఞులైన శిక్షకులచే శిక్షణ ఇప్పించడం జరుగుతుందని, చిన్నపిల్లల చిత్రాలను కూడా ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. ఈ సదావకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జోన్ -2 పిజిఆర్ఎస్ కు 3 వినతులు



విశాఖపట్నం, నవంబర్, 11, ప్రభాతవార్త

(గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ ) జోన్ - 2 కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజల నుంచి మూడు అర్జీలు స్వీకరించినట్లు జోనల్ కమిషనర్ సింహాచలం స్పష్టం న్యూస్ కు తెలిపారు.పిజిఆర్ఎస్ లో వచ్చిన ఫిర్యాదులకు సంబంధించిన అధికారులు వాటిని క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలు పెట్టుకున్న అర్జీలు/ ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని జోనల్ కమిషనర్ అధికారులను ఆదేశించారు.

## మాల్దా టౌన్ - బెంగళూరు మధ్య ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం, నవంబర్, 11, ప్రభాతవార్త

ప్రయాణీకుల అదనపు రద్దీని దృష్టిలో ఉంచుకొని , భారతీయ రైల్వేలు దిగువ వివరించిన విధంగా మాల్దా టౌన్ - ఎస్ ఎం వి టి బెంగళూరు- మాల్దా టౌన్ మధ్య అన్‌రిజర్వ్‌డ్ ప్రత్యేక రైళ్లను నడుపుతున్నాయి. రైలు నెం. 03403 మాల్దా టౌన్- ఎస్ ఎం వి టి బెంగళూరు అన్‌రిజర్వ్‌డ్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సోమవారం ఈనెల 11 17:30 గంటలకు మాల్దా టౌన్ నుండి బయలుదేరుతుంది, ఇది మరుసటి రోజు 20:55 గంటలకు రాయగడ చేరుకుని 21:00 గంటలకు బయలుదేరుతుంది విజయనగరం 22:55 గంటలకు , 23:05 గంటలకు బయలుదేరుతుంటి మరియు దువ్వాడ 01:00 గంటలకు చేరుకొని 01:05 గంటలకు బయలుదేరి బెంగళూరుకు బుధవారం 19:00 గంటలకు చేరుకుంటుంది. తిరుగు దిశలో రైలు నెం. 03404 బెంగళూరు -మాల్దా టౌన్ అన్‌రిజర్వ్‌డ్ స్పెషల్ రైలు ఎస్ ఎమ్ వి టి బెంగళూరు నుండి గురువారం ఈనెల 14 న 07:00 గంటలకు బయలుదేరుతుంది, ఇది మరుసటి రోజు 02:28 గంటలకు దువ్వాడ చేరుకుని 02:30 గంటలకు బయలుదేరుతుంది. విజయనగరం 03:55 గంటలకు మరియు 04:05 గంటలకు బయలుదేరుతుంది రాయగడ 06:05 గంటలకు బయలుదేరి 06:10 గంటలకు బయలుదేరి శనివారం 08:00 గంటలకు మాల్దా టౌన్ చేరుకుంటుంది. ఈ ప్రత్యేక రైలును రైల్వే ప్రయాణీకులు ఉపయోగించుకోవాల్సిందిగా రైల్వే అధికారులు ప్రకటనలో కోరారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



విశాఖ క్రైం, నవంబర్, 11, ప్రభాతవార్త

కంచరపాలెం పరిధిలో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానిక ధర్మానగర్, శివాలయం వీధిలో నివాసముంటున్న జే చంద్రశేఖర్(35) సోమవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో తన గదిలోని ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గమనించిన కుటుంబ సభ్యులు ఉరి వేసుకుని వేలాడుతున్న చంద్రశేఖర్ ను కిందకు దించి చూడగా అప్పటికే మృతిచెందినట్లు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. సీఐ చంద్రశేఖర్ నేతృత్వంలో కంచరపాలెం హెచ్ సి వివి రమణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థులు తలుచుకుంటే ప్రపంచంలో ఎక్కడైనా రాణించవచ్చు...



జగదాంబ, నవంబర్, 11, ప్రభాతవార్త

విద్యార్థిని విద్యార్థులు తలుచుకుంటే ప్రపంచంలో ఎక్కడైనా సరే రాణించేందుకు అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని పార్క్ హయత్ జనరల్ మేనేజర్ మార్క్ స్లెర్న జియేల్ పేర్కొన్నారు. సోమవారం సన్ క్యాంపస్ లో గ్రాండ్ హయత్, ది యూనియన్ స్టేషన్ నాష్ విల్లె సంయుక్త ఆధ్వర్యంలో 'ఇంటర్నేషనల్ యూఎస్ఏ క్యాంపస్ డ్రైవ్' నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆతిథ్య రంగంలో వంట, ఆహారం, ఫ్రంట్ ఆఫీస్, హౌస్ కీపింగ్ విభాగాల్లో ఉత్తమ ఉపాధి అవకాశాల నిమిత్తం క్యాంపస్ డ్రైవ్ ను నిర్వహించడం ద్వారా మంచి అవకాశాలు లభిస్తాయి అన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను వెలికి తీసి పోటీలు పడటం చూస్తుంటే తమ వృత్తిలోకి రాణించేందుకు సంకల్పించారని తెలుస్తుందన్నారు. విదేశాల్లో ఈ తరహా ఉపాధికి మంచి అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. సమాజంలో గౌరవాన్ని, వ్యక్తిగత ప్రతిభకు ఉపాధి ఎంతో తోడ్పడుతుందన్నారు. పార్క్ హయత్ హెచ్ ఆర్ మేనేజర్ గిడియాన్ ప్యాకినాదన్ మాట్లాడుతూ విలువైన కెరియర్ ను ఎంచుకునేందుకు ఇటువంటి క్యాంపస్ డ్రైవ్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆకా జ్యోతి మాట్లాడుతూ కేవలం విద్యార్థులకు శిక్షణ ఇవ్వడమే కాకుండా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. సుమారు 150 మంది క్యాంపస్ డ్రైవ్ లో పాల్గొని యు ఎస్ ఏ లోని వివిధ ఉద్యోగాలు సాధించేందుకు తమ ప్రతిభను చాటి చెప్పారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జివిఎంసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక " లో 106 వినతులు

- నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి



విశాఖపట్నం, నవంబర్, 11, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పి జి ఆర్ ఎస్) కు 106 వినతులు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో జివిఎంసి కమిషనర్ డా.పి.సంపత్ కుమార్ తో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 106 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 15 జోన్ కు 02, 2వ జోన్ కు 19, 3వ జోన్ కు 22, 4వ జోన్ కు 07, 5వ జోన్ కు 11, 6వ జోనుకు 09, 8వ జోన్ కు 09, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 31 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %c% అకౌంట్సు విభాగమునకు 09, రెవెన్యూ విభాగమునకు 17, ప్రజారోగ్య విభాగమునకు 06, పట్టణ ప్రణాళిక విభాగమునకు 51, ఇంజనీరింగు విభాగమునకు 19, యు.సి.డి విభాగానికి 04 కలిపి మొత్తంగా 106 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.అనంతరం జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ చేపట్టాలని, ప్రతివారం వచ్చే ఫిర్యాదులు ప్రజలు పునరావృతం కాకుండా ఆయా సమస్యలను పరిష్కరించాలని జివిఎంసి అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఆర్.సోమన్నారాయణ, ప్రధాన ఇంజనీర్ పి.శివప్రసాద రాజు, ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్, సిసి మీనా కుమారి, ఎసిపి హరిదాస్, డిసి(రెవెన్యూ) శ్రీనివాసరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవరెడ్డి, ఎఫ్.ఎ%c%ఎ.ఓ మల్లికార్జున, డిడిహెచ్ ఎం.దామోదరరావు, పర్యవేక్షక ఇంజనీర్లు గోవిందరావు, పివిఐ సత్యనారాయణ రాజు, శాంసన్ రాజు, రామమోహనరావు, యుసిడి-పిఓ పి.లక్ష్మి, డిఐఒ ఎం.వి.డి ఫణిరామ్, సిటీ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఎన్.కిషోర్, స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు, బయోలజిస్ట్ సాంబమూర్తి, ఆర్.ఎఫ్.ఓ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు

## 68 వార్డులో ప్రధాన కాలువ అడ్డంకులపై చర్యలు చేపట్టండి.

- జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్.

విశాఖపట్నం, నవంబర్, 11, ప్రభాతవార్త



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 6వ జోన్ 68వ వార్డు పరిధిలో గల మీనా నగర్, పెట్రోల్ బంక్ సమీపాన ప్రధాన కాలువ అడ్డంకులపై చర్యలు చేపట్టాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జీవీఎంసీ, గెయిల్ అధికారులతో కలిసి ఆ ప్రధాన కాలువకు అడ్డంకులు కలిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో కమిషనర్ ముందుగా మాట్లాడుతూ మీనా నగర్, పెట్రోల్ బంక్ సమీపాన పారుతున్న ప్రధాన కాలువకు ఏర్పడిన అడ్డంకులపై ఆరా తీశారు. ఈ విషయమై ప్రధాన వైద్యాధికారి డాక్టర్.నరేష్ కుమార్ మాట్లాడుతూ కాలువ మేహాద్రి గెడ్డ నుండి నరవ మీదుగా పారుతుందని, 20 అడుగుల వెడల్పు గల ఈ ప్రధాన కాలువ గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్(గెయిల్) రక్షణ గోడకు అనుకొని ఉండడంతో, ఒక సంవత్సరం కాలం నుండి గెయిల్ యాజమాన్యం ఆ కాలువను మూసివేసేసిందని కాలువ సాఫీగా పారేందుకు అడ్డంకులు ఏర్పడ్డాయని, తద్వారా 20 అడుగుల వెడల్పు గల కాలువ ఆరడుగుల వెడల్పుతో మరొక మార్గంలో నిర్మాణము చేపట్టి కాలువ నీరు పారుతున్నదని సమీప నివాసాలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అంతేకాకుండా భారీ వర్షాలు, వరదల సంభవించినప్పుడు ఒక చెరువు మాదిరిగా ఆ ప్రాంతమంతా ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంటుందని ప్రజలు ఇబ్బందులను కలుగుతున్నాయని కమిషనర్ కు వివరించారు.అనంతరం కమిషనర్ గెయిల్ ప్రతినిధి మూర్తితో మాట్లాడుతూ ఒక సంవత్సరం కాలం నుండి ఈ ప్రధాన కాలువకు అడ్డంకి ఏర్పడడం వలన ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, కాలువ మూసివేసేందుకు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, కాలువలో నీరు పారకుండా మూసివేశారు సంబంధిత కారణాలను పూర్తి సమాచారంతో వివరించాలని ఆదేశించారు. ఈ విషయమై ప్రధాన కాలువకు సంబంధించిన పరిసర ప్రాంతాన్ని జివిఎంసి సమాచారంతో పొందుపరచాలని , వెంటనే గెయిల్ యాజమాన్యం తో సమావేశం ఏర్పాటు చేసి ప్రధాన కాలువ సాఫీ గా పారేలా చర్యలు చేపట్టాలని, పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా సమస్యను పరిష్కరించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 6వ జోనల్ కమిషనర్ బి.ఆర్.ఎస్.శేషాద్రి, పర్యవేక్షక ఇంజనీర్ గోవిందరావు, గెయిల్ ప్రతినిధి మూర్తి, సహాయ వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా శ్రీ పాండురంగస్వామి కల్యాణం



విశాఖపట్నం, నవంబర్, 11, ప్రభాతవార్త

పాండురంగాపురంలోని రుక్మిణీ సమేత ప్రసన్న పాండురంగస్వామి వారి వార్షికోత్సవాలు సోమవారం నుండి బుధవారం వరకు నేత్రపర్వంగా నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం 6గంటలకు విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, కంకణధారణ, అంకురార్పణ మరియు మండపారాధన 8గంటలకు అఖండ పంచామృతాభిషేకం 10గంటలకు శ్రీ రుక్మిణీ సమేత ప్రసన్న పాండురంగ స్వామివారి కళ్యాణం ఘనంగా జరిగింది.సాయంత్రం5-30 నుండి సంస్కృతిక కార్యక్రమాలు మహా మంగళ హారతి ఇచ్చారు. మంగళవారం కార్తీక శుద్ధ ఏకాదశి సందర్భంగా ఉదయం 6 గంటల నుండి జ్యోతి ప్రజలన, సుదర్శన గాయత్రి హోమం అఖండ పంచామృతాభిషేకం అర్చన, అష్టోత్తర కార్యక్రమం మధ్యాహ్నం 12గంటలకు మహా మంగళ హారతి, ప్రసాద వితరణ ఉంటుంది. బుధవారం ద్వాదశి (క్షీరాబ్ది ద్వాదశి) సందర్భంగా ఉదయం 6గంటల నుండి జ్యోతి ప్రజ్వలన అఖండ పంచామృతాభిషేకం లక్ష తులసి అర్చన మధ్యాహ్నం 12గంటలకు మహా మంగళ హారతి, ప్రసాద వితరణ,సాయంత్రం 4-30 నుండి స్వామి వారి తిరువీధి (ఉరేగింపు సేవ)సాయంత్రం 5-30 నంద సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. ఆలయ మేనేజర్ అడపా దేవుళ్ళు పర్యవేక్షణలో ఈ కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేపట్టారు వేదపండితులు వైభవంగా జరుగుతాయి.

## ఉమా చంద్రమౌళీశ్వరునికి ప్రత్యేక పూజలు



జగదాంబ, నవంబర్, 11, ప్రభాతవార్త

అస్సాం గార్డెన్స్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల దేవాలయ ధర్మదాయ శాఖ శ్రీ శివరామకృష్ణ దేవాలయంలో కార్తీకమాసం రెండో సోమవారం సందర్భంగా ఆలయ అర్చకులు జి భార్గవ శర్మ శైవ ఆగమ సాంప్రదాయంలో ప్రత్యేక పూజలు అభిషేకములు ఘనంగా నిర్వహించారు. విచ్చేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాదములు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో జీవి రమణారావు , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ ఆలయ సిబ్బంది మన్మధ రెడ్డి అధిక సంఖ్యలో భక్తులు , స్థానికులు , పరిసర ప్రాంత వాసులు పాల్గొన్నారు .

## శ్రీ అమ్మవారి పందిరి రాట మూహూర్తం



విశాఖపట్నం, నవంబర్, 11, ప్రభాతవార్త

శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో జరుగు మార్గశిరమాసోత్సవముల సందర్భముగా ప్రతి సంవత్సరము కార్తిక శుద్ధ ఏకాదశిరోజున పందిరి రాట వేసి మార్గశిరమాసోత్సవములకు శ్రీకారం చుట్టుట ఆనవాయితీగా వస్తున్నది. ఈ సాంప్రదాయం ప్రకారం మంగళవారం ఉదయం 9.40 ని..లకు నారస్వర వాయిద్యాలు, వేదమంత్రాల మధ్య డిసెంబర్ 2 నుండి తేది. 30-12-2024 వరకు నిర్వహించబోవు మార్గశిరమాసోత్సవముల సందర్భముగా పందిరి రాట ఉత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేయడమైనది. ఈ కార్యక్రమమునకు విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గ గౌ..శాసన సభ్యులు శ్రీ సి.హెచ్. వంశీ కృష్ణ శ్రీనివాస్ గారిని దేవాలయ కార్యనిర్వాహణాధికారిణి శ్రీమతి కె. శోభారాణి ఆహ్వానించారు.

## పినాకిల్ 2024 యొక్క పోస్టర్ ఆవిష్కరించిన ఐ ఐ ఎ ఎం డీన్ అండ్ డైరెక్టర్ ఎస్పీ రవీంద్ర



మాధవధార, నవంబర్, 11, ప్రభాతవార్త

ఐ ఐ ఎ ఎం,విశాఖపట్నం ఆతిథ్యమిస్తున్న పినాకిల్ 2024 యొక్క పోస్టర్‌ను ఐ ఐ ఎ ఎం డీన్ అండ్ డైరెక్టర్ ఎస్పీ రవీంద్ర సోమవారం ఆవిష్కరణ చేసారు.ఈ ఏడాది డిసెంబరు 20, 21 తేదీలలో జరగనున్న అతి పెద్ద మేనేజ్మెంట్ సమావేశం మరియు సాంస్కృతిక ఉత్సవానికి గదువు లెక్కింపు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.2010 నుండి 2024 వరకు పినాకిల్ వార్షికోత్సవం యొక్క వారసత్వాన్ని చాటిచెప్పే వీడియో విడుదలతో పాటు,ఈ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ ఉత్సవం థీమ్ మేనేజ్మెంట్ విద్యార్థులకు చురుకైన ఆత్మానుభూతిని ప్రతిబింబిస్తుంది అని అన్నారు.పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా డీన్ అండ్ డైరెక్టర్ డా.సుందర రవీంద్ర విద్యార్థులకు ప్రేరణగా మాట్లాడుతూ, "పినాకిల్ అనేది మేనేజ్మెంట్ విద్యార్థులకు తమ నైపుణ్యాలను ప్రదర్శించడానికి, ఆవిష్కరణలు చేసేందుకు, మరియు నెట్‌వర్కింగ్ కోసం వేదికగా మారాలని లక్ష్యంగా ఏర్పడింది. మా పోస్టర్‌ను ఆవిష్కరించడం అనేది మరుపురాని ప్రయాణం ప్రారంభం" అని అన్నారు. ఐ ఐ ఎ ఎం, జాయింట్ డైరెక్టర్ పి.ఎం. బాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు విద్యార్థులను,సిబ్బంది చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమ నిర్వహణలో కన్వీనర్ గా డా. ఉమా సుందరి,పినాకిల్‌లో దశాబ్ద కాలంగా భాగస్వామిగా ఉండి, ప్రతి ఏడాది విద్యార్థులలో ఉత్సాహం నింపుతూ,సృజనాత్మకతతో ఈ వేదికను మరింత ఎత్తులకు తీసుకెళ్తున్నందుకు తన ఆనందాన్ని డా.రవీంద్ర వ్యక్తం చేశారు.ఈ ఆవిష్కరణ సభలో ఐఐఎ ఎంఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దీపికదాస్ పాల్గొన్నారు.

## మూడు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆనందపురం, నవంబర్, 11, ప్రభాతవార్త

పరదేశీపాలెం 33/11 కేవి సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ పనుల దృష్ట్యా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ఏఈ జోన్ -3 ఈ ఈ పోలాకి శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. బోయపాలెం, గంభీరం కొత్త కల్లివానిపాలెం తదితర ప్రాంతాలలో గల గృహ, పారిశ్రామిక, వ్యవసాయ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయము కలుగునని పోలాకి శ్రీనివాసరావు ఈ సందర్భంగా చెప్పారు.

## జీవీఎంసీ సిబ్బంది విధులలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

-జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్



గాజువాక, నవంబర్, 11, ప్రభాతవార్త

జీవీఎంసీ 68వ వార్డులో జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ సోమవారం పర్యటించారు. వార్డ్ వైకాపా అధ్యక్షులు గుడివాద లతీష్ వార్డులోని పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసు కెళ్లారు. అనంతరం వార్డులోని పలు డ్రైనేజ్ లను ఆయన పరిశీలించారు. వార్డులో ప్రతీ ప్రాంతం శుభ్రం ఉండాలని,అలాగే డ్రైనేజీలలో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి శుభ్రం చేయాలని పారిశుధ్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చ రించారు. ఆయన వెంట ఏ ఎం హెచ్ ఓ కిరణ్ కుమార్ శానిటరీ ఇన్స్పెక్టర్ జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి దాతలు సహాయం



గాజువాక, నవంబర్, 11, ప్రభాతవార్త

చదువులో ముందుండే పేద విద్యార్థిని ఆదుకునేందుకు విద్యా దాతలు ముందుకు వచ్చారు. అనకాపల్లి దరి మునగపాక కు చెందిన కాంగ్రెస్ జనార్దన్ కుమారుడు కాంగ్రెసు కుమార్ వెంకట శివరాం జోగి చిన్నప్పుడు నుంచి చదువులో ముందు ఉండేవాడు. పై తరగతులు కూడా మంచి మార్కులతో పాస్ అయ్యాడు. ఎంబీబీఎస్ చదవాలని లక్ష్యంతో నీట్ కోచింగ్ కు ప్రిపేర్ అవుతున్నాడు. న్యూఢిల్లీలోని కోచింగ్ సెంటర్ లో శిక్షణ తీసుకుంటున్నాడు. కోచింగ్ ఫీజు కోసం తనకు సహాయం చేయమని అభ్యర్థించడంతో అగనంపూడి కి చెందిన మాజీ ఉక్కు ఉద్యోగి, సహ చట్ట కార్యకర్త పట్టా రామ అప్పారావు తక్షణమే స్పందించారు. తన మిత్రులందరికీ సమాచారం ఇచ్చారు. దాంతో రామప్పారావు మిత్రులైన నిమ్మకూరి రమేష్, బొండా ఈశ్వరరావు, ఎంటి బలరామరాజు, సర్వశిక్ష చారిటబుల్ ట్రస్ట్, గుదే సుశీల గజేంద్రరావు, సాలాపు సూరిబాబు,విందుల వెంకటరమణ, ఏలూరు కు చెందిన పిల్లా బాలాజీ తదితరులు తమ సహాయంగా 11000 రూపాయలను విద్యార్థికి సోమవారం అందజేశారు. అంతర్జాతీయ విద్యా దినోత్సవ సందర్భంగా దాతలు పేద విద్యార్థిని ఆదుకునేందుకు ముందుకు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజా వేగు పట్టా రామప్పారావు మాట్లాడుతూ అనుకున్నది అందుకునేందుకు తామంతా ముందుంటామని స్పష్టం చేశారు.

## 7వ వార్డు కణనగర్ గ్రామంలో టీడీపీ సభ్యత్వం నమోదు



మధురవాడ, నవంబర్, 11, ప్రభాతవార్త

మధురవాడ 7వ వార్డు కణనగర్ గ్రామంలో తెలుగుదేశం పార్టీ భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు , కార్పొరేటర్ పిల్లా మంగమ్మ , పిల్లా వెంకటరావు , ఏడవ వార్డు టీడీపీ పార్టీ అధ్యక్షులు పిల్లా నర్సింగరావు ఆదేశాలు మేరకు టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కణనగర్ గ్రామ పెద్దలు నాగోతి అప్పలరాజు, నాగోతి రాము యూనిట్ ఇంచార్జ్ నాగోతి సూర్యప్రకాష్, పిల్లా కృష్ణ వార్డు ప్రధాన కార్యదర్శి కసారి అచ్చుతరావు, పోతిన తాతారావు భీమిలి నియోజకవర్గం టిడిపి ప్రధాన కార్యదర్శి జె పి రాజు, పిసా చిన్నారావు, రాజగిరి శ్రీనివాస్ కిషోర్, రమణమ్మ, రమ. సింహాద్రి, శివాజీ, కృష్ణ కార్యకర్తలు నాయకులు తదితర కణనగర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విజయవంతమైన స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ స్టడీ హబ్



విశాఖపట్నం, నవంబర్, 11, ప్రభాతవార్త

ఈ నెల 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నగరంలోని మద్దిలపాలెం కృష్ణా కాలేజ్ రోడ్ స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ లో నిర్వహించిన స్టడీ హబ్ విజయవంతంగా ముగిసింది. దీనికి తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుండి 9 మంది స్కూల్ హెడ్‌లు, 80 మంది ఉపాధ్యాయులు హాజరై స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ పాఠశాలలో పుస్తకాలు లేకుండా పిల్లలకు బోధిస్తున్న అత్యాధునిక బోధనా పద్ధతులు, వినూత్న విధానాలు, ఉత్తమ అభ్యాసాలను స్వయంగా వీక్షించారు. కేజీ స్థాయి పిల్లల భవిష్యత్తు కోసం 21వ శతాబ్దపు నైపుణ్యాలను పెంపొందించడానికి ఈ పాఠశాలలో అవలంబిస్తున్న ఎఫ్వై ఈజీ కాన్సెప్ట్ ను అందరూ అభినందించారు. పాఠశాల విద్యార్థుల నైపుణ్యాలను, పరిశీలనా నిశితంగా పరిశీలించడానికి ప్రీ కేజీ నుండి 7వ తరగతి వరకు ప్రతి తరగతికి వెళ్లి వారితో ఇంటరాక్ట్ అయ్యారు. ఇందులో విద్యార్థుల మేథో ప్రదర్శన, సమాధానమిచ్చిన తీరు చూసి ఆశ్చర్యానికి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక అంశాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ లో ప్రాథమిక పరిజ్ఞానాన్ని పొందిన ప్రీకేజీ పిల్లలు 500 ప్రశ్నలకు సమాధానాలు చెప్పి అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రిజిస్టర్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.మధుసూదన్, ప్రధాన కార్యదర్శి రమేష్ రావ్, కమిటీ సభ్యులతో పాటు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువతను క్రీడాకారులుగా తీర్చిదిద్దాలి



విశాఖపట్నం, నవంబర్, 11, ప్రభాతవార్త

యువతను విద్యతో పాటు మంచి క్రీడాకారులుగా కూడా తీర్చిదిద్దాలని విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం (294/79) అధ్యక్షులు అక్కరమాని వెంకటరావు కోరారు. ఈ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రాధాకృష్ణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా యాదవ సంఘం నాయకులు బిమ్మిలి ఎల్లాజీ రావు యాదవ్ ఆధ్వర్యంలో విశాఖ జిల్లా నుంచి సుమారు 55జట్లతో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. పోటీల ప్రారంభం అనంతరం అక్కరమాని మాట్లాడుతూ యాదవ్ యువతను ఆయురారోగ్యంగా, విద్యావంతులుగా, మంచి క్రీడాకారులుగా తయారు చేయాలనేదే తమ సంఘ ఉద్దేశ్యమన్నారు. నాయకులు ఓమ్మి చిన్నారావు, గుంటుబోయిన రవికుమార్, నక్క కనకరాజు, గుమ్మడి నర్సింగరావు, పొట్ల వెంకటరమణ, అల్లి అప్పలనారాయణ, ఎడ్ల వేణుగోపాల్, ప్రసాదుల భాగ్యానంద్, సర్వసిద్ధి అచ్యుతరావు, మండ సుభాష్ చంద్రబోస్, నక్కిలి నర్సింగరావు, నక్కిలి శ్రీనాథరావు, ఈగల మహేష్, పీతల శ్రీనివాస్, సర్వసిద్ధి వెంకటరమణ, ఎన్ రాజు, సాసి పిల్లి కార్తిక్, ఈగల్ సత్యం, పళ్ల రమేష్, చంద్రాని శ్రీధర్, కోడిపోయిన రామకృష్ణతో పాటు అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## క్రియేటర్ సెంట్రల్‌ను ప్రారంభించిన అమెజాన్ డాట్ ఇన్

విశాఖపట్నం, నవంబర్, 11, ప్రభాతవార్త

భారతదేశంలో క్రియేటర్ సెంట్రల్‌ను ప్రారంభించినట్లు అమెజాన్ డాట్ ఇన్ ప్రకటించింది. ఇది కంటెంట్ క్రియేటర్లను శక్తివంతం చేయడానికి రూపొందించబడిన ఒక సమగ్ర వేదిక, కంటెంట్ సృష్టి ప్రక్రియను క్రియేటర్ సెంట్రల్ క్రమబద్ధీకరిస్తుంది. సాంకేతిక సంక్లిష్టతలపై కాకుండా క్రియేటర్ లు తమ సృజనాత్మకత పై దృష్టి పెట్టేందుకు వీలుగా సులభంగా నావిగేట్ చేయగల, అంకితమైన స్టోర్ ను అందజేస్తుంది క్రియేటర్ సెంట్రల్‌తో కంటెంట్ క్రియేటర్ లు అమెజాన్ ఇన్‌లో తమ కంటెంట్‌ను సులభంగా ఉత్తేజపరచవచ్చు, ప్రచారం చేయవచ్చు ప్రచారం లక్షలాది మంది షాపర్లను చేరుకోవచ్చు అనేవిధంగా ఆటోమేటిక్ ఉత్పత్తి సిఫార్సులు పనితీరు నివేదికలు అలాగే వీడియో వనరుల ద్వారా తమ పనితీరును మెరుగు పరుచుకోవచ్చు క్రియేటర్ సెంట్రల్ అనేది ప్రారంభంలో అమెజాన్ ఇన్‌ఫ్లు యెన్సర్ ప్రోగ్రామ్‌తో అనుబంధించబడిన 50వేల మంది క్రియేటర్లకు అందించబడుతుంది.



## నేషనల్ బాక్సింగ్ పోటీలలో స్వర్ణ పతకం సాధించిన మౌనిక

వివరాలు 8లో..



## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ప్రణవ్ గోపాల్

నిత్యం ప్రజల కోసం పనిచేయాలని సిఎం సూచన

వివరాలు 8లో..




విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు

26

వార్త

మంగళవారం 12 నవంబర్ 2024




## లక్ష్యం కంటే ముందుగానే..

# భోగాపురం ఎయిర్‌పోర్టు

### కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



**విశాఖపట్నం, నవంబర్, 11, ప్రభాతవార్త**

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అభివృద్ధి పనులల్లో భాగంగా భోగాపురం ఎయిర్‌పోర్టు పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నారు. ఈసందర్భంగా కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరావు రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ లక్ష్యం కంటే ముందుగానే 2026జూన్ నాటికి పూర్తి చేస్తామని వెల్లడిరచారు. దీనికి అనుగుణంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. కేంద్ర మంత్రిగా బాద్యతలు స్వీకరించిన అనంతరం ఆదివారం 6వ సారి ఆయన భోగాపురం పనులను పరిశీలించారు ఈసందర్భంగా నిర్మాణ పనులు చేడుతున్న జీఎంఆర్ ఇన్ ఫ్రా అధికారులతో పరిశీలించారు. ప్రధాన టెర్మినల్ భవనం, ఏటీసీ టవర్, ఏప్రాన్ డ్రైనేజీ వ్యవస్థ ఏరో బ్రిడ్జులు, కార్యాలయం భవనాలను తనిఖీ చేసారు. అనంతరం సంబందిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

**మరింత వేగవంతం చేయాలి:**

గత 4నెలల్లో పనుల్లో కీలక పురోగతి సాధించామని 50శాతం పనులు పూర్తయ్యాయని ఈసందర్భంగా జీఎంఆర్ అధికారులుమంత్రికి వివరించారు. విభాగాల వారీగా పనుల వివరాలను తెలియజేశారు. అనంతరం రామెఌ్మన్ నాయుడు మాట్లాడుతూ వీలయినంత వేగవంతంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. దీనికి అనుగుణంగా అధికారులు కూడా ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. భోగాపురం పూర్తి చేయడం ద్వారా ఉత్తరాంధ్రకు తలమానికంగా నిలవడంతో పాటు రాష్ట్ర అభివృద్ధి లో కీలకంగా తీర్చిదిద్ద వచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. దీనికి కేంద్రంతో పాటు సీఎం నారా చంద్రబాబునాయుడు సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం కూడా సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. పరిశీలనలో ఆయా శాఖల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక సోమవారం



**విశాఖపట్నం, నవంబర్, 11, ప్రభాతవార్త**

కార్తీకమాసం రెండో సోమవారం సందర్భంగా శివాలయాల్లో భక్తులకు పోటెత్తారు. మొదటి సోమవారం తర్వాత రెండో సోమవారం భక్తులు తమ ముక్కులను తీర్చుకున్నారు. వేకువ జాము నుండే స్వామివారి కి ప్రత్యేక అభిషేకాలు చేసి పూజలు నిర్వహించారు. ఆలయం ముందు ఉన్న ధ్వజస్తంభం వద్ద నీతి దీపాలు వెలిగించి స్వామివారికి నివేదించారు. సాయంత్రం కూడా గంట స్తంభం వద్ద నీతి దీపాలు వెలిగించారు. భక్తులతో ఆలయాలు శోభాయమానంగా కనిపించాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ఆలయ వర్గాలు తగు చర్యలు కూడా తీసుకున్నాయి.

## విశాఖలో.. మరో దారుణం

### భర్త, అత్త వేధింపులతో మహిళ ఆత్మహత్య




**విశాఖ క్రైం, నవంబర్, 11, ప్రభాతవార్త**

విశాఖలో భర్త వేధింపులకు మరో మహిళ బలైంది..భర్త, అత్త వేధింపులు తట్టుకోలేక ఆమె బలవణ్మరణానికి పాల్పడిరది. విశాఖలోని ఫోర్త్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ సంఘటన వివరాలిలా ఉన్నాయి. పాలకొండ సమీప చినమంగళాపురంనకు చెందిన కడగల.ధల్లీశ్వరి(25)ని అక్కయ్యపాలెంలోని రామచంద్రానగర్‌కు చెందిన కడగల.రాజశేఖర్ (అలియాస్ అఖిల్‌రాజ్) ఫిబ్రవరి 4, 2022లో పెళ్లి చేసుకున్నాడు. వివాహం సమయంలో రూ.18లక్షల నగదు, 10తులాల బంగారం, ఇతర ఖర్చుల కింద మరో రూ.5లక్షలు తీసుకున్నారు. వీరికి రెండేళ్ల బాబు ఉన్నాడు. కొన్నాళ్లు కాపురం బాగానే ఉన్నా తర్వాత నుంచి భర్త రాజశేఖర్, ఆయన తల్లి ఉమా మహేశ్వరి నుంచి వేధింపులు మొదలయ్యాయి. ఓ కుమారుడు, ఇద్దరు కుమార్తెలున్న పాలకొండ వాసులు కిమిడి సూరిబాబు, కృష్ణకుమారి అల్లుడు రాజశేఖర్, కూతురు ధల్లీశ్వరిని బాగానే చూసుకునే వారు. వ్యాపారం చేసుకునేందుకు అదనంగా డబ్బు, బంగారం కావాలంటూ రాజశేఖర్ ఒత్తిడి తెచ్చేవాడని, ఈ విషయాన్ని తరచూ ధల్లీశ్వరితో అడిగించేవాడని, ఏం చేయాలో తెలియక ఇతరుల నుంచి అప్పు తెచ్చి రూ.6లక్షలిచ్చామని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా రెండేళ్లగా ధల్లీశ్వరిని తరచూ వేధించేవారని, కొట్టేవారని 'ఇక్కడి నుంచి వెళ్లిపో..నీకేం కావాలో తీసుకో..నేను మరో పెళ్లి చేసుకుంటానం'టూ రాజశేఖర్ వేధించేవాడని, ఇదే విషయాన్ని ధల్లీశ్వరి ఓ రోజు రాత్రి తమకు ఫోన్ చేసి చెప్పిందని బాధితురాలి తల్లిదండ్రులు సూరిబాబు, కృష్ణకుమారి కన్నీటి పర్యంతమై పోలీసులు దృష్టికి తీసుకు వెళ్లారు. మరో సారి కొట్టి పంపించేశారని కూడా చెబుతున్నారు. రాజశేఖర్ తల్లిదండ్రుల మధ్య

- తరువాయి 8లో..

## రాజకీయాలలో అందరికీ ఆదర్శంగా నిలిచిన మల్ల సురేంద్ర



**అనకాపల్లి, నవంబర్, 11, ప్రభాతవార్త**

నేడు అనకాపల్లి పట్టణం గవరపాలెం రైతు సంఘం ఆశ్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మల్ల సురేంద్ర గారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గవర వెల్ఫేర్, డెవలప్మెంట్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గా నియమించిన సందర్భంగా ఆశ్రమం గురు స్వాములు మల్ల నర్సింగరావు, కొణతాల పూర్ణచంద్రరావు, కాండ్రేగుల దాసు, ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు సమక్షంలో ఘన సత్కారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ మనందరితో గత 20 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వామి మాల ధరిస్తున్న మిత్రులు మల్ల సురేంద్ర స్వామికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన పదవి ఇవ్వడం ఎంతో శుభ పరిణామం అని, మల్ల సురేంద్ర రాజకీయాలలో చాలామందికి ఆదర్శంగా ఎదిగేడని గురు స్వాములు అందరూ అభినందించి,శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గౌరీ సంఘంలో గౌరీ మాతను, అయ్యప్ప స్వాము దేవాలయంలో మల్ల సురేంద్ర ప్రత్యేక పూజలు నిర్వహించి, దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మద్దాల నారాయణరావు, కొణతాల అప్పలనాయుడు,దంతులూరి కళ్యాణ్,ఆడారి శంకర్, మల్ల సంతోష్, కాండ్రేగుల నాగప్రసాద్,యల్లపు చక్రవర్తి, బుద్ధ శ్రీనివాసరావు, కర్రీ రుద్రీ నాయుడు, అధిక స్థాయిలో అయ్యప్ప స్వామి మాలధారణలో ఉన్న భక్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) సదస్సులు

**విశాఖపట్నం, నవంబర్, 11, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో పలాస, విశాఖపట్నం జోన్-2, రంపచోడవరం, జంగారెడ్డిగూడెం డివిజన్ల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నవంబర్ లో సదస్సులు నిర్వహించనున్నట్లు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) ఛైర్ పర్సన్, విశ్రాంతి జడ్జి బి.సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలాస డివిజన్ (ఇచ్ఛాపురం సెక్షన్, తేది 13.11.2024), విశాఖపట్నం జోన్-2 డివిజన్ (మల్కాపురం సబ్ డివిజన్, తేది 19.11.2024), రంపచోడవరం డివిజన్ (అడ్డతీగల సెక్షన్, తేది 28.11.2024), జంగారెడ్డిగూడెం డివిజన్ (కొయ్యలగూడెం సబ్ డివిజన్, తేది 29.11.2024) కార్యాలయాల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే సదస్సుల్లో వినియోగదారులు నేరుగా పాల్గొని విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, హెచ్చుతగ్గులు, బిల్లుల సమస్యలు, కొత్త సర్వీసుల జారీలో జాప్యం, పేరుమార్పిడి, విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో

8 లో..

## ఆల్ హెల్ప్ లైన్ నంబర్ల పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




8 లో..



## ప్రజా సమస్యలు వద్దు... పన్నుల వసూళ్లే ముద్దు...

- మిగతా 8 లో..

## దుబాయ్‌లోని ఏపీ ప్రజలకు

# అండగా ఉంటాం..

### పార్టీ శ్రేణుల సమావేశంలో గంటా హామీ




**విశాఖపట్నం, నవంబర్, 11, ప్రభాతవార్త**

దుబాయ్ లోని ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అండగా ఉంటామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. దుబాయ్ లో టీడీపీ శ్రేణులతో ఆదివారం సమావేశమైన ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆంధ్రులు గత ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించు కోవడానికి పోలింగ్ రోజున రాష్ట్రానికి వచ్చిన తీరు ప్రశంసనీయమన్నారు. జగన్ సాగించిన దాష్టీకాల పట్ల ప్రజా వ్యతిరేకతకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో జెట్ స్పీడ్ తో ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. లక్షల్లో జీతాలు ఇప్పిస్తామని ఉపాధి పేరుతో ఏజెంట్లు నిరుద్యోగులను దుబాయ్ తీసుకువచ్చి మోసం చేస్తున్న అంశాన్ని అక్కడి పార్టీ వర్గాలు గంటా దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా చనిపోయిన వారి మృతదేహాలను దుబాయ్ నుంచి రాష్ట్రానికి తరలించడంలో ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. దీనిపై



- తరువాయి 8లో..

vsp vaarttha edition 12.11.2024_vsp vaarttha edition 12.11.2024.qxd 11/11/2024 11:18 PM Page 3



# ప్రజా సమస్యలు వద్దు... పన్నుల వసూళ్లే ముద్దు...

## ఇదీ మున్సిపల్ అధికారుల తీరు



**ఎలమంచిలి, నవంబర్, 10, ప్రభాతవార్త**

ఎలమంచిలి పురపాలక సంఘంలో ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారించడం లేదు. పన్నుల వసూళ్లపై చూపిస్తున్న శ్రద్ధ ప్రజా సమస్యలపై చూపడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. ప్రధానంగా మంచినీటి సమస్యతో ప్రజలు సతమతమౌతున్నారు. తరచూ మంచినీటి సరఫరాకు అంతరాయం కలుగుతున్నా అధికారులు స్పందించడం లేదు. మున్సిపాలిటీలోని అధికారులు ప్రజలకు అవసరమయ్యే సదుపాయాలు కల్పనలో విఫలమౌతూ వస్తున్నారు. దీనికి ఉదాహరణగా ప్రతినెల కొన్ని రోజులు మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతూనే వస్తుంది. ఏదో ఒక కారణంగా కుళాయిల ద్వారా సరఫరా చేసే మంచినీటి సరఫరాకు తరచూ అంతరాయం ఏర్పడడంతో ప్రజలు అవస్థలు పడవలసిన పరిస్థితి నెలకొంది. మునిసిపాలిటీ అధికారులు పూర్తిస్థాయిలో దృష్టి సారించకుండా సమస్య వచ్చినప్పుడే దానిపై దృష్టి సారించడంతో ఈ పరిస్థితి నెలకొందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే పట్టణంలో రోడ్ల పరిస్థితి మరి దారుణంగా ఉంది. ప్రతి జంక్షన్ నుండి వీధిలోకి వెళ్లే దగ్గర గోతులు మయంగా తయారయింది. మున్సిపాలిటీ పరిధిలో ప్రతి వార్డులోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు పన్నులు వసూలు పై చూపెట్టే శ్రద్ధ రోడ్లు, మంచినీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ప్రజలు కోరుకుంటున్నారు. పన్నులు చెల్లింపులు ఆలస్యం అయితే వడ్డీ రూపంలో కూడా వసూళ్లు చేసే మున్సిపల్ అధికారులు సదుపాయాలు కల్పనలో కూడా ముందు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మున్సిపాలిటీలో కోతులు, కుక్కల సమస్య ఎక్కువగా ఉంది. పలుమార్లు అధికారుల దృష్టికి, రాజకీయ నాయకులు దృష్టికి తీసుకువెళ్లిన దీనిపైన ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు లేవు. సాక్షాత్తు ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ మున్సిపల్ కమిషనర్ ను కోతుల సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీచేసిన ఇప్పటివరకు ఆ దిశగా చర్యలు కూడా చేపట్టడం లేదు. గత మున్సిపల్ అత్యవసర సమావేశంలో కోతులు సమస్యను పరిష్కరించేందుకు తీర్మానం చేశారు. సమావేశాలు పూర్తయి రోజులు గడుస్తున్న కోతులు సమస్యను మాత్రం అలానే వదిలేశారు. ఇక డ్రైనేజీ గురించి చెప్పవలసిన అవసరం లేదు. అసలే చలికాలం వైరల్ జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న కనీసం బ్లీచింగ్ కానీ కాలవలు మీద మందును జల్ల వలసిన అవసరం ఉంది. కానీ ప్రజా ఆరోగ్య శాఖ వారు ఇప్పటివరకు కనీసం బ్లీచింగ్ కాదు కదా కాలవలపై చల్లవలసిన మందులు కూడా జల్లడం లేదు. దీంతో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు వైరల్ జ్వరాలు బారిన పడే సూచనలను అధికంగా కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.





## ఆల్ హెల్ప్ లైన్ నంబర్ల పోస్టర్ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**విశాఖపట్నం, నవంబర్, 11, ప్రభాతవార్త**

ఆపద కాలంలో, అత్యవసర సమయంలో అందరికీ ఉపయోగపడే విధంగా ఉన్న వివిధ డిపార్ట్మెంట్లకు చెందిన హెల్ప్ లైన్ల నంబర్లతో కూడిన పోస్టర్ను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆవిష్కరించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ రూపొందించిన సంబంధిత గోడపత్రికను జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఆర్డీవో పి. శ్రీలేఖ, జీవీఎంసీ ఏడీసీ వర్మ, ఐసీడీఎస్ పీడీ జయదేవి, ఇతర అధికారులతో కలిసి సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆవిష్కరించారు. వీటి ఆవశ్యకతను అందరూ తెలుసుకోవాలని, అందరికీ తెలియజేయాలని, విస్తృత ప్రచారం కల్పించాలని అన్ని శాఖల అధికారులను ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.

**ఉచిత అత్యవసర హెల్ప్ లైన్ నంబర్లు**

-చైల్డ్ హెల్ప్ లైన్ : 1098
-ఉమెన్ హెల్ప్ లైన్ : 181
-పోలీస్ హెల్ప్ లైన్ : 100
-జాతీయ అత్యవసర హెల్ప్ లైన్ : 112
-అత్యవసర వైద్య సేవ హెల్ప్ లైన్ : 108
-వైద్య సహాయ హెల్ప్ లైన్ : 104
-సైబర్ నేరాలు హెల్ప్ లైన్ : 1930
-ఫైర్ హెల్ప్ లైన్ : 101
-ఎల్పీజీ గ్యాస్ లీక్ హెల్ప్ లైన్ : 1906
-రోడ్డు ప్రమాదాల హెల్ప్ లైన్ : 1073

## : పడాంగ్ ఫు క్వోక్, షాంటోలకు స్కూట్ సేవలో విస్తరణ

**విశాఖపట్నం, నవంబర్, 11, ప్రభాతవార్త**

సింగపూర్ ఎయిర్లైన్స్ యొక్క తక్కువ ధర అనుబంధ సంస్థ స్కూట్ సోమవారం వియత్నాంలోని ఫు క్వోక్, ఇండోనేషియాలోని పడాంగ్ చైనాలోని షాంటోకు మూడు కొత్త విమాన సేవలను ప్రారంబించినట్లు ప్రకటించింది. ఫు క్వాక్ పడాంగ్లకు విమానాలు వరుసగా 20డిసెంబర్ 2024 6జనవరి 2025 న ప్రారంభమవుతాయని స్కూట్ ప్రతినిధి చెప్పారు. ఎంబ్రేయర్ ఈ 190 ఈ 2విమానంలో నడపబడతాయన్నారు. షాంటోకి విమానాలు 16జనవరి 2025 న ఎయిర్బస్ ఏ 320 ఫ్యామిలీ ఎయిర్క్రాఫ్ట్లో ప్రారంబమవుతాయన్నారు. వియత్నాంలో 30రోజుల వీసా రహిత పాలసీని కలిగి ఉన్న ఏకైక గమ్యస్థానం ఫు క్వోక్ అని, అంతర్జాతీయ ప్రయాణీకులకు అనుకూలమైన యాక్సెస్ను అదిస్తోందన్నారు. 20డిసెంబర్ నుంచి స్కూట్ వారానికి మూడుసార్లు ఫుక్వోక్ కి విమానాలను నడుపుతుందని 25 జనవరి 2025 నుంచి మరో రెండు వారపు విమానాలు జోడిరచబడతాయని సింగపూర్ ఫు క్వోక్ మధ్య మొఉత్తం వారపు విమానాల సంఖ్య ఐదుసార్లకు పెరిగిందన్నారు. పశ్చిమ సుమత్రా రాజధాని నగరం పడాంగ్ చైనాలోని సాంటో కి స్కూట్ షాంటోకు వారానికి మూడు సార్లు విమానాలను నడుపుతుందన్నారు.

## భావితరాలకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ మార్గదర్శకులు



**విశాఖపట్నం, నవంబర్, 11, ప్రభాతవార్త**

భావితరాలకు మౌలానా అబుల్ కలాం ఆజాత్ గొప్ప మార్గదర్శకులని, ఆయన విద్యారంగానికి చేసిన కృషి వల్లనే భారతదేశం అమెరికా, చైనా కంటే ముందంజలో ఉందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. విద్యాపరంగా భారతీయులు అత్యున్నత స్థానాలు అధిరోహించారని, అన్ని రంగాల్లో విశేషంగా రాణిస్తున్నారని గుర్తు చేశారు. దేశ ప్రథమ విద్యాశాఖ మంత్రి, అసమాన విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ వీసీ హాలులో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆజాద్ జీవిత విశేషాలను వెల్లడించారు. దేశ విద్యా రంగానికి ఆయన ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఆయన చేసిన కృషి ఫలితంగానే భారతీయులు విద్యాపరమైన అన్ని రంగాల్లో విశేషంగా రాణిస్తున్నారని గుర్తు చేశారు. ప్లేటో, అరిస్టాటిల్ వంటి మహనీయుల మాదిరిగా గొప్ప తాత్వికవేత్త అని కితాబిచ్చారు. హిందూ-ముస్లింల మధ్య సోదర భావాన్ని పెంపొందించటంలో, స్వాతంత్ర్య సంగ్రామంలో ఆయన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. గాంధీజీ పిలుపు మేరకు సహాయ నిరాకరణ ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించారని గుర్తు చేశారు. నేటి తరం యువత అబుల్ కలాం ఆజాద్ బాటలో నడవాలని, శ్రద్ధాశక్తులతో కృషి చేసి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

**ముస్లింల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి**

ముస్లింల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా ముస్లిం పెద్దలు కొన్ని సమస్యలను కలెక్టర్ వద్ద ప్రస్తావించగా ఆయన సానుకూలంగా స్పందించారు. వక్ఫ్ బోర్డు భూములు, శ్మశాన భూములు అన్యాక్రాంతానికి గురయ్యాయని కార్పొరేటర్ చెప్పగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. ముస్లింలకు అండగా నిలిచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశ పెట్టాయని, వాటిని సద్వినియోగం చేసుకోవటం ద్వారా వృద్ధి చెందాలని పేర్కొన్నారు. ముస్లిం యువత కూడా అబుల్ కలాం లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని అందివచ్చిన అవకాశాలను ఉపయోగించుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి జ్యోతి మాధవి, మోహమ్మద్ సాధిక్, బరకత్ అలీ, మెహమ్మద్ ఇమ్రాన్, అబ్దుల్ హనీఫ్, రెహ్మాన్, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు మరింత శ్రద్ధ వహించాలి

**విశాఖపట్నం, నవంబర్, 11, ప్రభాతవార్త**



ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు మరింత శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. పదే పదే వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వాటి పరిష్కారంలో ప్రజలతో జిల్లా స్థాయి అధికారులే నేరుగా ఫోన్ ద్వారా మాట్లాడాలని సూచించారు. ఫిర్యాదుదారు సంతృప్తి చెందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. కలెక్టరేట్ మీటింగు హాలులో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక)లో ప్రజల నుంచి కలెక్టర్ వినతులు స్వీకరించారు. వారు చెప్పిన సమస్యలను సావధానంగా విన్నారు. ఈ క్రమంలో గత వారం వచ్చిన ఫిర్యాదులు, తీసుకున్న చర్యలపై సమీక్షించిన ఆయన వివిధ అంశాలపై అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికగా వచ్చే వినతులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి నిర్ణీత గడువులో పరిష్కరించాలని, మళ్లీమళ్లీ రీ ఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని చెప్పారు. సీఎంవో గ్రీవెన్స్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. అంతర్ శాఖల మధ్య ఉన్న సమస్యల పరిష్కారానికి సమన్వయం వహించాలని త్వరితగతిన చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. కోర్టు కేసుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, కౌంటర్ దాఖలు చేయాల్సిన అంశాల్లో తక్షణమే స్పందించాలని, తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు.

**వివిధ సమస్యలపై పీజీఆర్ఎస్ కు 301 వినతులు**

సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు ప్రజల నుంచి వివిధ సమస్యలపై 301 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ విభాగానికి చెందినవి 113, జీవీఎంసీకి చెందినవి 59, పోలీసు శాఖకు సంబంధించి 17, ఇతర శాఖలకు సంబంధించి 112 ఉన్నాయి. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఆర్డీవో పి. శ్రీలేఖ, జీవీఎంసీ ఏడీసీ వర్మ, ఇతర విభాగాల ఉన్నతాధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో మరో దారుణం

విబేధాలు తలెత్తడంతో ధల్లీశ్వరి తల్లిదండ్రులు నిత్యం రాజశేఖర్ తల్లి ఉమా మహేశ్వరితోనే కష్టం చెప్పుకొనేవారు.

**ఆస్పత్రుల చుట్టూ తిప్పించారు**

భర్త, అత్త వేధింపులు తాళలేక ధల్లీశ్వరి ఆదివారం ఇంట్లో ఉన్న వాస్మాల్%-%33సేవించగా కనీసం ఆ విషయాన్ని రాజశేఖర్ తన అత్తమామలకు సమాచారమివ్వలేదు. అపార్ట్మెంట్లో ఉంటున్న ఇతరుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న ధల్లీశ్వరి తల్లిదండ్రులు విశాఖలో ఉంటున్న తమ బంధువు చంద్రినాయుడు అనే వ్యక్తితో ధల్లీశ్వరిని తొలుత ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకు వెళ్లారు. అయితే కార్పొరేట్ ఆస్పత్రిలో చేర్పించినా డబ్బులెక్కువ ఖర్చవుతున్నాయంటూ వేర్వేరు ఆస్పత్రుల చుట్టూ తిప్పించారని ధల్లీశ్వరి తల్లిదండ్రులు ఆరోపించారు. ఒకేసారి పెద్ద ఆస్పత్రిలో ఆమెకు చికిత్స చేయిస్తే ధల్లీశ్వరి బతికేదని వాపోయారు. దీని వెనుక రాజశేఖర్, ఉమా మహేశ్వరి కుట్ర దాగి ఉందంటూ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో వారు పేర్కొన్నారు.

**ఏఆర్కే గ్రూప్ పేరిట పలువురికి మోసం?**

ఏఆర్కే గ్రూప్ పేరిట అఖిల్ రాజ్ వ్యాపారం మొదలెట్టి పలువుర్ని మోసం చేసినట్టు తెలిసింది. తనకున్న పరిచయాల్ని ఉపయోగించుకుని వ్యాపారాన్ని పెంచుకోవాల్సింది పోయి అన్నం పెట్టిన కొందర్ని మోసం చేశాడంటూ ప్రచారం జరుగుతోంది. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న ఆయనకు పెందుర్తి సహా పలుచోట్ల ఆఫీసులున్నాయని చెబుతున్నా తమను ఒక్కసారి కూడా ఆయా కార్యాలయాలకు తీసుకు వెళ్లలేదని ధల్లీశ్వరి తండ్రి సూరిబాబు పేర్కొన్నారు. కుమార్తె ఆత్మహత్యకు పాల్పడిన విషయాన్ని కూడా దాచారని, డబ్బు బంగారం కావాలంటూ నిత్యం రాజశేఖర్, ఉమా మహేశ్వరి వేధిస్తుండడం వల్లే ధల్లీశ్వరి బలవన్మరణానికి పాల్పడిరదని, ఆమె మృతికి వారిద్దరే కారణమంటూ సూరిబాబు ఫోర్త్టౌన్ పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈస్ట్ ఏసీపీ లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో సీఐ ఎస్.విజయ్కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ధల్లీశ్వరి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్కు తరలించారు.

## విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) సదస్సులు

జాప్యం, ట్రాన్స్ ఫార్మర్ల మార్పిడి, తదితర విద్యుత్ సంబంధిత సమస్యలపై ఫిర్యాదులను చైర్ పర్సన్, సిజిఆర్ఎఫ్ కమిటీకి తెలియజేయవచ్చన్నారు. అదేవిధంగా విశాఖపట్నం సీతమ్మధారలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఉన్న సీజీఆర్ఎఫ్ కార్యాలయానికి కూడా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. వినియోగదారుల సమస్యల వివరాలను పరిశీలించి, విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని తెలిపారు. ఈసదస్సుల్లో చైర్ పర్సన్ బి.సత్యనారాయణ తో పాటు సీజీఆర్ఎఫ్ కమిటీ సభ్యులు ఎస్.మసిలమణి, షేక్ బాబర్ పాల్గొంటారు.

## దుబాయ్లోని ఏపీ ప్రజలకు అండగాఉంటాం..

గంటా శ్రీనివాసరావు స్పందిస్తూ ఈ విషయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఉపాధి పేరుతో మోసాలు చేసే ఏజెన్సీల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో దుబాయ్ టీడీపీ నాయకులు డాక్టర్ ముక్కు తులసీ కుమార్, విశ్వేశ్వర రావు, వాసు రెడ్డి, కె.రవికిరణ్, నిరంజన్, జనసేన నాయకులు కేసరి త్రిమూర్తులు తదితరులు మాట్లాడారు.

## నేషనల్ బాక్సింగ్ పోటీలలో స్వర్ణ పతకం సాధించిన మౌనిక

**నర్సీపట్నం నవంబర్, 11, ప్రభాతవార్త**

మహారాష్ట్ర బుస్వాల్లో ఈ నెల 6 నుండి 10 వరకు జరిగిన అల్ ఇండియా మహిళల నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్లో నర్సీపట్నంకు చెందిన బొంతు మౌనిక 80 కేజీల విభాగం యూత్ కేటగిరిలో గోల్డ్ మెడల్ సాధించింది. టీమ్ తో పాటు ద్రోణాచార్య అవార్డు గ్రహీత డాక్టర్ ఐజవెంకటేశ్వరరావు తీసుకువెళ్లినట్టు శాప్ కోచ్ అబ్బు తెలిపారు. మౌనిక గోల్డ్ సాధించి నందుకు నింజాస్ అకాడమీ డైరెక్టర్లు, బాక్సర్లు, పేరెంట్స్, ఆర్మీ బాక్సింగ్ కోచ్ సన్యాసిరావు, సీనియర్ కోచ్ శేఖర్ అభినందించారు.

## ఘనంగా కార్తీక సోమవారం

**విశాఖపట్నం, నవంబర్, 11, ప్రభాతవార్త**



కార్తీకమాసం రెండో సోమవారం సందర్భంగా శివాలయాల్లో భక్తులకు పోటెత్తారు. మొదటి సోమవారం తర్వాత రెండో సోమవారం భక్తులు తమ ముక్కులను తీర్చుకున్నారు. వేకువ జాము నుండే స్వామివారి కి ప్రత్యేక అభిషేకాలు చేసి పూజలు నిర్వహించారు. ఆలయం ముందు ఉన్న ధ్వజస్తంభం వద్ద నీతి దీపాలు వెలిగించి స్వామివారికి నివేదించారు. సాయంత్రం కూడా గంట స్తంభం వద్ద నీతి దీపాలు వెలిగించారు. భక్తులతో ఆలయాలు శోభాయమానంగా కనిపించాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ఆలయ వర్గాలు తగు చర్యలు కూడా తీసుకున్నాయి.

## ఎన్సిడి 3.0 సమగ్ర క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభం

**మధురవాడ, నవంబర్, 11, ప్రభాతవార్త**




విశాఖ జిల్లా సోమవారం ఎన్సిడి సిడి 3.0 హౌస్ టు హౌస్ సర్వే , ఎన్సిడి లు కమ్యూనికేబుల్ డీసీజెస్ హైపర్టెన్షన్ మరియు 3 క్యాన్సర్ లు నుంచి ప్రారంభమవుతుంది అని ప్రకటన చేసియున్నరు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆఫీసు లో అన్నీ ల్కెన్ డిపార్ట్మెంట్ తో జరిగిన మీటింగ్లో జిల్లా కలెక్టర్ ఎన్సిడి సిడి 3.0 సర్వే పోస్టర్ రిలీస్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18సంవత్సరాల జనాభా అందరికి ఎన్సిడి ల కోసం పరీక్షించబడిరది 30ప్లస్ సంవత్సరాల జనాభా నోటి క్యాన్సర్ కోసం పరీక్షించబడును 30ప్లస్ సంవత్సరాల జనాబా మహిళలు మాత్రమే రొమ్ము గర్భశయ క్యాన్సర్ ల కోసం పరీక్షించడుతారు అని పేర్కొన్నారు.అనుమానితులను మంగళవారాలు శుక్రవారాల్లో ఫాస్ట్ ట్రాక్ ఛానెల్తో ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్ కేజిహెచ్ కి సూచిస్తారు. ఎన్సిడి 3.0స్క్రీనింగ్ ఎన్సిడి లు 3.0కార్యక్రమం పై సాదారణ ప్రజలకు పూర్తి మద్దతును అందించాలని అవగాహన కల్పించాలని అవగాహన కల్పించాలని అన్ని ల్కెన్ డిపార్ట్మెంట్లు అభ్యర్ధించబడ్డాయి. జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరూ కాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడంతో కాన్సర్ మహామ్మరిని ముందుగా గుర్తించి కాన్సర్ బారిన పడకుండా ఆరోగ్యంను కాపాడుకోవాలసినదిగా కోరారు.

## : యాక్షన్ హీరో నేషనల్ హార్ట్త్రోబ్ విజయ్ దేవరకొండ థ్రిల్ థీమ్

**విశాఖపట్నం, నవంబర్, 11, ప్రభాతవార్త**

యాక్షన్ స్టార్ విజయ్ దేవరకోండ వి డి 12 నటుడు భారతదేశంలోని అత్యంత ఎపిక్ కెఎఫ్సి లో తనకు ఇష్టమైన క్రిస్పీ చికిన్ ను టెస్ట్&చేస్తూ కనిపించాడు తన రాబోయే చిత్రం కోసం అంతర్జాతీయ యాక్షన్ డ్కెరెక్టర్తో కలిసి పనిచేస్తున్న నటుడు తన తాజా ఎపిక్ ఫుడ్ అడ్వెంచర్ ఇన్స్టాగ్రామ్ లో వరస చిత్రాలను పంచుకున్నాడు. రంగులరాట్నం పోస్ట్లో విజయ్భూమి నుంచి అనేక అడుగుల ఎత్తులో ఎగురుతున్న హాట్ ఎయిర్ బెలూన్ ను వేలాడుతూ కనిపించాడు అన్నిరెస్టారెంట్లలో అందుబాటులో ఉన్న కెఎఫ్సి సిగ్నేచర్ మెను ఐటెమ్ల సాటిలేని ఉబ్బిపోయే రుచి సాటిలేని క్రంచ్కు ధన్యవాదాలు చికిన్ ప్రేమికులు ఆల్ టైమ్ ఫ్యాన్ ఫేవరేట్ల శ్రేణి నుంచి తమ ఎంపికను తీసుకోవచ్చు. ఐకానిక్ బకెట్లో అందించబడిన కెఎఫ్సి జ్యుసి క్రిస్పీ సిగ్నేచర్ హాట్ క్రిస్పీ చికెన్ షేర్ చేయడానికి ఉత్తమమైనదరి క్రంచీ హాట్ వింగ్స టేబుల్కి అసమానమైన రుచిని జోడిస్తాయి. అనేక రకాల జింగర్ బర్గర్లు ఉన్నాయి. మెత్తటి నువ్వుల బన్ల మధ్య చికిన్ ఫిల్లెట్లు వెజిటేజీలు ఉన్నాయి. పూర్తి భోజనం చేయడానికి, వాటిని యధాతథంగా తినడానికి ఎంతో ఇష్టపడే సుగంధ రైస్ బౌల్స్తో వీటిని జత చేయండి. అతని ఎపిక్ సాహసం సంగ్రహావలోకనం పొందడానికి విజయ్ ఇన్స్టాగ్రామ్ వెళ్లండి

## ఘనంగా బిసిటి 49వ వార్షికోత్సవ వేడుకలు



**విశాఖపట్నం, నవంబర్, 11, ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం పరిధిలోగల భాగవతుల చారిటబుల్ ట్రస్ట్ సంస్థ స్థాపించి 49 సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా పరిసర ప్రాంతాలు ప్రజలు, పూర్వ విద్యార్థులు బిసిటి ఉద్యోగులు మాజీ ఉద్యోగులు కలసి హరిపురంలో సంస్థ ఆవరణలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిసిటి కార్యదర్శి భాగవతుల శ్రీరామూర్తి, ఏఎమ్టిజెడ్ ప్రతినిధి గీతా వరలక్ష్మీ ఎస్ఎన్ఎఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి అనుఆ మిశ్రా టీడీపీ నాయకులు దూలి రంగనాయకులు దిన్ బాబు తదితరులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం బిసిటి వ్యవస్థాపకులు పరమేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 49సంవత్సరాల క్రితం స్వర్గీయ భాగవతుల వెంకట పరమేశ్వరరావు ఆధ్వర్యంలో స్థాపించిన ఈ సంస్థ గ్రామీణ అభివృద్ధికి ఎంతో తోడ్పడిరదని కొనియాడారు. ఈ సందర్భంగా పలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వికలాంగులకు వీల్ చైర్స్ కృతిమ అవయవాలు అందజేశారు.

## ఇద్దరు పిల్లలతో మతిస్థిమితంలేని మహిళను భర్త చెంతకు చేర్చిన పోలీసులు..

**విశాఖ క్రైం, నవంబర్, 11, ప్రభాతవార్త**



ఇద్దరు పిల్లలతో ఇంటి నుండి తప్పిపోయిన మతిస్థిమితం లేని మహిళను భర్త చెంతకు చేర్చి పోలీసులు మానవత్వాన్ని చాటుకున్నారు. దువ్వాడ పీఎస్ లిమిట్స్ లోని మదీనా భాగ్ గ్రామంలో యూపీ రాష్ట్రానికి చెందిన కుటుంబం కూలి పనులు చేసుకుంటూ గత పది సంవత్సరములుగా నివాసం ఉంటున్నారు. ఈ నెల 10న ఆ కుటుంబంలోని మహిళ(38) తన ఇద్దరు పిల్లలతో ఇంటి నుంచి బయటకు వెళ్లి పోయినది. మతిస్థిమితం లేని సదర మహిళ ఫోన్ వాడట్లేదు. ఈ మేరకు ఆదివారం రాత్రి 10 గంటలకు సమాచారం అందుకున్న దువ్వాడ పోలీసులు ఆమె భర్తను సంప్రదించి కేసు నమోదు చేసుకొని స్పెషల్ టీం ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఆ మహిళ తన ఇద్దరు పిల్లలతో గాజువాక ఏరియాలో సంచరిస్తున్నట్టు సమాచారం పోలీసులు గాజువాక ప్రాంతంలో రెండు బృందాలుగా గాలించారు. పై సమాచారాన్ని వాట్సప్ గ్రూపుల ద్వారా, కంట్రోల్ రూమ్ ద్వార, పోలీస్ సిబ్బందికి ,ఆఫీసర్స్ కి తెలియజేశారు. పై సమాచారంపై స్పందించిన గాజువాక ఎస్సై రవికుమార్ నైట్ రౌండ్స్ లో ఉండగా సదర మహిళ పిల్లలతో ఒంటరిగా తిరుగుతున్నట్టు గ్రహించి సదర మహిళను గాజువాక లోని మహిళాగృహంలోకి చేర్చారు. ఆమెను దువ్వాడ పోలీసులు సదరు గృహం నుండి తీసుకొని వచ్చి భర్తకు అప్పగించడం అయినది. తప్పిపోయిన మహిళ ట్రేస్ చేయడంలో కృషి చేసిన దువ్వాడ పోలీస్ సిబ్బంది, గాజువాక ఎస్ఐ రవికుమార్ ని పోలీస్ అధికారులు అభినందించారు.

## ఏడాదిగా మిస్ అయిన మహిళ ఆచూకీ గుర్తించిన పోలీసులు..



**విశాఖ క్రైం, నవంబర్, 11, ప్రభాతవార్త**

ఏడాదిగా మిస్ అయిన మహిళ ఆచూకీని పోలీసులు గుర్తించి ఆమెను కుటుంబ సభ్యులకు అప్పగించారు.2023వ సంవత్సరం వన్ టౌన్ పోలీసు స్టేషన్ లో నమోదైన మిస్సింగ్ కేసులో ఒక సంవత్సరం నుండి వివాహిత కనిపించకుండా అదృశమైంది. ఈ మేరకు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అయిన జీడి బాబు, సిబ్బంది ఈరోజు సోమవారం చాకచక్యంగా గాలించి సదరు వివాహితను ఆచూకీ కనుగొన్నారు. తర్వాత ఆమెను వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి, కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా దేశ యువతను మలచడమే నూతన విద్యా విధానం లక్ష్యం

- విద్యార్థి కేంద్రంగా విద్య వ్యవస్థ
- ఉన్నత విద్యలో ప్రవేశించే విద్యార్థుల శాతం పెంచాలి
- ఏయు విసి ఆచార్య జి. శశిభూషణరావు
- ఏయూ విద్యావిభాగంలో ప్రారంభమైన రెండు రోజుల జాతీయ సదస్సు

**విశాఖపట్నం, నవంబర్, 11, ప్రభాతవార్త**



దేశ యువతను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మలచడమే నూతన విద్యా విధానం లక్ష్యమని ఏయువిసి ఆచార్య జి. శశిభూషణరావు అన్నారు. ఏయూ విద్యా విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సు "ఈక్విటీ డైవర్సిటీ అండ్ ఇంక్లూషన్ ఇన్ ఎన్ ఈ పి 2020 ఇషఉ్యస్, కన్సర్న్స్ అండ్ ఛాలెంజర్స్" ను ఆయన ప్రారంభించారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్, న్యూఢిల్లీ సహకారంతో సదస్సును ఏర్పాటు చేశారు. ముందుగా భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి కేంద్రంగా నూతన విద్యా విధానం ఏర్పాటు అయిందని చెప్పారు. ఎక్కువ శాతం మంది యువత ఉన్నత విద్యలో ప్రవేశించడం దీని లక్ష్యమని చెప్పారు. బట్టీ పట్టే విధానం నుంచి విద్యార్థులను స్వయంగా చేస్తూ నేర్చుకునే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. పాఠశాల విద్యలో ఆరవ తరగతి నుంచి ఒకేషనల్ విద్యను భాగం చేయడం కూడా నూతన విద్యా విధానంలో ఉందన్నారు. ఉన్నత విద్యలో మల్టీ డిసిప్లినరీ విధానాన్ని ప్రోత్సహిస్తున్నారని, విద్యారంగానికి జిడిపిలో కేటాయింపులు సైతం పెంచడం జరుగుతుందన్నారు. మల్టిపుల్ ఎంట్రీ, ఎగ్జిట్ విధానాన్ని అమలు చేయడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకంగా నిలుస్తుందని చెప్పారు. డిజి లాకర్, అకాడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ ( ఏ బి సి) వంటివి విద్యార్థులకు ఎంతో సౌలభ్యాన్ని అందిస్తున్నాయని తెలిపారు. పాఠశాల విద్యలో చోటుచేసుకుంటున్న మార్పులను వివరించారు. నూతన విద్యా విధానంలో సూచించిన అనేక అంశాలను ఇప్పటికే ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆచరణలో చూపడం జరుగుతుందని ఉదాహరణతో సహా వివరించారు. విశిష్ట అతిథి కేజీహెచ్ సూపరిండెంట్ డాక్టర్ పి.శివానంద మాట్లాడుతూ సమాజాభివృద్ధికి, సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులే కీలకమని అన్నారు. జ్ఞానమే నేడు నిజమైన సంపదగా నిలుస్తోందని, ఇటువంటి జ్ఞానాన్ని సృష్టించే శక్తి ఉపాధ్యాయులకే ఉందన్నారు. దేశ నిర్మాణం ఉపాధ్యాయులపైనే ఉంటుందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ వృత్తుల్లో ఉపాధ్యాయ వృత్తి ఒకటని అన్నారు. విద్యతో సామాజిక,ఆర్థిక వృద్ధి సాధ్యపడుతుందని చెప్పారు. దేశ నిర్మాణంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. శారీరక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, దీని ప్రభావం మానసిక ఆరోగ్యం పైన వ్యక్తి ప్రవర్తన పైన ప్రభావం చూపుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని చెప్పారు. ప్రత్యేక అతిథి మను కేంద్రీయ విశ్వవిద్యాలయం సాటిలైట్ క్యాంపస్(బీహార్) విద్యా విభాగం ఆచార్యులు పి.ఎడం పాల్ పాటేటి మాట్లాడుతూ సమాజాన్ని నిర్మించేది ఉపాధ్యాయులుని చెప్పారు. కోవిడ్ అనంతరం బోధన అభ్యసన విధానాలలో ఎంతో మార్పు వచ్చిందని తెలిపారు. మనదేశంలో నిత్యం అనేక మంది యువత ఆత్మహత్యలకు పాల్పడడం మనం చూస్తున్నామని చెప్పారు. మనసు ,శరీరం, ఆత్మ సమన్వయంతో పనిచేస్తేనే విద్య పూర్తి స్థాయిలో లభిస్తుందని చెప్పారు. సదస్సు సంచాలకులు విద్యావిభాగాధిపతి డాక్టర్ టి.షారోన్ రాజు మాట్లాడుతూ సదస్సుకు 2020 పరిశోధన పత్రాలు వచ్చాయని వీటిని ప్రత్యేక సంచికగా తీసుకురావడం జరుగుతుందని చెప్పారు. దేశంలోని 10 రాష్ట్రాల నుంచి అమెరికా, ఆఫ్రికా దేశాల నుంచి సదస్సులో ప్రతినిధులు పాల్గొంటున్నారని చెప్పారు. అందరికీ నాణ్యమైన విద్య చేరువ చేయడమే నూతన విద్యా విధానం లక్ష్యమని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన విద్యా విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తున్న విధానాన్ని ఆయన వివరించారు. కార్యక్రమంలో ఐఏఎస్ఈ ప్రిన్సిపల్ ఆచార్య డి.నాగరాజా కుమారి తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా సదస్సు ప్రత్యేక సంచికను వి.సి ఆచార్య జి. శశిభూషణరావు ఆవిష్కరించారు. అనంతరం అతిథులను సత్కరించారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ప్రణవ్ గోపాల్

### నిత్యం ప్రజల కోసం పనిచేయాలని సిఎం సూచన

**విశాఖపట్నం, నవంబర్, 11, ప్రభాతవార్త**

అనునిత్యం ప్రజల కోసం పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు విఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ కు సూచించారు.. ఆదివారం సచివాలయంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆయన కలుసుకొని కృతజ్ఞతలు తెలిపారు.. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని, విశాఖ అభివృద్ధిని కృషి చేస్తానని చెప్పారు. పదవిని బాధ్యతగా భావించి ప్రజలకు సేవ చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సందర్భంగా ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ తనకు పూర్తి సహాయ సహకారాలు అందించిన విఎంఆర్డిఏ పరిధిలో ఉన్న ఎంపీలు,ఎంఎల్ఏ లతో పాటు కూటమి నేతలు,కార్యకర్తలు,టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు, శ్రేయోభిలాషులను కృతజ్ఞతలు తెలిపారు

## నకిలీ విలేకరుల ఆట కట్టించండి

### జిల్లా ఎస్పీ ని కోరిన జర్నలిస్ట్ యూనియన్ నాయకులు

అనకాపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త



సోషల్ మీడియా పేరుతో హల్ చల్ చేస్తున్న నకిలీ విలేకరుల ఆగడాలకు అడ్డుకట్టవేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రతినిధులు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ను కోరారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బి. వెంకటేష్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా పరిధిలో నకిలీ విలేకరుల హవా ఎక్కువగా ఉందని, బైకులపై, కార్లపై ప్రెస్ స్టిక్కర్స్ పెట్టుకుని ఛలామణి అవుతున్నారని అన్నారు. దీనిపై సత్వర చర్యలు చేపట్టి నకిలీ విలేకరుల బెడద నివారించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సదరు రిపోర్టర్ అక్రిడేషన్ కార్డు లేదా పత్రికల యాజమాన్యాలు ఇచ్చిన ఐడెంటిటీ కార్డు విధిగా పోలీసులకు చూపాలి. లేనిపక్షంలో సదరు వాహనాన్ని సీజ్ చేసి నకిలీ గా చెలామణీ అవుతున్న వ్యక్తి పై కేసులు నమోదు చేయాలని కోరారు. అలాగే అధికారిక కార్యక్రమాలకు సోషల్ మీడియా ప్రతినిధులు హాజరు అవుతున్నారని, ఈ కారణంగా నిజమైన జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని, అటువంటి కార్యక్రమాలకు చెక్ పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు భాషా, యూనియన్ ప్రతినిధులు జూమ్ శేఖర్, నాగ, నటరాజ్, నాగు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా రవాణా రోడ్లంటే.. ప్రతి ఒక్కరికి అలుసే

గొలుగొండ నవంబర్ 10, ప్రభాతవార్త



ప్రజా రవాణా రోడ్లు డంపింగ్ యార్డులుగా మారుతున్నాయి.. మురుగినీరు నిలయాలుగా రూపాంతరం చెందుతున్నాయి. తను నివసించే ప్రాంతం, నివాసం ఏదైనా పరిశుభ్రంగా ఉంటే చాలు అనుకునే ప్రజల మనస్తత్వానికి అనుగుణంగానే రోడ్లు దర్శనమిస్తున్నాయి. గ్రామాల వెంబడి రోడ్లు మురుగునీరు నిలయాలుగా రోడ్డు నిండిపోతున్నాయి. దీంతో ఏర్పడ్డ గోతుల్లో ప్రయాణికులు పడుతూ లేస్తూ ప్రయాణం చేస్తున్నారే తప్ప ప్రశ్నించలేని పరిస్థితి ప్రస్తుత కాలంలో కనిపించడం లేదు. స్వచ్ఛ స్వచ్ఛ తీ సేవా కార్యక్రమం కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితం అవుతుంది. నిత్యం ఎంతో రద్దీగా ఉండే రోడ్లన్నీ చెత్త కుప్పలుగా మురుగునీటి కాలువలుగా మారుతున్న సంబంధిత శాఖ అధికారులు కనీస కన్నెత్తి అయిన చూసిన దాఖలాలు లేవు. ఎవరు అడుగుతారులే.. ఏం చేస్తారులే అన్న బాధ్యతలేని దీమాతో వ్యవహరిస్తున్న తీరు పలువురు ప్రాణాలకు మృత్యు శకటాలుగా మారుతు న్నాయి. ప్రధాన రహదారుల పరిస్థితి ఎలా ఉంటే మారుమూల ప్రాంత రోడ్లు ఎలా ఉంటాయో ఊహించుకోవచ్చు. నర్సీపట్నం నుండి పాత కృష్ణాదేవిపేట వరకు ఉన్న దేవిపట్నం రోడ్డు గ్రామాల వద్ద మురుకు కూపాలుగా డంపింగ్ యార్డులుగా మారుతున్నాయి. జీడిగుమ్మల, ఎర్రవరం, జోగుంపేట కూడలి గొలుగొండ, కొత్త మల్లంపేట, చోద్యం కూడలి, ఏ ఎల్ పురం, పాత కృష్ణా దేవి పేట వద్ద రోడ్లు అధ్వానంగా మురుగనీటి కాలువలను తలపిస్తున్నాయి. కోట్ల రూపాయలు ఖర్చు చేసి రోడ్లు నిర్మించి చేతులు దులుపుకుంటున్న ప్రభుత్వాలు పరిరక్షణ పై ఏమాత్రం దృష్టి చారించకపోవడం రోడ్డు పై వరకు ఆక్రమించి నిర్మాణ నిర్మాణాలు చేయడం ఈ దుస్థితికి కారణమని ప్రయాణికులు నూట వినిపిస్తున్న మాట. ప్రధాన గ్రామాల్లో కాలువలు లేకపోవడం, ఉన్న కాలువలను కప్పుడు చేసి నిర్మాణాలు చేసి రోడ్డుపైకే మురుగునీరు ప్రవహించేలా పైపులు ఏర్పాటు చేయడం జరుగుతుంది. . ఇదే మురుగును దాటుకొని ప్రయాణం చేయాల్సిన పరిస్థితి వాహనదారులకు ఎదురవుతుంది. ఇన్ని ఫిర్యాదులు చేసిన ఆ వంక చూసిన నాథుడే కరువేయడని పట్టించుకోని ఆర్ అండ్ బి శాఖపై ఎన్ని విమర్శలు వినిపిస్తున్నాయి. ఎర్రవరం గ్రామంలో ఇంటి నుంచి వస్తున్న మురుగునీరు నేరుగా రోడ్డుపైకే వదిలి కాలువగా వినియోగించుకుంటున్నారు. జోగుంపేట కూడలి లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. మురుగు మీరు రోడ్డుపై ప్రవహించి ఏర్పడ్డ గోతుల్లో ఎంతో ప్రమాదాల గురై ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. డంపింగ్ యార్డుగా కూడా వస్తున్నసెట్టనంత రోడ్డుపైన వేసి చేతులు దులుపుకునే పరిస్థితి కూడా కోకొల్లలు. ఆర్ అండ్ బి శాఖ పూర్తిగా రోడ్ల పరిరక్షణ విస్మరించిందని, ఎన్ని కోట్లు ఖర్చుపెట్టిన రోడ్లు పరిస్థితి ఇంతేనని ప్రయాణికులు చర్చించుకుంటున్నారు. 10 ఏళ్ల క్రితం వరకు రోడ్లు పరిరక్షణకు రోడ్ గ్యాంగ్లిలను ఆర్ అండ్ బి శాఖ వినియోగించేదని వీరు పూర్తిగా తొలగించడంతో రోడ్ల పరిస్థితి ఇంత దారుణంగా ఎంత అధ్వానంగా తయారయ్యాయని అన్నది నగ్నసత్యంగా చెప్పవచ్చు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లు పరిరక్షణకు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 40 ఫిర్యాదులు

అనకాపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త



ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించ వలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పోలీసు కార్యాలయం లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చిన 40 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు మరియు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయని తెలిపారు. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన్ రావు, ఎస్సై వెంకన్న పాల్గొన్నారు.

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో మహా రుద్ర పూజ

మాకవరపాలెం నవంబర్ 11 ప్రభాతవార్త



మాకవరపాలెం మండలం తామరం ఎగువ రామాలయంలో పరమ పవిత్ర కార్తీక సోమ వారం పురస్కరించుకొని మహా శివుని రుద్ర పూజ నిర్వహించారు. ఈ మేరకు సోమ వారం ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ శ్రీ శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ శిష్యులచే రుద్ర పూజ ఘనంగా నిర్వహించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు చెందిన గురూజీ శిష్య బృందం సభ్యులు అత్యంత వైభవోపేతంగా దేవదేవుని పూజ నిర్వహించారు. తామరం గ్రామ పెద్దలు కోమారు శీను,మణి దంపతులు తో పాటుగా గ్రామంలోని అధిక సంఖ్యలో దంపతుల జంటలు మహా రుద్ర పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరు ప్రధాన కేంద్రంగా భారతదేశంలోనే కాక ఎన్నో దేశాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలు గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. పెద్ద పట్టణాలకే పరిమితం కాకుండా ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ వారు మారుమూల గ్రామీణ ప్రాంతాల వైపు ప్రచారంలో ముందంజలో ఉన్నారు.ప్రపంచం యోగా గురూజీగా పేరుగాంచిన పండిట్ రవిశంకర్ గురూజీ ప్రజలకు అవసరమైన మానసిక ఆరోగ్య ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల సంస్థ సభ్యులు ఎంతో అవగాహన కల్పిస్తున్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో సైతం సంస్థ సేవలు విస్తృత పరిచారు. దీనిలో భాగంగా హైందవ సాంప్రదాయంలో పరమ పవిత్ర మాసం కార్తీక మాసంలో పరమేశ్వరుని కృపను పొందేందుకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. మహా దేవుని పూజలో భాగంగా రుద్రపూజ(రుద్రాభిషేకం) కార్తీక మాస రెండవ సోమవారం పురస్కరించుకొని ఆలయంలో ప్రతేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని దేవదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

అనకాపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త



జిల్లా పోలీసు కార్యాలయంలో "మైనారిటీస్ వెల్ఫేర్ డే" ను ఘనంగా నిర్వహించి, మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, పుష్పాలు సమర్పించి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడూ, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ నిర్విరామంగా పని చేసి, జాతీయాభివృద్ధికి, విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు విశేషంగా కృషి చేసారన్నారు. అటువంటి మహనీయుని జన్మ దినాన్ని "జాతీయ విద్యా దినోత్సవం" గాను మైనారిటీస్ వెల్ఫేర్ డే" గాను నిర్వహించుకుంటున్నామన్నారు. తొలి విద్యాశాఖమంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఈయన విద్యారంగానికి చేసిన సేవలకు గుర్తుగా 1992లో భారత ప్రభుత్వం ఆయనకు భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న ఇచ్చి గౌరవించిందన్నారు. అటువంటి మహనీయుని స్మరించుకోవడం భారత పౌరులుగా మనందరి కర్తవ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన్ రావు, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ఇన్స్పెక్టర్ లు లక్ష్మణమూర్తి, బాల సూర్యారావు, లక్ష్మి ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని, మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు.

## సాంబశివుని దర్శించుకున్న సుందరపు సతీష్‌కుమార్

ఎలమంచిలి నవంబర్ 11 ప్రభాతవార్త



నియోజకవర్గ మునగపాక గ్రామంలో శ్రీశ్రీశ్రీ సాంబమూర్తి దేవాలయంలో సాంబశివుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉత్తరాంధ్ర జనసేన పార్టీ ఇంచార్జ్ సుందరపు సతీష్ కుమార్. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాలలోని ప్రసిద్ధిగాంచిన మునగపాక సోలాల మహోత్సవం చేసిన భక్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, బొడ్డేడ అప్పలనాయుడు, సరగడం యోగి నాగేశ్వరరావు, ఆడారి శ్రీకాంత్, సూరిశెట్టి అప్పలనాయుడు, కూటమి నాయకులు పాల్గొన్నారు

## బయ్యవరంలో ఘనంగా అన్న సమారాధన

కసింకోట, నవంబర్ 11, ప్రభాతవార్త



శ్రీ పడమటమ్మ అమ్మవారి నవరాత్రులలో భాగంగా మండలంలోని బయ్యవరం గ్రామంలో సోమవారం అమ్మవారి మాల ఆధారణ భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా అన్న సమారాధన నిర్వహించారు. ముందుగా ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహానికి ఉదయం నుండి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## శివనామ స్మరణతో మారుమ్రోగిన శైవ క్షేత్రాలు

అనకాపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త



పట్టణంలో పలు శివాలయాలు పవిత్ర కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భముగా శివ నామ స్మరణతో మారుమ్రోగాయి. తెల్లవారు జాము నుండి భక్తులు స్వామివారి దర్శించుకుని పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ధ్వజస్తంభం, జమ్మి చెట్టు వద్ద మహిళలు దీపాలు వెలిగించారు. పలు స్వచ్ఛంద సంస్థలు ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టాయి. భక్తిశ్రద్ధలతో గంటలకొద్దీ క్యూ లైన్లలో ఉండి పూజలు నిర్వహించారు. భక్తులతో అన్ని ఆలయాలు కిటకిట లాడాయి. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవాదాయ శాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. పట్టణ సీఐ టీవీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. వేల్పుల వీధి శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. మెయిన్ రోడ్‌లో ఉన్న సిద్ధి లింగేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### కసింకోట సీఐ అల్లు స్వామి నాయుడు పిలుపు

కసింకోట, నవంబర్ 11, ప్రభాతవార్త



యువత మత్తు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని కసింకోట సీఐ అల్లు స్వామి సోమవారం పిలుపునిచ్చారు. అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు కసింకోటలోని ఆర్ఇసిఎస్ రాజీవ్ గాంధీ పాలిటెక్నిక్ కాలేజీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ యువత సమాజానికి పనికొచ్చే విధంగా నానబడక ఉండాలని విద్యార్థులకు చెప్పారు. మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలన్నారు. మరకతర వేల వలన యువత చెడు మార్గం పడుతున్నారని విద్యార్థులకు చెప్పారు. విద్యార్థులు విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీలు కే. లక్ష్మణరావు, మనోజ్ కుమార్, కాలేజీ ప్రిన్సిపాల్ కే. శివ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## విఎంఆర్‌డి పరిధిలోని 13 మండలాల్లో ప్రత్యేక ప్రణాళికలు

మాకవరపాలెం నవంబర్ 11 ప్రభాతవార్త



విఎంఆర్‌డి పరిధిలోని13 గ్రామీణ మండలాలు భవిష్యత్తులో అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు అసిస్టెంట్ ప్లానింగ్ అధికారులు గౌరు, సూర్యనారాయణ తెలియజేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సీతామహాలక్ష్మితో వారు సమావేశమయ్యారు. మాకవరపాలెం మండలం అభివృద్ధికి సంబంధించి ప్రణాళిక సిద్ధం విషయమై చర్చించారు. ప్రధానంగా గ్రామాల్లో ప్రభుత్వ భూములు, గ్రామకంఠం భూములు, బోకు భూములు వివరాలపై చర్చించారు. ప్లానింగ్ అధికారులు స్థానిక విలేకరులతో మాట్లాడారు. విఎంఆర్డీఏలో విలీనమైన 13మండలాలకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించి మాస్టర్ ప్లాన్ తయారు చేయడం జరుగుతుంధన్నారు. భవిష్యత్తులో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్న మాస్టర్ ప్లాన్ ఎంతో సహకరిస్తుంది అన్నారు. దీనిలో భాగంగా మండల పరిషత్, తాసిల్దార్ కార్యాలయాలు నుంచి వివరాలు సేకరించనున్నట్లు ప్లానింగ్ అధికారులు తెలియజేశారు. కార్యక్రమంలో జూనియర్ ప్లానింగ్ అధికారి సునీత తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల మత్తులో పడొద్దు...బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

### జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త



మాదకద్రవ్యాలు మత్తులో పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోరాదని విద్యార్థులను ఉద్దేశించి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. యువతను మేలుకొల్పేందుకు అన్ని కళాశాలల్లో "సంకల్పం" కార్యక్రమం జిల్లా పోలీసులు నిర్వహిస్తున్నారని తెలిపారు. డ్రగ్స్ గురించిన సమాచారాన్ని 93929 18196 ఫోన్ చేసి గాని వాట్సాప్ ద్వారా గాని సామాజిక బాధ్యతగా తెలపాలని కోరారు. విద్యార్థులు, యువతను సన్మార్గంలో నడిపి, వారిలో వ్యక్తిత్వ వికాశం, కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగు పర్చి, ఉన్నత లక్ష్యాలను సాధింప జేసేందుకు సబ్ డివిజన్ల పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో వివిధ స్కూల్స్, కాలేజీల్లో సోమవారం నుండి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. నేడు సమాజం ఎదుర్కొంటున్న సమస్యల్లో యువత మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారడమన్నది ప్రధాన సమస్యగా మారిందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన యువత ఏవిధంగా చెడిపోతున్నారో వివరించి, వారిని తిరిగి సన్మార్గంలో నడిపేందుకు జిల్లా పోలీసుశాఖ "సంకల్పం" అనే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని కళాశాల్లో నిర్వహించి, మాదక ద్రవ్యాల వినియోగం యువతపై ఏవిధంగా చెడు ప్రభావాన్ని చూపిస్తున్నది. వారి జీవితాలను, కుటుంబాలను ఏవిధంగా అస్తవ్యస్తం చేస్తున్నదన్న విషయాలు సులువుగా అర్థమయ్యే విధంగా పోస్టర్లు, పాంప్లెట్లు, బ్యానర్లు సంబంధిత స్కూల్, కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చిన్న చిన్న వీడియోలను ప్రదర్శిస్తున్నామన్నారు. అదే విధంగా మత్తు పదార్థాలు యువత శరీరం, నాడీ వ్యవస్థపై దుష్ప్రభావాన్ని ఏవిధంగా చేస్తుందో పవర్ పాయింట్ ప్రజెంటేషనుతో వివరించి, యువతలో చైతన్యం తీసుకొని వచ్చేందుకు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగిందన్నారు. యువత ఒకసారి డ్రగ్స్ ను వినియోగిస్తే ఏమీ కాదన్న భ్రమలో ఉంటారని, కాని డ్రగ్స్ ఒకసారి వినియోగించిన తరువాత మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారడానికి ఎంతో సమయం పట్టదన్నారు. తోటి స్నేహితులు ప్రోద్భలంతోనో, డ్రగ్స్ తీసుకొంటే ఏవిధమైన ఆనందాన్ని పొందవచ్చునో తెలుసుకోవాలన్న ఆసక్తి, స్నేహితులు హేళన చేస్తారనో, చులకనగా చూస్తారన్న భావనతోను వారి ఒత్తిడికి తలొగ్గి, మాదక ద్రవ్యాలను సేవించడం, వాటికి అలవాటు పడి, చివరకు బానిసలుగా మారుతారన్న వాస్తవాన్ని యువత గుర్తించలేకున్నారన్నారు. డ్రగ్స్ వినియోగాన్ని తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వాలు మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రత్యేకంగా చట్టాలను రూపొందించి, శిక్షలను కఠినతరం చేసారన్నారు. హత్య చేసిన నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష విధించి,14 సం. ల జైలు జీవితం తరువాత జైలు నుండి విడుదల చేస్తుంటే, గంజాయి, ఇతర మత్తు పదార్థాలతో పట్టుబడిన నిందితులకు గరిష్టంగా 20సం.లు వరకు శిక్ష విధిస్తున్నారంటే ఈ తరహా నేరాలు, చట్టాల తీవ్రతను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసలైన యువకులు డ్రగ్స్ కు కొనుగోలు చేసేందుకు డబ్బులు లేక చిన్న చిన్న దొంగతనాలకు పాల్పడి నేరస్థులుగా మారుతున్నారన్నారు. నేరస్థులుగా మారిన వారిపై పోలీసు నిఘా ఉంటుందని, వారు ఏ ఉద్యోగంలో చేరినా, విదేశాలకు వెళ్ళాలనుకున్నా పోలీసు వెరిఫికేషనులో వారి నేరచరిత బయట పడుతుందని, తద్వారా ఉపాధి అవకాశాలు కోల్పోతారన్నారు. యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉండాలని, ఒకవేళ అలవాటు పడితే ఎటువంటి సంకోచం లేకుండా డీ అడిక్షన్ సెంటరులో ప్రాథమిక స్థాయిలో చికిత్స పొందితే, వాటినుండి బయట పడవచ్చునని జిల్లా ఎస్పీ అన్నారు. భవిష్యత్తులో డ్రగ్స్ వినియోగదారులు, అమ్మే వారు , సరఫరా చేసేవారి సమాచారం 93929 18196 ఫోన్ చేసి గాని వాట్సాప్ ద్వారా గాని సామాజిక బాధ్యతగా తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం సబ్ డివిజన్ జి.ఆర్.ఆర్.మోహన్, పరవాడ సబ్ డివిజన్ కె.వి. సత్యనారాయణ, అనకాపల్లి సబ్ డివిజన్ ఎం.శ్రావణి జిల్లాలోని సిఐలు, ఎస్ఐలు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.




## శివాలయాల్లో రెండవ సోమవారం కార్తీక మాస పూజలు

కసింకోట, నవంబర్ 11, ప్రభాతవార్త:



కార్తీక మాసం పురస్కరించుకొని రెండవ సోమవారం కశింకోట, బయ్యవరం, నర్సంగపల్లి, పల్లపు సోమవారం, తాళ్లపాలెం శివాలయాల్లో కార్తీకమాస పూజలు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి పాలాభిషేకాలు పారాయణలో చేశారు. అధిక సంఖ్యలో మహిళ భక్తుల పాల్గొని దీపారాధన చేశారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

అనకాపల్లి, నవంబరు 11, ప్రభాతవార్త



భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో భారతరత్న జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను పురస్కరించుకొని మైనారిటీ సంక్షేమ దినోత్సవం మరియు జాతీయ విద్యా దినోత్సవాలను కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణణ్, జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవి, మైనారిటీ వర్గ ప్రతినిధులు జ్యోతి ప్రజ్వలన చేసి, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం తొలి విద్యాశాఖామంత్రిగా భారతరత్న జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ మన జాతీయ అవసరాలకు తగినట్లుగా విద్యావిధానం రూపొందించి, విద్యను అందరికీ అందుబాటులోనికి తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు. వారు దేశానికి అందించిన సేవలకు గాను భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్న అందించి, కేంద్ర ప్రభుత్వం వారి జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవంగా ప్రకటించగా, రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ దినోత్సవంగా కూడా ప్రకటించినట్లు తెలిపారు. దేశం అభివృద్ధి చెందాలన్నా, సమాజంలో మార్పు రావాలన్నా విద్యతోనే సాధ్యమని జిల్లా కలెక్టరు తెలిపారు. మైనారిటీ సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ, మరింత సమర్ధవంతంగా అందజేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరు వారి పిల్లలను బాగా చదివించాలని, విద్య ద్వారా మాత్రమే వారికి మంచి భవిష్యత్తు వస్తుందన్నారు. జామీ మసీదు ప్రెసిడెంటు పి.ఎస్.ఎన్. హుస్సేన్ మాట్లాడుతూ భారతరత్న జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ గౌరవార్ధం వారి జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవం గా జరుపుకోవడం సంతోష దాయకమని తెలిపారు. మైనారిటీలకు ఉన్నత స్థానాలు, అత్యున్నత గౌరవం అందించిన భారతదేశానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారు. ప్రస్తుతం మైనారిటీలకు ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని, వాటిని సమర్ధమతంగా అమలు చేయుటకుగాను మైనారిటీ శాఖ జిల్లా కార్యాలయాన్ని వక్ఫ్ బోర్డును, అనకాపల్లిలో ఏర్పాటు చేయాలని కోరారు. జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి బి. దయానిధి, మైనారిటీ సంక్షేమశాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు సత్యపద్మ, ప్రభుత్వ ఖ్వాజీ షేక్ అబ్దుల్లా, మహమ్మద్ జిలానీ, ఉమర్ అబ్దుల్ ఆలీ, అబ్దుల్ రహమా, మహమ్మద్ అమన్, అబ్దుల్ గఫూర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అర్జీలు రీ ఓపెన్ కాకుండా పరిష్కరించాలి

అనకాపల్లి, నవంబరు 11, ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను రీ ఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణణ్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని అందుకుగాను వచ్చిన ప్రతీ అర్జీని అవగాహన చేసుకోవడం, అర్జీ దారుని వద్దకు వెళ్లి సమస్య గూర్చి మాట్లాడడం, సమస్య సంబంధిత శాఖ పరిధిలోనిది కాకపోతే తెలియజేయడం, అందుకు గల కారణాలను వివరించడం, తదుపరి కార్యాచరణపై అర్జీదారునికి అవగాహన కల్పించడం వంటి పంచ సూత్రాలను పాటించాలని తెలిపారు. ప్రజల అందజేసిన అర్జీల గూర్చి సంబంధిత జిల్లా, మండల స్థాయి అధికారులతో మాట్లాడి పరిష్కారానికి ఆదేశాలు జారీచేసారు. అర్జీలు రీ ఓపెన్ కాకుండా పరిష్కారం చూపాలని తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణణ్, జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి బి. దయానిధి, హౌసింగు ప్రోజెక్టు డైరెక్టరు శ్రీనివాసరావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల మత్తులో పడొద్దు.. మీ బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దు..

### సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ్ రావు

ఎలమంచిలి నవంబర్ 11 ప్రభాతవార్త:



విద్యార్థులు యువత సన్మార్గంలో నడిపి వారిలో వ్యక్తిత్వ వికాసం కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపరిచి ఉన్నత లక్ష్యాలు సాధింపజేసేందుకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, ఉషోదయ, ప్రభుత్వ గవర్నమెంట్ ఇంటర్ కళాశాలలో సోమవారం నుండి సంకల్పం కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు మాట్లాడుతూ నేడు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యల్లో యువత మాదక ద్రవ్యాలకు బానిసలు అవుతున్నారని ప్రధాన సమస్యగా మారింది అన్నారు మాదకద్రవ్యాలు వినియోగం వలన యువత ఏ విధంగా చెడిపోతున్నారో వివరించి వారిని తిరిగి సన్మార్గంలో నడిపేందుకు ఈ సంకల్పం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మాదకద్రవ్యాలు వినియోగంపై ఏ విధంగా చెడు ప్రభావాన్ని చూపిస్తున్నది వారి జీవితాలను, కుటుంబాలను ఏవిధంగా అస్తవ్యస్తం చేస్తున్నది అన్న విషయాలను సులువుగా అర్థమయ్యే విధంగా పోస్టర్లు, పాంప్లెట్లు, బ్యానర్లు స్కూల్ కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు తెలియజేసే విధంగా చిన్న చిన్న వీడియోలు ప్రదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై ఉపేంద్ర, పవన్ ఎస్ఐ సావిత్రి,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

## రెండో సోమవారం శివాలయాల్లో పోటెత్తిన భక్తులు

ఎలమంచిలి, నవంబర్ 11 ప్రభాతవార్త



కార్తీక మాసం రెండో సోమవారం భక్తజనులతో శివాలయాలు కిటకిటలాడాయి. తెల్లవారుజామున మూడు గంటల నుండి భక్తులు శివాలయాలకు చేరుకుని కార్తీక్ స్థానాల జాతరించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు పట్టణంలోని త్రిమూర్తులు స్వామి ఆలయం కొత్తపేట శివాలయం శేషు గడ్డ వద్ద శివాలయాల్లో భక్తులతో కిటకట లాడాయి.

## ఉల్లాస్.. ద్వారా నిరక్షరాస్యత నిర్మూలన


గొలుగొండ నవంబర్ 11,ప్రభాతవార్త




గ్రామాల్లో నిరక్షరాశులను గుర్తించి అక్షరాసులుగా మార్చడమే ఉల్లాస్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని ఎంపీడీవో మేరీ రోజ్ అన్నారు. విద్యా వాలంటీర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పూర్తిస్థాయి అక్షరాస్యత సాధించడమే లక్ష్యంగా ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. ఇప్పటికే గుర్తించిన నిరీక్షణ అక్షరాస్యులుగా మార్చేందుకు విద్యాశాఖ సూచనలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం కరుణానిధి, ఏవో సత్యనారాయణ, ఇంచార్జ్ ఈఓపిఆర్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## డాక్టర్ గోపీనాద్‌కు ప్రముఖులు శుభాకాంక్షలు



**బొబ్బిలి, నవంబరు 11 ప్రభాతవార్త :**

బొబ్బిలికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ గోపీనాద్‌కు సోమవారం ఆయన జన్మదినాన్ని సంబందించి పట్టణ ప్రముఖులతో పాటు అనేక మంది ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ జడ్పీటీసీ సభ్యులు చిన్నా ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. డాక్టర్ వృత్తిని ఎంతో బాద్యతగా నిర్వహించి ఎంతో కీర్తి ప్రతిష్టలు సంపాదించి అందరి మన్ననలు పొందారు. పార్టీలకు అతీతంగా అందరూ ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సమస్యలపై సిపిఎం పార్టీ ప్రజాపోరు




**రామభద్రపురం, నవంబరు 11 ప్రభాతవార్త**

గత వైసిపి ప్రభుత్వం నేడు కూటమి ప్రభుత్వం ఏ పార్టీ అయినా ప్రజలపై బారాలు మోపడమే పనిగా ఉందని సిపిఎం పార్టీ రామభద్రపురం మండల నాయకులు బలస శ్రీను అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం చెప్పిన విధంగా వైసిపి ప్రభుత్వం గత ఐదేళ్లలో ట్రూ ఆప్ చార్జీలు పేరుతో విద్యుత్ చార్జీలు బారీగా పెంచిందని స్మార్ట్ మీటర్లు ఆదాయానికి టెండర్లు ఇచ్చి ప్రజలపై రుద్దాలని చూసిందన్నారు. దీనిని వ్యతిరేఇంచిన చంద్రబాబునాయుడు మోడీ పంచన చేరి అధికారంలోకి రాగానే చార్జీలు మోత స్మార్ట్ మీటర్లు బిగింపునకు సిద్దమవుతున్నారు. ఇది ప్రజలను వంచించడమే అన్నారు. నిత్యావసర వస్తువు ధరలు ఏ ప్రభుత్వం వచ్చినా ప్రజలను నిలువు దోపిడీ చేసే విధంగా పెరుగుతున్నాయన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పనిని తగ్గించి గ్రామాల్లో పేదల పట్టుకోవడానికి సిద్దమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వీటికి వ్యతిరేకంగా ఈ నెల 14న తహశీల్దార్ కార్యాలయల ముందు ఆందోళన చేపట్టాలని ఈ ఆందోళనకు ప్రజలందరూ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భవాని, విజయ్,వెంకటేష్, తౌడమ్మ, కారంగి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో హోరెత్తిన శివాలయాలు

**శృంగవరపుకోట, నవంబరు 11 ప్రభాతవార్త**



కార్తీక మాసం రెండో సోమవారం కావడంతో మండలంలోని శివాలయాలు భక్తుల శివనామ స్మరణతో హోరెత్తాయి. ఎస్.కోటలోని పుణ్యగిరి, తాటిపూడి, వెంకరటమణపేట, కొత్తూరు గోపాలల్లి, రాజీపేట తదితర ప్రాంతాల్లో ఉన్న శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజామున ఐదు గంటల నుంచే భక్తులు శివాలయాలు దగ్గర బారులు తీరారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాటిపూడి శివాలయంలో అర్చకులు దొంతుకుర్తి సాయికుమార్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాటిపూడి శివాలయానికి ఈ ఏడాది భక్తుల రద్దీ పెరిగింది. మొత్తం మీద కార్తీక మాసం రెండో సోమవారం భక్తుల శివనామ స్మరణతో శివాలయాలు హోరెత్తాయి.

## పిహెచ్‌సిలు ఆకస్మిక తనిఖీ



**పాచిపెంట, నవంబరు 11 ప్రభాతవార్త**

నిర్మలా గ్లోరీ, కన్సల్టెంట్ కిరణ్‌నాయక్‌లు పాచిపెంట, గురువునాయుడుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా సోమవారం తనిఖీలు చేశారు. సందర్భంగా పాచిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విలేకర్లతో వైజాగ్ వైద్య ఆరోగ్యశ్రాఖ సంయుక్త సంచాలకులు మాట్లాడుతూ రాష్ట్ర వైద్యరోగ్యశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల వైద్యాధికారులు సిబ్బంది పనితీరును పరిశీలించారు. వైద్యాధికారుల జి.వి.రమణ, ఎం.రవిచంద్ర, జి.ఎస్.పేట వైద్యాధికారులతో మాట్లాడి ఆసుపత్రి నిర్వహణపై అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆసుపత్రిలో రికార్డులను పరిశీలించారు. ఓపి రికార్డులు పరిశీలించి మందులు స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. రాష్ట్రీయ బాల స్వస్త కార్యక్రమంలో భాగంగా ఈ నెల 14వ తేదీ నుంచి పుట్టుకతో వికలాంగులు బోగా సివిటీ జ్ఞాన ముద్రి వివిధ రకాల రోగాలను గుర్తించి వారికి మెరుగైన వైద్యం జిల్లా వైద్య కేంద్రంలో ఉచితంగా మందులు ఆపరేషన్లు కూడా చేయించినట్లు తెలిపారు. అలాగే ఈ నెల 14వ తేదీ నుంచి వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి క్యాన్సర్, బి.పి, సుగర్, ఇతర వ్యాధులు గుర్తించి నివేదికను ఉన్నతాధికారులకు అందించాలని తెలియజేశారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిశీలించి ఉన్నతాధికారులు నివేదికను సోవావారం సాయంత్రంనికి జిల్లా కేంద్రం సమావేశంలో అందజేస్తామని ఆమె తెలిపారు.

## పరమేశ్వరుని అనుగ్రహం అందరిపై ఉండాలి జడ్పీటీసీ

**చీపురుపల్లి, నవంబరు 11 ప్రభాతవార్త**



పరమేశ్వరుని అనుగ్రహం ప్రతి ఒక్కరిపైన ఉండాలని, కార్తీక మాసం సందర్భంగా ప్రతి ఒక్కరిని ఆశీర్వదించాలని కోరుతూ చీపురుపల్లి జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, వలిరెడ్డి శ్రీనివాసరావు తదితరులు ్రత్యేక పూజలను సోమవారం నిర్వహించారు. కార్తీక మాసం రెండో సోమవారం సందర్భంగా శివాలయాలు శివనామ స్మరణతో మారుమోగాయి. శ్రీ ఉమా రామలింగేశ్వరస్వామి దేవస్థానం ఆలయంలో పరమేశ్వరుని ప్రత్యేక అభిషే పూజలు చేసిన చీపురుపల్లి జడ్పీటీసీ ప్రతినిధి విజయనగరం జిల్లా వైఎస్సార్‌సిపి క్యాదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, శివాలయం డైరెక్టర్ ప్రభాత్‌కుమార్, పి.గణేష్, అందరూ బాగుండాలి అందులో మనముండాలని పరమేశ్వరుని కోరుకున్నానన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరమేశ్వరునికి కార్తీక మాసం అంటే ఎంతో ప్రీతికరమైన రోజు ఈ కార్తీక మాసంలో సూర్యుడు తులా సంక్రమణంలో ప్రవేశించగానే గంగా నది దృవరూపం ధరించి సమస్త నదీ జలాల నందు చేరుతుంది. ఈ జలాశయంలో విష్ణు వ్యాపించి ఉంటాడు. కాబటి కార్తీక స్నానం చేసిన వారికి పుణ్యప్రదం దక్కుతుందన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు నీలకంఠరాజపురం హై స్కూల్ విద్యార్థులు ఎంపిక



**వేపాడ, నవంబరు 11 ప్రభాతవార్త**

మండలంలోని నీలకంఠరాజపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం. అవతారం విలేకర్లకు తెలిపారు. రాష్ట్రస్థాయిలో జరగనున్న స్కూల్‌గేమ్స్ పెడరేషన్‌కు అండర -14 విభాగంలో బాల్‌బాడ్మంటన్ పోటీలకు బి.యశ్వస్, ఎస్.జా ్ఞన ప్రసన్న, త్రోబాల్‌కు సి.హెచ్ వంశీ, అండర్ 17 విభాగంలో టి.లోకేష్ బాస్కట్‌బాల్‌కు, అండర్ 19 విభాగంలో వి.కుమార్, ఎల .అంజలి, టి.లోకేష్ బాల్‌బాడ్మంటన్ పోటీకలు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల హెచ్.ఎం సి.హెచ్.వెంకటరావు, ఉపాధ్యాయులు విద్యాకమిటీ, విద్యార్థులు అభినందించారు.

## ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలని తరలించండి

**కురుపాం, నవంబరు 11 ప్రభాతవార్త :**




ప్రస్తుతం (కురుపాం) పార్వతీపురం కేంద్రం బెలగాం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల భవనంలో నడుస్తున్న గిరిజన ఏకలవ్య పాఠశాల కురుపాం మండల కేంద్రం శివ్వన్నపేట ఏకలవ్య భవనం నిర్మాణం జరుగుతుంది పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టి పార్వతీపురం వసతి గృహంలో ఉన్న విద్యార్థులను తరలించాలని కోరారు. గత కొన్నేళ్ల నుంచి నిర్మాణం చేపడుతున్నార. ఇంతవరకు విద్యార్థులను పంపించడం లేదు. దీనిపై ఎన్నోసార్లు అధికారులకు సంఘాల నాయకులు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకపోయిందన్నారు. ఇప్పటికీ విద్యార్థులకు పంపించడం లేదన్నారు. పార్వతీపురం పాఠశాల భవనంలో ఉండటం వలన విద్యార్థులకు చాలీచాలని రూమ్‌లు సరైన మౌళిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు చదువుకోవడానికి అనేక సమస్యలతో ఉంటుందని కాబట్టి కురుపాంకు ఏకలవ్య పాఠశాల విద్యార్థులకు తరలించాలని అధికారులకు గిరిజన విద్యార్థి సంఘం, గిరిజన అభ్యుదయ సంఘం నాయకులు పల్ల సురేష్, ఆరిక చంద్రశేఖర్, ఊలక భూషణ్ తదితరులు కోరారు.

## ఆసుపత్రిని పరిశీలించిన రాష్ట్ర వైద్య బృందం

**కురుపాం, నవంబరు 11 ప్రభాతవార్త**




కురుపాం సామాజిక ఆరగ్యో కేంద్రాలను కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ విజయవాడ వైద్య బృందం పరిశీలించారు. సోమవారం స్టేట్ యూనియన్ డాక్టర్ విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో గల మందులు, బ్లడ్, బ్యాంకు ఆక్సిజన్ ప్లాంట్ వార్డు రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలను సూపరింటెండెంట్ డాక్టర్ శోభారాణి అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎస్.ఎస్.సియు పరిశీలించి చిన్నారుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సందీప్, డాక్టర్ సునీల్ కుమార్, హెల్త్ సూపర్‌వైజర్ జయ గౌడు తదతరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలనలో ప్రజారంజక బడ్జెట్ : మంత్రి



**సాలూరు, నవంబరు 11 ప్రభాతవార్త :**

గత ప్రభుత్వం పాలనలో అన్ని రంగాల్లో విధ్వంసం జరిగిందని అలాగే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనం అందున చేరిందని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు. సోమవారం మంత్రి చరవాణి ద్వారా ప్రెస్ నోటును స్థానిక విలేకర్లకు విడుదల చేశారు. అందులో వివరాలు ఆమె మాటలలో 2019 తరువాత పరిణామాలు రాష్ట్ర చరిత్రలో చీకటి రోజులని రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని అలాగే కక్ష సాధింపు చర్యలకు జగన్ ప్రభుత్వం పాల్పడిందని ఘాటుగా విమర్శించారు. అలాగే 2.94 లక్షల కోట్లు ఆంధ్రప్రదేశ్ వార్షిక బడ్జెట్ శ్రీశిశు సంక్షేమం, ఎస్.టి సంక్షేమం, ఉన్నత వద్య ఆరోగ్యరంగం, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి తదితర ఎంతో వెచ్చించారో వివరాలు పేర్కొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య తనిఖీలు

**దత్తిరాజేరు, నవంబరు 11 ప్రభాతవార్త :**



ప్రధానమంత్రి మాతృత సురక్ష అభియాన్ కార్యక్రమం ద్వారా 45 మంది గర్భిణీస్త్రీలకు ఆరోగ్య తనిఖీలు, రక్త పరీక్షలు చేపట్టడం జరిగిందని వైద్యాధికారి పి.స్రవంతి కె.రఘు తెలిపారు. కె.కొత్తవలస ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు గైనకాలజిస్ట్ డాక్టర్ పద్మ స్కాన్ చేయడం జరిగిందన్నారు గర్భిణీ స్త్రీలు తీసుకున్న ఆహారంరపై వివరించారు. పోషక విలువలు కలిగిన ఆహారం ప్రతి రోజు ఆకు కూరలు క్యారెట్ బీట్రూట్ పంట పదార్థాలు తీసుకోవడం డ్రైప్రూట్స్ ద్వారా ఐరన్ సమకూరుతుందని తెలిపారు. పాలు గుడ్డు తీసుకుంటే కాల్షియం పెరుగుతుందన్నారు. ఆసుపత్రి ప్రసవాల ద్వారా తల్లిబిడ్డ సురక్షితంగా ఉండటానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఎస్.చింతలవలస సత్య సాయిబాబా భక్తులు పద్మావతి బాస్కరరరావు, గర్భిణీ స్త్రీలు అందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. హెల్త్ ఎడ్యుకేటెడ్ డి.వి. గిరిబాబు, ఎం.పిహెచ్.ఒ.బి. మురళి పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు : మాజీ ఎమ్మెల్యే

**గజపతినగరం, నవంబరు 11 ప్రభాతవార్త**




రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందని ప్రశ్నించే గొంతును నొక్కుతుందని తాజా మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య విమర్శించారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గడిచిన ఐదు నెలల పాలనలో కూటమి ప్రభుత్వం అమలు చేయలేకపోయిందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను, మహిళలు, మైనర్ బాలికలపై జరుగుతున్న దాడులను, అత్యాచారాలను సోషల్‌మీడియా వేదికగా ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేస్తున్నారని దుయ్యబట్టారు. వైకాపాపార్టీని నిర్వీర్యం చేసే చర్యల్లో భాగంగానే కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పేరుతో అరెస్టులకు దిగుతుందని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. చంద్రబాబునాయుడు పాలనపై పట్టుకోల్పోయారని, పాలన గాడి తప్పిందన్నారు. కూటమి బాగస్వామ్య పార్టీల భయంతోనే చంద్రబాబుపాలనను గాలికి వదిలేశారన్నారు. చంద్రబాబు డైవర్షన్ పాలిటెక్స్‌కు తెర లేపారని, అందుకే హామీల సంగతి అడిగితే దాడులకు దిగుతున్నారన్నారు. బెల్ట్‌షాపు పెడితే తోలు తీస్తామన్న ముఖ్యమంత్రి ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. గ్రామాల్లో ఎనీటైం మద్యం వల్ల మహిళలపై దాడులకు కారణమవుతుందన్నారు. నియోజకవర్గంలో టీడీపీ నాయకులు మద్యం సిండికేట్లు నడుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గార తవుడు, ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, మాజీ ఎఎంసి ఛైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, మాజీ జడ్పీటీసీ మంత్రి అప్పలనాయుడు, మండల పార్టీ అద్యక్షుడు బూడి వెంకటరావు, బెల్లాన త్రినాధరావు, వైస్ ఎంపిపి బమ్మిడి అప్పలనాయుడు, తదతరులు పాల్గొన్నారు.

## ఏజెంట్ చేతిలో మోస పోయాం



**మక్కువ, నవంబరు 11 ప్రభాతవార్త**

మండలంలోని విత్తన కంపెనీలు ఏజెంట్లు వారి స్వార్థం కోసం రైతులను బలి చేస్తూ వస్తున్నారు. మండలంలోని కాశీపట్నం పంచాయతీ మునక్కాయవలస, కొయ్యన్నపేట గ్రామాలలోని సుమారు 76 ఎకరాల్లో సంపద విత్తనం పేరిట సుమారు విత్తనం సాగు చేసే రైతులు మోసపోయారు. సోమవారం విలేకర్లకు వద్ద రైతులు తమ గోడును పూడి తిరుపతిరావు, బాస్కరరావు, తాడి గణపతి, రామ్మూర్తి, సత్యనారాయణ, గౌరీనాయుడు మరికొంతమంది రైతులు వాపోయారు. ఉచితంగా విత్తనాలను ఎరచూపి తమను నట్టేట ముంచారని రైతులు వాపోతున్నారు. సుమారు ఎకరానికి 50 వేలు వరకు పెట్టుబడి పెట్టామని ఎకరాకు కనీసం ఖర్చులు కూడా రాని పరిస్థితి అని వారు విలపిస్తున్నారు. మోసం చేసిన ఏజెంట్‌పై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీల్లో కేజీబీవీ విద్యార్థులకు పతకాలు

**నెల్లిమర్ల, నవంబరు 11 ప్రభాతవార్త**




రాష్ట్రస్థాయి అండర్ -14 టెన్నికాయిట్ పోటీల్లో నెల్లిమర్లలోని కస్తూరిగాంధీ విశ్వవిద్యాలయానికి చెందిన కె.భారతి, కె.అలేఖ్యలకు రజత పతకాలు లభించాయి. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి బి.ఉమా, మండల విద్యాశాఖాధికారులు యు.ఎస్.ఎన్‌మూర్తి, ఈపు విజయ్‌కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## జీవిత బీమా సంస్థ బోరు మంజూరు



**గరివిడి, నవంబరు 11 ప్రభాతవార్త**

మండలంలోని కోనూరు గ్రామానికి గరివిడి జీవత బీమా సంస్థ బీమా గ్రామంగా గుర్తించి లక్ష రూపాయల విలువైన హ్యాండ్ బోరు మంజూరు ఏసి గ్రామస్తులు దాహార్తి తీర్చింది. కోనూరుకి చెందిన ఎల్ఐసి ఏజెంటు అలమండ రమణ కోనూరు గ్రామంలో 250 జీవిత బీమా పాలసీలు చేయించిన నేపథ్యంలో గ్రామాన్ని బీమా గ్రామంగా గుర్తించారు. బీమా గ్రామంగా గుర్తించిన నేపథ్యంలో సంస్థ లక్ష రూపాయలు అభివృద్ధి పనులకు మంజూరు చేస్తుంది. బీమా ఏజెంట్ రమణ తమ గ్రామంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు గరివిడి ఎల్ఐసి బ్రాంచి మేనేజర్ ఎవి.ఎస్ విజయశ్రీ ద్వారా మంజూరైన లక్ష నిధులతో మంత్రివీధిలో బోరు వేయించారు. తమ గ్రామానికి బీమా సంస్థ లక్ష రూపాయల విలువైన బోరు మంజూరు చేయడం పట్ల కోనూరు గ్రామస్తులు సంస్థ ఉన్నతాధికారులకు ఏజెంట్ రమణకు కృతజ్ఞతలు తెలిపారు.

## మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించిన ఎంఈఓ

**మెరకముడిదాం, నవంబరు 11 ప్రభాతవార్త**



మండలంలోని మెరకముడిదాం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నా భోజనాన్ని ఎంఈఓ 2 టి.దర్మశ్రీ మండల లోకల్ టిడిపి నాయకులు రామకృష్ణ రాజుతో కలిసి సోమవారం నాడు పరిశీలించారు. మధ్యాహ్నభోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పిల ్లలకు రుచికరమైన భోజన పెట్టాలని సూచించారు. పాఠశాల హెచ్ఎంకు మధ్యాహ్నా భోజన సిబ్బందికి సూచనలు చేశారు.

## శివ్వాం ఆలయంలో భక్తులకు అన్నప్రసాద వితరణ

**గరుగుబిల్లి, నవంబరు 11 ప్రభాతవార్త**



కార్తీకమాసం రెండవ సోమవారం సందర్భంగా మండల పరిధలోని ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో శివనామస్మరణతో మార్మోగాయి. వేకువజామునుంచే భక్తులు పెద్దఎత్తున పాల్గొని అబిషేకాలతో పాటు, అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవిత్ర నాగావళి నది ఒడ్డున ఉన్న శివ్వాం గ్రామంలోని శ్రీ ఉమారామ లింగేశ్వరస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు అంపోలు శ్రీనివాసరావుశర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. గిజబ గ్రామంలోని శ్రీ కాశీవిశ్వేరస్వామి ఆలయం, నాగూరు గ్రామంలోని శ్రీ చంద్రశేఖర్‌స్వామి ఆలయం, అదేవిధంగా గరుగుబిల్లి, రావుపల్లి, రావివలస, తోటపల్లి, పెద్దూరు, గొట్టివలస, తదితర గ్రామాల్లోని శివాలయాల్లో కార్తీకమాసం సందర ్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదంను అందజేశారు. శ్రీ రామాలింగేశ్వరస్వామి ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు అన్న ప్రసదంను స్వీకరించి సమయంలో ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా ఉండేలా నిర్వాహకులు పల్ల పాపినాయుడు, గంద్రెడ్డి అప్పలనాయుడు, గంద్రెడ్డి ఉమామహేశ్వరరావు, పల్ల అప్పలనాయుడు, పల్ల శివున్నాయుడు, తదితరులు ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. అనంతరం కమటీ సభ్యులు ఎం.సత్తిబాబు, ఎం.రామకృష్ణ, మరడాన గౌరీశంకరరావు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఆరోగ్య కేంద్రాలను రాష్ట్ర బృందం పరిశీలన

**మక్కువ, నవంబరు 11 ప్రభాతవార్త**



మండలంలోని శంబర మక్కువ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను రాష్ట్ర బృందం సోమవారం పరిశీలించింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసూతి గదులు ఓపి ల్యాబ్ తదితర విభాగాలను పరిశీలన చేశారు. అనంతరం వివిధ అంశాలపై వైద్యాధికారులు కిరణ్‌కుమార్, హరికృష్ణ నిఖిల్‌తో వైద్య బృందం అధికారులు చర్చించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ నారాయణరావు, డాక్టర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి



**చీపురుపల్లి, నవంబరు 11 ప్రభాతవార్త**

ఉద్యోగుల పెండింగ్ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఏపిజెఈఏ విజయనగరం జిల్లా శాఖ జాయింట్ సెక్రటరీ గిడిజాల లక్ష్మణ్‌నాయుడు డిమాండ్ చేశారు. సోమవారం నాడు చీపురుపల్లి మండల పరిషత్ కాఠ్యాలయం వద్ద ఏపిజెఈఏ చీపురుపల్లి యూనిట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం తరపున ఉద్యోగులకు సంబందించిన పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడానికి సంఘ సభ్యులు తీర్మానించారు. రాష్ట్రశాఖ అద్యక్షుడు కె.ఆర్.సూర్యనారాయణ అధ్యక్షతన త్వరలో జరగనున్న ఏపిజిఈఏ చీపురుపల్లి యూనియన్ సదస్సును విజయవంతం చేయాలని సభ్యులకు దశ, దిశ నిర్దేశించారు. ఈ సమావేశంలో సంఘ సభ్యులు సి.హెచ్. ప్రసాదరావు, జీ.వి రమణ, వి.శ్రీనివాసరావు, ఎస్.ఈశ్వరరావు, పి.వెంకటరమణ, సి.హెచ్.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పశువులను అక్రమంగా తరలిస్తున్న వాహనాపై కేసు

**నెల్లిమర్ల, నవంబరు 11 ప్రభాతవార్త**



నెల్లిమర్ల మిమ్స్ వైద్య కళాశాల జంక్షన్ వద్ద సోమవారం తెల్లవారుజామున అక్రమంగా పశువుల్ని తరలిస్తున్న రెండు వాహనాలను ఎస్.ఐ బి.గణేస్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అందులో ఒక వాహనంలో పది పశువులను రెండవ వాహనంలో 11 పశువులను అక్రమంగా గుర్ల మండలం నుంచి అలమండ సంతకు తరలించడం జరుగుతున్నట్లు గుర్తించారు. పశువులను తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు. వాహనాలను సీజ్ చేశారు. పశువులను అదుపులోకి తీసుకున్నారు.

## ఐసిడిఎస్ వైద్య సిబ్బంది సమన్వయంతో పని చేయాలి

**గరుగుబిల్లి, నవంబరు 11 ప్రభాతవార్త**



గర్భిణీలు, బాలింతల్లో రక్తహీనత నివారణే ప్రభుత్వ ధ్యేయమని ఈ మేరకు ఐసిడిఎస్, వైద్య సిబ్బంది సమన్వయంతో పని చేయాలని మంల పరిషత్ అభివృద్ధి అధికారిణి జి.పైడితల్లి వెల్లడించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఐసిడిఎస్, వైద్య సిబ్బందితో రక్తహీనత నివారణతో పాటు పలు అంశాలపై సమన్వయ సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపిడివో పైడితల్లి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారం విధిగా తీసుకునేలా అంగన్వాడీ కార్యకర్తలు కృషి చేయాల్సి ఉందని పేర్కొన్నారు. స్థానిక ్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర కె.కె.సాగర్‌వర్మ మాట్లాడుతూ పోషకాహారంపై గర్భిణీలు, బాలింతలకు, ఇటు అంగన్వాడీసీ సిబ్బంది, అటు వైద్య సిబ ్బంది పూర్తిస్థాయి అవగాహన కల్పించాల్సి ఉందని సూచించారు. ఈ క్యాక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు రౌతు లక్ష్మి హెచ్.వి చింతాడు ఉదయకుమారితో పాటు, వైద్య సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## బడ్జెట్లో అన్ని వర్గాలు, రాష్ట్ర అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యత

**గుర్ల, నవంబరు 11 ప్రభాతవార్త**



అన్ని వర్గాలు వారికి మేలు చేసే బడ్జెట్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రకటించిందని జిల్లా టీడీపీ అద్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. రాష్ట్ర శాషన సభలో సోమవారం రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, 2024-25 ప్రవేశ పెట్టిన సాధారణ బడ్జెట్, రాష్రట వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు ప్రవేశ పెట్టిన వ్యవసాయ బడ్జెట్ బాగున్నాయని నాగార్జున అన్నారు. సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేసే విధంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించడం జరిగిందనానరు. ఇప్పటికే సామాజిక పింఛన్లు మొత్తం పెంపు జరిగిందని, దీపం పథకం 2 కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్‌లు ఇవ్వడానికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రాంభం జరిగిందని చెప్పారు. గత ప్రభుత్వం ఎస్.సి,. ఎటి, బిసి సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించడం వల్ల ఆయా వర్గాలకు గత ఐదేళ్ల ఇబ ్బంది కలిగిందన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తాజారగా ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఆయా వర్గాలు వారికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు.

## చివరి రోజు ఇద్దరు ఇండిపెండెంట్‌లకు నామినేషన్

**విజయనగరం, నవంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి**

శాసనమండలి స్థానిక సంస్థల నియోజకవర్గ ఉప ఎన్నిక కోసం సోమవారం మధ్యాహ్నాం మూడు గంటలకు నామినేషన్లు దాఖలు గడువు ముగిసింది. ఉప ఎన్నిక నామినేషన్ల గడువు మూసే సమయానికి స్థానిక సంస్థల నియోజకవర్గానికి మొత్తం మూడు నామినేషన్లను దాఖలైనట్లు జాయింట్ కలెక్టర్ రిటన్నింగ్ అధికారి ఎస్.సేత మాధవన్ వెల్లడించారు. నామినేషన్లు దాఖలకు చివరి రోజైన సోమవారం ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఎస్.కోట మండల బొడ్డవరకు చెందిన ఇందుకూరి సుబ్బలక్ష్మి ఇండిపెండెంట్ అభ్యర్థిగా రెండు సెట్ల నామినేషన్ల దాఖలు చేయగా ఎస్.కోట మండల వసి గ్రామానికి చెందిన కారుకొండ వెంకటరావు ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఇప్పటి వరకు ముగ్గురు అభ్యర్థులు ఆరు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. నామినేషన్ పత్రాల స్క్రూటీ ్న మంగళవారం జరుగుతుంది.

## ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలి

**గజపతినగరం, నవంబరు 11 ప్రభాతవార్త**



వాహనాలు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సి.ఎ.వి రమణ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలు మరకు గత రెండు రోజులుగా స్థానిక పోలీసులు వాన తనిఖీలు చేపట్టగా 42 మంది వా హ నదా ారులు నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపిన కారణంగా పట్టుబడ్డారు. వీరందరికీ అపరాద రుసుము విధించారు. అనంతరం వీరికి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పరిచారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపరాదన్నారు. అన్ని పత్రాలు వాహనంలో ఉంచుకోవాలని సూచించారు. డ్రంక్ డ్రైవ్ ట్రిబుల్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ కె.లక్ష్మణరావు కూడా పాల్గొన్నారు.

## నేటి నుంచి మండల స్థాయి శిక్షణ కార్యక్రమం

ఆముదాలవలస, నవంబర్ 11 ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నుంచి రెండు రోజులు పాటు మండలస్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రోణంకి వెంకటరావు తెలిపారు. 2025-26 ఆర్థికసంవత్సరానికి గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక అమలు పర్చుటకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం మంగళవారం, బుధవారం నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలో గల ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డజిటల్ అసిస్టెంట్లు తప్పనిసరిగా శిక్షణా కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

## శివాలయంనకు నాలుగు సిమెంట్ బెంచీలు వితరణ



కంచిలి, నవంబర్ 11 ప్రభాతవార్త

కంచిలి మండలం బూరగాం గ్రామంలో కొలువై ఉన్న శ్రీబోళా లింగేశ్వర స్వయంభూ దేవాలయంనకు కొత్తకోట నాగరాజు, వసంత దంపతులు నాలుగు సిమెంట్ బెంచీలు వితరణగా ఇచ్చి వారి ధాతృత్వం చాటుకున్నారు. తండ్రి కొత్తకోట సర్వేశ్వరరావు జ్ఞాపకార్థంగా ఈబెంచీలు శివాలయం ప్రాంగణంలో అమర్చడం జరిగింది. ఈ మేరకు శ్రీబోళా లింగేశ్వర ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కిటకిటలాడిన శివాలయాలు



కంచిలి, నవంబర్ 11 ప్రభాతవార్త

కార్తీక మాసం పర్వదినాలు సందర్భంగా కార్తీక సోమవారం శైవక్షేత్రాలు వేకువ జాము నుంచి భక్తులతో నిండిపోయాయి. కార్తీకమాసం శివునికి ప్రీతికరమైన మాసం. ఈ మాసంలో హిందూ భక్తులందరూ నెల రోజుల పాటు శివునికి కొలుస్తారు. ఆంధ్రాలో నివశిస్తున్న ఒడిస్సా ప్రాంత భక్తులకు గౌరీపౌర్ణమి నుంచి మరల కార్తీక పౌర్ణమి వరకు నెల రోజుల పాటు ప్రతి రోజు శివున్ని భక్తితో కొలుస్తూ గడుపుతారు. ఆంధ్రులకు దీపావళి మరుచటి రోజు నుంచి కార్తీక పౌర్ణమి వస్తుంది. కార్తీకమాసంలో భక్తులంతా పూజల్లో మునిగి తేలుతుంటారు. ఎక్కడ చూసినా దేవాలయాలు కిటకిటలాడుతుంటాయి.

## శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు



సంతబొమ్మాళి, నవంబర్ 11 ప్రభాతవార్త

కార్తీకమాసం రెండో సోమవారం సందర్భంగా మండలంలోని శివాలయాలు శివనామ స్మరణతో హోరెత్తాయి. వేకువ జాము నుంచే శివాలయాల్లో భక్తులు బారులు తీరారు. సంతబొమ్మాళి ఉమా పాలేశ్వర స్వామి ఆలయంలో వేకువ జామున రెండు గంటల నుంచి శివునికి పూజలు ఆరంభమయ్యాయి. అలాగే కాపు గోదయావలస శివ సన్నిధిలో పరమ శివునికి విశేష పూజలు నిర్వహించారు. మూలపేట ముక్తేశ్వరస్వామి ఆలయంలో వేలాది మంది భక్తులు స్వామిని పూజించారు. బోరుభద్ర, డీజీపురం, నౌపడ, పాలనాయుడుపేట, వల్లేవలస, వడ్డివాడ, భావనపాడు, సున్నాపల్లి తదితర గ్రామాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో అన్నసమారాధన కార్యక్రమాలు, భజనలు నిర్వహించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలపై ఆరా

వీరఘట్టం, నవంబర్ 11 ప్రభాతవార్త



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరు పరిశీలనలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ రాష్ట్ర అదనపు సంచాలకులు (ఎంసిహెచ్) డాక్టర్ కె.వి.ఎన్.ఎస్.అనిల్‌కుమార్ సోమవారం పర్యటించి ఆరా తీశారు. ఈ మేరకు బిటివాడ, ఎం.సింగుపురం, అన్నవరం పిహెచ్‌సిలను తనిఖీ చేసి వైద్య సేవలు, ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ తీరుపై ఆరా తీసి వివరాలు రికార్డుల్లో పరిశీలించారు. పిహెచ్‌సిలో మౌళిక సదుపాయాలు, ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రత తీరు, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణ పరిశీలించారు. పిహెచ్‌సిలో ల్యాబ్, ప్రసవాల గది, వార్డు, ఫార్మశీ, ప్రతి విభాగాన్ని నిశితంగా పరిశీలించారు. పార్చురిషన్ రిజిస్టర్ పరిశీలించి పిహెచ్‌సిల్లో సాధారణ ప్రసవాల సంఖ్య మెరుగుపడాలని, ఆరోగ్య కేంద్రాల్లో కాన్పులు జరిగిన తర్వాత జనన ధృవీకరణపత్రాలను త్వరగా అందజేయాలన్నారు. మాతా, శిశు ఆరోగ్య కార్యక్రమాల వివరాలు, నివేదికలు హెచ్ఎంఎస్ పోర్టల్‌లో సకాలంలో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రసవం పూర్తయిన గర్భిణీ ఖాతాలో జెఎస్‌వై త్వరితగతిన చేపట్టాలన్నారు. ల్యాబ్ నిర్వహణ తనిఖీ చేసి పరికరాల పరితీరుపై అడిగి తెలుసుకున్నారు. మందులు, వ్యాక్సిన్ కాలపరిమితిని గమనించారు. టీకా వయల్స్‌పై ఉపయోగించిన తేదీని వేయాలన్నారు. ఐఎల్ఆర్ నిర్వహణ ఇంకా మెరుగ్గా ఉండాలన్నారు. కుక్కకాటు, పాముకాటు మందుల లభ్యతను పరిశీలించారు. ఆరోగ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో నిర్వహించి ప్రగతి నివేదికలు మెరుగునకు కృషి చేయాలన్నారు. పిహెచ్‌సిల్లో అన్ని వేళలా సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఆరోగ్య కేంద్రాల్లో వైద్యసేవలు మరింతగా బలోపేతం చేసే దిశగా వైద్య ఆరోగ్యశాఖ ముందడుగు వేస్తున్నదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు, స్టేట్ మెటర్నల్ హెల్త్ కన్సల్టెంట్ డాక్టర్ జి.ప్రహర్ష, స్టేట్ ఐటి కన్సల్టెంట్ ఆర్.వెంకటేష్, వైద్యాధికారులు డాక్టర్ వి.కమల్‌నాథ్, డిక్టర్ ఎస్.నితీషా, డాక్టర్ ఎస్.రవికుమార్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రాయితీపై స్ప్రింక్లర్ పైపులు పంపిణీ

మెళియాపుట్టి నవంబర్ 11 ప్రభాతవార్త



మండలంలోని కేరాసింగి మర్రిపాడు సి రైతు సేవా కేంద్రాల పరిధిలో సుమారు 18 మంది రైతులకు 18 స్ప్రింక్లర్ యూనిట్స్ ఇవ్వడం జరిగిందని ఉద్యానశాఖ అధికారులు శరత్‌కుమార్‌రెడ్డి షన్ముఖరావు తెలిపారు. 55శాతం రాయితీపై స్ప్రింక్లర్లు పైపులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రైతులు ప్రింట్లు మరియు డిప్ పైపులు కావాలనుకుంటే మీ రైతు సేవ కేంద్రం అధికారిని సంప్రదించాలని తెలిపారు. అలాగే జీడి తోటలకు ఇన్సురెన్స్ పథకం ఈ రబీ నుంచి ప్రభుత్వం ప్రారంభించిందని రైతు ఎకరాకి 1600 రూపాయలు చొప్పున డబ్బులు కట్టుకుంటే 32000 వరకు ఒక హెక్టార్‌కు 4000 చొప్పున ఇన్సురెన్స ప్రీమియం చెల్లించుకున్న రైతులకు 80వేలు వరకు ఇన్సురెన్స్ వచ్చే అవకాశం ఉందని ఇది పూర్తిగా వాతావరణ ఆధారంగా అనగా అకాల వర్షాలు వలన గాని,వ్యాధిని ప్రేరేపించే విధంగా వాతావరణం ఉన్నట్లయినా ఎండ తీవ్రత అధికం అవ్వడం వల్ల గాని వస్తుందని తెలిపారు. దీనిపై అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. దీనికి ఈ నెల 15 చివరి తేదీ అని తెలిపారు.

## మెళియాపుట్టిలో జన జాతీయ గౌరవ దివస్

సీతంపేట, నవంబర్ 11 ప్రభాతవార్త



రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు నవంబర్ 15న బిర్సా ముండా జయంతి సందర్భంగా జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమాన్ని మెళియాపుట్టిలో నిర్వహిస్తున్నట్లు ఐటిడిఏ పీఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం తన కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమానికి కేంద్ర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర వ్యవసాయ పశుసంవర్థక శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ హాజరయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీఓ చిన్నబాబు, డీఈ సింహాచలం, పిహెచ్ ఓ.గణేష్‌బాబు, వెలుగు ఏపీడీ సన్యాసిరావు, డీడీ అన్నదొర తదితరులు పాల్గొన్నారు.

## సరికొత్త డిజైర్‌ను ప్రారంభించిన మారుతి సుజుకి

టెక్కలి, నవంబర్ 11 ప్రభాతవార్త

సెడాన్ విభాగంలో కొత్త బెంచ్ మార్క్‌ని సృష్టిస్తూ, మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ (ఎంఎస్ఐఎల్), పెట్రోల్ వెర్షన్‌లో నూతన డిజైర్‌ను ఎస్-సీఎన్జీ మోడల్స్‌ను ఈ రోజు పరిచయం చేసింది. మారుతి సుజుకీ పోర్ట్ పోలియోలో అత్యంత విజయవంతమైన దిగ్గజ బ్రాండ్స్‌లో ఒకటిగా డిజైర్ దేశవ్యాప్తంగా 27 లక్షల కస్టమర్లను కలిగి ఉందని మారుతి సుజుకి లిమిటెడ్ ప్రతినిధి హిసాషి టకేయుచి చెప్పారు. కొత్త డిజైర్ తన వారసత్వం, సాటిలేని స్టైల్, సౌకర్యం నమ్మకం యొక్క శక్తివంతమైన పునాదిపై రూపొందించబడిందన్నారు. డిజైన్, విలాసవంతమైన రెండు రంగుల ఇంటీరియర్లు శ్రేణిలో మొదటిసారి అందజేస్తున్న ఫీచర్లతో ప్రీమియం అనుభవం అనుభవిస్తుందన్నారు. ఆధునిక జెడ్ సిరీస్ ఇంజన్ కేంద్రీయంగా, సరికొత్త మారుతి సుజుకీ డిజైర్ భారతదేశపు అత్యంత ఇంధన సామర్థ్యం గల సిడాన్‌గా సాటిలేని విలువను వాగ్దానం చేస్తోందని చెప్పారు.

## బిఎస్ఎన్ఎల్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (సేవా) రాష్ట్ర అధ్యక్షునిగా కోటబొమ్మాళి వాసి

కోటబొమ్మాళి, నవంబర్ 11 ప్రభాతవార్త




బిఎస్ఎన్ఎల్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (సేవా) రాష్ట్ర అధ్యక్షునిగా కోటబొమ్మాళి గ్రామానికి చెందిన టి.హేమచంద్రకుమార్ ఎన్నుకున్నారు. ఈ నెల 2వ తేదీన విజయవాడలో జరిగిన అసోసియేషన్ 3వ రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా టి.హేమచంద్రకుమార్‌ను ఎన్నుకున్నారు. ఈయన కోటబొమ్మాళి టెలిఫోన్ ఎక్ఛేంజ్ నందు 2007 నుంచి సుమారు 7 సంవత్సరాలు పాటు జేటీఓ సేవలందించారు. శ్రీకాకుళంలో ఎస్‌డిఈ పని చేస్తూ గత ఏడాది జరిగిన సాధారణ బదిలీలలో విజయవాడ బదిలీపై వెళ్లారు. ప్రస్తుతం బిఎస్ఎన్ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యాలయం విజయవాడలో సబ్ డివిజనల్ ఇంజనీర్‌గా సేవలందిస్తున్నారు.

## ఆకులతంపర దుర్గమ్మ వారి ఉత్సవాలను జయప్రదం చేయండి

కొత్తూరు, నవంబర్ 11 ప్రభాతవార్త



కొత్తూరు మండలం వంశధార నదీ తీర ఆకుల తంపర గ్రామ పంచాయతీలో నూతనంగా శ్రీశ్రీశ్రీ బ్రాహ్మణి (భామిని) దుర్గమ్మ పురాతన గ్రామదేవత కొలువుదీరనుంది. ఈ అమ్మవారు కొన్ని వందల సంవత్సరాల చరిత్ర కలిగిన తల్లిగా పేరు గాంచినట్లు స్థానికులు చెబుతున్నారు. ఇటువంటి మహాతల్లి అమ్మవారు ఆకులతంపర గ్రామంలో నూతనంగా కొలువు తీరనున్నారు. పురాతన రాజుల చరిత్ర కలిగిన దేవత నేటికీ కూడా మా గ్రామస్తుల దైవమై ఉండడం గ్రామస్తులు అదృష్టంగా భావించడం విశేషం. ఈ నేపథ్యంలో కార్తీక రెండో సోమవారం నుంచి ఈనెల 13వ తేదీ వరకు గ్రామంలో ఘనంగా ఉత్సవాలు జరగనున్నట్లు స్థానికులు తెలియజేశారు. కావున మూడు రోజుల పాటు జరగనున్న ఉత్సవాల్లో చుట్టుప్రకకల గ్రామస్తులందరూ పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేస్తారని ఆకుల తంపర గ్రామస్తులు కోరారు.

## పశు గణన ఆధారంగానే సంక్షేమ పథకాలు



కోటబొమ్మాళి, నవంబర్ 11 ప్రభాతవార్త

పశుగణన ఆధారంగానే పశువులకు టీకాలు, మందులు, పాడి రైతులకు సంక్షేమ పథకాలు అందించడం కోసం ప్రభుత్వం బడ్జెట్ కేటాయిస్తుందని అందుకే పాడిరైతులు తమ పశువుల యొక్క పూర్తి సమాచారం తెలపాలని స్థానిక పశుసంవర్ధక సహాయకులు, ఎం.లోకనాథం అన్నారు. సోమవారం మండలం కిష్టుపురం గ్రామంలో జరుగుతున్న పశుగణన కార్యక్రమాన్ని స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటబొమ్మాళి మండలంలో 19101 కుటుంబాలకు పశు గణన చేయాల్సి ఉందని ఇప్పటి వరకు 846 కుటుంబాలలో పశుగణన చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ పశుగణనకు ప్రతి పాడిరైతు తమ పశువుల పూర్తి సమాచారం మీ ఇంటికి వచ్చిన మా సిబ్బంది వద్ద నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

## ఐటీడీఏ ప్రజాగ్రీవెన్స్‌కు 46 వినతులు

సీతంపేట, నవంబర్ 11 ప్రభాతవార్త



సీతంపేట ఐటీడీఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో పిఓ యశ్వంత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ ప్రజా గ్రీవెన్స్‌లో 46 వినతులు వచ్చినట్లు పీఓ తెలిపారు. సీతంపేట మండలం ఇప్పమానుగూడ గ్రామానికి చెందిన సవర రమేష్ మేకల లోన్ మంజూరు చేయాలని, వీరఘట్టం గ్రామానికి చెందిన మరడాన శాంతికుమారి భాషా వాలంటీర్ ఉద్యోగం ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. కొత్తూరు మండలం ఇరపాడు గ్రామానికి చెందిన పైడి మోహనరావు, పవర్ టిల్లర్ కావాలని ధరఖాస్తు చేశారు. కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీఓ చిన్నబాబు, డిడి అన్నదొర, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ రమాదేవి, పీహెచ్‌ఓ గణేష్‌బాబు, ఏపీడీ శ్రీహరిరావు, వెలుగు ఏపీడీ సన్యాసిరావు, డీఈ సింహాచలం, డిప్యూటీ డీఈఓ నారాయుడు, ఎఎంఓ కోటిబాబు, జిసిడిఓ రాములమ్మ, సీఎంఓ చిరంజీవులు, సీడీపీఓ రంగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అందరి సమస్యలు పరిష్కరిస్తా..!

### కేంద్ర విమానయాన శాఖామంత్రి రామ్మోహన్‌నాయుడు

కోటబొమ్మాళి, నవంబర్ 11 ప్రభాతవార్త



జిల్లాలో అందరి సమస్యలు పరిష్కరిస్తానని కేంద్ర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. సోమవారం ఆయన స్థానిక ఎన్టీఆర్ భవనంలో కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు. ముఖ్యంగా హరిశ్చంద్రపురం రైలు నిలయం అభివృద్ధి చేయాలని మాజీ సర ్పంచ్ పూజారి శైలజ సత్యనారాయణ ఆధ్వర్యంలో కార్యకర్తలు, అభిమానులు వినతిపత్రాలు అందజేశారు. హరిశ్చంద్రపురం రైలు నిలయంలో ఎక్స్‌ప్రెస్ రైలు ఆపాలని, బుకింగ్ కౌంటర్, గొడౌన్లు, నిర్మాణం చేపట్టాలని, జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఈ రైలు నిలయం అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. అలాగే నియోజకవర్గంలో అన్ని రకాల సమస్యలపై మండలాల వారీగా ఆయా నాయకులు పలు వినతులు అందజేశారు. ఈ మేరకు ఆయనే స్పందిస్తూ ఇది అంతం కాదని ఆరంభమని ఎవరి సమస్య విడిచి పెట్టే ప్రసక్తే లేదని, అందరి సమస్య పరిష్కరిస్తానని, కేంద్రంలో నేను, రాష్ట్రంలో బాబాయ్ ఉన్నందున వెనుకబడిన మన జిల్లా అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, టీడీపీ నాయకులు బోయిన గోవిందరాజులు, బోయిన రమేష్, వెలమల విజయలక్ష్మి, తర్ర రామకృష్ణ, కర్రి అప్పారావు, నంబాళ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.కె.పురంలో అగతముడి సభ్యత్వ నమోదుపై అవగాహన కార్యక్రమం


కొత్తూరు, నవంబర్ 11 ప్రభాతవార్త



కొత్తూరు మండలం మదనాపురం పంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో సోమవారం స్థానిక తెదేపా నేత, మదనాపురం వాసి మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు అగతముడి మాధవరావు ఆధ్వర్యంలో ముమ్మరంగా గ్రామాల్లో సభ్యత్వ నమోదు గురించి అవగాహన కార్యక్రమాలతో పాటు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అగతముడి మాధవరావు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ విధానాలు పట్ల, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంపై నమ్మకంతో గ్రామాల్లో ప్రజలు సభ్యత్వ నమోదులో ఉత్సాహంగా పాల్గొంటున్నారని ఆయన తెలియజేశారు. ఈ రాష్ట్ర దశా దిశ మార్చేది ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రులు వలన మాత్రమే సాధ్య పడుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. తెదేపా సభ్యత్వ అవగాహన నమోదు కార్యక్రమాల్లో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు అగతముడి మాధవరావు వెంట పలువురు తెదేపా కార్యకర్తలు ఉన్నారు.

## గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దృష్టికి మెళియాపుట్టి మండల సమస్యలు

మెళియాపుట్టి, నవంబర్ 11 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమానికి హాజరై మెళియాపుట్టి మండలంలో గల గల పలు సమస్యలను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ దృష్టికి తీసుకు వచ్చారు. మండలంలో పర్మినెంట్ పశువైద్యులు లేక ఇన్‌చార్జ్ వైద్యులతో పశువైద్యశాల నడుస్తుండడంతో మూగజీవుల అత్యవసర వైద్యం పట్ల సరైన సమయానికి పర్మినెంట్ డాక్టర్ లేకపోవడం వల్ల ఎన్నో మూగ జీవులు అనారోగ్యంతో మృత్యువాత పడడంతో ఇదే విషయంపై పలుమార్లు ఉన్నతాధికారులు దృష్టిలో పెట్టినప్పటికీ నేటి వరకు పెర్మనెంట్ పశువైద్యులను నియమించకపోవడం వల్ల మండలంలో ఉన్న రైతులందరూ ఆర్థికంగా నష్టపోతూ తీవ్ర ఆవేదన చెందుతుండడంతో కలెక్టర్ దృష్టిలో ఇదే విషయంపై తెలియజేయడం జరిగింది. వెను వెంటనే వెటర్నరీ జేడీని పిలిపించి ఇటువంటి అత్యవసర విభాగంపై యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగింది. అలాగే మన గ్రామంలో మేకలు పెంపకందారులు వారు పెంచిన మేకలు, గొర్రెలు అనారోగ్యం పాలై చనిపోవడం వల్ల గతంలో ఇన్సురెన్స్ రాక ఆర్థికంగా తీవ్ర నష్టాపోవడంతో వారిని ఆర్థికంగా ఆదుకుని ఇన్సురెన్సు వర్తించేలా కోరడమైనది.

శ్రీకాకుళం వార్త



## క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తోనే సాధ్యం

### కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



శ్రీకాకుళం, నవంబర్ 11 ప్రభాతవార్త

జిల్లాలో సార్వత్రిక క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ లాంఛనంగా ప్రారంభించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ రూపొందించిన క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తోనే సాధ్యం అనే గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటికి వైద్య సిబ్బంది వెళ్లి స్క్రీనింగ్ పరీక్షలు చేస్తారని, తీవ్రమైన కేసులను పీహెచ్‌సిలకు తరలిస్తారని పేర్కొన్నారు. అవసరం మేరకు వైద్య కళాశాలలకు సిఫార్సు చేస్తారని అన్నారు. ఈ స్క్రీనింగ్‌లో ఎఎన్ఎంలు, సిహెచ్‌ఓలు, వైద్యాధికారులు, గైనకాలజిస్టులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌ఓ బి.మీనాక్షి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీధర్ రాజా తదితరులు పాల్గొన్నారు.

### గ్రీవెన్స్‌కు 53 వినతులు:

ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సెల్ సిస్టం, పిజిఆర్ఎస్)కు 53 వినతులు వచ్చాయి. జిల్లా కలెక్టర్,అర్జీదారులు నుంచి వినతులను స్వయంగా స్వీకరించారు. వినతులు సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. ధరఖాస్తుదారుడు కోరిన సమస్యకు అనుగుణంగా ఎండార్స్‌మెంట్ స్పీకింగ్ ఆర్డర్ ఖచ్చితంగా ధరఖాస్తుదారులకు అందజేయాలని స్పష్టం చేశారు.

## బెల్ట్‌షాపుల నిర్వాహకులపై కేసులు

కంచిలి, నవంబర్ 11 ప్రభాతవార్త

బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకాలు చేసే వారిపై కేసులు నమోదు చేయడమే కాకుండా సంబంధిత మద్యం షాపు లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని సోంపేట ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కె.బేబి తెలిపారు. సోంపేట మండలం ఇసకలపాలెం గ్రామంలో సర్పంచ్ మరియు గ్రామపెద్దలు సమక్షంలో బెల్ట్‌షాపులకై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో మద్యం షాపులు వేలంపాటలు నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. స్థానిక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గత పది రోజులుగా 5 బెల్ట్ కేసులు, 1 ఐడి కేసు, 2 బెల్లం ఊట ధ్వంసం కేసులు నమోదు చేసి ఆరుగురు ముద్దాయిలను అరెస్ట్ చేశామని తెలిపారు. నలుగురు ముద్దాయిలను స్థానిక మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ సమక్షంలో బైండోవర్ చేయించామని తెలిపారు. అంతేకాకుండా మద్యం అమ్మకాలపై మరియు నాటుసారా తయారీ, రవాణా, అమ్మకాలపై నిఘా పెంచామని, నిరంతర దాడులు నిర్వహిస్తామని తెలిపారు.

## 16 కిలోల గంజాయితో ఇద్దరు అరెస్ట్

ఇచ్ఛాపురం, నవంబర్ 11 ప్రభాతవార్త



రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధి లొద్దపుట్టి ధనరాజ తులసమ్మ ఆలయం వద్ద 16.650 కిలోల గంజాయితో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు సీఐ ఎం.చిన్నంనాయుడు చెప్పారు. సోమవారం విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మహారాష్ట్రకు చెందిన నరేష్ మెహత మరియు ముల్లు ఖలిచో అలియాస్ అనితలను రూరల్ ఎస్సై వి.శ్రీనివాసరావు అరెస్ట్ చేసినట్లు చెప్పారు. రాజస్థాన్‌కు చెందిన నరేష్ మెహత మహారాష్ట్రలో కూలిపనులు చేసుకుంటూ ఉండేవాడని ఒడిశా కందమాల్ జిల్లా బసంత్‌దిగాల్ వద్ద గంజాయి కొని పూణెకు తీసుకు వెళ్లి అందిస్తే ఈశ్వర్ ఓహాల్ అనే వ్యక్తి కిలోకి 8వేలు చొప్పున అందిస్తారని చెప్పారు. ఈ క్రమంలో ఇచ్ఛాపురం వరకు జాతీయ రహదారిపై వచ్చి రైల్వేస్టేషన్‌కు వెళ్లి గంజాయి తరలించేందుకు ప్రయత్నిస్తుండగా అరెస్ట్ చేసి వీరి వద్ద నుంచి గంజాయితో పాటు రెండు సెల్‌ఫోన్‌లను సీజ్ చేసినట్లు చెప్పారు.



ఇటీవల బదిలీపై వెళ్లిన ఎంపీడీఓ సూర్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ వినోద్, టైపిస్ట్ రాజేష్‌లకు ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు, ఇతర సిబ్బంది ఘనంగా సన్మాన కార్యక్రమం చేపట్టారు.
ప్రభాతవార్త-కవిటి

## సైబర్ నేరగాళ్లు ఉన్నారు! జర జాగ్రత్త!! అద మరిస్తే అంతే..!

కొత్తూరు, నవంబర్ 11 ప్రభాతవార్త



జనాభా పెరుగుదల కారణంగా రోజు రోజుకు రహదారి మార్గాల్లో ప్రమాదాలు జోరుగా జరుగుతున్న సంగతి పాఠకులకు విధితమే. ఈ నేపథ్యంలో సోమవారం కొత్తూరు ఎస్సై ఎం.ఎ.అహ్మద్ మండలానికి చెందిన కుంటిభద్రలో పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రధానంగా పెరిగిన ట్రాఫిక్ రద్దీ, అవసరాలు కారణంగా ట్రాఫిక్ నిబంధనలను సైతం పక్కన పెట్టి ప్రయాణాలు చేస్తున్న కారణంగా రోడ్డు ప్రమాదాలు విరివిగా జరుగుతూ ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కోకొల్లలు ఉన్నాయని తెలిపారు. మరికొన్ని సందర్భాల్లో అవయవాలు పోగొట్టుకుని శాశ్వత అంగవైకల్యంతో మంచానికే పరిమితమైన వారినెందరినో మనం చూస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అటువంటి ఘటనలతో రోడ్డున పడ్డ కుటుంబాలను మనం నిత్యం చూస్తూనే ఉన్నామని ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులకు ఎన్నో ఉదాహరణలు తెలియజేశారు. కావున వేగం కాదు ముఖ్యం సురక్షితమే మన లక్ష్యమన్న సూత్రాన్ని మరువరాదని గ్రామస్తులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన చేశారు. అలాగే ప్రాఫిట్ అఫెన్స్‌తో పాటు ప్రస్తుతం జరుగుతున్న సైబర్ ఫ్రాడ్స్ గురించి గ్రామస్తులకు తెలియజేశారు. సైబర్ నేరాలకు తావున్న ప్రధాన అంశాలపై ఓటీపీ నెంబర్లు, ఆధార్, బ్యాంక్ ఖాతా వివరాలు, అపరిచిత వ్యక్తులకు ఇవ్వరాదన్నారు. కార్యక్రమంలో కొత్తూరు ఎస్సై ఎం.ఎ.అహ్మద్ వెంట సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

CHANGE OF NAME

I, VYSYARAJU SHABARI GIRISH RAJU, S/o Ramamoorthi Raju R/at Plot No 113/1, 3rd line, P.N.Colony, Srikakulam Town, Post, Mandal and District. A.P. State Pin-532001. My name is changed from VYSYARAJU SHABASRI GIRISH RAJU (old name) to VYSYARAJU SHABARI GIRISH RAJU (new name) in my passport. Shall henceforth be known as SHABARI GIRISH RAJU VYSYARAJU for all practical purposes.

CHANGE OF NAME

I, SIMHADRI CHANDRA SEKHAR S/o Simhadri Dharmaraju R/at Plot No -27, Laxminagar, Visakha 'B' Colony, Srikakulam Town, Post, Mandal and District. A.P. State pin-532001. My wife name is changed from BHANUREKHA SIMHADRI (old name) to KINTHALI BHANUREKHA (new name) in my passport. Shall henceforth be known as BHANUREKHA KINTHALI for all practical purposes.

## చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం గిరిజన రైతులకు అవగాహన



డుంబ్రిగుడ, రూరల్, నవంబర్ 11ప్రభాతవార్త

మన ఏజెన్సీ ప్రాంతంలో సామలు సాధారణంగా ఎదజల్లే పద్ధతిలో పండిస్తారు దీంట్లో దిగుబడి కేవలం రెండు నుంచి మూడు క్వింటాళ్లు మాత్రమే వస్తుంది. పంట దిగుబడి పెంచడం కోసం గత మూడు సంవత్సరాలుగా సిరి సామ పద్ధతిని వాసన సంస్థ రైతులకు పరిచయం చేసింది. ఈ విధానంలో ఎకరాకు పది నుంచి 11 క్వింటాళ్లు దిగుబడి వస్తోంది. ఈరోజు సొవ్వ పంచాయతీ కరకవలస గ్రామంలో సిరి సామ పద్ధతి లో పండించిన సామ పంట కోత ప్రయోగం జరిగింది. ఈ పంట కోత ప్రయోగానికి విజయనగరం వ్యవసాయ పరిశోధన కేంద్రం నుంచి ప్రధాన శాస్త్రవేత్త శ్రీ పాత్రో గారు, పాడారు డాట్ సెంటర్ నుండి శ్రీ ప్రదీప్ గారు, వ్యవసాయ శాఖ నుండి శ్రీ ప్రకాష్ గారు , వాసన్ సంస్థ నుండి శ్రీ సన్యాసిరావు గారు మరియు సంజీవని సంస్థ నుండి దేవుళ్ళు గారు హాజరైనారు. ఈరోజు చేసిన సామ పంట కోత ప్రయోగంలో 11.23 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది .ఈ పద్ధతిని ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న రైతులు అందరికీ నేర్పిస్తే మరింత ప్రయోజనం చేకూరుతుందని స్థానిక రైతులు కోరుచున్నారు వ్యవసాయ శాఖ మరియు పరిశోధనా కేంద్రాలు ఈ సిరి సామా పద్ధతిపై మరింత పరిశోధనలు జరిపించి మంచి దిగుబడులు తీసుకురావడానికి కృషి చేయాలని కోరుచున్నారు. ఈ పద్ధతిని చొరవ తీసుకొని రైతులు అందరికీ చేరవేసేలా చేయాలని స్థానిక రైతులు కోరుచున్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సచివాలయ ఆర్టికల్స్ అసిస్టెంట్ కిలో రాములమ్మ, గిరిజన రైతులు పాల్గొన్నారు.

## తేనెటీగల దాడిలో వ్యక్తికి గాయాలు



కొయ్యూరు నవంబర్ 11 ప్రభాతవార్త

జీడి మామిడి తోటను పరిశీలించడానికి వెళ్లిన ఓ రైతుపై తేనెటీగలు దాడి చేసి, తీవ్రంగా గాయపరిచిన అరుదైన సంఘటన ఇది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన కారుకొండ తాతారావు (72) సోమవారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో గ్రామానికి దగ్గరలోని తను సాగు చేస్తున్న జీడి మామిడి తోటకు వెళ్లి పరిశీలిస్తుండగా అకస్మాత్తుగా తేనెటీగల తుట్టే కదిలి తేనెటీగలు దాడి చేయడంతో రైతు తాతారావు తీవ్రంగా గాయపడి, అపస్మారక స్థితిలోనికి చేరుకోవడంతో కుటుంబీకులు వెంటనే రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా, సుమారు 70కి పైగా ఈగలు కుట్టినట్టు వైద్య సిబ్బంది గుర్తించి, ప్రథమచికిత్స అందించారు. అటుపై మరింత ఉన్నత చికిత్స కోసం నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ కి తరలించారు. ప్రస్తుతం బాధితుడు తాతారావు పరిస్థితి నిలకడగా ఉన్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

## యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా బాలకృష్ణ, సత్యనారాయణ



డుంబ్రిగుడ, రూరల్, నవంబర్ 11ప్రభాత వార్త

స్థానిక మండల కేంద్రంలో యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె .చిట్టిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి వి మహేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం ఆ సంఘం మండల కార్యవర్గ ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షుడిగా పి హుస్సేన్, మండల అధ్యక్షుడిగా ఎస్ బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కే రాజారావు, కోశాధికారిగా ఎం మోహన్, ఉపాధ్యక్షులుగా ఎం రామకృష్ణ, జి మల్లీశ్వరి, కార్యదర్శులుగా జి దుక్కు కే ప్రసాద్ పద్మనాభం సుందర్ ఏపీ రాము బి శ్రావణ్ కుమార్ లను ఎన్నుకోగా, యుటిఎఫ్ మాస పత్రిక కార్యదర్శిగా ఆఆర్ మల్లికార్జున్, మహిళ విభాగం కార్యదర్శిగా భూలక్ష్మి, సిపిఎస్ కన్వీనర్ గా లింగన్న తోపాటు ఆడిట్ కమిట్ సభ్యులుగా టీ కోగేశ్వరరావు, ఎం సత్యనారాయణ ,టీ మేగనాథరాజు, జిల్లా కౌన్సిలర్లుగా ఎం బాబురావు, ఎస్ కన్నయ్య, ఎన్ నారాయణ, ఎస్ బాలకృష్ణ ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు చిట్టిబాబు మాట్లాడుతూ యుటిఎఫ్ రాష్ట్రంలో బలమైన ఉపాధ్యాయ సంఘం అని ,అధ్యయనం అధ్యాపనం, సామాజిక స్పృహ అనే సిద్ధాంతంతో పనిచేస్తుందని చెప్పారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారంలో యుటిఎఫ్ ఎప్పుడు ముందుండి పోరాటం సాగిస్తుందని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి మహేశ్వరరావు మాట్లాడుతు యు టి ఏఫ్ అల్లూరి జిల్లాలో లక్షకు పైగా సభ్యత్వాలు కలిగిన ఏకైక ఉపాధ్యాయ సంఘంగా ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో అసంఘం నాయకులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్‌తో వైసిపి ప్రజాప్రతినిధుల భేటీ



కొయ్యూరు నవంబర్ 11 ప్రభాతవార్త

మండల తహసిల్దార్‌గా నూతనంగా నియమితులైన ప్రసాదును సోమవారం మండల వైసిపి ప్రజాప్రతి నిధు లు ప్రత్యేకంగా, కలిశారు. ఎంపీపీ బడుగు రమేష్ బాబు, వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, ఎంపీటీసీలు మల్లేశ్వరి, సర్పంచులు దడాల రమేష్, రేగటి మసిలి నాయుడు, పోట్టిక క్రిష్ణ, నత్తూరు సోమన్న దొర, వైసీపీ నేత కోడా రాజు, వార్డు సభ్యుడు గురుమూర్తి తదితరులు తాసిల్దార్ ను కలిసి, అభినందించి అటుపై మండలంలోని సామాజిక, భౌగోళిక పరిస్థితులపై చర్చించారు. ప్రజా సేవకు, ప్రభుత్వ నుంచి వచ్చే పథ కాలు అర్హులకు అందేందుకు, అలాగే రెవెన్యూ శాఖ ద్వారా అందించే వివిధ సేవలు సకాలంలో అందేందుకు వారిరువురం సహకరించుకుందామని అభిప్రాయం పడినట్టు వైసీపీ నేతలు తెలిపారు.

## కిచెన్ గార్డెన్‌లతో పౌష్టికాహారం...!

### అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన సిడిపిఒ విజయకుమారి



కొయ్యూరు నవంబర్ 11 ప్రభాతవార్త

అంగన్వాడీ కేంద్రాలలో వర్కర్లు, హెల్పర్లు ప్రత్యేక దృష్టి సారించి స్థానికుల సహాయంతో కిచెన్ గార్డెన్‌లను విధిగా ఏర్పరుచుకోవాలని, తద్వారా గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం లభ్యమవుతుం దని కొయ్యూరు సిడిపిఓ విజయ కుమారి కోరారు. సోమవారం ఆమె మండలంలోని గాదిగుమ్మి , పెదమాకవరం, ముట్టబంద అంగన్వాడీ కేంద్రాలను సిడిపిఒ విజయ కుమారి తనిఖీ చేయగా, మండలంలోని మారుమూల టీటోరాల భీమ్, ఆర్.జడ్డవరం కేంద్రాలను సూపర్వైజర్ కనక మహాలక్ష్మి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు రికార్డులను పరిశీలించారు. కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేసుకోవాలని సూచనలను సలహాలను అందించారు. పెదమాకవరం కేంద్రం లో గర్భిణీ స్త్రీలకు టేక్ హోం రేషన్ సిడిపిఓ విజయ కుమారి మీదుగా అందించారు. అలాగే అంగనవాడి కేంద్రాల నుండి సేవలను లబ్ధిదారులు సద్వినియోగపరుచుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను సద్వినియోగం చేసుకోండి : జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్



పాడేరు,నవంబర్11, ప్రభాతవార్త

ఈ నెల 14 నుండి మూడు రకాల క్యాన్సర్‌లకు (ఒరల్, బ్రెస్ట్, సర్వికల్) స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ ప్రకటించారు. సోమవారం కలెక్టర్ చాంబర్ లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల గోడ పత్రికలను విడుదల చేసిన కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ సి డి.సి డి 3.0 హౌస్ టు హౌస్ సర్వే చేసి 18 సంవత్సరాలు దాటిన ప్రతి పౌరునికి ఐదింటిగా ఎన్ సి డి (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) పరీక్షలు చేయడం జరుగుతుందని, ఈ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేసారు. అందులో భాగంగా బిపి, షుగర్, హెచ్ బి పరీక్షలు కూడా నిర్వహించడం జరుగుతుం ద న్నారు. అదేవిధంగా 30+ సంవత్సరాల జనాభా (పురుషులు మహిళలు) నోటి క్యాన్సర్, 30+ సంవత్సరాల జనాభా (మహిళలు మాత్రమే) రొమ్ము గర్భాశయ క్యాన్సర్ ల కోసం పరీక్షలు చేయించుకోవాలని కోరారు. అసాధారణ కేసులను వైద్య అధికారులు పరీక్షించి మరియు అనుమానితులను మంగళవారాలు మరియు శుక్రవారాల్లో ఫాస్ట్ ట్రాక్ ఫాలోఅప్ చేసిన ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్, కేజీహెచ్ కి సూచిస్తారని వివరించారు. ప్రతి ఒక్కరూ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడంతో క్యాన్సర్ మహమ్మారిని ముందుగా గుర్తించి క్యాన్సర్ బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలని కోరారు. జేసి డా. ఎంజే అభిషేక్ గౌడ్, డిఎంహెచ్ఓ డా. జమాల్ భాష, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మౌలానా కృషితోనే నేడు జాతీయ విద్యా దినోత్సవం : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



పాడేరు,నవంబర్11, ప్రభాతవార్త

భారత దేశపు మొట్ట మొదటి విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశంలో ఎడ్యుకేషన్ ఫౌండేషన్ స్థాపించడానికి ఎంతో కృషి చేసారని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం మౌలానా జన్మ దినాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముస్లిం పెద్దలతో కలిసి ఆజాద్ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఆయన కృషిని గుర్తించడం ద్వారా ప్రతి ఏడాది వారి జన్మ దినాన్ని జాతీయ విద్యా దినోత్సవం గా నిర్వహిస్తున్నామని కలెక్టర్ వివరించారు. మౌలానా ఆజాద్‌గా అందరికీ పరిచితులైన అబుల్ కలాం పేరులో మౌలానా అంటే మాస్టర్ అని, ఆజాద్ అంటే ఉచితం అని అర్థం చెప్పిన కలెక్టర్ ఆయన పెన్ పేరును ఆజాద్ అని పెట్టుకున్నారని విశ్లేషించారు. మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. ఎంజే అభిషేక్ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి కె. పద్మలత ఎపిఎంఐపి పిడి బి.ఎ. రహీం, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ ఆడిటర్ అహమద్ మొహిద్దీన్, తేతరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో కనిపించని శాసన సభ్యులు: గిరిజన ప్రజానీకానికి సమాధానం చెప్పాలి

### బీజేవైఎం అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు



పాడేరు,నవంబర్11, ప్రభాతవార్త

ప్రజలు ఇచ్చిన పదవులు బాధ్యత అనుకోని" ఈ పదకొండు మంది శాసన సభ్యులు వాళ్ళ నాయకుడు రాష్ట్రానికి అవరసమా అనీ ప్రజలు అనుకునే రోజు దగ్గర్లోనే ఉందని బీజేవైఎం అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు అన్నారు. ప్రజా సమస్యలు తీర్చే దేవాలయం అసెంబ్లీ,అనే ఆలోచన లేని వాళ్ళకు ఈ పదవులు అవసరమా అని, సమావేశం లో పాల్గొనక పోతే రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేసారు, ప్రజా గొంతుకై అసెంబ్లీ లో గళం వినిపించాల్సిన శాసన సభ్యులు అసెంబ్లీ సమావేశం లో పాల్గొనక పోవటం శోచనీయం అన్నారు,రాష్ట్ర అభివృద్ధికి ఊతం ఇచ్చే బడ్జెట్ సమావేశం లో పాల్గొని గిరిజన ప్రాంతం అభివృద్ధికి కావాల్సిన నిధులు పై మాట్లాడాల్సిన అవసరం వున్నా నిమ్మకు నీరేత్తి నట్లు ఉండటం దేనికి సంకేతం అని ప్రశ్నించారు, అసెంబ్లీ కి డుమ్మా కొట్టె అరకు, పాడేరు ఏంఎల్ఏ లు వారి గౌరవ వేతనం వదిలేస్తారా లేక తీసుకుంటారా అని ఏద్దేవ చేసారు,అసెంబ్లీ లో గళం వినిపిస్తామని ప్రగల్బాలు పలకడం,తీరా సమావేశం జరిగే సమయం లో అసెంబ్లీ లో పాల్గొనక పోవటం హాస్య స్పదంగా ఉందని అన్నారు, గిరిజన ప్రజలు, యువత శాసన సభ్యుల పై పెట్టుకున్న నమ్మకం వమ్ముచేసారన్నారు.అలాగే ఈ రోజు అసెంబ్లీ సమావేశంలో గిరిజన సంక్షేమం కోసం 7,557కోట్లు ,ఆరోగ్య శాఖ కు 18,421కోట్లు,పంచాయతీ రాజ్ శాఖ కు 16,739 కోట్లు వ్యవసాయం అనుబంధ శాఖ 1,855 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించడం పట్ల హార్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు.రాష్ట్ర అభివృద్ధి కి ఊతం ఇచ్చేలా ఎన్డిఏ ప్రభుత్వ బడ్జెట్ ఉందని పత్రిక ప్రకటన లో పేర్కొన్నారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల గోడ పత్రిక విడుదల



పాడేరు,నవంబర్11, ప్రభాతవార్త

క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల గోడ పత్రికలను విడుదలచేస్తున్న అల్లూరి జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్. జేసి డా. ఎంజే అభిషేక్ గౌడ్, డిఎంహెచ్ఓ డా. జమాల్ భాష, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం



పాడేరు,నవంబర్11, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2,94,427 లక్షల కోట్లు బడ్జెట్ కేటాయింపులో ఆదివాసీలకు కేటాయిం చింది కేవలం 7,557 కోట్లు రూపాయిలు కేటాయిం చడాన్ని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటి తీవ్రంగా వ్యతిరేకిస్తోందనీ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్. ధర్మన్న పడాల్ పొద్దు బాలదేవ్ పేర్కొన్నారు. ఆదివాసీలకు జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులు 6.57 శాతం కేటాయించాల్సి ఉండగా కేవలం 2.57 శాతం కేటాయించారని బడ్జెట్ కేటాయింపులు జనా భా ప్రాతిపదికన 19,374 కోట్లు కేటయింపు చెయ్యాల్సి ఉండగా కేవలం రు.7557 కోట్లు కేటాయించి ఆదివాసీలకు దగా చేసారని తక్షణమే రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులు ఆదివాసీ జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులు 6.59 శాతం నిధులు 19,374 కోట్లు కేటాయించాలని బడ్జెట్ కేటాయింపులో ఎస్టీ సబ్ ప్లాన్,ఎస్టీ బ్యాగ్ లాగ్ పోస్టుల భర్తీ ప్రస్తావన లేదని ఆదివాసీ ఏజెన్సీలో ప్రాంతంలో అక్షరాస్యత శాతం పెంచుటకు ,మౌలిక వసతులు కల్పించడంలో నిధులు కేటాయింపులు అదనంగా కేటాయింపులు చెయ్యకుండా ఆదివాసీలకు న్యాయం ఎలా జరుగుతుందని జిజిసి అభివృద్ధికి అటవీ ఉత్పత్తులు గిట్టు బాటు ధరలు కల్పించడంలో అదనంగా బడ్జెట్ కేటాయింపులు లేదని గిరిజన సంక్షేమ బడ్జెట్ కేటా యింపులో ఆదివాసీల అన్యాయం జరిగిందని అంకెల గారడి చేసి ఆదివాసులకు మోసం చెయ్యవద్దని ఆదివాసీ ఆదివాసీల జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని గిరిజన సంఘం డిమాండ్ చేసింది

## సీఎం చంద్రబాబు నాయుడుని ఆశీర్వాదం తీసుకున్న రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు,నవంబర్11, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ నూతన చైర్మన్ గా నియమించబడిన కిడారి శ్రావణ్ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాకు రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్ ను ప్రగతి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని జీసీసిని మరింతగా అభివృద్ధి చేయడాని కృషి చేస్తానని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్‌లు సీజ్ : తహసీల్దార్ సుబ్బారావు



ఏటపాక, నవంబర్ 11, ప్రభాతవార్త

చింతూరు సబ్ కలెక్టర్ ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు మండల పరిధిలోని పిచ్చుకుల పాడు చెరువు నుంచి తెలంగాణ రాష్ట్రం భద్రాచలానికి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలి స్తున్నారు. అన్న సమాచారంతో రెవిన్యూ సిబ్బంది నాలుగు టిప్పర్ లను అలాగే ఒక రిదితీ ని అర్ధరాత్రి సుమారు రెండు గంటల సమయం లో పట్టుకొని సీజ్ పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో స్థానిక తహసీల్దార్ కారం సుబ్బారావు, వి.ఆర్వో పండా రామ కృష్ణ, రెవిన్యూ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఆర్.అండ్.ఆర్ ప్యాకేజి చెల్లించాలి : సిపిఎం



వి.ఆర్.పురం, నవంబర్ 11.ప్రభాతవార్త

పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు ప్రాంత ప్రజలకు, ప్రభుత్వం ఆర్.అండ్.ఆర్ ప్యాకేజి చెల్లించి, పునరావాసం కల్పించాలని సిపిఎం నాయకులు పులి.సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని రేఖపల్లి గ్రామంలో సిపిఎం ప్రజాపోరు యాత్ర జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు, నిత్యవసర సరుకుల ధరలను నిరసిస్తూ, సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 8.వ తేది నుండి 14.వ తేది వరకు ప్రజాపోరు యాత్ర తలపెట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రేఖపల్లి గ్రామంలో జరిగిన ప్రజాపోరులో పులి.సంతోష్ కుమార్ మాట్లాడారు. ప్రతి నిత్యం నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతూ, ప్రజల పై మోయలేని భారాలు మోపుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. తక్షణమే నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించి, స్మార్ట్ మీటర్ల విధానాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. పై సమస్యల పరిష్కారం కోసం, 14.వ తేదిన స్థానిక తాహసీల్దార్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని,కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పంకు.సత్తిబాబు, పోడియం.శ్రీరామ్ మూర్తి, చీరపు తాతబాబు, రేఖపల్లి శాఖ కార్యాదర్శి వేటగాని.సూరి, నాగేశ్వర్రావు, గణపతి,నరేష్, వెంకన్నబాబు,వినోద్,చిన్న,సత్తిబాబు,పోసి,రవి,రాజు,కల్లి రాజు,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చెలకవీధి పాఠశాలకు ఉపాధ్యాయుని నియామకం

### స్పందించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన గిరిజనం

వార్త ప్రభావం



గూడెంకొత్తవీధి నవంబర్ 11 ప్రభాతవార్త

మండలంలో అమ్మవారి దారకొండ పంచాయితీ చెలకవీధి గ్రామంలో ఎట్టకేలకే అధికారులు ఉపాధ్యాయుని నియామకం చేపట్టారు.గత కొంత కాలంగా ఆ గ్రామంలో ఉపాధ్యాయుని నియామకం చేపట్టకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరమవుతుండడంతో గ్రామస్తులు యువకులు ఇచ్చిన సమాచారంతో గత నెల 26వ తారీఖున వార్తపత్రికలో ప్రచురితమైన ఉపాధ్యాయుడు రాక విద్యకు నోచు కోలే? అనే శీర్షికను స్పందించిన అధికారులు సోమ వారం ఉపాధ్యాయుని నియామకం చేపట్టారు.దీంతో గ్రామంలో బాల బాలికలకు విద్యా బోధనకు ఇబ్బం దులు తీరనున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆనం దం వ్యక్తం చేశారు.తమ గ్రామంలో ఉపాధ్యాయుని నియామకానికి సహకరించిన అధికారులకు పాత్రికేయు లకు కృతజ్ఞతలు తెలిపారు.అమ్మవారి దారకొండ ప్రాంతంలో మరికొన్ని పాఠశాలలలో ఉపాధ్యాయుడు లేక విద్యను నోచుకోక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని అటువంటి పాఠశాలలను అధికారులు గుర్తించి ఉపాధ్యాయుల నియామకం చేపట్టాలని కోరారు.



వార్త

27 Oct 2024 - Page 11

ఉపాధ్యాయుడు రాక విద్యకు నోచుకోలేక?

ఇళ్ళకే పరిమితమవుతున్న గిరి బాలబాలికలు

పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని విద్యాశాఖ అధికారులు




## శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు



పాడేరు, నవంబర్ 11, ప్రభాతవార్త

పాడేరు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం వద్ద రెండవ కార్తీక సోమవారం పురస్కరించుకుని వేకువజాము నుంచే స్వామివారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. వేకువజాము నుంచే స్వామి వారి దర్శనాన్ని వచ్చిన భక్తులు అభిషేక సేవలో భక్తులు పాల్గొన్నా రు. ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు,ప్రత్యేక పూజలు ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలాగే ఆధ్యాత్మిక సేవా బృందం ఆధ్వర్యంలో నగర సంకీర్తన, పాలు, ప్రసాదము మంచినీళ్ల భక్తుల అందజేసారు.ప్రముఖ పుణ్యక్షేత్రం కావడంతో భక్తులతో శ్రీ ఉమానేలకంటేశ్వర స్వామివారి ఆలయం కిటకిటలాడింది.అలాగే ఈ నెల 15వ తేదీ ఆలయం వద్ద ఎన్నడూ నిర్వహించని జ్వాలా తోరణం, విశాఖపట్నం వారిచే క్లాసికల్ నృత్య ప్రదర్శన ప్రోగ్రామ్ ఘనంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ ఆద్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రసాదాలను,మిరియాలు పాలు ఆలయ ధర్మకర్త సింహాచలం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకట రత్నం,ఆధ్యాత్మిక బృంద సభ్యులు కొట్టగుల్లి రామారావు,బాబురావు, పోతురాజు, రమణ,రాజబాబు తదితరులు పంపిణీ చేసారు. కార్తీక మాసం రెండవ సోమవారం కావడంతో పాడేరు పట్టణంలో ఉన్న త్రిలింగేశ్వర స్వామి ఆలయం వద్ద,పతపాడేరు స్వయంభూ శివాలయం వద్ద,అలాగే పలు ప్రాంతాల్లో ఉన్న శివాలయాలన్నీ స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులతో శివనామ స్మరణతో మారు మ్రోగాయి.హరహర మహాదేవ శంభో శంకర..ఓం నమశ్శివాయ అంటూ భక్తులు ప్రత్యేక అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో శివాలయాలన్ని కిక్కిరిసిపోయాయి.

## జీవో నెం.3 పునరుద్ధరణతో గిరిజన యువతకు మేలు

### గిరిజన ప్రాంతంలో ఉద్యోగాలు ఆదివాసీలకే కేటాయించాలి :ఆదివాసి గిరిజన సంఘం



గూడెంకొత్తవీధి నవంబర్ 11 ప్రభాతవార్త

జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేస్తామని ఎన్నికల ముందు మాటిచ్చిన కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే మాట తప్పిందని గిరిజన ప్రజా సంఘాల నాయకులు అన్నారు.సోమవారం జీకేవీధి కేంద్రంగా తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తూ ర్యాలీ చేపట్టారు. ఆదివాసిల హక్కు లకు భంగం కలిగేలా ప్రభుత్వాలు పనిచేయడం సమంజసం కాదన్నారు.జీవో నెం.3 పునరుద్ధరణ అంశంలో స్థానిక ఎంపీ ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు అసెంబ్లీ సమావేశాలలో నోరు మెదపకపోవడంపై మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు అరకు బహిరంగ సభలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే జీవో నెం.3 పునరుద్ధరణ చేస్తామని హామీ ఇచ్చారని అధికారంలోకి రాగానే హామీని మరిచార న్నారు. జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేయకుండా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తే గిరిజన యువత తీవ్రస్థాయిలో నష్టపోతారని ఉద్యోగ అవకాశాలు కోల్పోతారన్నారు. గిరిజన ప్రాంతాలలో ఉద్యోగాలు ఆదివాసీలకె కేటాయించి ఐదవ షెడ్యూల్ ప్రాంతాలలో ఉన్నటువంటి నిరుద్యోగులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.గిరిజన ప్రజాప్రతినిధులు గిరిజన ప్రాంత హక్కులపై చట్టసభలలో గొంతు విప్పాల న్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి జీవో నెం.3 పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని లేకుంటే ఐటీడీఏ ముట్టడిస్తామని హెచ్చరించారు.గిరిజన సంఘం నాయకులు,కూటమి నాయకులు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## 12,13న జిపిడిపిపై శిక్షణ తరగతులు



గూడెంకొత్తవీధి నవంబర్ 11 ప్రభాతవార్త

మండలంలో ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 12,13 తేదీలలో జిపిడిపిపై అవగాహన శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని జీకేవీధి ఇంచార్జ్ ఎంపీడీవో ఇమ్మానుయేల్ తెలిపారు. ఈ శిక్షణా తరగతులకు మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు వెలుగు వివోఏలు 12వ తేదీన తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.13 తేదీన మండలంలో సర్పంచులు ఎంపీటీసీలకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని అందరూ తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

## మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్‌కు ఏబీవీపీ ఘన నివాళి



పాడేరు,నవంబర్11 ,ప్రభాతవార్త:

భారతదేశం మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మోలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి నీ సోమవారం నాడు పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఏబీవీపీ మరియు విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ పి సూర్యారావు,ఏబీవీపీ నాయకులు, విద్యార్థులతో కలిసి మోలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూలు వేసి నివాళి అర్పించారు, అనంతరం అయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్య ఎంత అయితే అవసరము అలాగే ఒక విద్య మంత్రిగా ఉండటం కూడా చాలా అవసరం అని కొనియాడారు. విద్యార్థులకు చదువు అనేది చాలా అవసరం అని మొదటి విద్యా శాఖ మంత్రి గుర్తు చేసారు, గిరిజన యువత, విద్యార్థులు మోలానా అబ్దుల్ కలాం ఆజాద్ ను ఆదర్శం గా తీసుకుని గిరిజన విద్యార్థులు విద్య కు కాపాడు కోవాలని అన్నారు, ఈ కార్యక్రమం లో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ పి సూర్యారావు,ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెక్రెటరీ వి.కామరాజు, నాగేంద్ర, సుబ్బు, రోహిత్, సాగర్, ఏబీవీపీ కార్యకర్తలు మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వినియోగం చాలా ప్రమాదకరం సీఐ రామకృష్ణ



నక్కపల్లి,నవంబర్11 ,ప్రభాతవార్త

మాదకద్రవ్యాల వినియోగంవలన ప్రాణాలకు కలిగే ప్రమాదాల పై ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలంటే విద్యార్థులు ప్రథమ పాత్ర పోషించాలని ఇది చాలా ప్రమాదకరమని ఎస్ రాయవరం సర్కిల్ సిఐ ఎల్. రామకృష్ణ కోరారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం నేటి యువత మాదకద్రవ్యాల వినియోగం అనే సంకల్పం అనే కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమా న్ని మండలంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల బారిన పడి బ్రతుకులను తప్పుదోవ పట్టించుకుంటున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థిదశనుండే దీని నివారణకు అవగాహన ఎంత అవసరమని చెబుతూ రానున్న కాలంలో ఈ బారిన పడకుండా అనేక మందిని రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మాదకద్రవ్యాలు జోలికి పోకుండా ఉన్నతమైన చదువు చదువుకొని తల్లిదండ్రులకు సమాజానికి ఉపయోగపడాలని కోరారు. అనంతరం కళాశాల విద్యార్థు లకు అవగాహన తరగతులను ఎస్సై విపోషణరావు నిర్వహించారు. మాదకద్రవ్యాల నివారణ కొరకు విద్యార్థులకుపలు చిత్రాల ద్వారా తెలియజేశారు . వీటివలన కలిగే దుష్ప్రభావాలను పూర్తిస్థాయిలో వివరించి విద్యార్థుల ను నిమగ్నం చేశారు.మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని ఎదుర్కోవడంలో వారి నిబద్ధతను సూచిస్తూ మానవ గొలుసును ఏర్పాటు చేశారు.అనంతరం విద్యార్థుల చే ప్రతిజ్ఞ చేయించారు.

## 108లో ప్రసవం



రాజవొమ్మంగి, నవంబరు 11, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం నెల్లిమెట్ల గ్రామానికి చెం దిన కోటం చిన్నయ్యమ్మ (37) సం. ప్రసవ నొప్పులు రావడంతో లాగరాయి పిహెచ్‌సికి సోమవారం తీసుకొని రావడంతో వైద్యులు పరీక్షలను చేసి నర్సీపట్నం ఆసుపత్రికి రిఫర్ చేశారు. మూడో కాన్పుగా చింతాలమ్మ గుడి దగ్గరలో 4 కిలోలు బరువు గల ఆడ శిశువుకు చిన్నయ్యమ్మ జన్మనిచ్చింది. తల్లీబిడ్డలని 108 వాహనంలో పైలట్ గవర్రాజు, ఇ.ఎం. టి.అర్జున్ వైద్యసేవలు అందించి నర్సీపట్నం ఆసుపత్రికి తరలించారు.

## నీటి తరలింపుకు అడ్డుకట్టు వేయండి : జిల్లా కలెక్టర్‌కు వినతి

నక్కపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త

మా గ్రామంలో నీటి నిల్వలు దెబ్బతింటున్నాయని తక్షణమే అక్రమ కొళాయిల ద్వారా ఇతర ప్రాంతాలకు నీటిని తరలిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకొని ఆ నీటి నిల్వలను కాపాడాలని కోరుతూ ఆ గ్రామస్తులు సర్పంచ్ పళ్ళ నాగరత్నం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు స్పందనలో సోమవారం వినతి పత్రం అందజేశారు. సర్పంచ్ పళ్ళ నాగరత్నం ,భర్త చిన్నబ్బాయి తో పాటు మాజీ సర్పంచ్ ఎంకన్న తో పాటు పలువురు గ్రామస్తులు జిల్లాస్థాయి స్థాయి అధికారులను కలిశారు. ఈ మేరకు నక్కపల్లి మండలం ఎన్. నర్సాపురం గ్రామానికి చెందిన గట్టెం గణేష్ అనే వ్యక్తి తన భూమిలో మోటారు బోరుబావి వేయించి దాని ద్వారా వస్తున్న నీటిని మా గ్రామానికి సమీపంలో గల హెటిరోడ్రగ్స్ మందుల కంపెనీ ఉద్యోగులు ఉంటున్న కంపెనీ ప్రక్కనే రాజయ్య పేట వెళ్ళే దారిలో గల హాస్టల్ కు నెలకు లక్షా ఇరవై వేలు రూపాయలకు పైగా నీటిని తరలిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా 2016 సంవత్సరం నుండి అండర్ గ్రౌండ్ పైపులైన్ ద్వారా సరఫరా చేస్తూ డబ్బులు సంపాదిస్తున్నారని దీనివల్ల గ్రామంలో ఉన్న బోర్లు నీటి నిల్వలు లేకుండా పోతున్నాయని అధికారులు ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నీరు సరఫరా చేయడానికి ఉపయోగించే బోరుబావి ని గతంలో ప్రభుత్వం జలసిరి పధకం ద్వారా వ్యవసాయం కొరకు మంజూరు చేసిందని అటువంటిది ప్రస్తుతం వ్యాపారం చేసుకుంటున్నారని ఎండిఓ, తాసిల్దార్ ఎలక్ట్రికల్ ఏఈ లకు తెలియజేశామని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు, అంతే కాకుండా ప్రభుత్వం ఇస్తున్న ఉచిత విద్యుత్ పధకం ద్వారా విద్యుత్‌ను 2014 సంవత్సరంలో ప్రభుత్వం సబ్సిడీ పై ఇచ్చిన సోలార్ ను తన స్వంత ప్రయోజనాలు కొరకు వాడుకుంటున్నారని అన్నారు. దీని ద్వారా హెటిరోడ్రగ్స్ మందుల కంపెనీ వద్ద లక్షల రూపాయలు తీసుకుని ప్రభుత్వం ద్వారా రాయితీ లు పొంది వాటిని దుర్వినియోగం చేస్తున్నారని తక్షణమే విచారణ జరిపించి ఆ నీటి సరఫరాను నిలుపుదల చేయాలని ఆ వినతిపత్రం లో కోరారు వెంటనే దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని, అక్రమంగా హెటిరోడ్రగ్స్ కంపెనీ కి నీరు ను అమ్ముతున్న దానిపైన, ప్రభుత్వం ద్వారా రాయితీలు పొందుతూ వాటిని దుర్వినియోగం చేస్తున్న దానిపైన గట్టెం గణేష్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ నీటి వ్యాపారాన్ని, అక్రమంగా ప్రభుత్వం ద్వారా ఉచితంగా విద్యుత్ పొందుతూ దానిని దుర్వినియోగం చేస్తున్న దానిని వెంటనే అరికట్టాలని కోరారు. స్పందించిన అధికారులు విచారణ చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## రైతాంగానికి నిరాశ కలిగించిన రాష్ట్ర బడ్జెట్ : రైతు సంఘం

నక్కపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త



రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ రాష్ట్ర రైతాంగానికి తీవ్ర నిరాశ కలిగించిందని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఎం. అప్పలరాజు అన్నారు. నూతన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ వ్యవసాయ రంగానికి కేటాయింపులు పెంచి రైతుల ఆత్మహత్య నుంచి, అప్పుల భారం నుంచి, వ్యవసాయ ఖర్చులు భారం నుంచి విముక్తి కలిగిస్తుందని ఎదురు చూసి మోసపోయారని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడి సాయం కి సంవత్సరానికి 10,000 కోట్లు కావలసి ఉండగా కేవలం 4000 కోట్లు రాష్ట్ర బడ్జెట్లో కేటాయించడం అత్యంత దారుణంగా ఉందని ఈ కేటాయింపులు కూడా ఎప్పటి నుంచి అమలుపరిస్తారో ప్రకటించకపోవడం చూస్తే ప్రభుత్వ వైఖరి రైతులను దగా చేసేదిగా ఉందని విమర్శించారు .గత సంవత్సరం రెండు సీజన్లు భీమా పరిహారం కోసం ,పెట్టుబడి సాయం కోసం రైతులు ఎదురు చూస్తున్నారన్నారు. ఈ బడ్జెట్లో కూడా స్పందన కనిపించకపోగా వ్యవసాయ అనుబంధ రంగాలకు గత సంవత్సరం కన్నా 18 వేల కోట్లు తక్కువ కేటాయించగా గ్రామీణ అభివృద్ధి గత సంవత్సరం కన్నా పెంచాల్సింది పోయి 400 కోట్లు తగ్గిందని. జల వనరులకు గత సంవత్సరంతో పోల్చితే 4,223 కోట్లు మాత్రమే పెంచారు. ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాజెక్టులకు ఎంత కేటాయిస్తారు,ఈ కొద్ది బట్జెట్ లో సాగు, త్రాగు అవసరాలు ఎలా తీరుతాయని ప్రశ్నించారు. ఈ బడ్జెట్ పరిశీలిస్తే సంక్షోభంలో ఉన్న వ్యవసాయం ఇంకా కూనారిల్లీ పోవడానికి దారితీస్తుంది కావున వ్యవసాయాన్ని కాపాడుకోవడానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా కమిటీ తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## శివాలయం వద్ద అన్న సమారాధన



నక్కపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త

కార్తీక మాసం సందర్భంగా రెండవ సోమ వారం మండలంలోని ఉపమాక శివాలయానికి అధిక సంఖ్యలో భక్తులు వస్తారన్న నేపథ్యంలో ఆలయ కమిటీ గ్రామస్తులు పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ఈ అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు.

## భవిష్యత్తును మత్తుకు బానిస కానివ్వవద్దు

గొలుగొండ నవంబర్ 11, ప్రభాతవార్త



విద్యార్థి దశలో మత్తుకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎస్ ఐ లు తారకేశ్వరరావు, రామారావు అన్నారు. సంకల్పం కార్యక్రమం ద్వారా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కృష్ణాదేవిపేట జూనియర్ కళాశాల, గురుకుల కళాశాల విద్యార్థులతో మాదకద్రవ్యాలు వినియోగం కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలంటే దృఢత్వం అయిన మనసు ఉండాలని క్షణికమైన ఆనందాలకు బానిసగా మారవద్దన్నారు. మత్తు పదార్థాలు వినియోగించడం వలన భవిష్యత్తు నాశనం అవ్వడమే కాకుండా మీ కుటుంబాలు కూడా చిన్న బిన్నం అయ్యే అవకాశం ఉందన్నారు. చిన్నచిన్న సంతోషాలకు ఉద్రేకమైన అలవాట్లు ఉండకూడదని సూచించారు. మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తులో దుర్భరమైన జీవితానికి లోనవుతారని ఎస్సైలు అన్నారు. మత్తులో తీగే జీవితం భవిష్యత్తుకే కాదు సమాజానికి కూడా చేటు చేకూరుతుందని తెలియజేశారు. విద్యార్థి దశలో ఉన్నత శిఖరాలపైనే ఆలోచన చేయాలని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎస్పీ వినిపించారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.



## ఆలయంలో వైకాపా రాష్ట్ర నేత "వీసం" ప్రత్యేక పూజలు

నక్కపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త

మండలంలోని అమలాపురం శివారు పాటిమీద గ్రామం లో శ్రీ స్వయంబూ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ నేత వీసం రామకృష్ణ ప్రత్యేక పూజలు రెండో సోమవారం నిర్వహించారు. ఆలయ పూజారులు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కమనీయం అప్పన్న కల్యాణం

సింహాచలం ప్రభాతవార్త




శ్రీవరహాలక్ష్మినృసింహస్వామివారి నిత్యకల్యాణం విశేషంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన ,పుణ్యా హావచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ ,నూతనయజ్ఞోపవీత సమర్పణ ,జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ,తలంబ్రాలు ప్రక్రియను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం.మంగళశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వాచనం ,శేషవస్త్రాలు ,స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

## 15న సింహాచలం పుష్కరిణిలో పుణ్యనదీ హారతి

### ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

సింహాచలం నవంబర్ 11 ప్రభాతవార్త



కార్తీక పున్నమి సందర్భంగా ఈనెల 15వ తేది సింహాచలం దేవస్థానం వరాహ పుష్కరిణి లో పుణ్యనది హారతి కార్యక్రమం నిర్వహించను న్నారు. దేవదాయశాఖ ఆదేశాల మేరకు ప్రతి ఏటా జరుగుతున్న పుణ్యనది హారతి వేడుక కోసం కోండ దిగువ వెంకటేశ్వరస్వామి వారి ఆలయం నుండి ఉత్సవమూర్తులు పుష్కరిణి కి తరలిరానున్నారు. సాయంత్రం వేళలో జరిగే ఈ ఉత్సవానికి దేవస్థానం ఏర్పాట్లు చేస్తోంది. ప్రధానార్చకులు గోడవర్తి శ్రీనివాసాచార్యులు నేతృత్వంలో హారతి పాత్రలను సిద్ధం చేస్తున్నారు. ద్వయ ,పంచ ,అష్ట నక్షత్ర ,కుంభ హారతులు ఇవ్వడానికి అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయి.ఉత్తరాది లో రుషికేశ్ ,హరిద్వార్ వారణాశి క్షేత్రంలో గంగానది ఒడ్డున జరిగే గంగా హారతి తరహాలో ఈ వేడుకను నిర్వహించేందుకు పుష్కరిణి గట్టు వద్ద ప్రత్యేకంగా వేదికలు ఏర్పాటు చేయనున్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ముందు సీపీఎం ధర్నా

అనకాపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త




మండలంలోని వేటజంగాలపాలెం, పాపయ్యపాలెం గ్రామాలకు చెందిన భూములను ల్యాండ్ పూలింగ్ పేరుతో సేకరించేందుకు భూములను ఇవ్వబోమని సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో రైతులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లాలో భూములను ల్యాండ్ పూలింగ్ పేరుతో 10 మండలాల పరిధిలో 54 గ్రామాల్లో 6116.50 ఎకరాలను భూసేకరణ చేయడానికి గ్రామసభలు నిర్వహించారని. ఆ గ్రామసభలు సందర్భంగా రైతులు, చిన్న, సన్నకారు రైతులు, కూలీలు, వృత్తిదారులు భూములు ఇవ్వలేమని ముక్తకంఠంతో వ్యతిరేకించారని అన్నారు. అయినప్పటికీ కొన్ని చోట్ల యంత్రాలు పెట్టి భూముల్లో ఉన్న పంటలు నాశనం చేశారని. దీనితో హైకోర్టుకు వెళ్ళిడం జరిగిందని అన్నారు. కొంత మంది స్వచ్ఛందంగా భూములు ఇస్తామన్న వారికి ఉడా అభివృద్ధి చేసిన ప్లాట్స్ ఇస్తామని చెప్పారని. నేటికి ఏ ఒక్కరికి డెవలప్ చేసి ఇవ్వలేదని అన్నారు. ల్యాండ్‌పూలింగ్ చేపట్టే భూములల్లో వరి, జీడి, మామిడి, సపోటా, సరుగుడు, చోళ్లు, కాయగూరలు పంటలేసుకొని జీవనం సాగించే వారి పంట పొలాలను నాశనం చేయడం వలన వారి జీవనాధారాన్ని పూర్తిగా దెబ్బ తీశారని అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం మండలం కన్వీనర్ గంటా శ్రీరామ్ మాట్లాడుతూ గౌరవ హైకోర్టు డబ్ల్యు.పి (పిల్) నెంబర్ 64/2020 తేది : 11 03 2022 జడ్జిమెంట్ ప్రకారం మా భూములను బలవంతంగా ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించవద్దని, ఎవరైనా స్వచ్ఛందంగా ఇస్తే వారివి మాత్రమే తీసుకోవాలని చెప్పినప్పటికీ హైకోర్టు తీర్పును ఉల్లంఘిస్తూ ఉడా, రెవెన్యూ సిబ్బందితో మా భూముల వద్దకు వచ్చి రైతులను భూములను బలవంతంగా తీసుకుంటామని చెప్పడం హైకోర్టు ఇచ్చిన తీర్పు ఉల్లంఘన క్రిందకే వస్తుందని తెలిపారు. జి.ఒ.నెం. 72లో పాత జి.ఒ.నెం. 294 ప్రామాణికమనినవారు అందులో 10వ పాయింట్‌లో ప్రభుత్వ భూముల్లో సాగులో ఉన్న వారి భూములు తీసుకోవద్దని స్పష్టంగా పేర్కొనబడిందని, కాని దానికి భిన్నంగా అధికారులు వ్యవహరిస్తున్నారన్నారు. కాని మండలాధికారులు ఈ అంశాలను పరిగణలోకి తీసుకోకుండా చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారన్నారు. గత ఎన్నో ఏళ్ల నుండి ఈ భూములనే నమ్ముకొని జీవిస్తున్నారని, రైతులు భూములను ఇవ్వమని గతంలో కూడా అధికారులు తెలియజేయడం జరిగిందన్నారు. వారు మా భూములను సేకరించబోమని చెప్పి నేటి వరకు మా భూముల వద్దకు రాలేదని. ఇప్పుడు రావడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కోశాధికారి గండినాయినబాబు, బి. ఉమామహేశ్వరరావు, కే తేలయ్యబాబు, గోవిందు, జి.సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి.. విద్యార్థుల చూపు చినదొడ్డిగల్లు గ్రంథాలయంవైపు : గ్రంథాలయాధికారి జనార్ధన్



నక్కపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త

నవంబర్ 14 నుండి నిర్వహించనున్న జాతీయ గ్రంథాలయ వారోత్స వాల నిర్వాహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు గ్రంథాలయా ధికారి కె.జనార్ధన్ తెలిపారు.ముందుగా ఈ వారోత్సవాల నిర్వాహణా కరపత్రాల ను స్థానిక ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కు ఆయ న అందజేశారు. జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ఆదేశాలమేరకు ఈ నెల 20 వరకూ ఈ కార్యక్రమాలు ఉంటాయన్నారు. 14 నుండి ప్రారంభమయ్యే వివిధ పోటీల వివరాలు విద్యార్థులకు ప్రార్థనా సమయంలో ఆయన తెలియజేశారు.పద్యపఠనం, వ్యాసరచన, వక్తృత్వం, డిబేట్, విచిత్రవేషధారణలు, డ్యాన్స్ పోటీలు, ఆటల పాటల పోటీలు, వంటివి నిర్వహించి పోటీలలో గెలుపొందిన వారికి ముగిం పురోజున గ్రామపెద్దలు, నాయకుల చేతులమీదుగా ప్రశంసాపత్రములు, జ్ఞాపికలు, బహుమతులను అందజే యనున్నామని జనా ర్ధన్ అన్నారు. విద్యార్థుల చూపు గ్రంథాలయంపై ఉండడం అభినందనీయమని వారినుండి అనూహ్యా స్పందన లభిస్తుం దని అన్నారు. 14న నెహ్రూ జయంతి బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన,డ్రగ్స్ నివారణపై అవగాహన. వాటివలన కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించుట,16న గ్రంథాలయోద్యమ కారులకు అయ్యంకి వెంకట రమణయ్య, పాతూరి నాగ భూషణం, గాడిచర్ల, ఎస్.ఆర్.రంగనాధన్ లకు నివాళులర్పించుట,17న కవి సమ్మేళనం,18న వక్తృత్వం, చిత్రలేఖనం, క్రీడా పోటీలు ఉంటాయన్నారు. 19న మహిళాదినోత్సవం 20న ముగింపు సమావేశం,చేతులమీదుగా సర్టిఫికెట్లు, బహుమతుల ను అందజేస్తామని అన్నారు.

## నునపర్తి ఎంపీటీసీ వైసీపీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరిక... తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించిన ప్రగడ



ఎలమంచిలి నవంబర్ 11 ప్రభాతవార్త

అచ్చుతాపురం మండలం వనపర్తి ఎంపీటీసీ పల్లి వెంకటరావు వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ చైర్మన్, నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీ కొండవా వేసి పార్టీలో ఆహ్వానించారు. దోప్పెర్ల తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కొల్లి వరహాల రావు, కొల్లి వెంకటలక్ష్మి, నునపర్తి తెలుగుదేశం నాయకులు ఆర్.వి.వి. నగేష్, గోంపు నరసింహనాయుడు, దోప్పెర్ల , నునపర్తి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పేద విద్యార్థిని ఆదుకున్న విద్యా దాతలు



అనకాపల్లి,నవంబర్ 11, ప్రభాతవార్త

పేద విద్యార్థిని ఆదుకునేందుకు పెద్ద మనసుతో కొందరు విద్యా దాతలు ముందుకు వచ్చారు. అనకాపల్లి జిల్లా మునగపాక కు చెందిన కాండ్రేగుల జనార్ధన్ కుమారుడు కాండ్రేగుల కుమార వెంకట శివరామ జోగి చిన్నప్పుడు నుంచి చదువులో మంచి మార్కులు తెచ్చుకునేవాడు. ఉన్నత తరగతులు కూడా మంచి మార్కులతో పాస్ అయ్యాడు. ఎంబిబిఎస్ చదవాలని లక్ష్యంతో నీట్ కోచింగ్ కు ప్రిపేర్ అవుతున్నాడు. న్యూఢిల్లీలోని కోచింగ్ సెంటర్ లో శిక్షణ తీసుకుంటున్నాడు. కోచింగ్ ఫీజు కోసం తనకు సహాయం చేయమని అభ్యర్థించడంతో అగనంపూడికి చెందిన మాజీ ఉక్కు ఉద్యోగి, సహ చట్టం కార్యకర్త పట్టా రామ అప్పారావు తక్షణమే స్పందించారు. తన మిత్రులందరికీ సమాచారం ఇచ్చారు. దాంతో రామప్పరావు మిత్రులైన నిమ్మకూరి రమేష్, బొండా ఈశ్వరరావు, ఎండి బలరామరాజు, సర్వహిత చారిటబుల్ ట్రస్టు, గుదే సుశీల గజేంద్రరావు, సాలాపు సూరిబాబు, విందుల వెంకటరమణ, ఏలూరు కు చెందిన పిల్లా బాలాజీ తదితరులు తమ సహాయంగా 11000 రూపాయలను విద్యార్థికి సోమవారం అందజేశారు. అంతర్జాతీయ విద్యా దినోత్సవ సందర్భంగా దాతలు పేద విద్యార్థిని ఆదుకునేందుకు ముందుకు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రామప్పరావు మాట్లాడుతూ ఆపన్నులను ఆదుకునేందుకు తామంతా ముందుంటామని స్పష్టం చేశారు.

## మత్తు పదార్థాల జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దు: నర్సీపట్నం డీఎస్పీ మోహన్




నర్సీపట్నం, నవంబర్ 11,ప్రభాతవార్త

విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని నర్సపట్నం డీఎస్పీ మోహన్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు సంకల్పం కార్యక్రమంలో భాగంగా నర్సీపట్నం మున్సిపాలిటీ శివపురంలోని గల గాయత్రి, మదర్ తెరిసా, డీఎంకే కళాశాల విద్యార్థులకు మాదకద్రవ్యాల మత్తులో పడొద్దు మీ బంగారు జీవితాన్ని నాశనం చేసు కోవద్దు అనే నినాదంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా చేయడం, సహకరించడం చట్టరీత్యా నేరమన్నారు. వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ గోవిందరావు, టౌన్ ఎస్సైలు ఉమామహేశ్వరరావు. రమేష్ పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వినియోగం ప్రాణాలతో చెలగాటం సీఐ "కుమారస్వామి"



నక్కపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త

మాదకద్రవ్యాల వినియోగంవలన ప్రాణాలకు కలిగే ప్రమాదాల పై ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలంటే విద్యా ర్థులు ప్రథమ పాత్ర పోషించాలని నక్కపల్లి సిఐ కె.కుమార స్వామి కోరారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం నేటి యువత మాదకద్రవ్యాల వినియోగం అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని అంబేద్కర్ గురుకుల పాఠశాల కస్తూరిబా గాంధీ పాఠశాలలలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల బారిన పడి బ్రతుకులను తప్పుదోవ పట్టించుకుంటున్నారని అన్నారు. విద్యార్థిదశనుండే దీని నివారణకు అవగాహన ఎంత అవసరమని చెబుతూ రానున్న కాలంలో ఈ బారిన పడకుండా అనేక మందిని రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మాదకద్రవ్యాలు జోలికి పోకుండా ఉన్నతమైన చదువు చదువుకొని తల్లిదండ్రులకు సమాజానికి ఉపయోగపడాలని కోరారు. కే.జీ.బీ.వీ పాఠశాలతో పాటు డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులంలో అవగాహన తరగతులను నిర్వహించారు. మాదకద్రవ్యాల నివారణ కొరకు విద్యార్థులకు.. పలు చిత్రాల ద్వారా తెలియజేశారు. వీటివలన కలిగే దుష్ప్రభావాలను పూర్తిస్థాయిలో వివరించి విద్యార్థులను నిమగ్నం చేశారు. మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని ఎదుర్కోవడంలో వారి నిబద్ధతను సూచిస్తూ మానవ గొలుసును ఏర్పాటు చేశారు. అనంతరం పలు విద్యార్థుల చే మాట్లాడించారు.పాఠశాల స్పెషలాఫీసర్ జిలాని, ప్రిన్సిపాల్ సువర్ణ, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితుల సమస్యలపై వివక్షత ఎందుకు..?

### ఏమీ పట్టనట్లు వ్యవహరించడం ప్రభుత్వానికి సరికాదు -సీపీఎం పార్టీ మండల కార్యదర్శి పాయం సీతారామయ్య



కూనవరం, నవంబర్ 11, ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో ఎన్నో మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకుని ఇప్పుడు పోలవరం నిర్వాసితుల సమస్యలు ప్రభుత్వానికి చెబుతుంటే వివక్షత చూపిస్తూ ఏమీ పట్టనట్లు వ్యవహరిసు_్నారని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి పాయం సీతారామయ్య ఆరోపించారు. మండలంలోని కొండాయి గూడెం గ్రామంలో ఆ శాఖ మహాసభ నిర్వహించారు. ఎంపిటిసీ జయసుధ ఈ సమావేశానికి అధ్యక్షత వ్యవహరించారు. ముందుగా సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సీతారామయ్య మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి డయాఫ్రమ్ వాల్ మీద ఉన్న శ్రద్ధ నిర్వాసితుల పట్ల లేదని ప్రశ్నించారు. 2025 కల్లా డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చిన చంద్రబాబుకి నిర్వాసితుల బాధలు అసలు కనబడటం లేదని ఆరోపించారు. పాలకులు, ప్రభుత్వాలు మారుతున్నా నిర్వాసితులను పట్టించుకునే నాధుడు లేదని ఎద్దేవా చేశారు. ఇది ఇలాగే కొనసాగితే నిర్వాసితులతో కలిసి పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నూతన శాఖ కార్యదర్శిగా రమ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, మడకం పొద్దయ్య, కర్నాటి శ్రీనివాసరావు, బాబురావు, మడకం చిన్నబ్బి, ముత్తయ్య, శ్రీను, మునేశ్వరరావు పాల్గొన్నారు.

## నేషనల్ బాక్సింగ్ పోటీలలో స్వర్ణ పతకం సాధించిన మౌనిక

నర్సీపట్నం, నవంబర్ 11,ప్రభాతవార్త:



మహారాష్ట్ర బుస్వాల్లో ఈ నెల 6 నుండి 10 వరకు జరిగిన అల్ ఇండియా మహిళల నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్లో నర్సీపట్నంకు చెందిన బొంతు మోనిక 80 కేజీల విభాగం యూత్ కేటగిరిలో గోల్డ్ మెడల్ సాధించింది. టీమ్ తో పాటు ద్రోణాచార్య అవార్డు గ్రహీత డాక్టర్ ఐజవెంకటేశ్వరరావు తీసుకువెళ్లినట్టు శాప్ కోచ్ అబ్బు తెలిపారు. మోనిక గోల్డ్ సాధించి నందుకు నింజాస్ అకాడమీ డైరెక్టర్లు, బాక్సర్లు, పేరెంట్స్, ఆర్మీ బాక్సింగ్ కోచ్ సన్యాసిరావు, సీనియర్ కోచ్ శేఖర్ అభినందించారు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్
... విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
సర్కిల్ శాస్త్ర సెంటర్, విశాఖపట్నం,
డి.నెం. 9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్
వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003

**స్వాధీనత ప్రకటన**

Annexure-13 (Revised SI-10 ) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **పంజాబ్ నేషనల్ బ్యాంక్ (బ్రాంచ్ పేరు: ఎంవిపి కాలనీ (052210))** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ చిప్పల అప్పలరాజు మరియు హామీదారు: శ్రీ పి. పెంటయ్య,** వారు **తేది.03-08-2024** నాటికి (అసలు + వడ్డీ) చెల్లించవలసిన బకాయి మొత్తం **హౌసింగ్ లోన్‌అకౌంట్ నెం. 05226015002658 నకు రూ.3,03,832.94 పై** (అక్షరాల మూడు లక్షల మూడు వేల ఎనిమిది వందల ముప్పై రెండు రూపాయల తొంభై నాలుగు పైసలు మాత్రమే) + **తేది.04-08-2024** నుండి తదుపరి వడ్డీ వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.03-08-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది **(తేది.29-06-2024న ఎన్.పి.ఏ అయినది).**

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.06-11-2024న** దిగువ పేర్కొన్న ఆస్థిని **స్వాధీన** పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.03-08-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.3,03,832.94 పై** (అక్షరాల మూడు లక్షల మూడు వేల ఎనిమిది వందల ముప్పై రెండు రూపాయల తొంభై నాలుగు పైసలు మాత్రమే) + **తేది.04-08-2024** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

**స్థిరాస్తి వివరములు**

**శ్రీ చిప్పల అప్పలరాజు గారి పేరున గల ఆస్తి :** విశాఖపట్నం – 530044, పెదగంట్యాడ మండలం, చిన్నపల్లిపాలెం, ఆర్‌హెచ్ కాలనీ, దిబ్బపాలెం, టి.ఎస్.నెం.36, జివిఎమ్‌సి వార్డు నెం.50, వార్డు నెం.19, డోర్ నెం.15-4-41/1 లోని 107 చ॥గ॥లు లేదా 89.465 చ॥మీ॥ల విస్తీర్ణంతో ప్లాట్ నెం.571, ఆర్.ఎస్.నెం.35 లో గల నివాస భూమి మరియు భవనం యావత్తు ఆస్తి. **ఆస్తి హద్దులు : తూర్పు** : ప్లాట్ నెం.573, **పడమర** : ప్లాట్ నెం.572, **ఉత్తరం** : రోడ్డు, **దక్షిణం** : ప్లాట్ నెం.549.

తేది : 06-11-2024 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: విశాఖపట్నం పంజాబ్ నేషనల్ బ్యాంక్



పంజాబ్ నేషనల్ బ్యాంక్
... విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
సర్కిల్ శాస్త్ర సెంటర్, విశాఖపట్నం,
డి.నెం. 9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్
వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003

**స్వాధీనత ప్రకటన**

Annexure-13 (Revised SI-10 ) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **పంజాబ్ నేషనల్ బ్యాంక్ (బ్రాంచ్ పేరు: అసిల్‌మెట్ట (105610))** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ దొండపాటి లక్ష్మణరావు,** వారు **తేది.06-08-2024** నాటికి (అసలు + వడ్డీ) చెల్లించవలసిన బకాయి మొత్తం **హౌసింగ్ లోన్‌అకౌంట్ నెం. 10566011001445 నకు రూ.10,28,407.79 పై** (అక్షరాల పది లక్షల ఇరవై ఎనిమిది వేల నాలుగు వందల ఏడు రూపాయల డెబ్బై తొమ్మిది పైసలు మాత్రమే) + **తేది.06-08-2024** నుండి తదుపరి వడ్డీ వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.06-08-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది **(తేది.30-07-2024న ఎన్.పి.ఏ అయినది).**

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.06-11-2024న** దిగువ పేర్కొన్న ఆస్థిని **స్వాధీన** పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.06-08-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.10,28,407.79 పై** (అక్షరాల పది లక్షల ఇరవై ఎనిమిది వేల నాలుగు వందల ఏడు రూపాయల డెబ్బై తొమ్మిది పైసలు మాత్రమే) + **తేది.06-08-2024** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

**స్థిరాస్తి వివరములు**

**శ్రీ దొండపాటి లక్ష్మణరావు గారి పేరున గల ఆస్తి :** విశాఖపట్నం – 530016, రైల్వే న్యూ కాలనీ, దొండపర్తి ఏరియా, తాటిచెట్లపాలెం, ఎస్.నెం.36/1బి పార్ట్ వద్ద పట్టా నెం.7 లోని 83.25 చ॥గ॥లు లేదా 69.60 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా భూమి విస్తీర్ణంతో, 1240 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (598 + 642, క్రింది + మొదటి అంతస్తులు)తో, డి.నెం.44-45-37/9/1/1 తో గల నివాస ఆర్‌సిసి ఇంటి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు** : ఓపెన్ సెట్‌బ్యాక్ ఏరియా మరియు సిమెంట్ రోడ్డు, **పడమర** : ఈ ఆస్తికి మరియు డి.నెం.44-45-38తో గల టి. శ్రీదేవి గారి ఆర్‌సిసి ఇంటికి మధ్య గల ఉమ్మడి గోడ, **ఉత్తరం** : ఓపెన్ సెట్‌బ్యాక్ ఏరియా మరియు సిమెంట్ రోడ్డు, **దక్షిణం** : ఈ ఆస్తికి మరియు ఇ. సత్యవతి గారి మిగిలిన ఇంటికి మధ్య గల ఉమ్మడి గోడ.

తేది : 06-11-2024 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: విశాఖపట్నం పంజాబ్ నేషనల్ బ్యాంక్



పంజాబ్ నేషనల్ బ్యాంక్
... విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
సర్కిల్ శాస్త్ర సెంటర్, విశాఖపట్నం,
డి.నెం. 9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్
వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003

**స్వాధీనత ప్రకటన**

Annexure-13 (Revised SI-10 ) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **పంజాబ్ నేషనల్ బ్యాంక్ (బ్రాంచ్ పేరు: అసిల్‌మెట్ట (105610))** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత'లు: శ్రీ పిల్లా నూకరాజు మరియు శ్రీమతి పిల్లా దేవి,** వారు **తేది.06-08-2024** నాటికి (అసలు + వడ్డీ) చెల్లించవలసిన బకాయి మొత్తం **హౌసింగ్ లోన్‌అకౌంట్ నెం. 10566011001223 నకు రూ.7,45,236.34 పై** (అక్షరాల ఏడు లక్షల నలభై ఐదు వేల రెండు వందల ముప్పై ఆరు రూపాయల ముప్పై నాలుగు పైసలు మాత్రమే) + **తేది.06-08-2024** నుండి తదుపరి వడ్డీ వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.06-08-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది **(తేది.30-07-2024న ఎన్.పి.ఏ అయినది).**

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.06-11-2024న** దిగువ పేర్కొన్న ఆస్థిని **స్వాధీన** పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.06-08-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.7,45,236.34 పై** (అక్షరాల ఏడు లక్షల నలభై ఐదు వేల రెండు వందల ముప్పై ఆరు రూపాయల ముప్పై నాలుగు పైసలు మాత్రమే) + **తేది.06-08-2024** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

**స్థిరాస్తి వివరములు**

**శ్రీ పిల్లా నూకరాజు గారి పేరున గల ఆస్తి :** విశాఖపట్నం – 530004, జివిఎమ్‌సి ఏరియా, అల్లిపురం వార్డు, టి.ఎస్.నెం.1114 ప్రకారం చలువతోట ఏరియా వద్ద ప్లాట్ నెం.41, బ్లాక్ నెం.33, డి.నెం.33-14-65 లోని 536.55 చ॥గ॥లు లేదా 448.62 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 274.05 చ॥గ॥ల మొత్తంలో, 45 చ॥గ॥లు లేదా 37.62 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంతో గల పరదేశమ్మ నివాస్ శక్తి శ్రీ ప్యారడైజ్ లోని మొదటి అంతస్తు నందు 1000 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో (కామన్ ఏరియాలు & బాల్కానీలతో సహా) గల నివాస ఫ్లాట్ నెం.ఎఫ్‌ఎఫ్-2. **ఆస్తి హద్దులు : తూర్పు** : అల్లిపురం మెయిన్ రోడ్డు, **పడమర** : కె.వి. రమణ మూర్తి గారి మిగిలిన భాగం, **ఉత్తరం** : కె.వి. రమణ మూర్తి గారికి చెందిన ఆస్తి, **దక్షిణం** : 30 అ॥ల వెడల్పు రోడ్డు. **కొలతలు : తూర్పు వైపు** : 52.0 అ॥లు లేదా 15.84 మీ॥లు, **పడమర వైపు** : 52.0 అ॥లు లేదా 15.84 మీ॥లు, **ఉత్తరం వైపు** : 93.0 అ॥లు లేదా 28.34 మీ॥లు, **దక్షిణం వైపు** : 93.0 అ॥లు లేదా 28.34 మీ॥లు. **ఫ్లాట్ నెం.ఎఫ్‌ఎఫ్-2 హద్దులు : తూర్పు** : కామన్ కారిడార్, మెట్లు, లిఫ్ట్ ఆ తరువాత ఫ్లాట్ నెం.ఎఫ్‌ఎఫ్-1, **పడమర:** ఫ్లాట్ నెం.ఎఫ్‌ఎఫ్-3, **ఉత్తరం** : ఓపెన్ స్పేస్, **దక్షిణం** : ఓపెన్ స్పేస్.

తేది : 06-11-2024 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: విశాఖపట్నం పంజాబ్ నేషనల్ బ్యాంక్

12-11pg10.qxd:12-11pg10.qxd 1/1/02 6:22 AM Page 1



మహిళల హాకీ ఛాంపియన్స్ ట్రోఫీలో..

# భారత్ గెలుపు

## 4-0తో మలేషియా ఓటమి




**ఢిల్లీ:** మహిళల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ-2024 ప్రచారాన్ని భారత మహిళల జాతీయ హాకీ జట్టు విజయంతో ప్రారంభించింది. బీహార్‌లోని రాజ్‌గిర్ స్పోర్ట్స్ స్టేడియంలో సోమవారం సాయంత్రం ప్రారంభమైన ఈ టోర్నమెంట్‌లో మలేషియా జట్టును 4-0తో భారత్ జట్టు ఓడించింది. పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించడంలో విఫలమైన భారత్ ఈ ఏడాది హాకీ ప్రొ లీగ్‌లో 16 మ్యాచ్‌ల్లో 13 ఓడిపోయింది. ఈ నేపథ్యంలో ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో టైటిల్ నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో బరిలో దిగిన కెప్టెన్ సలీమా టెటె నేతృత్వంలోని బృందం తొలి విజయాన్ని నమోదు చేసింది. భారత్ మహిళల హాకీ జట్టు సోమవారం టైటిల్ డిఫెన్స్‌ను ప్రారంభించింది. డిఫెండింగ్ ఛాంపియన్‌లు 6వ నిముషంలో సంగీతా కుమారి భారత్‌కు అతి సమీపం నుండి ఒక గోల్ ద్వారా మంచి విజయం అందించారు. మ్యాచ్ మొదటి అర్థ భాగం అంతా భారత్ పైనే గురి ఉండగా, వారి దృఢమైన డిఫెన్స్‌తో మలేషియాను గోల్ చేయకుండా దూరంగా ఉంచగలిగింది. విమెన్ ఇన్ బ్లూ మొదటి అర్థ భాగంలో అనేక పెనాల్టీ కార్నర్‌లను పొందింది. అంతేకాకుండా ప్రత్యర్థి యొక్క పెనాల్టీ ప్రాంతంలోనే ఎక్కు సమయం గడిపేలా చేసింది. సెకండాఫ్‌లో గోల్స్ కోసం మలేషియా, భారత్ జట్టు తీవ్రంగా ప్రయత్నించడంతో ఆతిథ్య జట్టు మళ్లీ స్కోరు బోర్డుకు మరో 2 గోల్స్ జోడించగలిగింది. దీపిక, ఉదిత పెనాల్టీ కార్నర్‌లో ఈ గోల్స్ చేసి భారత్ ఆధిక్యాన్ని పెంచారు. ప్రీతి దూబే 2-0తో ఒక పిసి గోల్‌లోకి పంపగా, మరొక పెనాల్టీ కార్నర్ నుండి గోల్స్ చేయడంతో భారత్ ఆధిక్యతం 3-0కు చేరింది. ఇక సంగీత కుమారి ద్వారా ఒక గోల్‌ను సాధించడంతో భారత్ 4-0తో తొలి విజయం సాధించింది.




# వెస్టిండీస్‌పై ఇంగ్లండ్ ఘన విజయం

## టి20 సిరీస్‌లో 2-0తో ఆధిక్యం

**ఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరిగిన టీ20 5 మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా రెండో రోజు ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. బ్రిడ్జిటౌన్ వేదికగా జరిగిన 2వ రోజు మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో ఇంగ్లీస్ జట్టు గెలుపొందింది. దీంతో ఐదు టీ20ల సిరీస్‌లో ఇంగ్లండ్ జట్టు 2-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 158 పరుగులు సాధించింది. విండీస్ బ్యాటర్లలో కెప్టెన్ రావ్‌మన్ పావెల్ 43 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలువగా, షెఫర్డ్ 22 పరుగులతో రాణించాడు. ఇంగ్లర్ బౌలర్లలో లివింగ్ స్టోన్ 2 వికెట్లు మౌస్లీ 2 వికెట్లు, మహ్మద్ 2 వికెట్లు సాధించారు. వీరితో పాటు, అర్చర్, రషీద్ చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం 159 పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లండ్ 14.5 ఓవర్లలో కేవలం 3 వికెట్లు మాత్రమే కోల్పోయింది. ఇంగ్లండ్ బ్యాటర్లలో కెప్టెన్ జోస్ బట్లర్ విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. 45 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లతో 83 పరుగులు చేసి అర్థ సెంచరీ సాధించాడు. అతడితో పాటు, విల్ జాక్స్ 38 పరుగులు చేసి రాణించాడు. విండీస్ బౌలర్లలో షెఫర్డ్ 2 వికెట్లు, అకిల్ హోస్సేన్ ఒక వికెట్ సాధించాడు. ఇక ఇరు జట్ల మధ్య మూడో టీ20 ఈ నెల 14వ సెయింట్ లూసియా వేదికగా జరగనుంది.

# చెస్ టోర్నమెంట్‌లో అర్జున్ తొలి ఓటమి

## 2 నుండి 4కు పడిపోయిన ప్రపంచ ర్యాంక్

**ఢిల్లీ:** చెన్నై గ్రాండ్‌మాస్టర్స్ చెస్ టోర్నమెంట్‌లో భారత్ నంబర్‌వన్, తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ఇరిగేశి అర్జున్‌కు తొలి ఓటమి ఎదురైంది. చైన్నైలో జరుగుతన్న ఈ టోర్నీలో ఆరో రౌండ్ గేమ్‌లో అర్జున్ 48 ఎత్తుల్లో భారత్‌కే చెందిన గ్రాండ్ మాస్టర్ అరవింద్ చిదంబరం చేతిలో అనూహ్యంగా ఓడిపోయాడు. అరవింద్ చేతిలో ఓటమితో అర్జున్ లైవ్ ర్యాంకింగ్స్‌లో 2801.8 పాయింట్లతో ప్రపంచ రెండో ర్యాంక్ నుండి నాలుగో ర్యాంక్‌కు పడిపోవడం గమనార్హం. ఇరాన్‌కు చెందిన అమీన్-పర్హామ్ మధ్య గేమ్ 37 ఎత్తుల్లో ఫ్రాన్స్‌కు చెందిన మాక్సిమి వాచిర్ లాగ్రెవ్-సెర్బియాకు చెందిన అలెక్సీ సరానా మధ్య గేమ్ 31 ఎత్తుల్లోను, అమెరికాకు చెందిన అరోనియన్-భారత్‌కు చెందిన విదిత్ మధ్య గేమ్ 64 ఎత్తుల్లోనూ డ్రాగా ముగిశాయి. ఎనిమిది మంది గ్రాండ్ మాస్టర్ల మధ్య ఏడు రౌండ్ల పాటు ఈ టోర్నీ జరుగుతోంది. ఆరో రౌండ్ తర్వాత అర్జున్, అరోనియన్ 4 పాయింట్లతో సంయుక్తంగా అగ్ర స్థానంలో ఉన్నారు. అరవింద్, అమీన్ 3.5 పాయింట్లతో సంయుక్తంగా 2వ స్థానంలో నిలిచారు.

# పాక్ రాకుంటే ఇండియాతో ఆడం

## చాంపియన్ ట్రోఫీపై బెదరించిన పాకిస్థాన్

## రెండు దేశాల మధ్య సమస్య మరింత జటిలం




**ఢిల్లీ:**పాకిస్థాన్ ఆతిథ్యంగానిర్వహిస్తున్న ఛాంపియన్స్ ట్రోఫీ-2025 వివాదం ముదురుతోంది. హైబ్రీడ్ పద్దతిన టీమిండియా మ్యాచ్‌లు నిర్వహించేందుకు సిద్ధపడిన పాకిస్థాన్ తాజాగా అటువంటి ప్రతిపాదన ఏదీ లేదని, అందుకు తాము సిద్ధంగా లేమని తేల్చేసింది. అంతే కాకుండా చాంపియన్స్ ట్రోఫీకి పాక్‌కు రాకుంటే ఇకపై టీమిండియాతో ఏ మ్యాచ్‌లూ ఆడేది లేదని బెదిరింపులకు దిగింది. దీంతో భారత్, పాకిస్థాన్‌ల మధ్య పరిస్థితులు మరింత జఠిలంగా తయారవుతున్నాయి. గత కొన్నేళ్లుగా రెండు జట్లూ ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ), ఆసియన్ క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) ఈవెంట్లలో మాత్రమే ఆడుతున్నాయి. ఇప్పుడు ఈ పరిస్థితి కూడా రాబోయే కాలంలో మారుతున్నట్లు కన్పిస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీ ఏర్పడి వివాదం ఇప్పుడు ప్రతిష్టంభనకు చేరుకుంది. దీనికి సంబంధించిన పరిస్థితి ఇలాగే కొనసాగితే ఈ ఈవెంట్లలో కూడా రెండు జట్ల మధ్య పోటీ ఉండదు. ఛాంపియన్స్ ట్రోఫీ నిమిత్తం టీమిండియాను పాక్‌కు పంపేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) నిరాకరించిన నేపథ్యంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కూడా మొండి వైఖరి అవలంబిస్తోంది. కాగా వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చిలో ఛాంపియన్స్ ట్రోఫీని పాకిస్థాన్‌లో నిర్వహించాల్సి ఉంది. అయితే అందులో టీమిండియా పాల్గొన డంపై మొదటి నుండి సందేహం ఉంది. రెండు దేశాల మధ్య సరి హద్దువివాదం నెలకొన్నిఉద్రిక్త పరిస్థి తులు చోటు చేసుకున్న నేపథ్యంలో భారత్ జట్టు గత 17 ఏళ్లుగా పాకిస్థాన్‌లో పర్యటించ లేదు. పాకిస్థాన్‌లో భద్రతా కారణాల దృష్ట్యా ఛాంపియన్స్ ట్రోఫీకి టీమిండియాను పంపేందుకు కేంద్ర ప్రభుత్వం నిరాకరించిన నేపథ్యంలో అదే విషయాన్ని బిసిసిఐ ఇటీవల మెయిల్ ద్వారా ఐసీసీకి తెలియచేసింది. భారత్ క్రికెట్ బోర్డు నిర్ణయంపై ఐసీసీ నుండి తమకు సమాచారం అందిందని పీసీబీ ఈ నెల 10వ తేదీన తెలిపింది. ఛాంపియన్స్ ట్రోఫీ పై భారత్ తెలియచేసిన స్పందనను పాకిస్థాన్ ప్రభుత్వానికి ఈ మెయిల్ పంపామని, తమ ప్రభుత్వం నుండి దానిపై సలహా కోరామని పాక్ క్రికెట్ బోర్డు ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇంతకు మించి పాక్ బోర్డు ఏమీ చెప్పలేదు. అయితే ఈ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహించాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. పాక్ జర్నలిస్ట్ లఖానీ ఎక్స్ వేదికగా భారత్ జట్టును పాకిస్తాన్‌కు పంపేంత వరకూ రాబోయే ఏ టోర్నమెంట్‌లోనూ టీమిండయాకు ప్రాతినిధ్యం వహించని పాకిస్థాన్ ప్రభుత్వం నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ టోర్నీలోని నాకౌట్ మ్యాచ్‌లో ఇరు జట్లు తలపడితే, ఆ మ్యాచ్‌ను కూడా పాక్ జట్టు ఆడేందుకు నిరాకరిస్తుందని తెలుస్తోంది. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీ వివాదం మళ్లీ మొదటికి వచ్చినట్లయింది.

# బ్యాడ్మింటన్‌లో రుత్విక-రోహన్ జోడీకి టైటిల్



**హైదరాబాద్:** ఎన్ఎండిసి ఇంటర్నేషనల్ ఛాలెంజ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో భారత్ జట్టు టైటిల్ సాధించింది. ఈ విభాగంలో భారత్ జట్టు మాజీ సభ్యురాలు, తెలంగాణ అమ్మాయి గద్దె రుత్విక శివాని-మరో భారత్ ఆటగాడు రోహన్ కపూర్ ద్వయం ఈ టైటిల్‌ను దక్కించుకుంది. గచ్చిబౌలీలోని కొటక్ పుల్లెల గోపీచంద్ అకాడమీలో ముగిసిన ఈ ఇంటర్నేషనల్ ఛాలెంజ్ బ్యాడ్మింటన్ టోర్నీలో మహిళల సింగిల్స్, డబుల్స్, పురుషుల సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ ఐదు విభాగాల్లోనూ భారత్ క్రీడాకారులకే విన్నర్స్, రన్నరప్ ట్రోఫీలు దక్కడం విశేషం. మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్లో రుత్విక శివాని-రోహన్ కపూర్ ద్వయం 21-17, 21-19తో హరిహరన్-తనీషా క్రాస్టో జోడీని ఓడించింది. మహిళల సింగిల్స్ టైటిల్ ఇషారాణి బారువాకు లభించింది. ఫైనల్లో ఇషారాణి 21-15, 9-21, 21-17తో రక్షిత శ్రీపై గెలిచింది. పురుషుల సింగిల్స్ విభాగంలో తెలంగాణ ప్లేయర్ కాటం తరుణ్‌రెడ్డి రన్నరప్‌గా నిలిచాడు. ఫైనల్లో తరుణ్ 11-21, 14-21తో భారత్‌కే చెందిన రిత్విక్ సంజీవి చేతిలో ఓడిపోయాడు. కాగా పురుషుల డబుల్స్ ఫైనల్లో పంజాల విష్ణువర్ధన్‌గౌడ్-ఎంఆర్ అర్జున్ జోడీ 19-21, 17-21తో పృథ్వీ కృష్ణమూర్తి-సాయిప్రతీక్ జంట చేతిఓ ఓటమి పాలైంది. మహిళల డబుల్స్ ఫైనల్లో ప్రియా కొంజెంగ్‌బమ్-శ్రుతి మిశ్రా ద్వయం 21-18,21-13తో ఆరతి సారా సునీల్-వర్షిణి జోడీపై గెలిచింది.

# ఇపిఎఫ్ఓ వేతన పరిమితి పెంపు!




**న్యూఢిల్లీ, నవంబరు 11:** వేతన జీవులకు కేంద్రం త్వరలోనే గుడ్‌న్యూస్ చెప్పే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ కింద ఉన్న ఉద్యోగుల గరిష్ఠ వేతన పరిమితిని పెంచాలని కేంద్రం భావిస్తోంది. త్వరలోనే నిర్ణయం తీసుకోవలసిన సమాచారం. ప్రస్తుతం ఈపీఎఫ్ఓ గరిష్ఠ వేతన పరిమితి రూ.15 వేలు ఉండగా, దాన్ని రూ.21 వేలకు పెంచుతున్నారు. ఇక, దీనితోపాటుఈపీఎఫ్‌లో ఉద్యోగుల సంఖ్యను బట్టి కంపెనీల నమోదు తప్పనిసరిగా ఉంటుంది. ఇప్పుడు ఆ ఉద్యోగుల సంఖ్యపై పరిమితిని కూడా తగ్గించింది. ప్రస్తుతం 20 అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న కంపెనీలు తప్పనిసరిగా ఈపీఎఫ్ఈలో చేరాల్సి ఉండగా, ఈ సంఖ్యను 1015కు తగ్గించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ ప్రతిపాద నను చిన్న, మధ్యతరహా పరిశ్రమలు తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. వేతన పరిమితిని పెంచడం వల్ల ప్రభుత్వంతో పాటు ప్రైవేటు రంగంపైనా ఆ భారం పడుతుంది. దీనివల్ల ఉద్యోగులకు మాత్రం మేలు జరుగుతుంది. ఈపీఎఫ్ఓ గరిష్ఠ వేతన పరిమితిని చివరిసారిగా 2014లో సవరించారు. అప్పట్లో రూ.6,500గా ఉన్న రూ.15వేలకు పెంచారు. వేతన పరిమితిని పెంచితే దానివల్ల ఉద్యోగుల భవిష్యనిధి ఖాతాకు జమ అయ్యే మొత్తం ఆ మేరకు పెరుగుతుంది. సాధారణంగా ఉద్యోగివాటాగా వేతనంపై 12శాతం, యజమాని వాటా 12శాతం చెల్లిస్తారు. ఉద్యోగి వాటా పూర్తిగా ఈపీఎఫ్ ఖాతాలో జమవుతుంది. యజమాని వాటా నుంచి 8.33శాతం పింఛను పథకంలో మిగిలిన మొత్తం ఈపీఎఫ్ ఖాతాలో జమవుతుంది. గరిష్ఠ వేతన పరిమితిని పెంచితే ఆ మేరకు ఉద్యోగి, యజమాని చెల్లించాల్సి న వాటా పెరుగుతుంది. దీనివల్ల ఈపీఎఫ్, ఈపీఎస్ ఖాతాలో జమయ్యే మొత్తం పెరుగుతుంది. దీనితో రిటైర్మెంట్ సమయానికి ఉద్యోగి తన భవిష్యనిధి నిల్వలను పెంచుకోవడానికి వీలు పడుతుంది.

# సౌత్ ఇండియన్ బ్యాంకుపై ఆర్‌బిఐ రూ.59.20 లక్షల ఫైన్

**ముంబై, నవంబరు 11:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశంలోని బ్యాంకుల నియంత్రణ, బ్యాంకుల్లో ఏవైనా అక్రమాలు జరిగినా వాటిపై చర్యలు తీసుకుంటూనే ఉంటుంది. చాలా బ్యాంకులు, ఆర్థిక సంస్థలపై రిజర్వ్ బ్యాంక్ చర్యలు తీసుకుంటున్నట్లు ఎప్పటికప్పుడు వార్తలు వస్తున్నాయి. తాజాగా మరో పెద్ద బ్యాంకుపై రిజర్వ్ బ్యాంక్ చర్యలు చేపట్టి లక్షల రూపాయల జరిమానా విధించింది. సౌత్ ఇండియన్ బ్యాంక్‌పై రిజర్వ్ బ్యాంక్ రూ.59.20 లక్షల జరిమానా భారతీయ రిజర్వ్ బ్యాంక్ బ్యాంకుల్లో డిపాజిట్లు, కస్టమర్ సేవలపై వడ్డీ రేట్లు కొన్ని సూచనలను పాటించడంలో తప్పులు చేసినందుకు సౌత్ ఇండి



యన్ బ్యాంక్‌పై రూ.59.20 లక్షల జరిమానా విధించింది. ఈ మేరకు బ్యాంకు సమాచారం ఇచ్చింది. మార్చి 31, 2023 వరకు బ్యాంక్ ఆర్థిక స్థితికి సంబంధించి, బ్యాంక్ ఆడిట్ విలువ కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక పరీక్షను నిర్వహించింది. ఆర్బీఐ సూచనలను పాటించకపోవడం, సంబంధిత కరస్పాండెన్స్ ఆధారంగా సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్‌కి నోటీసు జారీ చేసింది. నోటీసుకు బ్యాంక్ ప్రతిస్పందనను, వ్యక్తిగత విచారణ సందర్భంగా చేసిన మౌఖిక ప్రదర్శనను పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఆర్‌బిఐ బ్యాంక్‌పై చేసిన ఆరోపణలు నిజమని గుర్తించి, ద్రవ్య పెనాల్టీ విధించాలని కోరింది. కొంత మంది కస్టమర్లకు ఎస్ఎంఎస్ లేదా ఇ-మెయిల్ లేదా లేఖ ద్వారా తెలియజేయకుండా కనీస బ్యాలెన్స్/సగటు మినిమమ్ బ్యాలెన్స్ మొత్తాన్ని నిర్వహించనందుకు సౌత్ ఇండియన్ బ్యాంక్ జరిమానాలు, ఛార్జీలు విధించిందని ఆర్బీఐ తెలిపింది. దీన్ని వ్యతిరేకిస్తూ ఆర్బీఐ బ్యాంకుపై ఈ చర్య తీసుకుంది. చట్టబద్ధమైన, నియంత్రణ సమ్మతి లోపాలపై ఈ పెనాల్టీ ఆధారపడి ఉంటుందని ఆర్బీఐ తెలిపింది. బ్యాంక్ తన కస్టమర్లతో కుదుర్చుకున్న ఏదైనా లావాదేవీ లేదా ఒప్పందం చెల్లుబాటును ప్రభావితం చేయడం దీని ఉద్దేశ్యం కాదు.


# ఫండ్స్‌లో 7 కొత్త పథకాలు




**ముంబై, నవంబరు 11:** కొత్తగా 7 మ్యూచువల్ ఫండ్ పథకాలు లాంచ్ అవుతున్నాయి. అందులో ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది టాటా ఇండియా ఇన్నోవేషన్ ఫండ్. ఆ తర్వాత సామ్కో ఆర్బిట్రేజ్ ఫండ్, యూటీఐ నిఫ్టీ ఆల్ఫాలో వొలాటిలిటీ 30 ఇండెక్స్ ఫండ్, యూటీఐ నిఫ్టీ మిడ్ క్యాప్ 150 ఇండెక్స్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఇప్పటికే ఓపెన్ అయింది. నిప్పాన్ ఇండియా నిఫ్టీ రియాల్టీ ఇండెక్స్ ఫండ్, నిప్పాన్ ఇండియా నిఫ్టీ ఆటో ఇండెక్స్ ఫండ్, ఆదిత్య బిర్లా ఎస్ఎల్ ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇండెక్స్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఈ వారంలోనే మొదలు కానుంది. టాటా ఇన్నోవేషన్ ఫండ్.. టాటా ఇండియా ఇన్నోవేషన్ ఫండ్ అనేది ఒక ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ ఇన్నోవేషన్ థీమ్ స్కీమ్. ఈ కొత్త ఫండ్ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 25వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. ఆ తర్వాత డిసెంబర్ 5వ తేదీ నుంచి రిటైల్ ఇన్వెస్టర్లకు అందుబాటులోకి వస్తుంది. సామ్కో ఆర్బిట్రేజ్ ఫండ్ అనేది ఓపెన్ ఎండెడ్ స్కీమ్. ఆర్బిట్రేజ్ ఆపర్చ్యూనిటీస్‌లో ఇన్వెస్ట్ చేస్తుంది. ఈ స్కీమ్ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 20 వరకు అందుబాటులో ఉంటుంది. ఇక యూటీఐ నిఫ్టీ ఆల్ఫా లో వొలాటిలిటీ 30 ఇండెక్స్ ఫండ్ అనేది సైతం ఓపెన్ ఎండెడ్ స్కీమ్. ఈ స్కీమ్ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 25 వరకు అందుబాటులో ఉంటుంది. ఇక యూటీఐ నిఫ్టీ మిడ్ క్యాప్ 150 ఇండెక్స్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 25 వరకు ఉంటుంది. నిప్పాన్ ఇండియా నిఫ్టీ రియాల్టీ ఇండెక్స్ ఫండ్ ఒక ఓపెన్ ఎండెడ్ స్కీమ్. ఈ కొత్త స్కీమ్ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 14న మొదలై నవంబర్ 28 వరకు అందుబాటులో ఉంటుంది. ఇందులో కనీస పెట్టుబడి రూ.1000, సిప్ అయితే రూ.100గా నిర్ణయించారు. ఇక నిప్పాన్‌ఇండియా నిఫ్టీ ఆటో ఇండెక్స్ ఫండ్ ఒక ఓపెన్ ఎండెడ్ స్కీమ్. ఈ స్కీమ్ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 14న మొదలై నవంబర్ 28తో ముగుస్తుంది.

# ఎక్కడి సూచీలు అక్కడే..

**ముంబై, నవంబరు 11:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఇంట్రాడేలో రాణించిన సూచీలు, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల నేపథ్యంలో సూచీలు ఫ్లాట్‌గా ముగిసాయి. ముఖ్యంగా ఐటీ, బ్యాంక్, ఫైనాన్షియల్ స్టాక్స్ రాణించాయి. సెన్సెక్స్ 80 వేలు, నిఫ్టీ 24,150 దిగువన ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 79,298.46 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 79,486.32) నష్టాల్లో సూచి ఇంట్రాడే కనిష్టాల నుంచి దాదాపు 900 పాయింట్లు పైకెగసిన సెన్సెక్స్, 80,102.14 వద్ద గరిష్టాన్ని తాకింది. చివరికి 9.83 పాయింట్ల లాభంతో 79,496.15 వద్ద ముగిసింది. నిఫ్టీ 6.90 పాయింట్ల నష్టంతో 24,141.30 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.84.39 సెన్సెక్స్ 30 సూచీలో పవర్ గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, టీసీఎస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఏషియన్ పెయింట్స్, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్ మహీంద్రా అండ్ మహీంద్రా, జేఎస్ డబ్ల్యూ స్టీల్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 73 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2678 డాలర్ల వద్ద కొనసాగింది.



# ఐపిఓకు ఎల్‌జి ఎలక్ట్రానిక్స్

**ముంబై, నవంబరు 11:** స్టాక్ మార్కెట్లలో ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్స్‌కు (ఐపిఒ) మంచి డిమాండ్ ఉంటుంది. చాలా మంది ఇన్వెస్టర్లు.. ఐపీఓల్లో పెట్టుబడులు పెట్టేందుకు అత్యంత ఆసక్తి చూపిస్తుంటారు. వీటిల్లో లిస్టింగ్ గెయిన్స్ ఎక్కువగా ఉంటాయని చెప్పొచ్చు. గ్రే మార్కెట్లో ముందుగానే ప్రీమియం ఎంత రావొచ్చనేది ఒక అంచనాకు రావొచ్చు. అయితే ఇండియన్ మార్కెట్లో గతేడాది అక్టోబర్ నుంచి సరిగ్గా ఏడాది ఐపీఓలు మంచి లాభాల్ని అందించాయి. కొద్ది రోజులుగా ఒడుదొడుకుల నడుమ మాత్రం అంతగా రాణించట్లేదు. అయితే.. అతిపెద్ద ఐపీఓలకు మాత్రం డిమాండ్ ఎప్పటికీ ఉంటుంది. ఇక పలు అంతర్జాతీయ కంపెనీలు.. భారత్‌లో తమ సబ్సిడరీల్ని ప్రారంభించి ఇక్కడ స్టాక్ మార్కెట్లో లిస్టయినవి చాలానే ఉన్నాయి. వీటిల్లో జపాన్‌కు చెందిన మారుతీ సుజుకీ, బ్రిటన్ నుంచి హిందుస్థాన్ యూనీలివర్, స్విట్జర్లాండ్ నుంచి నెస్లే వంటివి ఇప్పటికే భారత్‌లో పేరుప్రఖ్యాతులు సంపాదించి స్టాక్ మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చాయి. ఇక కొద్దిరోజుల కిందట దక్షిణకొరియా నుంచిహ్యుందాయ్ మోటార్ కూడా ఐపీఓగా వచ్చింది. ఇక భారత మార్కెట్లో ఇప్పటివరకు ఇదే అతిపెద్ద ఐపీఓ. దాదాపు రూ.1.60 లక్షల కోట్ల విలువైన ఈ కంపెనీ ఐపీఓ ద్వారా రూ. 27 వేల కోట్లకుపైగా సమీకరించింది.ఇప్పుడు ఐపీఓ ఇన్వెస్టర్లకు మరో జోష్ ఇచ్చే ప్రకటన వచ్చింది. అదే దక్షిణ కొరియా నుంచి మరో కంపెనీ భారత స్టాక్ మార్కెట్లో లిస్టయ్యేందుకు సన్నాహాలు చేస్తోంది. అదే ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్. దీనికి కూడా భారత్‌లో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో అనుబంధ సంస్థ ఉంది. ఇది ఐపీఐ కోసం ఇప్పటికే సన్నాహాలు ప్రారంభించింది.




ఐపీఓ కోసం విలువ లెక్కగట్టేందుకు ప్రముఖ బ్యాంకర్లను నియమించుకుంటోంది. తాజాగా భారత్‌లో యాక్సిస్ క్యాపిటల్ లిమిటెడ్‌ను నియమించుకున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ బ్యాంక్ ఆఫ్ అమెరికా కార్పొరేషన్, సిటీగ్రూప్, జేపీ మోర్గాన్ ఛేజ్ అండ్ కో, మోర్గాన్‌స్టాన్లీ వంటి వాటిని కూడా నియమించుకుంది. ఇక వచ్చేయేడాది ఆరంభంలోనే ఈ ఐపీఓ గ్రాండ్ ఎంట్రీ ఉండొచ్చని తెలిపింది. ఐపీఓలో షేర్లవిక్రయం ద్వారా 1-1.5 బిలియన్ డాలర్ల వరకు నిధుల్ని సమీకరించాలని చూస్తోంది. భారత కరెన్సీలో గరిష్టంగా 12 వేల కోట్ల రూపాయలకుపైనే ఉంటుంది.

# వాణిజ్యం

## మారుతి డిజైర్ విడుదల

**ముంబై, నవంబరు 11:** ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ సరికొత్త డిజైర్ 2024 ను (మారుతి సుజుకి డిజైర్) లాంచ్ చేసింది. డిజైన్‌తో పాటు ఫీచర్లు, ఇంజిన్‌లోనూ పలు మార్పులతో నాలుగోతరం డిజైర్‌ను తీసుకొచ్చింది. దీని ధర రూ.6.79 లక్షల నుంచి జరిగింది. ఇటీవలే గ్లోబల్ ఎన్క్యాప్ నుంచి 5 స్టార్డ్ రేటింగ్ కూడా పొందింది. ఈ రేటింగ్ అందుకున్నతొలి మారుతీ కారు కూడా ఇదే కావడం లేదు. ఇప్పటికే ఈ కారుకు సంబంధించిన బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. ఇంతకీ కొత్త డిజైర్ విశేషాలు చూసేద్దామా. కొత్త డిజైర్లో స్లీక్ ప్రొజెక్టర్ హెడ్‌ల్యాంపులను ఇచ్చారు. డీఆర్ఎల్, టర్న్ ఇండికేటర్ల ఇంటిగ్రేషన్‌తో వస్తున్నాయి. ఫాగ్ లైన్‌ను కూడా సరికొత్త డిజైన్‌లో తీసుకొచ్చారు. డైమండ్ కట్ అలాయ్ వీల్స్, వై ఆకారంలో ఎస్ఈడీతో కూడిన టెయిల్ ల్యాంపును ఆధునిక లుక్‌లో తీసుకొచ్చారు. ఇక ఇంటీరియర్‌పరంగా చూసుకుంటే. 9 ఇన్ఫోటైన్మెంట్



స్క్రీన్ ఇచ్చారు. ఇది ఆపిల్ కార్లీ, ఆండ్రాయి డ్ ఆటోకు సపోర్ట్ చేస్తుంది. ఆర్కామిస్ సౌండ్ సిస్టమ్, ఆటో ఫోల్డింగ్ ఒఆర్‌విఎంలు ఇందులో ఉన్నాయి. క్రూయిజ్ కంట్రోల్, రియర్‌డీఫాగర్, టైప్‌సి చార్జింగ్ పోర్ట్స్ ఇచ్చారు. ఫ్యాక్ట్ ఫిటెడ్ సన్రూఫ్, క్రూయిజ్ కంట్రోల్, రియర్ ఏసీ వెంట్స్ వంటి ఫీచర్లను తొలిసారిగా డిజైర్‌లో అందించారు. హాయ్ ఎండ్ మోడల్‌లో 360 డిగ్రీ కెమెరా కూడా ఇచ్చాం. ఇక కొత్త డిజైర్ ఇంజిన్ విష యానికొస్తే.. ఇందులో మారుతీ జెడ్ సిరీస్ 1.2 లీటర్ త్రీ సిలిండర్ ఇంజిన్ పెట్రోల్ ఇచ్చారు. ఆ మధ్య విడుదల చేసిన స్విఫ్ట్‌లోనూ ఇదేఇంజిన్‌ని అమర్చారు. పెట్రోల్, సీఎన్ ఆప్షన్లతో వస్తున్న కొత్త డిజైర్.. 5 స్పీడ్ మాన్యువల్ లేదా 5 స్పీడ్ ఏఎంటి గేర్బాక్స్ ఆప్షన్లతో వస్తోంది. ఇక మైలేజీ విషయానికొస్తే మాన్యువల్ వేరియంట్‌లో లీటరు 24.79 కి.. ఏఎంటీ వేరియంట్ లీటరో 25.71 కి మైలేజీ ఇస్తుందని కంపెనీ చెబుతోంది. ఆరు ఎయిర్ బ్యాగులు ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్, హిల్ హోల్డ్‌అసిస్ట్, యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్, త్రీ పాయింట్ సీట్ బెల్ట్స్ వంటి ఫీచర్లు ఉన్నాయి. హోండాఅమేజ్, హ్యుందాయ్‌ఆరా, టాటాటిగోర్ వంటి కార్లకు కొత్త డిజైర్ గట్టి పోటీనిస్తుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.